
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com
WWW.VAARTHA.COM విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
3-2-2019 ఆదివారం సంపుటి : 25 సంచిక : 3 పేజీలు :16 వెల : 8.00


రిషికుమార్ శుక్లా

సిబిఐ కొత్త చీఫ్ రిషికుమార్ శుక్లా

రెండేళ్లు పదవిలో కొనసాగనున్న కేంద్ర దర్యాప్తు సంస్థ కొత్త బాస్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: గత కొద్దిరోజులుగా కొత్త సిబిఐ డైరెక్టర్ నియామకంపై మల్లగుల్లాలు పడుతున్న కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు కేంద్ర దర్యాప్తు సంస్థకు కొత్త బాస్‌ను నియమించింది. మధ్యప్రదేశ్ మాజీ డిజిపి రిషికుమార్‌ను నూతన సిబిఐ డైరెక్టర్‌గా నియమిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీచేసింది. ఈమేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని సెలోన్ కమిటీ శుక్లాను ఎంపిక చేసింది. శుక్లా నియమాకాన్ని కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదించింది. శుక్లా రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. శుక్లా గతంలో మధ్యప్రదేశ్ డిజిపిగా పనిచేశారు. రిషి కుమార్‌శుక్లా 1983 బ్యాచ్‌కు చెందిన ఐపిఎస్ ≫2


స్మృతి మంధాన

మహిళా క్రికెట్‌లో నం.1

వన్డే ర్యాంకింగ్స్‌లో స్మృతిని మొదటి స్థానంలో నిలిపిన ఐసిసి

గత కొన్నేళ్లుగా అంతర్జాతీయ మహిళల క్రికెట్‌లో పరుగుల వరద పారిస్తున్న భారత మహిళా క్రికెటర్ స్మృతి మంధాన ఎన్నో రికార్డులు నెలకొల్పింది. సూపర్ ఫామ్‌లోఉన్న మందాన భారత్‌కు చిరస్మరణీయమైన విజయాలు అందించింది. నిలకడగా రాణిస్తున్న మంధాన తాజాగా వరల్డ్ నెంబర్‌వన్‌గా నిలిచింది. ఐసిసి విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో మహిళల జట్టు ఓపెనర్ స్మృతి మంధాన నం.1 స్థానంలో నిలిచింది. కివీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో స్మృతి ఆతిథ్యజట్టుపై విజృంభిం ≫2


శనివారం కోల్‌కతా సభలో ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ

కేంద్రం పథకాలు
మమతకు నచ్చవా?
ఆయుష్మాన్‌భవ, కిసాన్ సమ్మాన్ నిధి వద్దంటే.. ఇంకేం కావాలి!
ఆమెది హృదయంలేని ప్రభుత్వం
కోల్‌కతాలో ప్రధాని మోడీ ఆగ్రహం

దుర్గాపూర్(కోల్‌కత్తా) ఫిబ్రవరి 2: రాజకీయ కారణాలతోనే పశ్చిమబెంగాల్‌లోని మమతా బెనర్జీ టిఎంసి ప్రభుత్వం ఆయుష్మాన్‌భారత్ బీమా పథకంనుంచి వైదొలిగిందని ప్రధాని నరేంద్రమోడీ ఆరోపించారు. ఆయుస్మాన్‌భారత్‌తో నిరుపేదలు ఖరీదైన వైద్యసేవలు పొందుతున్నారని ప్రతి రోగి వైద్యచికిత్సలు సకాలంలో పొందితే తనకు భవిష్యత్తు ఉండదని భావించిన మమతా దీదీ ఈ పథకాన్ని రాష్ట్రంలో అమలుచేయలేదని ఆరోపించారు. ఇలాంటి హృదయంలేని మనసులేని ప్రభుత్వం అధికారంలో మరింతకాలం కొనసాగకూడదని మోడీ పేర్కొన్నారు. ఆమె నిష్క్రమణ తప్పదని మోడీ జోస్యం చెప్పారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్‌నిధిని కూడా ≫2

తెలుగింటి ఆడపడచుల ఆనందమే
ప్రభుత్వ లక్ష్యం

ఓటాన్ బడ్జెట్‌లోనూ కేంద్రం మొండిచేయి
వైఎస్సార్సీకి ఓట్లేస్తే మీరెక్కిన చెట్టును నరుక్కున్నట్లే
డ్వాక్రా మహిళలందరూ నా మానస పుత్రికలు
'పసుపు-కుంకుమ' పంపిణీ సంబరంలో సిఎం చంద్రబాబు


శనివారం గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలో డ్వాక్రామహిళలకు చెక్కులు పంపిణీ చేస్తున్న సిఎం చంద్రబాబు

అమరావతి,ఫిబ్రవరి2,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే ప్రతి ఆడపడుచు ఆర్థికంగా ముందంజలో ఉండాలని, కుటుంబ భారం మోసేందుకు ఆర్థికసాయంతో అందల మెక్కడానికి ఆడపడుచులందర్ని ఆదుకోవడానికి పసుపు కుంకుమగా ఆర్థిక సాయం చేసి అందరికి పెద్దన్న పండుగ కానుకగా ఇస్తున్నారని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అట్టహాసంగా ప్రకటించారు. డ్వాక్రా సంఘాలు తన మానస పుత్రికని ఆ సంఘాలు ఏర్పాటుకు ముందు ఏన్నో విమర్శలు వచ్చినా చివరికి వారి కుటుంబ సభ్యులు వ్యతిరేకించినా తాను సంఘాలను బలోపేతం చేసి వారి కుటుంబాలను అన్ని విధాల ఆదుకునే విధంగా వనరులు కల్పించినట్లు శనివారం గన్నవరం కేసరపల్లిలో జరిగిన కార్యక్రమంలో బాబు పేర్కొన్నారు. పసుపు-కుంకుము, ఫించన్ల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై పంపిణీచేశారు. స్వయంగా సంక్షేమ పథకాలపై ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను తిలికించి రైతు బజారుకు శంకుస్థాపన చేసి ప్రసంగించారు. తనకు అన్ని వర్గాల ప్రజల కష్టాలు తెలుసని తాను పాదయాత్రలను పవిత్రంగా చేసి పాదయాత్రలతో ఎన్నో కుటుం బాల కష్టాలు తెలుసుకున్నానని సామాన్యు కష్టాలు కూడా తన కష్టాలుగా భావించి అన్ని వర్గాలకు న్యాయం చేసేవిధంగా నిరంతరం కృషి చేస్తున్నట్లు బాబు స్పష్టంచేశారు. తాను ఏనాడు అధికారదాహంతో పనిచేయలేదని తనకు ఊహ వచ్చినప్పటినుంచి స్వయంకృషితో పైకి వచ్చానని అన్ని వర్గాల ప్రజల కష్టాలు తనకు తెలుసని బడుగులకు పెద్దపీట వేస్తూ అగ్రవర్గాల్లో ఉన్న పేదలను ఆదుకుంటూ ≫2



ఎమర్జెన్సీకి దగ్గరవుతున్నాం
అమెరికా అధ్యక్షుడు ట్రంప్

సరిహద్దు గోడ వివాదంలో అమెరికాలో ఇటీవల 35రోజుల పాటు ప్రభుత్వం స్తంభించి పోయింది. షట్‌డౌన్‌పై డెమోక్రాట్ల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో దాన్ని తాత్కాలికంగా ఎత్తివేశారు. అయితే ప్రస్తుతం తాము ఎమర్జెన్సీకి దగ్గరవుతున్నామని ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది. - వివరాలు '3'లో

కొత్త భవనంలోకి
హైకోర్టు


హైకోర్టు భవన దృశ్యం (ఇన్‌సెట్) పూర్తవుతున్న నిర్మాణ దృశ్యాలు

● నేడు ప్రారంభించనున్న సుప్రీం సిజె రంజన్ గగొయ్ ● రూ. 110 కోట్లతో నిర్మాణం

అమరావతి,ఫిబ్రవరి2,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : ఏపి తాత్కాలిక హైకోర్టు భవనాలను ఆదివారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గోగోయ్ ప్రారంభంతోపాటు శాశ్వత హైకోర్టు భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నరు. శనివారం సాయంత్రానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తులతోపాటు ఏపి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి ప్రవీణ్‌కుమార్, తెలంగాణా ప్రధానన్యాయమూర్తి రాధాకృష్ణన్ లతో చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు వారిని మర్యాద పూర్వకంగా కలిశారు. వీరందర్ని విజయవాడలోని నోవాటెల్ హోటల్లో బసచేయడానికి రాష్ట్రప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. తాత్కాలిక హైకోర్టు 23కోర్టుహాళ్ళతో రూ.110కోట్ల వ్యయంతో నిర్మించారు. ఆదివారం ఉదయం 10.55గంటలకు హైకోర్టు తాత్కాలిక భవనాల ప్రారంభంతోపాటు శాశ్వత హైకోర్టు శంకుస్థాపన శిలాఫలాకాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీఎం చంద్రబాబు తో కలసి ఆవిష్కరిస్తారు. అనంతరం సంబంధిత అక్కడ ఏర్పాటుచేసిన గ్యాలరీని పరిశీలిస్తారు. తర్వాత జూడిషియల్ కాంప్లెక్స్ వద్ద గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపిస్తారు. హైకోర్టు భవనం శిలాఫలకాన్ని ఆవిష్కరించిన తర్వాత ప్రధాన భవనాన్ని ప్రారంభించడానికి జ్యోతిప్రజ్వలన చేస్తారు. తాత్కాలికహైకోర్టు భవనాలను పరిశీలించి ఫంక్షన్‌హాల్‌కు చేరుకొని సభా కార్యక్రమాల్లో పాల్గొంటారు. జూ ్యడిషియల్ కాంప్లెక్స్ సభా కార్యక్రమం అనంతరం 12.25గంటలకు కూచిపూడి నృత్యాన్ని ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాలను ఏపి తెలంగాణా ప్రధానన్యాయమూర్తులతో పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ లావు నాగేశ్వరరావు, జస్టిస్ ఎన్.వి.రమణ, జస్టిస్ ఆర్.సుభాష్‌రెడ్డి, తదితరులు పాల్గొంటారు. వీరంతా నిర్మాణంలో నున్న శాశ్వత రాజధాని నిర్మాణ భవనాలను పరిశీలించనున్నారు.


జయరామ్


శిఖా చౌదరి

జయరామ్ హత్యపై
హైదరాబాద్‌లో విచారణ
విష ప్రయోగం జరిగినట్లు పోలీసులకు ఆధారాలు
మేనకోడలు శిఖా చౌదరిపైనే అనుమానాలు

3లో

వైద్య ఆరోగ్యశాఖలో 1900 ఉద్యోగాలు జీవో జారీ

రాజంపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: వైద్య ఆరోగ్యశాఖలో ఆరోగ్య కార్యకర్తల పోస్టులు భర్తీ చేస్తే ఉద్యోగాలు పొందాలనుకొనే అభ్యర్థులకు శుభవార్త. రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖలో ఉప ఆరోగ్యకేంద్రాల్లో పనిచేసేందుకు 1900 పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం శనివారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఇప్పటికే కాంట్రాక్టు పద్ధతితో పనిచేస్తున్న అభ్యర్థులకు వెయిటేజి కూడా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మల్టీపర్పస్ హెల్త్‌వర్కర్ మహిళ, ఎంపిహెచ్‌ఎ మహిళ కోర్సు పూర్తిచేసి 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన మహిళలు ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకొనేందుకు అర్హులుగా వైద్య ఆరోగ్యశాఖ నిర్ణయించింది. కొత్త ఏడాదిలో మొదటి ప్రకటనగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. దరఖాస్తులు స్వీకరించేందుకు ఈనెల 20 ఆఖరు తేదీగా నిర్ణయించారు. శనివారం నుంచే ఆయా జిల్లాల ≫2


శనివారం ఉండవల్లిలో ఆటో డ్రైవర్లకు భరోసా ఇస్తూ స్వయంగా ఆటోనడిపిన సిఎం చంద్రబాబు

ఆటో డ్రైవర్లకు పెద్దన్నగా ఉంటా
స్వయంగా ఆటో నడిపిన చంద్రబాబు

అమరావతి,ఫిబ్రవరి2,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : ఆటో డ్రైవర్లకు పెద్దన్నగా నిలుస్తానని ఆటోడ్రైవర్లకు ఎన్ని కష్టాలొచ్చినా తన కష్టాలుగా భావించి అందరికి అండగా నిలుస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఆటోలపై జీవితకాల పన్ను రద్దుపై వందలాది ఆటోడ్రైవర్లు ఉండవల్లి ప్రజా వేదికకు శనివారం పెద్దఎత్తున కార్మికులు తరలి రావడంతో బాబు స్వయంగా ఆటో నడిపి కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. తమ జీవితానికి ఆటో డ్రైవర్ల జీవితానికి ఎన్నో దగ్గర పోలికలున్నాయని పేర్కొన్నారు. ఆటో నడుపుతూ కుటుంబాన్ని డ్రైవర్లు పోషిస్తుంటే తాను రాష్ట్రాన్ని నడుపుతూ ప్రజల సంక్షేమాన్ని తాను చూస్తూ అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటూ అందరి అభివృద్ధే తనధ్యేయమని బాబు స్పష్టంచేశారు. కార్మికులు బాగుంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఆటోనడిపే డ్రైవర్లు ≫2

రాహుల్ ప్రధాని అయితేనే ప్రత్యేక హోదా: రఘువీరా
7 నుండి కాంగ్రెస్ దరఖాస్తుల స్వీకరణ

విజయవాడ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి: రాహుల్‌గాంధీ ప్రధాని అయితేనే రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు విభజన హామీల అమలు జరుగుతుందని ఏపిసిసి అధ్యక్షులు డా ఎన్ రఘువీరారెడ్డి అన్నారు. శనివారం ఆంధ్ర రత్న భవన్లో పత్రికా విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ ఏఐసిసి కార్యదర్శులు, పిసిసి కార్యవర్గం, కార్యదర్శులు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు, జాయింట్ కార్యదర్శులు, జిల్లా ఇన్‌చార్జులు, నియోజకవర్గ సమన్వయ కర్తలతో సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. జిల్లా అధ్యక్షులు అభ్యర్థుల ఎంపికలో కీలకపాత్ర పోషించేలా రాహుల్‌గాంధీ నిర్ణయించారన్నారు. ఈనెల 7 నుండి 10 వరకు ఉదయం 10 నుండి సాయంత్రం 5వరకు దరరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. దరఖాస్తు రుసుము ఎమ్మెల్యేకు రు.2వేలు, ఎంపికి రు.5వేలు వుంటుందన్నారు. 10 తర్వాత దరఖాస్తులు స్వీకరించమన్నారు. 175 అసెంబ్లీ, 25 ఎంపి నియోజకవర్గాల ఇన్‌చార్జిలతోపాటు జిల్లా, నగర అధ్యక్షులతో మాట్లాడామన్నారు. ఎంపిక చేసిన మండలాల్లో 10 మందిని శక్తి ప్రాజెక్టులో నమోదు చేయించాలన్నారు.

ఈనెల రెండోవారంలో ప్రత్యేకహోదా భరోసా ప్రజాయాత్ర ప్రారంభం కానుందన్నారు. ఆశావహులంతా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. వారి పనితీరు, గతంలో వారు పార్టీకి అందించిన సేవల ఆధారంగా ఎంపికలుంటాయన్నారు. జిల్లా కమి ≫2



శనివారం విజయవాడలో సుప్రీం సిజె రంజన్ గగొయ్ కుటుంబ సభ్యులతో కలిసి కనకదుర్గమ్మను దర్శించిన దృశ్యం

దుర్గమ్మసేవలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్

విజయవాడ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి: దుర్గమ్మను శనివారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగొయ్, సహా ఇతర సుప్రీంకోర్టు న్యాయమూర్తులు సుభాష్‌రెడ్డి, ఎన్‌వి రమణ, ఏపి హైకోర్టు ఛీఫ్ జస్టిస్ సి ప్రవీణ్‌కుమార్, తెలంగాణ హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ శివశంకర్‌లు దర్శించుకున్నారు. దుర్గమ్మ ఆలయానికి వచ్చిన వీరికి ఆలయ సంప్రదాయాల ప్రకారం ఇఒ, అర్చకులు, సిబ్బంది అధికార లాంఛనాలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమంటోలను ఇఒ వి కోటేశ్వరమ్మ అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

పెద్దన్నగా ఉంటా

>> మూడుపూటలా తిండితినే పరిస్థితుల్లో లేరని గమనించి తాను ఆటోలపై జీవితకాల పను్న రద్దుచేశానని స్పష్టంచేశారు. భవిష్యత్‌లో ఆటో కార్మికులను అన్నివిధాల ఆదుకుంటానని రాష్ట్ర ఆర్థికపరిస్థితి సక్రమంగా లేకపోయినా తాను ఆదాయాన్ని వదులుకొని ఆటో కార్మికులకు జీవితకాల పన్ను రద్దుచేశానని పేర్కొన్నారు. అలాగే ఇంధన చార్జీలు ఇన్సూరెన్స్ భారం కూడా తగ్గించేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు బాబు స్పష్టంచేశారు. ప్రతి ఆటో డ్రైవర్ జాగ్రత్తగా వాహనం నడిపి ప్రయాణీకులకు గమ్యంచేర్చి మీరుకూడా గమ్యం చేరాలని బాబు కోరారు. అభద్రతతో నిర్లక్ష్యంగా వాహనం నడపొద్దని అందరివి ప్రాణాలేనని అన్ని పోగొట్టుకున్నా తిరిగి దక్కించుకోగలమని ప్రాణం పోతే దకి ్కంచుకోలేమని అందరూ జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. బాబు ఆటోడ్రైవర్ చొక్కా ధరించి ఉండవల్లిలోని తన నివాస ప్రాంగణంలో స్వయంగా ఆటో నడిపి అందర్ని అబ్బురపరిచారు.

సిబిఐ కొత్త చీఫ్ రిషికుమార్

>> అధికారి. కాంగ్రెస్ నాయకుడు మల్లిఖార్జున్ ఖర్గే అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ఆయన నియామకానికి ఆమోదం తెలిపింది. అయితే, ఈపోస్టుకు రేసులో 1984బ్యాచ్‌కు చెందిన అధికారులు జావీద్ అహ్మద్, రజినీకాంత్ మిశ్రా, ఎస్ఎస్ దేస్వాల్‌లు ఉన్నారు. మధ్యంతర డైరెక్టర్ నాగేశ్వరరావు నియమాకాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారణ చేస్తున్న సుప్రీంకోర్టు వెంటనే కొత్త డైరెక్టర్‌ను నియమించాలని ఆదేశించడంతో ప్రధానమంత్రి నేతృత్వంలోని ప్యానెల్ రిషికుమార్ శుక్లాను ఎంపిక చేస్తూ నిర్ణయం తీసుకుంది. దేశ అత్యున్నత దర్యాప్తు సంస్థ (సిబిఐ)ను తాత్కాలిక డైరెక్టర్‌తో నడిపించడంపై శుక్రవారం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వెంటనే పూర్తిస్థాయి డైరెక్టర్‌ను నియమించాలని ఆదేశించింది. సిబిఐ డైరెక్టర్ పోస్టు చాలా ముఖ్యమైందని అభిప్రాయపడ్డ సుప్రీంకోర్టు నియామకంలో జాప్యం తగదని వ్యాఖ్యానించిన నేపథ్యంలో శనివారం ప్రక్రియను పూర్తి చేసింది కేంద్రం. ఇదిలా ఉంటే సిబిఐ డెరెక్టర్ పోస్టు జనవరి 10వతేదీ నుంచి ఖాళీగా ఉంది. అనేక పరిణామాలు చోటు చేసుకోవడంతో సిబిఐ డైరెక్టర్‌గా అలోక్‌వర్మను కేంద్రం తొలగించింది. గుజరాత్ కేడర్ ఐపిఎస్ అధికారి రాకేవ్ అస్తానాతో విభేదాలు రావడం, అలోక్ వర్మపై రాకేశ్ అస్తానా అవినీతి ఆరోపణలు చేయడంతో ఇద్దరి మధ్య వివాదం మొదలైంది. దీంతో పలు కీలక కేసులను విచారణ చేసిన సిబిఐ వ్యవస్థ పరువు బజారున పడింది. కేంద్రం కలుగుజేసుకుని వారిద్దరినీ సెలవుపై పంపించింది. అనంతరం సుప్రీం జోక్యంతో ఏర్పడిన సెలక్షన్ కమిటీ అలోక్ వర్మను ఫైర్ విభాగానికి డిజిగా బదిలీ చేసింది. ఆ బాధ్యతలు స్వీకరించడం ఇష్టంలేని అలోక్ తన సర్వీసెస్‌కు రాజీనామా చేశారు. ఇక అప్పటినుంచి సిబిఐ డెరెక్టర్ వ్యవహారం కోర్టుల చుట్టూ తిరుగుతూ వచ్చింది. సుప్రీం జోక్యంతో శనివారం శుక్లా నియామకమయ్యారు. వివాదాలతో కాస్త మసకబారిన సిబిఐకి పూర్వ వైభవాన్ని తీసుకురావడం ప్రస్తుతం ఆయన ముందున్న పెద్ద సవాలు.

క్రికెట్‌లో నం.1

>> చింది. దీంతో మూడు స్థానాలు ఎగబాకి మొదటి స్థానాన్ని చేరుకుంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా మొదటి వన్డేలో 105, రెండో వన్డేలో 90పరుగులు చేసి అమ్మాయిల జట్టు సిరీస్ కైవసం చేసుకోవడంలో కీలకపాత్ర పోషించింది. అత్యుత్తమ ప్రదర్శనతో 2018 ఆరంభం నుంచి 15మ్యాచ్‌లు ఆడిన మంధాన రెండు సెంచరీలతో పాటు 8 అర్ధశతకాలతో చెలరేగింది. ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్లు ఎలీస్ పెర్రీ, మెగ్ లానింగ్‌ల కన్నా స్మృతి ముందంజలో ఉంది. న్యూజిలాండ్‌తో సిరీస్‌లోనూ ఆమె గొప్పగా రాణించింది. దీంతో తాజా ర్యాంకింగ్స్‌లో 64వ స్థానం నుంచి 61 స్థానానికి ఎగబాకింది. **- వివరాలు 'ఆట'లో**

వారం - వర్జ్యం

3-2-2019 ఆదివారం

శ్రీ విళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం,
పుష్యమాసం, కృష్ణపక్షం, కార్తి పూర్వాషాఢ
చతుర్దశి రా. 11.52
ఉత్తరాషాఢ రా. 2.56
వ. ఉ. 8.56-10.44వ
రా. ఉ. 9.00-10.30
యమ మ. 1.30-3.00

వార్తాఫలం

మేషం: విద్యా వైజ్ఞాన రంగాలందు విస్తృత శ్రమ. ఫలితాలు పొందుతారు. ధన ప్రాప్తి యోగం.

వృషభం: మీఆలోచనలు కార్యరూపం దాల్చి కార్యసిద్ధిని ప్రసాదిస్తాయి. సామాన్య ధన ప్రాప్తి.

మిథునం: కొత్త వస్త్రములు. బంధుమిత్రులతో సంతోషంగా గడుపుతారు. ఆర్థిక లాభాలు అధికం.

కర్కాటకం: విద్యా వైజ్ఞాన రంగాలందు విస్తృత శ్రమ చేస్తారు. ఫలితాలు పొందుతారు.

సింహం: వ్యాపారపరమైన ధనలాభాలు పొందుతారు. సమయస్ఫూర్తి, మెలకువ అత్యవసరం.

కన్య: విద్యా వైజ్ఞాన రంగాలలో విస్తృత శ్రమ చేస్తారు. ఫలితాలు పొందుతారు.

తుల: ఎన్నాళ్ళ నుండో కాని పనులను ఈ రోజు పూర్తిచేస్తారు. ధనాదాయం.

వృశ్చిక: విద్యా వైజ్ఞాన రంగాలందు విస్తృత శ్రమ. ఫలితాలు పొందుతారు. ధన ప్రాప్తి యోగం.

ధనస్సు: ఎన్నాళ్ళ నుంచో కాని పనులను ఈ రోజు పూర్తిచేస్తారు. ధనాదాయం.

మకరం: విద్యా వైజ్ఞాన రంగాలందు విస్తృత శ్రమ. ఫలితాలు పొందుతారు. ధన ప్రాప్తి యోగం.

కుంభం: ఎన్నాళ్ళ నుండో కాని పనులను పూర్తిచేస్తారు. ధనాదాయం.

మీనం: నూతన కార్యములకై ప్రణాళికలు తయారుచేస్తారు. సామాన్య ధనలాభాలు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ప్రభుత్వ లక్ష్యం

>> ముందుకు కొనసాగిస్తున్నట్లు బాబు పేర్కొన్నారు. అయితే స్వప్రయోజనాల కోసం ఆర్థిక నేరగాళ్ల జైలుకెళ్ళి నీతినిజాయితీ లేనివారు కూడా తనను విమర్ ్శస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్ ్తం చేశారు. అ సమయంలో ముకుమ్మడిగా మహిళలు లేచి "మీ వెంట మేమున్నాం" అని భరోసా ఇచ్చారు. అలాగే తాను పెన్షన్ల విషయంలో గతంలో అన్ని ప్రభుత్వాలు ఇస్తున్న పించన్లును ఐదురెట్లు పెంచానని ప్రతి ఒక్కరూ మూడుపూటలా తిండి తినేవిధంగానే పెంచానని ఆయన పేర్కొన్నారు. 94లక్షల డ్వాక్రా మహిళలకు పసుపు కుంకుమ క్రింద తొలివిడతగా రూ.10వేలు ఇస్తున్నామని ప్రతి చెల్లెమ్మ బాగుండాలని అన్నయ్య అభిమతం అని ఆయన నొక్కి చెప్పారు. తన చెల్లెమ్మకు ఎలాంటి ఆపద వచ్చినా ఆయన భరోసా ఇచ్చారు. ఏ ప్రిల్‌లోపు డ్వాక్రా మహిళలకు తాను ప్రకటించిన రూ.10వేలు అందజేస్తానని ప్రకటించారు. ఇప్పటివరకు పెన్ ్షన్ల విషయంలో రూ.9600కోట్లు, రెండో విడతలో రూ.13440కోట్లు అందజేస్తానని రాష్ట్ర విభజన సమయంలో అతిస్వల్ప జనాభా కల్గిన తెలంగాణాకు 54శాతం ఆదాయం వస్తే ఏపికి కేవలం 46శాతం ఆదాయం వచ్చిందని ఆయన గుర్తుచేశారు. నేడు పసుపు-కుంకుమ క్రింద పెన్షన్ల విషయంలో దేశంలోనే అగ్రగామిగా నిలిచామని బాబు గుర్తుచేశారు. అమరావతి రాజధాని నిర్మాణానికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం ప్రకటించిన విధంగా నిధులు ఇవ్వడంలేదని ఆర్థికకష్టాలు రాష్ట్రాన్ని వెంటాడుతున్న మీ పెద్దన్న రాష్ట్రాన్ని అభివృద్ధిచేస్తున్నాడని బాబు గుర్తు చేశారు. సమాజంలో 50శాతం మహిళలు పైబడి ఉన్నారని వారి సమస్యలను వారి అభిమతం అభివృద్ధి మనధ్యేయమని మీ పెద్దన్న మహిళా సంక్షేమాన్ని ధ్యేయంగా తీసుకొని పనిచేస్తున్నారని బాబు గుర్తుచేశారు. ఇక పేదల కష్టాలను గుర్తించి 26,769మందికి చంద్రన్న పెండ్లికానుకతో రూ.170కోట్లు వెచ్చించి వివాహం జరిపించానని బాబు గుర్తుచేశారు. తానెప్పుడు బడుగుల సమస్యలనే ధ్యేయంగా పెట్టుకొన పనిచేసు ్తన్నానని అది ప్రతి మహిళా గుర్తించాలని రా ష్ట్రంలోని మహిళలంతా తన తోబుట్టువులని వారి అన్నయ్యను కాపాడుకోవాల్సిన బాధ్యత చెల్లెమ్మలదేనని గుర్తుచేశారు. ఆ సమయంలో పలువురు మహిళలు లేచి బాబు కోసం అన్నయ్య అంటూ నినాదాలు చేశారు. రాజధాని రాకముందు గన్నవరంలో ఎకరం రూ.50లక్షలంటే నేడు ఏస్థాయిలో రేట్లు ఉనా ్నయనేది అందరికి తెలిసిందే. ప్రస్తుతం ఎకరం రూ.5కోట్లకు చేరిందని ఇది కేవలం మనకొత్త రాజధానితోనే అని ఆయన గుర్తుచేశారు తన హయంలో అభివృద్ధి కోసం 19కార్యక్రమాలను తీసుకొచ్చామని ఈ కార్యక్రమాల ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పెట్టుకొని పనిచేస్తున్నానని బాబు పేర్కొన్నారు. గూడు, గుడ్డ, తిండి అన అభిమతమని రానున్న రోజుల్లో ఈ రా ష్ట్రంలో పేదలేవ్వరూ ఉండకూడదని రైతును రాజుగా చేస్తానని మిషన్‌అంత్యోదయ కింద రాష్ట్రంలో 236గ్రామ పంచాయితీలకు స్వయంగా కేంద్రప్రభుత్వమే అవార్డు ఇచ్చిందన రాష్ట్ర విభజన అనంతరం కేంద్రం రాష్ట్రానికి అన్యాయం చేస్తే 11పర్యాయాలు ధర్మపోరాటం చేశామని, 29పర్యాయాలు ఢిల్లీకి వెళ్లి రాష్ట్రానికి న్యాయం చేయలని అభ్యర్థించానని కేవలం కేంద్రం ముఖ్యంగా నరేంద్రమోడీ తనమీద కోపంతో తాను సీనియర్ అని తనను అణగదొక్కడానికి ఆయన పదకంవేసి ఏపి ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని భవిష్యత్‌లో ముఖ్యంగా 2019ఎన్నికల్లో మోడీకి భంగపాటు తప ్పదని ప్రతి చెల్లెమ్మ బిజేపి చేస్తున్న అఘాయిత్యాలపై తగిన గుణపాఠం చెప్పాలని మనసారా మీ కసి తీర్చుకోవాలని జాతీయస్థాయిలో అన్ని విపక్షపార్టీలు ఏకమైయ్యాయని బాబు గుర్తుచేశారు.

1900 ఉద్యోగాలు

>> వైద్యఆరోగ్యశాఖ అధికారుల కార్యాలయాల్లో అందుబాటులో ఉంటాయని వైద్య, ఆరోగ్యశాఖ కమిషనర్ పూనం మాలకొండయ్య ఉత్తర్వులు జారీ చేశారు. 300 రుసుంను ప్రతి దరఖాస్తుకు డిడిని అభ్యర్థులు జతపరచాల్సి ఉంది ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు, మాజీ సైనిక ఉద్యోగులకు దరఖాస్తు ఫీజు చెల్లించనవసరం లేదు. రాష్ట్రంలో ఆయా జిల్లాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల వివరాలిలా ఉన్నాయి. అత్యధికంగా గుంటూరు జిల్లాలో 242, తూర్పుగోదావరి 227, పశ్చిమగోదావరి 193, కృష్ణా 168, విశాఖపట్నం 150, కర్నూలు 145, అనంతపురం 140, చిత్తూరు 182, నెల్లూరు 176, శ్రీకాకుళం 52, విజయనగరం 29, కడప 97, ప్రకాశం 99 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ప్రభుత్వం జారీ చేసిన ప్రకటనలో పేర్కొంది.

రూ.2607కోట్లతో గండికోట రిజర్వాయర్ - మంత్రి అమరనాథరెడ్డి

పెద్దపంజాణి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : మన రాష్ట్రంలో దాదాపు రూ.2607కోట్ల నిధులతో గండికోట రిజర్వాయర్ అనుసంధానంతో శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారని రాష్ట్ర పరిశ్రమలశాఖా మంత్రి అమరనాథరెడ్డి వెల్లడించారు. శనివారం చిత్తూరు జిల్లా పెద్దపంజాణి మండలంలోని రాయలపేట పంచాయతీలో గ్రామదర్శిని - గ్రామవికాసం కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆడబిడ్డలు మంచినీటి కోసం ఇబ్బందులు పడరాదని భావించి శాశ్వత పరిష్కార మార్గంగా గండికోట రిజర్వాయర్ నుండి దాదాపు రూ.2607కోట్ల వ్యయంతో ఇప్పటికే టెండర్లు పూర్తి చేశామని, ఆరు నెలల్లోపు అన్ని గ్రామాలకు శుద్ధిచేసిన మంచినీటిని పైప్‌లైన్ల ద్వారా సరఫరా చేసే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. అలాగే పసుపు కుంకుమ 2 పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ వారిలో నూతనోత్సవాన్ని నింపుతున్నామని, గతంలో నాలుగు విడతలుగా పసుపు కుంకుమ పథకం ద్వారా డ్వాక్రా సంఘంలోని సభ్యులకు ఒక్కొక్కరికి రూ.10వేలు నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమచేయడం జరిగిందని, రెండవ విడత పసుపు కుంకుమ పథకం ద్వారా రూ.10లో ఫిబ్రవరి నెలలో మొదటిగా రూ.2500, మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రెండవ విడత రూ.3500, ఏప్రిల్‌లో ఉగాది పండుగను పురస్కరించుకుని మూడవ విడత మిగిలిన రూ.4వేలు పంపిణీ చేసేలా సంబంధిత చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

డ్వాక్రా సంఘాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది చంద్రబాబునాయుడేనని, వేలాది కోట్ల వ్యయంతో బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాల ద్వారా మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అంచెలవారీగా అమలు చేస్తూ, మరోవైపు సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు.

ప్రత్యేక హోదా: రఘువీరా



శనివారం విజయవాడలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ రఘువీరా

>> టీలు ఇచ్చిన పార్టీ అభ్యర్థుల పేర్లను పిసిసి కమిటీ పరిశీలించి ఏఐసిసికి పంపుతామన్నారు. ఫిబ్రవరి నెలాఖరులోగా కేంద్ర ఎన్నికల కమిటీ అభ్యర్థులను ప్రకటిస్తారన్నారు. ప్రత్యేక హోదా భరోసా ప్రజాయాత్ర 25 ఎంపి, 84 అసెంబ్లీ నియోజకవర్గాలను కలుపుతూ నిర్వహిస్తామన్నారు. ఈ సభలకు రాహుల్, ప్రియాంకా గాంధీలను సహా కేంద్ర స్థాయి నాయకులు పాల్గొంటారన్నారు. రాహుల్ ప్రియాంకలను ఆహ్వానించేందుకు ఈనెల 4న న్యూఢిల్లీకి పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి ఉమెన్‌చాందీతో కలిసి వెళుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి కార్యదర్శి మయ్యప్పన్, పిసిసి ఉపాధ్యక్షులు తులసీరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జంగాగౌతం, సుంకర పద్మశ్రీ, ఎన్ఎన్ రాజా తదితరులు పాల్గొన్నారు.

విలీన మండలాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ

ఉపముఖ్యమంత్రి చినరాజప్ప, ఆర్థికమంత్రి యనమల

రంపచోడవరం/మారేడుమిల్లి, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త: గిరిజన తెగల అభివృద్ధ దిశగా తమ ప్రభుత్వం హితోధికంగా కృషిచేస్తూ గిరిజనులను ప్రగతిపథంలో పయనింపజేస్తుందని ఉపముఖ్యమంత్రి, హోంశాఖ మంత్రి ఎన్.చినరాజప్ప అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరంలో జూనియర్ కళాశాల నందు పేదరికం పై గెలుపు, చంద్రన్న పసుపు-కుంకుమ, ఆదరణ ఉపకరణాల పంపిణీ, పెంచిన సామాజిక భద్రత పించన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పెంచిన భద్రతా పించన్లు పండుగ వాతావరణంలో లబ్ధిదారులకు అందించాలని, అలాగే పసుపు-కుంకుమ-2 కింద 10,000 రూపాయలు మూడు విడతలుగా అందించే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టిందన్నారు. విలీన మండలాల అభివృద్ధికి కూడా అన్ని విధాల సహాయ సహకారాలు అందించి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామన్నారు. ప్రతి కుటుంబానికి రూ.10వేలు ఆదాయం నెలవారీ పొందేలా పథకాలను మిళితం చేస్తున్నామన్నారు. ఎన్‌టిఆర్ హయం లోనే గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు నెలకొల్పడం ద్వారా గిరిజనాభివృద్ధికి నాంది పలికారని ఆయన అన్నారు. రాష్ట్ర ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ మారు మూల ప్రాంతంలో ఇంత పెద్ద ఎత్తున సమావేశం నిర్వహించడం ఎంతో సంతృప్తినిచ్చిందని, అందుకు ఐటిడిఏ అధికారులను అభినందించారు. గతంలోనే చంద్రబాబు ప్రపంచ బ్యాంకు నుంచి 3,500 కోట్లు వెలుగు పథకానికి కేటాయించి పేదరిక నిర్మూలనకు నాంది పలికారని గ్రామీణ పేదరిక నిర్మూలనే లక్ష్యంగా తమప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఇటీవల పెంచిన వికలాంగ, వితంతు, వృద్దాప్య పించన్లు మూలంగా రాష్ట్ర ఖజానాకు 14వేల కోట్లు ఆర్థిక భారం పడుతోందని, ఆర్థికలోటు ఉన్న రైతులకు ఈ నెలాఖరులోగా పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయుటకు చర్యలు తీసుకున్నామన్నారు. స్థానిక శాసనసభ్యులు సమస్యలు పరిష్కారానికి పరిపూర్ణంగా కృషి చేస్తున్నామన్నారు. పసుపు-కుంకుమ కింద 7మండలాల పరిధిలో సుమారు 74కోట్లు మెగా చెక్కును రైతులకు రివాల్వింగ్ ఫండ్, బ్యాంకు లింకేజ్ కింద మెగా చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం చాయా చిత్రప్రదర్శనను తిలకించి ఆదరణ పరికరాలను లబ్ధిఆరులకు అందించి చివరిగా చింతూరు ఐటిడిఎ పరిధిలో గిరిజన మౌళికవసతుల కల్పనకు రూ.170.30 కోట్లు స్థానిక ఐటిడిఎ పరిధిలో రూ.553.85 కోట్లు విలువగల పనులకు శంకుస్థాపన శిలా ఫలకాలను ఆవిష్కరించారు. అలాగే కిర్రాబు ఆనకట్టకు రూ.50కోట్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ పేదరికం పై గెలుపు కార్యక్రమంలో జల్లా ముందంజలో ఉందని, 2016-17, 2017-18 సంవత్సరాల్లో చరిత్రలో ఎప్పుడు జరగని రీతిలో 400కి.మీ రోడ్డు కనెక్టివిటీని ప్రారంభించి మార్చి నెలాఖరునాటికి పూర్తిచేస్తామన్నారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణల ద్వారా 1000 మంది గిరిజన యువతకు ఉద్యోగాలు ఇప్పించడం జరుగుతోందన్నారు. అనంతరం మారేడుమిల్లిలో సుమారు రూ.901 లక్షలు పర్యాటనిధులతో నిర్మించిన ప్రపంచశ్రేణి ఎకో లగ్జరీ కాటేజిలను మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఈ కాటేజీల నిర్మాణం జరిగిందని అన్నారు. ఈ ఎకో టూరిజం వల్ల గిరిజన యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. చిన్న, చిన్న దేశాలు, సింగపూరు, దుబాయి, స్విట్జర్ల్యాండ్ వంటి దేశాలు టూరిజం ద్వారా పెద్ద ఎత్తున ఆదాయం సమకూర్చు కుంటున్నాయని, ఎకో టూరిజానికి నాంది పలకడం ఆనందంగా ఉందన్నారు.

మమతకు నచ్చవా?

>> తాత్కాలిక బడ్జెట్‌లోపొందుపరిస్తే బెంగాల్‌కు ఆ పథకం అవసరంలేదని మమతా పేర్కొనడాన్ని మోడీ తప్పుపట్టారు. 2008లో కాంగ్రెస్ ఆడిన రుణమాఫీ నాటకంలా కాకుండా రైతులకు నేరుగా ఆర్థికసాయం అందించేందుకు కృషిచేస్తున్నదని పేర్కొన్నారు. ప్రతి పదేళ్లకోసారి కాంగ్రెస్‌పార్టీ రుణమాఫీని తెరపైకి తెస్తుందని, రుణమాఫీద్వారా పదేళ్లక్రితం 52 వేల కోట్లతో జనంలోనికి వచ్చారని, ప్రస్తుతం తమ ప్రభుత్వం అమలుచేస్తున్న స్కీం వల్ల వచ్చే సంవత్సరాల్లో రూ.7.50 లక్షలకోట్లు రైతాంగానికి ఖర్చుచేస్తుందని అన్నారు. 2-3 కోట్లమంది రైతులకు ఆనాడు మేలుజరిగితేనేడు దేశంలో 12 కోట్ల మంది రైతులకు మేలుచేస్తున్నామని మోడీ పేర్కొన్నారు. బెంగాల్‌లోనిమాతువా కులానికి చెందిన జాతానుద్దేశించి ప్రసంగించారు. 24పరగణాల జిల్లాలోని ఠాకూర్‌నగర్‌లో మాతువ జాతాలో పాల్గొని వారికి భారత పౌరసత్వం కల్పించేందుకు సిద్ధమేనన్నారు. 1950 ప్రాంతంలో వీరంతా బంగ్లాదేశ్‌నుంచి పశ్చిమబెంగాల్‌కు తరలివచ్చారు. గత నాలుగేళ్లుగా ముఖముఖాలుచూసుకోని నేతలు ఇపుడు కోల్‌కత్తాలో సమావేశం అయి పరస్పరం ఆలింగనం చేసుకుంటున్నారని ఎద్దేవాచేసారు. అవినీతికి వ్యతిరేకంగా తాను పోరాటంచేస్తుంటే వారంతా తనను విమర్శిస్తున్నారని పేర్కొన్నారు. పశ్చిమబెంగాల్‌లో కేంద్ర ప్రభుత్వ సంస్థల అధికారులను దర్యాప్తు చేయనీయకుండా అడ్డుకుంటున్నారని మమతాపై మోడీ ధ్వజమెత్తారు. దీదీ ఎలాంటితప్పులు చేయనిపక్షంలో ఎందుకు భయపడాలని ప్రశ్నించారు. ఎందుకు మీరు భయాందోళనలకు లోనవుతున్నారని మోడీ ప్రశ్నించారు. యుపిఎ హయాంలో తాను ఢిల్లీలో ఇంటరాగేషన్‌లో సిబిఐ కేసుల్లో తొమ్మిది గంటలపాటు సైతం వేచి ఉన్న సమయం గుర్తున్నదని ఆయన పేర్కొన్నారు. అయినప్పటికీ తానెప్పుడూ ఏజెన్సీలను దర్యాప్తు సంస్థలపై దాడులకు దిగలేదని, విమర్శించలేదని మరిన్ని ఏజెన్సీలను మరిన్ని దర్యాప్తుసంస్థలను తనపై వేయాలని ఆనాడే కోరానని మోడీ పేర్కొన్నారు. అయితే ఇపుడు వారే బిజెపి అధ్యక్షుడు పశ్చిమబెంగాల్‌కు రావడాన్ని చూసి భయపడుతున్నారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బెంగాల్‌ప్రజలు తృణమూల్ తోలాబాజీ పనున్న చెల్లించాల్సి వస్తోందని, కళాశాలల్లోప్రవేశం, ఉపాధ్యాయుల నియామకాలు వంటి వాటిలో రాష్ట్రంలో సిండికేట్‌రాజ్ నడుస్తోందని అన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY : Draw No:190 DrawDate on:02/02/19

SINGAM SERIES
1st Prize Rs.50,000/- 587167
2nd Prize Rs.7,000/- 42998
3rd Prize Rs.3,500/-
23997 27055 59603 68035 72590
73689 78256 85200 95111 98808
4th Prize Rs.200/-
0124 0498 0806 1042 1628 2319 2471
3235 4298 4346
5th Prize Rs.100/-
0624 0668 1147 4147 5431 5846 6281
6556 8061 8833
6th Prize Rs.50/-
0014 1321 3245 4405 5656 7320 8904
0170 1493 3528 4503 5669 7536 8952
0259 1798 3545 4577 5823 7627 9132
0387 2238 3549 4606 5920 7691 9216
0401 2336 3663 4609 6115 7697 9421
0422 2455 3742 4784 6587 7766 9592
0735 2616 3758 4794 6662 7802 9595
0755 2627 3789 4804 6778 7811 9812
0839 2681 3927 4889 6845 7927 9835
0882 2686 3961 5157 6892 8077 9965
0995 2699 4064 5359 6896 8163
1008 3087 4102 5470 6944 8437
1069 3194 4255 5488 7038 8508
1128 3234 4328 5517 7194 8521
1137 3239 4338 5578 7293 8721

KUIL SERIES
1st Prize Rs.50,000/- 475058
2nd Prize Rs.7,000/- 34873
3rd Prize Rs.3,500/-
00328 11370 21026 28945 32861
69885 72376 91899 97063 98166
4th Prize Rs.200/-
0253 0749 1098 1384 1491 2574 4691
4836 5885 8127
5th Prize Rs.100/-
1729 2993 3519 4379 4771 5552 6913
8842 8901 9862
6th Prize Rs.50/-
0075 0982 1918 3447 5596 7204 9348
0094 1036 1974 3531 5837 7289 9499
0168 1132 2014 3610 5862 7699 9546
0604 1162 2308 3630 6137 7765 9653
0671 1271 2351 4410 6138 7829 9664
0681 1350 2355 4500 6307 7838 9753
0709 1372 2530 4505 6348 7998 9759
0719 1373 2838 4580 6449 8039 9779
0765 1412 2847 4944 6474 8502 9893
0768 1654 2887 4980 6533 8665 9999
0782 1748 2971 5093 6569 8764
0824 1799 3000 5178 6656 9008
0830 1836 3125 5190 7094 9038
0879 1845 3364 5250 7110 9178
0917 1854 3433 5504 7179 9327

ROSA DEER DIAMOND SATURDAY : Draw No:190 DrawDate on:02/02/19

ROSA SERIES
1st Prize Rs.50,000/- 427319
2nd Prize Rs.7,000/- 50354
3rd Prize Rs.3,500/-
11570 20386 34463 38468 42651
59390 69463 72242 82005 93219
4th Prize Rs.200/-
0993 4074 4319 5516 6044 7982 8233
8875 8962 9147
5th Prize Rs.100/-
0584 0665 1667 2282 2939 4680 5071
5363 8797 9995
6th Prize Rs.50/-
0083 1560 3118 5083 6584 8071 9249
0107 1564 3155 5087 6639 8157 9388
0241 1895 3162 5195 6818 8289 9449
0294 1904 3187 5336 6829 8310 9552
0374 2153 3286 5525 6873 8340 9565
0598 2237 3361 5713 6883 8520 9605
0705 2286 3367 5748 6955 8555 9726
0825 2287 3421 5770 7264 8663 9816
0937 2406 3687 5797 7308 8736 9865
0975 2522 3869 5908 7336 8851 9917
0981 2722 3913 5914 7348 8937
1012 2743 4204 5927 7427 8963
1194 2814 4210 6051 7679 9190
1220 3047 4808 6209 7880 9204
1533 3105 5081 6498 8055 9213

DEER SERIES
1st Prize Rs.50,000/- 142989
2nd Prize Rs.7,000/- 89757
3rd Prize Rs.3,500/-
22789 25844 32078 33515 60637
62813 75036 75985 81501 90705
4th Prize Rs.200/-
0983 2812 2830 3746 5044 5183 5742
6119 6145 6585
5th Prize Rs.100/-
1258 2895 3005 4131 4429 4696 5898
6267 8829 9253
6th Prize Rs.50/-
0246 1781 3465 4901 6531 7508 8864
0365 2267 3502 5218 6619 7560 8927
0379 2326 3564 5240 6677 7749 8944
0449 2340 3800 5330 6732 7851 9074
0776 2370 3808 5434 6832 7913 9320
0823 2388 3944 5502 6843 7931 9462
0854 2414 4137 5572 6934 7976 9517
0923 2425 4217 5712 6988 8023 9686
1068 2653 4386 5714 7034 8074 9838
1390 2694 4569 5784 7108 8128 9920
1399 3103 4674 5883 7249 8280
1431 3168 4706 6014 7360 8509
1532 3249 4748 6188 7378 8511
1609 3330 4806 6243 7467 8711
1683 3405 4864 6515 7490 8859

THANGAM NALLANERAM SKILL SATURDAY
Draw No:190 DrawDate on:02/02/19

THANGAM SERIES
1st Prize Rs.50,000/- 478367
2nd Prize Rs.7,000/- 07350
3rd Prize Rs.3,500/-
01061 05878 15400 15564 26064
37456 86432 89571 92846 94007
4th Prize Rs.200/-
1179 1182 1907 2092 2284 3055 4068
5653 6084 7770
5th Prize Rs.100/-
0152 0198 1234 2123 3829 5328 5455
6283 6284 6371
6th Prize Rs.50/-
0265 1705 3751 4906 6171 7083 8951
0291 1872 3872 5007 6227 7156 8986
0324 1981 3874 5068 6230 7364 9102
0363 2090 3880 5088 6443 7407 9150
0456 2094 3897 5318 6486 7821 9172
0489 2161 3910 5385 6571 7830 9174
0610 2194 3967 5575 6583 7847 9256
0656 2243 3996 5729 6620 7912 9371
0708 2623 4020 5895 6647 7985 9512
0793 2828 4248 5905 6730 8084 9894
0952 2902 4462 5917 6852 8203
1091 3166 4529 6035 6869 8528
1181 3572 4542 6093 6973 8547
1224 3584 4681 6102 6982 8603
1484 3620 4770 6152 7004 8640

NALLANERAM SERIES
1st Prize Rs.50,000/- 751178
2nd Prize Rs.7,000/- 85049
3rd Prize Rs.3,500/-
33083 41049 43126 45961 52793
61098 61470 63031 75474 81099
4th Prize Rs.200/-
0924 1480 2037 2312 4800 5038 6786
8004 9760 9850
5th Prize Rs.100/-
0232 0736 1159 3026 3403 6162 6831
7769 9637 9968
6th Prize Rs.50/-
0167 1669 3086 4501 6037 7579 9014
0186 1778 3322 4591 6045 7682 9041
0231 1782 3355 4656 6381 7684 9138
0515 1825 3423 4720 6442 7812 9334
0826 2039 3431 4847 6526 7814 9394
0842 2072 3494 4895 6557 7902 9456
0858 2322 3748 4905 6669 7959 9479
0960 2366 3949 4931 6922 7981 9548
0988 2457 4053 4932 7061 8175 9748
0997 2487 4156 4970 7154 8272 9981
1106 2524 4195 5212 7206 8677
1400 2579 4213 5214 7209 8888
1450 2658 4295 5485 7372 8918
1469 2670 4371 5532 7420 8975
1585 3065 4419 5759 7423 8987

KUMARAN VISHNU WAVE SATURDAY
Draw No:190 DrawDate on:02/02/19

KUMARAN SERIES
1st Prize Rs.50,000/- 312588
2nd Prize Rs.7,000/- 80910
3rd Prize Rs.3,500/-
06621 09950 22864 30475 38785
46939 58467 74897 76045 99211
4th Prize Rs.200/-
0128 1964 3761 4821 5732 6221 6821
8762 9533 9845
5th Prize Rs.100/-
0371 1217 1361 2404 2609 2913 6563
6704 6895 7945
6th Prize Rs.50/-
0413 2378 3820 5452 6591 7876 9125
0500 2446 3994 5576 6750 7983 9141
0752 2450 4143 5734 6919 7996 9237
0827 2464 4467 5875 6965 8070 9246
1013 2905 4512 5933 7006 8147 9385
1190 2940 4694 5944 7267 8366 9415
1420 2941 4798 6111 7325 8541 9430
1441 3020 4837 6248 7498 8610 9540
1603 3313 4883 6259 7687 8680 9701
1626 3333 4987 6261 7706 8775 9723
1661 3467 5014 6279 7715 8790
1822 3539 5027 6289 7727 8957
1831 3651 5300 6341 7780 9007
1835 3702 5399 6516 7787 9030
2224 3731 5448 6564 7807 9058

VISHNU SERIES
1st Prize Rs.50,000/- 767583
2nd Prize Rs.7,000/- 54015
3rd Prize Rs.3,500/-
16943 26829 37010 44283 52763
61212 70160 80213 92307 99247
4th Prize Rs.200/-
0146 1078 1280 4301 5311 5639 6820
7141 7671 8180
5th Prize Rs.100/-
1330 2044 2667 3460 4003 5143 5180
5730 7150 9352
6th Prize Rs.50/-
0117 1056 2874 3855 4839 6463 8187
0197 1121 2894 3885 4848 6648 8457
0268 1249 2925 3886 4854 6692 8583
0289 1286 2950 3898 4937 6720 8708
0350 1451 2970 3988 4967 6752 8878
0352 1517 3057 4056 5109 7160 9133
0511 1720 3061 4145 5263 7255 9619
0537 1784 3204 4186 5366 7393 9665
0546 1994 3208 4273 5630 7550 9796
0626 2022 3244 4299 5783 7619 9863
0678 2045 3247 4387 5929 7666
0746 2089 3393 4446 6129 7723
0876 2111 3499 4496 6168 7798
0880 2175 3511 4533 6410 7893
1050 2400 3523 4550 6411 8041

SWARNALAXMI GOLD SATURDAY
Draw No:190 DrawDate on:02/02/19

SWARNALAXMI SERIES
1st Prize Rs.50,000/- 338703
2nd Prize Rs.7,000/- 73140
3rd Prize Rs.3,500/-
02051 02172 06088 23914 45064
62187 72767 75980 78278 85871
4th Prize Rs.200/-
2709 2863 3037 4225 4585
4811 4902 4992 6971 7689
5th Prize Rs.100/-
1071 1608 2024 5006 5117
5138 5333 6056 6402 7513
6th Prize Rs.50/-
0079 0587 1238 1991 2481 3109 3562 4523 5583 6318 6849 7662 8458 8868 9903
0209 0615 1303 2036 2683 3127 3656 4651 5599 6461 7175 7958 8629 9137 9919
0263 0785 1403 2068 2730 3336 4058 4718 5744 6679 7227 8096 8631 9149
0311 0787 1594 2226 2794 3358 4101 5051 5986 6744 7316 8108 8632 9232
0329 0897 1696 2280 2977 3480 4155 5260 6160 6800 7318 8121 8635 9298
0351 0968 1719 2288 2984 3503 4306 5285 6214 6816 7548 8126 8700 9420
0394 1197 1932 2314 3012 3546 4417 5380 6246 6828 7611 8188 8795 9813

భూసేకరణ పరిహారంకోసం

ఢిల్లీలో మహిళా రైతుల ధర్నా

నోడియా, ఫిబ్రవరి 2: ఢిల్లీలో నిర్వహించిన రైతుల ర్యాలీ సందర్భంగా ఢిల్లీ-నోయిడా ఫ్లైవే సమీపంలో మహిళా రైతులు చేతులు జోడించి పైకెత్తి నిరసన వ్యక్తం చేశారు. శనివారం ఇక్కడ ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన దాదాపు 1500 మంది రైతులు 2013 ముందు భూసేకరణకు సంబంధించిన పరిహారాన్ని పెంచాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. ఉత్తరప్రదేశ్-ఢిల్లీ అనుసంధానించే కీలకమైన మార్గాన్ని శుక్రవారం సాయంత్రం కొంతసేపు మూసేశారు. కిసాన్ ఉదయ్ అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో మీరట్ అలీగఢ్, ఘజియాబాద్, గౌతమ్‌బుద్ధ నగర్‌నుంచి రైతులు పాల్గొన్నారు. '2013లో పార్లమెంట్‌లో ఆమోదించిన మేరకు సేకరించిన భూమికి చట్టప్రకారం రావాల్సిన నష్టపరిహారంకోసం మేము ఇక్కడ ఆందోళన చేస్తున్నాం. ఆ చట్టానికి ముందే తమ భూములను సేకరించారని, కొత్త చట్టం ప్రకారం తమ అందాల్సిన ప్రయోజనాలు మరిచారని' కాలే సింగ్ అనే రైతు వాపోయాడు. తమకు అందాల్సిన నష్టపరిహారం అంశాన్ని స్థానిక అధికారులు, యంత్రాంగం ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దృష్టికి తీసుకెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ఢిల్లీకి వెళ్లడానికి నిన్న తాము ప్రయత్నిస్తే తమను మధ్యలోనే అడ్డుకున్నారని, దాంతో ఢిల్లీ-నోయిడా మార్గాన్ని దిగ్బంధించాలని తాము నిర్ణయం తీసుకున్నామని ఆయన అన్నారు.

ఉన్నతాధికారుల నుంచి సంతృప్తికరమైన సమాధానం వచ్చేవరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని ఆ రైతు అన్నారు. దాంతో గౌతమ్‌బుద్ధనగర్ కలెక్టర్ బిఎన్ సింగ్ శనివారం రైతులు కలిసి వారిని ఊరడించారు. నష్టపరిహారం విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వంతో తాను చర్చిస్తానని వారికి హామీ ఇచ్చారు. 2011లో గ్రేటర్ నోయిడాలో జాట్ల టపాబల్యం అధికంగా ఉండే భట్టాపర్సౌల్ గ్రామంలో భూసేకరణ సందర్భంగా జరిగిన అల్లర్లలో ఇద్దరు పోలీసులతో పాటు రైతులు మృతి చెందారు. అప్పటినుంచి రెండేళ్లపాటు రైతులు అల్లర్లు, ఆందోళనకు దిగి తమ నిరసనను వ్యక్తచేసారు. తర్వాత ప్రభుత్వం పునఃసమీక్షచేసి భూసేకరణ చట్టం ద్వారా రైతులకు పరిహారం మరింతగా కల్పించేందుకు వీలుగా చట్ట సవరణ చేసింది.



ఢిల్లీ-నోయిడా ఫ్లైవే సమీపంలో చేతులు జోడించి పైకెత్తి నిరసన వ్యక్తం చేస్తున్న మహిళా రైతులు

రాబర్ట్ వాద్రాకు ముందస్తు బెయిల్ మంజూరు



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: ఎఐసిసి కార్యదర్శి ప్రియాంక గాంధీ భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాకు మనీ లాండరింగ్ కేసులో ఢిల్లీ న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఫిబ్రవరి 16వరకు అరెస్టు చేయకూడదని, తదుపరి వాద్రానే ఈడి విచారణకు హాజరవుతారని ఆయన తరపు న్యాయవాది కోర్టుకు విన్నవించారు. లండన్‌కు చెందిన ఓ (1.9మిలియన్ ఫౌండ్ల) స్థిరాస్తి వ్యవహారంలో అవతవకలకు పాల్పడ్డారంటూ వాద్రాపై ఈడీ మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. ఇటీవలే వాద్రా భార్య ప్రియాంక గాంధీ తూర్పు ఉత్తరప్రదేశ్ ఏఐసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ప్రధాని నరేంద్ర మోడీ సహా పలువురు నేతల కీలక నియోజకవర్గాలు ఆమె పార్టీ బాధ్యతలు చూస్తున్న వాటిలో ఉన్నాయి. వాద్రాకు అత్యంత సన్నిహితుడు మనోజ్ అరోరా, మరో నిందితుడు ఈ కేసులో ఇది వరకే ముందస్తు బెయిలు పొందారు. ఈకేసులో అరోరాను ప్రధాన నిందితుడిగా విచారణ అధికారులు పేర్కొంటున్నారు. వాద్రాకు సంబంధించి విదేశీ ఆస్తుల వ్యవహారంలో అతని ప్రమేయం ఉన్నట్లు చెబుతున్నారు. ఈకేసుపై గతంలో వాద్రా స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీని, తనను ఇరుకున పెట్టాలనే ఉద్ధేశ్యంతోనే ప్రధాని నరేంద్రమోడీ ఈకేసులు బనాయిస్తున్నారని వాద్రా ఆరోపించారు.

గౌతమ్ ఖైతాన్‌కు ఇడి కస్టడీ పొడిగింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: అగస్టా వెస్ట్‌ల్యాండ్‌కేసులో ఢిల్లీ కోర్టు న్యాయవాదిఖైతాన్‌ను ఆరురోజుల ఇడి అధికారుల కస్టడీకి అనుమతించింది. గతంలో ఉన్న కస్టడీని మరో ఆరురోజులు పొడిగించింది. న్యాయవాది గౌతమ్ ఖైతాన్‌ను గతనెల 26వ తేదీ ఇడి అధికారులు అరెస్టుచేసి కోర్టుకు హాజరుపరిచిన సంగతి తెలిసిందే. నల్లధనం, మనీలాండరింగ్ ఆరోపణలపై న్యాయవాది గౌతమ్ ఖైతాన్‌ను అగస్టా వెస్ట్‌ల్యాండ్ కేసుకు సంబంధించి అరెస్టుచేసారు. ఖైతాన్‌ను ఈనెల 25వ తేదీనుంచి అరెస్టులో ఉంచామని, అయితే మరిన్ని వివరాలను దర్యాప్తుచేసేందుకు పోలీస్ కస్టడీకి ఇవ్వాలని ప్రత్యేక పిటిషన్ దాఖలుచేసినట్లు ఇడి అధికారులు వెల్లడించారు. సెక్షన్ 51 నల్లధన నిరోధక చట్టం, విదేశీ గుప్త ఆస్తుల నిషేధచట్టం, పన్ను విధింపుచట్టం 2015 ప్రకారం గౌతమ్ ఖైతాన్‌ను అరెస్టుచేసినట్లు ఇడి అధికారులు తెలిపారు. ఖైతాన్ లెక్కకుమించిన విదేశీ ఖాతాలను అక్రమంగా కొనసాగిస్తున్నారని వీటిద్వారా నల్లధనాన్ని పోగుచేసి విదేశీ ఆస్తులు కొనుగోలు దేశీయంగా మరికొన్నింటిలోపెట్టుబడులు పెట్టారని ఇడి అధికారులు అభియోగాలు నమోదుచేసారు. క్రిస్టియన్ మైఖేల్‌ను విచారించిన తర్వాత దర్యాప్తు అధికారులు మరికొన్ని ఆధారాలను సేకరించారు. దుబాయినుంచి గత ఏడాది డిసెంబరుచివరిలో భారత్‌కు తీసుకువచ్చిన క్రిస్టియన్ మైఖేల్‌నుఅరెస్టుచేసిన అధికారులు అగస్టా వెస్ట్‌ల్యాండ్ హెలికాప్టర్ కుంభకోణం కేసులో మరికొంత సమాచారాన్ని సేకరించడంతో గౌతమ్‌ఖైతాన్‌ను అరెస్టుచేసారు. 3600 కోట్ల విలువైన అగస్టా వెస్ట్‌ల్యాండ్ కుంభకోణంపై ఎన్‌డిఎ ప్రభుత్వం ప్రస్తుతం అవినీతి ఒప్పందాలపై విచారణచేస్తోంది.



వర్ధమాన్‌బ్యాంకు వాటాదారుల సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్మన్ శాంతిలాల్ దాగా ఇతర అధికారులు

ఈ పథకాన్ని మూడేళ్ల క్రితమే అమలుచేసుంటే రైతులకు మేలు జరిగేది: పాటిల్

హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని మూడేళ్ల క్రితం అమలు చేసి ఉంటే రైతులకు మేలు జరిగేదని జహీరాబాద్ టిఆర్ఎస్ ఎంపీ బీబీ పాటిల్ పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన స్కీమ్స్‌ను మిగతా రాష్ట్రాలతోపాటు కేంద్రం కూడా అమలు చేస్తోందన్నారు. రైతుబంధు స్కీమ్ కింద కే ంద్రం కంటే తమ ప్రభుత్వం ఎక్కువ సాయం చేస్తుందని ఆయన వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజలను ప్రక్కన పెట్టి టిఆర్ఎస్‌ను ఎలా గెలిపించారో..పార్లమెంటు ఎన్నికల్లో కూడా అలాగే గెలిపిస్తారని పాటిల్ ధీమా వ్యక్తం చేశారు. కేంద్రం ప్రవేశపెట్టిన ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిందేనన్నారు. రైతులను ఆకర్షించడానికే ఈబడ్జెట్ అని ఆరోపించారు. దక్షిణ భారత్‌లో గతంలో బిజెపికి ఎక్కువ సీట్లు ఎప్పుడు రాలేదని, ఇపుడు కూడా రావన్నారు. ఫెడరల్ ఫ్రంట్ కేంద్రంలో క్రీయశీలక పాత్ర పోషిస్తుందని బీబీ పాటిల్ వివరించారు.

బిజినెస్ టర్నోవర్‌పై వర్ధమాన్ బ్యాంకు ధీమా

హైదరాబాద్, ఫిబ్రవరి 2: వర్ధమాన్ బ్యాంకు వచ్చే ఆర్థిక సంవత్సరానికి డిపాజిట్లు రూ.100 కోట్ల లక్ష్యానికి చేరుకుంటుందని, రూ.80 కోట్లు అడ్వాన్సులుగా జారీచేయాలన్న లక్ష్యం నిర్దేశించినట్లు బ్యాంకు ఛైర్మన్ శాంతిలాల్ దాగా వెల్లడించారు. బ్యాంకు ఆధ్వర్యంలోజరిగిన పాలకవర్గ సమావేశం వాటాదారుల సమావేశంలో బ్యాంకు ప్రగతినివేదికలను ఆయన వెల్లడించారు. బ్యాంకు సంతృప్తికరమైన ఆర్థికఫలితాలు సాధిస్తోందని వెల్లడించారు. రిజర్వుబ్యాంకు మార్గదర్శక సూత్రాలను తూచా తప్పకుండా పాటిస్తోందని,సహకార సొసైటీలరిజిస్ట్రార్‌నుసైతం క్రమం తప్పకుండా నిబంధనలు అనుసరిస్తున్నదని వెల్లడించారు. బ్యాంకు బిజినెస్‌ను 2020 మార్చి నాటికి రూ.700 కోట్లకు పెంచగలమని ధీమా ప్రకటించారు. బ్యాంకు మూలధనం ప్రస్తుత సంవత్సరంలో 16 కోట్లకు పెరిగిందని, కేపిటల్ అడక్వసీ రేషియో కూడా 16.23శాతంగా నిలిచిందని అన్నారు. బ్యాంకు నిర్దేశించిన తొమ్మిదిశాతం కంటే ఎక్కువగానే ఉందని, 31.12.2018 నాటికి స్థూల నిరర్థక ఆస్తులు 2.21శాతంగా ఉన్నాయని, నికర రానిబాకీలు అసలు లేనేలేవని శాంతిలాల్ వెల్లడించారు. ఆర్‌బిఐ, తెలంగాణ రాష్ట్ర సహకార శాఖ అధికారులు తమను వెన్నంటి నిలిచినందుకు ఆయన ధన్యవాదాలు చెపుతున్నారు. జైన్ సేవా సంఘ్‌లోజరిగిన సమావేశంలో బ్యాంకు ప్రగతి మరింతపెరుగుతుందన్న ఆశాభావం వ్యక్తంచేసారు. బ్యాంకు సాంకేతికపరిజ్ఞానం పెంపొందించిందని, చిప్ ఆధారిత రూపేకార్డులు, ఎపిఐ ఆధారిత ఆర్‌టిజిఎస్, నెఫ్ట్ విధానాలను మెరుగుపరిచిందన్నారు. అలాగే వ్యక్తిపేరున చెక్కుబుక్కులు, మొబైల్ బ్యాంకింగ్, ఐఎంపిఎస్ వంటిసేవలు అమలుచేస్తున్నట్లు వెల్లడించారు. మరో రెండుశాఖలను ప్రారంభించి మరో రెండు ఎటిఎంలను సైతం వచ్చే ఆర్థికసంవత్సరంలో ప్రారంభించేందుకు నిర్ణయించినట్లు వెల్లడించారు.

జయరాం హత్యపై హైదరాబాద్‌లో విచారణ

ఆయనపై విష ప్రయోగం జరిగినట్లు పోలీసులకు ఆధారాలు?

మేనకోడలు శిఖా చౌదరిపైనే అనుమానాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన ప్రవాస భారతీయుడు చిగురుపాటి జయరాం హత్యపై ఎపి పోలీసుల విచారణ శనివారంనాడు హైదరాబాద్‌కు మళ్లింది. జయరాంను హైదరాబాద్‌లో పథకం ప్రకారం విష ప్రయోగంతో హత్య చేసి, ఆనక ఆయన శవాన్ని కారులో కృష్ణా జిల్లా నందిగామకు తరలించి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు కొందరు కుట్ర పన్నినట్లు ఎపి పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ఈ మొత్తం వ్యవహారంలో జయరాం మేన కోడలు శిఖాచౌదరి అసలు సూత్రధారిగా పోలీసులు బలంగా విశ్వసిస్తున్నారు. జయరాం ఆస్తులను కాజేసేందుకే ఆమె ఈ ఘా తుకానికి పాల్పడినట్లు అనుమానిస్తున్న పోలీసులు ఈ కోణంలోనే విచారిస్తున్నారు. ఎన్ఆర్ఐ జయరాం హత్యపై నెలకొన్న మిస్టరీని ఛేధించేందుకు ఎపి పోలీసులు నిమగ్నమయ్యారు. జనవరి 29వ తేదీ రాత్రి హైదరాబాద్ నుంచి కృష్ణాజిల్లాకు జయరాం బయలు దేరినట్లు ఆయన కుటుంబీకులు చెబుతున్నా అదే రోజు ఆయన్ను విషం ఇచ్చి చంపేసి, ఆ తరువాత కారులో శవాన్ని నందిగామకు త రలించారని పోలీసులు భావిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే కీలక ఆధారాలు సేక రించిన ఎపి పోలీసులు మరిన్ని ఆధారాల కోసం శనివారం హైదరాబాద్‌కు వచ్చారు. జయరాం తన కారులో విగతజీవిగా పడివుండడాన్ని జనవరి 30వ తేదీన ఉదయం పోలీసులు గుర్తించడం తెలిసిందే. మొదట ఇది రరోడ్డు ప్రమాదంగా భావించినా ఘటనా స్థలంలో లభించిన ఆధారాలు దీనికి భిన్నంగా వుండడంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు ఆ దిశగా విచారణ చేబట్టారు. అనంతరం దీనిపై నెలకొన్న మిస్టరీని ఛేధించేందుకు నాలుగు బృందాల పోలీసులు హైదరాబాద్‌కు రాగా ఇందులో ఒక బృందం ఈ కేసులో సూత్రధారిగా అనుమానిస్తున్న జయరాం మేన కోడలు శిఖా చౌదరి ఇంటి వద్దకు వెళ్లి సోదాలు నిర్వహించింది. ఆమె ఇంట్లో కొన్ని పత్రాలను తీసుకుని అక్కడున్న బంధువులను, సహాయకులను విచారించింది. మరో బృందం శిఖా చౌదరిని ప్రత్యేక వాహనంలో కృష్ణా జిల్లా నందిగామకు తరలించింది. ఇంకో బృందం జనవరి 29వ తేదీన జయరాం బసచేసిన బంజారాహిల్స్‌లోని దస్‌ఫల్లా హోటల్‌కు వెళ్లి అక్కడి సిసి టివిల్లో వున్న ఫుటేజిలను పరిశీలించి అందులో జయరాం రాకపోకలు, ఆయనతో వచ్చిన వారి ఫోటోలను సేకరించింది. దీంతో పాటు హోటల్ నిర్వాహకులను ప్రశ్నించింది. దస్‌ఫల్లా హోటల్‌కు జయరాం ఎప్పుడు వచ్చారు...? ఆయన వెంట ఎవరున్నారు...? హోటల్ గదిని ఎవరు బుక్ చేశారు...? ఎందుకోసం బుక్ చేశారు...? అనే అంశాలపై ప్రత్యేక బృందం పోలీసులు హోటల్ నిర్వాహకులను ప్రశ్నించి వివరాలను సేకరించింది. దస్‌ఫల్లా హోటల్‌కు ఓ యాంకర్ వచ్చినట్లు వస్తున్న వార్తలపైనా పోలీసులు ఆరా తీయ సాగారు. ఆ యాంకర్‌కు జయరాం ఆరు లక్షల రూపాయలు ఇచ్చినట్లు వస్తున్న వార్తల్లో నిజానిజాలు ఏ మేరకు వున్నాయనే అంశంపైనా ఎపి పోలీసులు ఆరా తీస్తున్నారు. కాగా హత్యకు గురైన రోజు రాత్రి జయరాం మేన కోడలు శిఖా చౌదరి, దస్‌ఫల్లా హోటల్‌కు ఎందుకు వచ్చారనే అంశంపైనా పోలీసులు ఆరా తీస్తున్నారు. కాగా జయరం చనిపోయిన విషయం తెలిసిన తరువాత జనవరి 30వ తేదీ ఉదయం శిఖా చౌదరి హైదరాబాద్‌లోని జయరాం ఇంట్లోకి హడావిడిగా చొరపడడం, ఈ సందర్భంగా అక్కడి సెక్యూ రిటీ గార్డులపై దౌర్జన్యం చేయడం వంటి అంశాలను పోలీసులు తీవ్రంగా పరిగణించారు. ఇంట్లోని లాకర్లను శిఖా చౌదరి బద్దలు కొట్టేందుకు ప్రయత్నించడం, దీనిని గార్డులు అడ్డుకోగా, ఇదే సమయంలో ఫోన్ రావడంతో ఆమె వెను దిరిగిన విషయాన్ని పోలీసులు పరిశీలించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌కు వచ్చిన ఎపి పోలీసులు జయరాం ఇంటి వద్ద వున్న గార్డుల వాంగ్మూలం తీసుకున్నారు. ఇదే సమయంలో జయరాం వ్యక్తి గత సహాయకులు, గన్‌మెన్‌ల వాంగ్మూలం కూడా తీసుకున్నారు. మరోవైపు జయరాం మృతదేహం నీలం రంగులో మారడంతో ఆయనపై విష ప్రయోగం జరి గిందని పోలీసులు భావిస్తున్నారు.

ఎమర్జెన్సీ విధించే పరిస్థితి ఏర్పడింది: ట్రంప్

వాషింగ్టన్: సరిహద్దు గోడ వివాదంలో అగ్రరాజ్యం అమెరికాలో ఇటీవల 35రోజుల పాటు ప్రభుత్వం స్తంభించిపోయింది. షట్‌డౌన్‌పై డెమోక్రాట్ల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో దాన్ని తాత్కాలికంగా ఎత్తివేశారు. అయితే ప్రస్తుతం తాము ఎమర్జెన్సీకి దగ్గరవుతున్నామని ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది. ఈవిషయంలో ఓ మీడియాతో మాట్లాడిన ట్రంప్...మెక్సికో సరిహద్దులో గోడ నిర్మించేందుకు నిధులు కావాలంటే అత్యవసర పరిస్థితిని విధించాల్సిన అవసరం ఉందని, ప్రస్తుతం అందుకు దగ్గరగా ఉన్నామని పేర్కొన్నారు. సరిహద్దు భద్రతపై డెమోక్రాట్లతో చర్చలు జరపడం అంటే సమయాన్ని వృథా చేసుకోవడమే అని విమర్శించారు. ప్రతినిధుల సభ స్పీకర్ నాన్సీ పెలోసీ చెడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సరిహద్దులో భద్రత పెంచాల్సిన అవసరం ఉందని ఆమెకు తెలిసినా ఆ విషయం పట్టించుకోవట్లేదన్నారు.

మోడీ టైమ్ దగ్గరపడింది: మమత ధ్వజం



కోల్‌కత్తా, ఫిబ్రవరి 2: దేశంలో ప్రధాని మోడీ కాలం పూర్తవుతోందని, నెలరోజుల్లోనే ప్రజలు ఆయన్ను తిప్పికొడతారని, అందువల్ల ఆయన అధికారం వీడేందుకు ఇప్పటినుంచే సిద్ధం అవుతున్నారని మానసికంగా సిద్ధం అవుతున్నట్లు తెలుస్తున్నదని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్కొన్నారు. ప్రధాని మోడీ దుర్గాపూర్, ఠాకూర్‌నగర్‌లలోని ర్యాలీల్లో ప్రసంగించిన వెనువెంటనే తనపై చేసిన విమర్శలకు ధీటుగా స్పందించారు. ఆయన పదవీకాలం పూర్తవుతోందని, అయినా పద వినే పట్టుకుని వేలాడాలని మానసికంగా తహ తహలాడుతున్నారన్నారు. ఒక టివిఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మమతా మాట్లాడుతూ ప్రధాని మోడీచేసిన విమర్శలకు ఎదుర దాడిచేసారు. 2002 గుజరాత్ దాడులే మోడీ మానసిక స్థితికి నిదర్శనమని పేర్కొన్నారు. గతనెల 19వ తేదీ కోల్‌కత్తాలో జాతీయ స్థాయి ప్రతిపక్ష పార్టీలనేతలతో సదస్సు నిర్వహించిన తర్వాత ప్రధాన మంత్రిని ఎవరు వ్యతిరేకించినా వారిపై దర్యాప్తులకువిచారణలకు ప్రభుత్వ సంస్థలను దుర్వినియోగంచేస్తోందని ధ్వజమెత్తారు. తానేమైనా తప్పుచేస్తే ఇంటరాగేషన్, విచారణలకు భయపడాల్సి ఉంటుందని, ఇపుడు తానెందుకు భయపడాలని ఆమె ప్రశ్నించారు. తొమ్మిది గంటలపాటు తనను విచారించినా తనకు భయంలేదని ఆమె పేర్కొన్నారు. మోడీ తనపై వేసిన విమర్శలకు ప్రతిగా ఆమె సమాధానం చెప్పారు. గుజరాత్‌లో దాడులు జరిగిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించిన ఆయన నిందితుడు అయినందుననే ఆయన్ను సిబిఐ ప్రశ్నించిందని, కేవలం దాడుల కారణంగానే ఆయన్ను అదుపులోనికి తీసుకుని ప్రశ్నించిందని, ఇపుడు అదే ఏజెన్సీలను ఇతరులను ఇంటరాగేషన్ చేసేందుకు వినియోగిస్తున్నారని ధ్వజమెత్తారు. మోడీది నిజమైన నియంతృత్వ పోకడ అని దర్యాప్తు సంస్థల సాయంతోప్రతి ఒక్కరినీ తన గుప్పిట్లోనికి తీసుకోవాలని చూస్తున్నారన్నారు. ఆయనకు దేశంలో మిత్రులు లేరని,ఫ్యాషన్‌పై మోజుఎక్కువని ఎద్దేవాచేసారు. అన్నివిధాలా అసమర్థుడని, టెలిప్రమోటర్ల సాయంతోనే ప్రసంగాలు చేస్తారని ఆయనకు భాషకూడా రాదని పేర్కొన్నారు. రాష్ట్రంలో రోడ్లు, రైల్వేలు, ఆరోగ్యరంగాల్లో కేంద్రం చేపట్టిన ప్రాజెక్టుల అమలును బెంగాల్ రాష్ట్రం అడ్డుకుంటున్నదన్న ఆరోపణలను ఖండించారు. కేంద్రం ఇపుడు లోతైన సముద్రజలాల ఓడరేవును ఎందుకు అడ్డుకుంటున్నదని, డియోచా పచమి బొగ్గుగనుల ప్రాజెక్టును ఎందుకు నిలిపివేసిందని ప్రశ్నించారు. శారద, నారదలకు ఎలాంటి ఆధారాలు లేవని, నారద ఒక తంత్రి వంటిదని పేర్కొన్నారు. ఈ నారదులిద్దరూ ఎన్నికలకోసం వేలాది కోట్ల రూపాయలను వెచ్చించేందుకు సిద్ధం అవుతున్నారని, ప్రభుత్వ ప్రాజక్టులు అడ్డుకుంటున్నారన్న అభియోగాలను రాష్ట్రాలపై వేస్తున్నారని ఆరోపించారు.



జన్ ఆక్రోష్ ర్యాలీలో కుష్వాహాకు గాయాలు

పాట్నా, ఫిబ్రవరి 2: రాష్ట్రీయ లోక్‌సమతాపార్టీ (ఆర్‌ఎల్‌ఎస్‌పి) పార్టీ ఛీఫ్ ఉపేంద్ర కుషా ్వహా నిర్వహించిన జనాక్రోష్ ర్యాలీలో పోలీస్ లాఠీఛార్జికి గాయాలు అయ్యాయి. శనివారం పార్టీ నిర్వహించిన ర్యాలీపై పోలీసులు లాఠీచార్జిచేయడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. నితీష్‌కుమార్ ఆజ్ఞులమేరకే పోలీసులులాఠీచార్జిచేసి దౌర్జన్యంచేసారని కుష్వాహా ఈసందర్భంగా ఆరోపించారు. తనను తలపై బలంగా కొట్టారని, తన సహచరులకుసైతం తీవ్ర గాయాలయ్యాయని కుష్వాహా ఆరోపించారు. ఆర్‌ఎల్‌ఎస్‌పి నిర్వహించినజన్‌ఆక్రోష్ ర్యాలీ సందర్భంగా పోలీసులు అకారణంగా లాఠీఛార్జిచేసారని ఆయన పేర్కొన్నారు. ఈ కుట్రవెనుక సూత్రధారి బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ అని పేర్కొన్నారు. గడచిన కొన్ని నెలలక్రితం వరకూ నితీష్‌కుమార్‌ప్రభుత్వంలో కుషా ్వహా మిత్రపార్టీగా కొనసాగిన సంగతి తెలిసిందే. ఇటీవలే పార్టీతో విబేదించి కుష్వాహా వేరుకుంపటి పెట్టుకున్నారు. తన పార్టీని అవమానిస్తున్నారన్న అభియోగాలు నితీష్‌పైచేసినసంగతి తెలిసిందే.

జంతర్‌మంతర్ వద్ద భారీ ప్రదర్శన

పార్లమెంటులో బిసి బిల్లు పెట్టాలని డిమాండ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: పార్లమెంటులో బిసి బిల్లుపెట్టి చట్టసభల్లో బిసిలకు 50% రిజర్వేషన్లు పెట్టాలని, బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, ప్రైవేటు రంగంలో ఎస్సీ,ఎస్టీ, బిసిలకు రిజర్వేషన్లు పెట్టాలని డిమాండ్ చేస్తూ జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీలో పార్లమెంటు వద్ద వద్ద భారీ ప్రదర్శన జరిపారు. ఓట్లుబిసిలవి..సీట్లు అగ్రకులాలకా?..రాజ్యాధికారంలో వాటా కావాలి' అంటూ నినాదాలు చేశారు. ఈ ప్రదర్శనకు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, రాజస్తాన్, ఢిల్లీకి చెందిన కార్యకర్తలు పెద్దఎత్తున హాజరైనారు. ఈ మహాధర్నా-భారీర్యాలీతో జాతీయ బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ కృష్ణ, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేష్, బిసి జెఎసి ఛైర్మన్ నీరడి భూపేష్‌సాగర్, ఎన్‌సిపి రాష్ట్ర అధ్యక్షుడు సామల రవీందర్, మద్విరాజ్, మహేందర్ కేసరి, శేషగిరి రావు తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిన అగ్రకులాలకు ఒకరోజులో బిల్లు పెట్టి అఘమేఘాల మీద 10% రిజర్వేషన్లు పెట్టారు కానీ బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు పెట్టాలని 30 ఏళ్లుగా పోరాడుతున్నా ఇంతవరకు ఏ రాజకీయ పార్టీ పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాజ్యాంగ రచన సమయంలోనే బిసిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ సామాజిక రంగాల్లో రిజర్వేషన్లు పెడితే ఎంతో ప్రగతి జరిగేదన్నారు. కులతత్వం, కనీస స్థాయికి వచ్చేదన్నారు.



జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తున్న బిసి నేతలు

5న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హైదరాబాద్ రాక

13న నిజామాబాద్‌కు అమిత్‌షా

హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో బిజెపిని బలోపేతం చేసేందుకు ఆ పార్టీ జాతీయాధ్యక్షుడు అమిత్ షా నిజామాబాద్ పర్యటన చేయనున్నారు. ఈనెల 13వ తేదీన నిజామాబాద్‌లో అమిత్ షా పర్యటిస్తారని ప్రకటించిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్ మాధవ్ మీడియాతో మాట్లాడారు. పార్టీని బలోపేతం చేయడం కోసం నాయకులు పర్యటిస్తారని, వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి విజయ పతాకం ఎగురవేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలందరూ మోడీని మళ్లీ ప్రధానిగా చూడాలనుకుంటున్నారన్నారు. కేంద్ర బడ్జెట్ ప్రజలందరికీ ఆమోదయోగ్యమైందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి డబుల్ ధమాకా బడ్జెట్ వస్తుందని..మోడీకి ధీటైన నాయకుడు ఏ పార్టీలోనూ లేడని , మహాకూటమిలు మోడీ ఏం చేయలేవంటూ రామ్‌మాధవ్ ధీమా వ్యక్తం చేశారు. కాగా ఈనెల 5న కేంద్ర జలవనరులు, ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ హైదరాబాద్ పర్యటనకు రానున్నట్లు బిజెపి వర్గాలు తెలిపాయి.

హీరా గ్రూపు అధినేత్రి నౌహీరా షేక్‌ను కస్టడీలోకి తీసుకున్న పోలీసులు




నౌహీరా షేక్‌ను కస్టడీలోకి తీసుకుంటున్న పోలీసులు

సైదాబాద్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: చంచల్‌గూడ మహిళా కారాగారంలో ఉన్న హీరా గ్రూపు అధినేత్రి నౌహీరా షేక్‌ను విచారణ నిమిత్తం కోర్టు అనుమతితో కూకట్ పల్లి పోలీసులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. గొలుసుకట్టు వ్యాపారం పేరిట హీరా గ్రూపు సంస్థ అధినేత్రి నౌహీరా షేక్ దాదాపు ఆరువేల కోట్ల మోసానికి పాల్పడినట్లు అభియోగాలు ఉన్నాయి. దీనిపై తెలంగాణాతో పాటు ఆంధ్ర ప్రదేశ్‌లోని వివిధ పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదై ఉనా ్నయి. ఇదే విషయంలో సిబిసిఐడి పోలీసులు ఇప్పటికే ఆమెను విచారించిన సంగతి విదితమే. కాగా చంచల్‌గూడ మహిళా కారాగారంలో ఉన్న నౌహీరా షేక్‌ను అయిదు రోజుల కస్టడీకి కోర్టు పోలీసులకు అనుమతిని ఇచ్చింది. దీంతో సైబరాబాద్ పోలీసులు శనివారం ఆమెను విచారణ నిమిత్తం తమ కస్టడీలోకి తీసుకున్నారు. గొలుసుకట్టు వ్యాపారంలో రూ.6వేల కోట్ల డిపాజిట్లు, దేశవ్యాప్తంగా 1.35లక్షల మందికి పైగా వినియోగదారులు ఉన్న హీరా గ్రూపు క్రమంగా చెల్లింపుల విషయంలో డిపాజిటర్ల నమ్మకం కోల్పోవడంతో వారు పోలీసులను ఆశ్రయించారు. తెలంగాణా, ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశ వ్యాప్తంగా అనేక చోట్ల కేసులు నమోదయ్యాయి.

తెలుగు రాష్ట్రాల్లో బరి తెగించిన వైట్ కాలర్ నేరగాళ్లు

ఇక వైట్ కాలర్ నేరగాళ్ల బరితెగింపులో పోలీసు విభాగాల వైఫల్యం ఇలావుంటే ఈ తరహా గోల్‌మాల్ వ్యవహారంలో బ్యాంకింగ్, ఐటి రంగ అధికారులు ఘోరంగా విఫలమయ్యారని చెప్పాలి. 2016 నవంబర్‌లో బడా నోట్ల రద్దు తరువాత బ్యాంకుల్లో జరిగే అన్ని అనుమాన లావాదేవీలపై ఓ కన్నేసి వుంచుతామని స్వయంగా రిజర్వ్ బ్యాంక్ అధికారులే అనేకసార్లు మీడియా సమావేశం నిర్వహించి మరీ వెల్లడించినా వైట్ కాలర్ నేరగాళ్ల రాత్రికి రాత్రి బ్యాంకు ఖాతాలు తెరిచి వాటిలో కోట్లాది రూపాయల లావాదేవీలు నిర్వహించి నెల రెండు నెలల వ్యవధిలోనే వాటిని మూసివేస్తున్న వైనంపై ఐటి, బ్యాంకింగ్ రంగ అధికారులు గమనించక పోవడం అతి పెద్ద వైఫల్యంగా చెప్పాలి. ఇందులో మొదటగా



హైదరాబాద్‌లో వెలుగు చూసిన 30 శాతం డిస్కౌంట్ కార్ల విక్రయం స్కాంలో బ్యాంకుల అధికారుల వైఫల్యంపై పోలీసులు తొలిసారిగా విమర్శలు చేయడం గమనార్హం. ఈ గోల్‌మాల్‌లో ప్రధాన నిందితుడైన ఆకాష్ దేవ్ ఒక్కడే ఆరు ఖాతాలను, అతని మిత్రులు మూడు అంతకు ఎక్కువ ఖాతాలు కలిగి వున్నా దీనిపై బ్యాంకు, ఐటి అధికారులకు అనుమానం రాలేదు. అన్ని ఖాతాలలో కేవలం ఏడాది వ్యవధిలో కోట్లాది రూపాయల లావాదేవీలు జరిగాయి. వీరంతా ఖాతాలు తెరిచినపుడు వెయ్యి నుంచి ఐదు వేల రూపాయల బ్యాలెన్స్ మాత్రమే వుండగా ఏడాదిలోపు కోట్లాది రూపాయలు ఎలా లావాదేవీలు నడిపారనే దానిపై ఆరా తీయడంలో బ్యాంకుల అధికారులు పూర్తిగా విఫలమవగా ఆఖరుకు దీనిపై ఐటి అధికారులు కూడా సమాచారం సేకరించలేక పోయారు. బ్యాంకుల్లో జరిగే భారీ లావాదేవీలపై నిరంతం ఓ కన్నేసి వుంచే ఐటి అధికారులు కూడా ఈ స్కాం గురించి పసిగట్టలేక పోవడం గమనార్హం.

తెలుగు రాష్ట్రాల్లో వైట్ కాలర్ నేరగాళ్ల బరితెగించారు. ఉమ్మడి ఎపి హయాంతో పోలిస్తే ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల పోలీసు విభాగాలు దేశంలోనే బలమైన విభాగాలుగా గుర్తింపు పొందినా వైట్ కాలర్ నేరగాళ్ల వరుస దోపిడీలు మాత్రం ఆగడం లేదు. ప్రతీఏటా అక్షరాల 10,000 కోట్ల ప్రజాధానాన్ని లూటీ చేస్తున్న మోసగాళ్ల ప్రజలను నిలువునా ముంచుతూ పోలీసు వ్యవస్థలను సవాల్ చేసే స్థాయికి ఎదగడం అన్ని వర్గాలను ఆశ్చర్యానికి గురిచేయసాగింది. ఓవైపు అధిక వడ్డీల పేరిట అమాయకులను ముంచుతుండగా మరోవైపు మల్టీ లెవల్ స్కీంలు బీద, మధ్య తరగతి ప్రజలకు టోకరా వేస్తుండగా ఇంకోవైపు రకరకాల వ్యాపారాల పేరిట దోచుకుంటున్న కంపెనీల గోల్‌మాల్ వ్యవహారాలు నిరంతరం కొనసాగుతూనే వుండడం చెప్పుకోదగ్గ అంశం. మరోవైపు ఈ తరహా మోసగాళ్లపై నిరంతరం నిఘా వుంచాల్సిన నిఘా విభాగాలు మొద్దు నిద్రలో వుండగా ఆయా ప్రాంతాల పోలీసులు చోద్యం చూస్తుండడం మరో ఎత్తుగా చెప్పాలి. ప్రజలను మోసం చేసే సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవడంలో పోలీసులు విఫలమవుతుండడం వల్లే మోసగాళ్ల అదే పనిగా మోసాలను కొనసాగిస్తున్నారని న్యాయ నిపుణులు చెబుతున్నారు. కొన్ని సందర్భాలలో మోసాలు చేసిన సంస్థలకు చెందిన వ్యక్తులు పట్టుబడుతున్నా వారి వద్ద దోచుకున్నదాంట్లో పది శాతం కూడా లభించకపోవడంతో పోలీసులు కూడా ఏమీ చేయలేకపోతున్నారు. మరోవైపు వైట్ కాలర్ నేరగాళ్ల తమ లావాదేవీలన్నీ బ్యాంకుల ద్వారానే నిర్వహిస్తున్నా వీటిపై బ్యాంకింగ్, ఐటి విభాగాల అధికారులు కనీస సమాచారం కూడా సేకరించలేకపోవడం మరో వెలితిగా చెప్పాలి. తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం ఎక్కడ చూసినా వైట్ కాలర్ నేరగాళ్ల గురించే చర్చ జరుగుతుందంటే అతిశయోక్తి కాదు. పట్టణాలు మొదలుకొని పల్లెల వరకు వైట్‌కాలర్ నేరగాళ్ల చాపకింద నీరులా వ్యాపించి మాఫియా స్థాయికి చేరుకోవడం తీవ్రంగా పరిగణించాల్సిన అంశంగా చెప్పాలి. తమ రాష్ట్రంలో నేరాలు తగ్గాయని ఓవైపు ఇరు రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారులు గొప్పలు చెబుతుండగా మరోవైపు వైట్‌కాలర్ నేరగాళ్ల రోజుకోచోట అమాయకులను ముంచుతూనే వుండడం ఆయా ప్రాంతాల పోలీసులకు తలపోటుగా మారుతోంది. మోసాలు, గోల్‌మాల్ అంశాలపై

డి. మురళీధర్ అమర్‌నాథ్

అప్రమత్తంగా వుండాలని, ఎవరినీ గుడ్డిగా నమ్మవద్దని ప్రజలను పదేపదే కోరుతూ, దీనిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న పోలీసుశాఖ ఇదే సమయంలో మోసగాళ్ల భరతం పట్టేందుకు ముందస్తు ప్రణాళికలు అమలు చేయకపోవడం వల్లే మోసగాళ్లు, నేరగాళ్ల బరితెగిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వైట్ కాలర్ నేరగాళ్ల ఇంతకు ముందు హైదరాబాద్ కేంద్రంగానే నేరాలు చేస్తుండగా ఇప్పుడు అన్ని పట్టణ కేంద్రాలతో పాటు పల్లెల్లోనూ మోసాలకు తెరలేపడం గమనార్హం. తెలివైన వారు తమకన్నా



తక్కువ తెలివి కలిగిన వారిని మోసం చేయడం చాలా సులభం అనే సూత్రాన్ని పక్కాగా అమలు చేస్తున్న మోసగాళ్లు, మోసకారి సంస్థలు ఎక్కడ పడితే అక్కడ మోసాలు చేస్తూ ప్రజలను నిండా ముంచుతున్న ఘటనలు నిత్యకృత్యంగా మారడం విశేషం. ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకుంటున్న వైట్‌కాలర్ నేరగాళ్లు, కొన్ని బడా కంపెనీలు అనేకరకాల ఎత్తుగడలతో మోసాలకు పాల్పడుతున్న తీరు అన్ని వర్గాలను ఆశ్చర్యానికి గురిచేయ సాగాయి. గతంలో వున్న పరిస్థితులతో పోలిస్తే ప్రస్తుతం అనేక విషయాలు మీడియా ద్వారా తెలుసుకునే వీలున్న సమయంలో కూడా అమాయకులు, అత్యాశపరులు నిండా మునుగుతుండడం, ఆనక తాము మోసపోయామని లబోదిబోమంటూ సహాయం చేయాలని పోలీసుల వద్దకు వస్తుండడం రోజువారి వ్యవహారంగా మారింది. ఇదే సమయంలో మోసగాళ్ల ఆగడాలను ముందుగానే తెలుసుకునే వీలున్న సమయంలో కూడా ఆయా విభాగాల అధికారులు ఘోరంగా విఫలమవడం మరింత షాక్‌గా చెప్పాల్సి వుంది. గతంతో పోలిస్తే తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం పోలీసు విభాగాలు ఎంతో బలోపేతం అయ్యాయని కాదనలేని వాస్తవం. ఇరు రాష్ట్రాలలో ఇదివరకటితో పోలిస్తే ప్రస్తుతం కొంత ఎక్కువ గానే సిబ్బంది వున్నారని చెప్పాలి. ఇదే సమయంలో నేరాల నివారణ, నిఘా విభాగం కోసం ప్రత్యేకంగా కొందరు సిబ్బందిని కేటాయించారు. ఈ రెండు విభాగాలకు తగినన్ని వాహనాలు, సాధనా సంపత్తిని కూడా ప్రభుత్వాలు సమకూర్చాయి. వాస్తవం చెప్పాలంటే గతంతో పోలిస్తే నిఘా విభాగాలలో అత్యంగ ముఖ్య మైన నేర నివారణ విభాగాలు చాలా మెరుగు పడ్డాయి. ఈ రెండు విభాగాలు ఆయా ప్రాంతాలలో జరిగే, జరు గుతున్న నేరాలతో పాటు భవిష్యత్తులో నేరాలు జరిగేందుకు ఆస్కారం వున్న విషయాలపై ప్రత్యేకంగా దృష్టి సారించి వీటిపై ఆయా ప్రాంతాల పోలీసులను అప్రమత్తం చేయడంతో పాటు ఉన్నతాధికారులకు సమాచారం అందించి, ప్రజలను అప్రమత్తం చేయాల్సి వుంది. దీని వల్ల మోసగాళ్ల ఆగడాలను ముందుగానే గుర్తించే అవకాశం వుండడంతో పాటు వారిని వెంటనే అరెస్టు చేసేందుకు వీలుంటుంది. దీనివల్ల ప్రజలు మోసపోకుండా చూసేందుకు వీలుంటుంది. అయితే ఈ రెండు విభాగాలు పంట పొలాల్లో దిష్టి బొమ్మల మాదిరిగా మారాయని విమర్శలు వున్నాయి. గడచిన కొంత కాలంగా జరుగుతున్న మనీ సర్క్యులేషన్ మోసాలు, లాటరీ చీటింగ్‌లు, మల్టీలెవల్ మార్కెటింగ్ మోసాలు, క్యూనెట్ మోసాలు, ఫారెక్స్ చీటింగ్‌లు, చిట్‌ఫండ్ మోసాలు, ఇతరత్రా అంశాల కారణంగా లక్షలాది మంది నిండా మునుగుతున్నా వీటిపై ఈ రెండు విభాగాలు కనీస సమాచారం సేకరించలేకపోవడం ఇందుకు నిదర్శనంగా చెప్పాలి. గత ఏడాది మే నెలలో హైదరాబాద్‌లో 30 శాతం తక్కువ ధరలకు ఖరీదైన కార్లు ఇస్తామని నమ్మించి కొందరు మోసగాళ్ల 250 మందిని 58 కోట్ల రూపాయలకు పైగా మోసం చేయగా దీనికి భిన్నంగా బీద, మధ్య తరగతి మహిళలే లక్ష్యంగా చేసుకుని నెల్లూరుకు చెందిన కొందరు మోసగాళ్ల నగర శివార్లలోని కూకట్‌పల్లిలో కరక్కాయల పొడి వ్యాపారం పేరిట వేలాది మందిని నిలు వునా ముంచి ఐదు కోట్ల రూపాయలను దండుకుని ఉడాయించిన వైనం నేర నివారణ, నిఘా విభాగాల వైఫల్యాలకు పరాకాష్టగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇదే సమంలో ఖమ్మంలో హ్యాపీ ఫ్యూచర్స్ అనే మరో సంస్థ అమాయకులకు పది కోట్ల రూపాయల టోపీ పెట్టడం, కూకట్‌పల్లి కేంద్రంగా మరో సంస్థ కొత్తరకం వ్యాపారం పేరిట జిల్లాలలో ఏజెన్సీలు ఇస్తామని నమ్మించి తెలుగు రాష్ట్రాలలోని పలుచోట్ల వందలాది మంది నుంచి 20 కోట్ల రూపాయలను వసూలు చేసి బోర్డు తిప్పేసింది. ఇదే విధంగా కర్నూలులో వెలుగు చూసిన మల్టీ లెవల్ మోసం బారిన పడ్డ అమాయకులు పది కోట్ల రూపాయల మునిగారు. దీని తరువాత బేగంపేట్ కేంద్రంగా పనిచేస్తున్న ప్రైవేటు చిట్‌ఫండ్ సంస్థ వెయ్యి మందిని పది కోట్ల రూపాయలకు పైగా ముం చింది. ఈ ఘటనల తరువాత తాజాగా రాచ కొండ పరిధిలో రట్టయిన వేరు శనగకాయల యం త్రాల మోసం బారినపడిన అమాయ కులు వంద కోట్ల రూపాయలు కోల్పోయారు. ఇదిలావుండగా తలుగు రాష్ట్రాల పోలీసు విభాగాల్లో ముందస్తు వ్యూహం లోపించడం వల్లే వైట్ కాలర్ నేరగాళ్ల రెచ్చిపోయేందుకు ఊతం ఇస్తుందనే వాదనలు బలంగా వున్నాయి. మోసాలు చేసే వ్యక్తులు, సంస్థలు ఒక పద్ధతి ప్రకారం నెలల తరబడి తమకు తోచిన ప్రాంతాలలో కార్యాలయాలు తెరిచి వ్యాపారాల పేరిట మోసాలు చేస్తున్నా దీనిపై ఆయా ప్రాంతాలలోని నిఘా విభాగం కానీ నేర నివారణ విభాగం పోలీసులు కానీ కనీస సమాచారం సేకరించకలేకపోవడం పోలీసు శాఖ తరపున అతిపెద్ద వెలితిగా చెప్పాలి. ఉదాహరణకు కూకట్‌పల్లిలో ఆరు నెలల క్రితం వెలుగుచూసిన కరక్కాయల మోసం, రాచకొండలో తాజాగా వెలుగు చూసిన వేరుశనగ కాయల యంత్రాల మోసం, ఖమ్మంలో రట్టయిన హ్యాపీ ఫ్యూచర్ గోల్‌మాల్, కర్నూలులో వెలుగు చూసిన మరో ఘరానా మోసాలను పరిశీలిస్తే ఇందులో నిందితులుగావున్న వారు మొదట పథకం ప్రకారం ఆయా ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఇదే సమయంలో స్థానిక టీవి ఛానళ్లలోనూ మోసపూరిత ప్రకటనలు ఇచ్చారు. ఆయా ప్రాంతాలలో దిన పత్రికలు పంచే ఏజెంట్ల సహకారంతో పత్రికల్లో చిన్నపాటి కరపత్రాలను వుంచి ఇవి అందరికి అందేలా చేశారు. ఆనక మోసాలకు దిగి అమాయకులను నిండా ముంచారు. ●

రగులుతున్న కుంపటి

కర్ణాటక

కోనేటి రంగయ్య

సంకీర్ణ ప్రభుత్వాలు ఎలా ఉండరాదని చెప్పడానికి కర్ణాటక రాష్ట్ర సర్కార్‌ను ఎప్పటికీ దేశంలో ఉదహరించుకోవచ్చు. రోజు ఏదో ఒక సమస్యతో కర్ణాటక ముఖ్యమంత్రి కుమార స్వామికి కంటికి కునుకు రావవడం లేదు. రాష్ట్రంలో రాజకీయ కుంపటి చల్లారకపోగా మరింత రుగులుతున్నది. తాజా రాజకీయాలు జెడిఎస్‌లోనూ చీలిక తప్పదనేవిధంగా పరిస్థితులు మారుతున్నాయి. కాంగ్రెస్‌లో అసంతృప్తి వర్గాలు ఇప్పటికే బిజెపితో చేతులు కలిపేందుకు సిద్ధంగా ఉన్నట్లుగా సమాచారం రావడంతోపాటు బిజెపి కూడా ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించే దిశగా ఆలోచనలు చేస్తుండటం గమనార్హం. సంకీర్ణ ప్రభుత్వ భాగస్వాములుగా ఉన్న కాంగ్రెస్‌తోపాటు జెడిఎస్‌లోనూ సభ్యులు కలిసికట్టుగా ఉండటం లేదనే విధంగా కొందరు సభ్యుల ప్రవర్తన కనిపిస్తున్నది. దీంతో ఈ సంకీర్ణ ప్రభుత్వం మనుగడ త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల వరకు ఉంటుందా లేదా తెలియని పరిస్థితి ఏర్పడింది. లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై కూడా కర్ణాటక సర్కార్ భవిష్యత్తు ఆధారపడి ఉంది. సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి ఎన్‌డిఎకూటమి అధికారంలోకి రావడానికి అవసరమైన మెజారిటీ లభించి బిజెపి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పడితే తప్పనిసరిగా దీని ప్రభావం కర్ణాటక సర్కర్‌పై పడుతుందనే అంచనాలున్నాయి. ఇప్పటికే సమయం కోసం ఎదురు చూస్తున్న కర్ణాటక బిజెపి నేతలు లోక్‌సభ ఎన్నికల తర్వాత ఎట్టిపరిస్థితుల్లోనూ సంకీర్ణ ప్రభుత్వం పడిపోయేలా చర్యలు తీసుకునే అవకాశాలున్నాయి. అసంతృప్తితోఉన్న కాంగ్రెస్‌తోపాటు జెడిఎస్ శాసనసభ్యులతో ఎప్పటికప్పుడు బిజెపి నాయకత్వం కర్ణాటకలో సంప్రదింపులు జరుపుతూనే ఉంది. మరో నలుగురు సభ్యులు బిజెపి వైపు వస్తే చాలు ప్రభుత్వం పడిపోతుందనే ధీమాతో ఆ పార్టీ ఉంది. ఈ మేరకు తాయిలాలు ఇవ్వడం కొనసాగుతున్నది. కర్ణాటక ముఖ్యమంత్రి కుమార స్వామి స్వయాన సోదరుడు రేవణ్ణకే బిజెపి ప్రలోభపెట్టినట్లుగా వస్తున్న వార్తలు నిజం అయితే సంకీర్ణ సర్కార్ ఆయుష్షు అతి తక్కువనే చెప్పాల్సి ఉంటుంది. రేవణ్ణ ఇప్పటికే బిజెపి సీనియర్ నేతలతో చర్చలు జరిపారని కాంగ్రెస్‌తో పొత్తు వల్ల ప్రభుత్వానికి దినదిన గండంగా ఉన్న పరిస్థితి వల్ల ఒరిగేది ఏమటనే విధంగా రేవణ్ణ ఆలోచిస్తున్నారు. జెడిఎస్ ప్రభుత్వంలో భాగస్వామి కావాలనుకుంటే కాంగ్రెస్‌తోనే కలిసి ఉండాల్సిన అవసరం లేదని, బిజెపికి మద్దతు ఇచ్చినా కర్ణాఫటక ప్రభుత్వంలో పాలుపంచుకోవచ్చని రేవణ్ణ ప్రతిపాదిస్తున్నట్లుగా చెబుతున్నారు. పైగా ఈ సంకీర్ణ ప్రభుత్వంలో సూపర్ ముఖ్యమంత్రి అని కుమారస్వామి సోదరుడు అయిన రాష్ట్ర ప్రజాపద్దుల శాఖ మంత్రి రేవణ్ణకు పేరుంది. కర్ణాటక బిజెపిలో కీలక పాత్ర వహిస్తున్న శోభాకరంద్లాజేతో ఇటీవల రేవణ్ణ సమావేశమయ్యాని సోషల్‌మీడియాలో వైరల్ అయిన వార్త రాజకీయవర్గాల్లో మరింత ఉత్కంఠను



కుమార స్వామి

పెంచింది. గత కొన్నాళ్లుగా ఆపరేషన్ కమల పేరుతో సంకీర్ణ ప్రభుత్వాన్నికూల్చడానికి బిజెపి ప్రయత్నాలు చేస్తున్నదనే ఆరోపణల నేపథ్యంలో రేవణ్ణ ఈ బేటి మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. దీనికితోడు కర్ణాటక మంత్రి పుట్టరాజు చేసిన వ్యాఖ్య కూడా ఈ సందర్భంలో చర్చనీయాంశమైంది. జెడిఎస్ పార్టీ కాంగ్రెస్‌తో కంటే బిజెపితో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసి ఉంటే పరిస్థితులు ఎంతో మెరుగ్గా ఉండేవని పుట్టరాజు ప్రకటించిన మర్నాడే రేవణ్ణ సమావేశం సోషల్ మీడియాలో వైరల్ అయింది. బిజెపి కీలక నేత యడ్యూరప్ప సంకీర్ణ ప్రభుత్వంలోని రెండు పార్టీల అసంతృప్తి వాదులతో టచ్‌లో ఉండటానికి ప్రయత్నిస్తున్నారు. అతి కొద్ది మెజారిటీ బలంతోనే కాంగ్రెస్, జెడిఎస్‌ల భాగస్వామ్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిన నాటి నుంచి కూడా బిజెపి తీవ్ర అసహనంతో ఉండి ఎప్పుడెప్పుడా అనే విధంగా చతుర్విదోపాయాలను ప్రయోగిస్తూ వస్తున్నది. భారతీయ జనతాపార్టీ నేతల ప్రయత్నాలు ఒకవైపు కొనసాగుతుండగా కాంగ్రెస్ పార్టీ నేతలు లేదా శాసనసభ్యులు కొందరు ముఖ్యమంత్రి కుమారస్వామిని తొలగించి, తమ పార్టీ నేత ముఖ్యమంత్రి అవుతారని బహిరంగంగా ప్రకటించడం కూడా సంకీర్ణ ప్రభుత్వం పడిపోయే ప్రమాదానికి సూచికగా కనిపించింది. ఇలాంటి వ్యాఖ్యల పట్ల కుమారస్వామి ఆగ్రహంతో ఉన్నారు. ముఖ్యమంత్రి పదవి నుంచి తాను తప్పుకుంటానని కూడా ఆయన పత్రికా ముఖంగానే వెల్లడించారు. ఈ దశలో జెడిఎస్ పార్టీ అధినేత, మాజీ ప్రధాని దేవెగౌడ కూడా జోక్యం చేసుకున్నారు. కాంగ్రెస్ నేతలు, ఎంఎల్ఎలు వ్యవహరిస్తున్న తీరును ఆయన తప్పుపట్టారు. పార్టీ అధినాయకత్వానికి కూడా హెచ్చరికలుచేశారు. తమ పార్టీ సభ్యులను కాంగ్రెస్ అగ్రనేతలు అదుపులో ఉంచుకోవాలని గట్టిగానే కోరారు. ఇక మౌనంగా ఉండలేమని దేవెగౌడ హుంకరించారు. తన కుమారుడు ముఖ్యమంత్రి అయిన రోజు నుంచి ఎదురవుతున్న పరిస్థితులు తనకు భాద కలిగించాయన్నారు. సంకీర్ణ భాగస్వామిగా ఉన్న పార్టీ సభ్యులు ముఖ్యమంత్రిపై ఏదో విధమైన వ్యాఖ్యలు చేస్తూ పరిస్థితిని కలుషితం చేస్తున్నారనే ఆందోళన దేవెగౌడలో వ్యక్తమవుతున్నది. కర్ణాటకలో వాస్తవ అభివృద్ధి జరగాలంటే మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మరోసారి సిఎం అయి ఉంటేనే సాధ్యమయ్యేదని, కాంగ్రెస్ సభ్యుడు సోమశేకర అనడంతో ఈ వివాదం మళ్లీ ముందుకు వచ్చింది. అయితే లక్ష్మణ రేఖను దాటి మాట్లాడే కాంగ్రెస్ సభ్యులపై కఠిన చర్యలుంటాయని కర్ణాటక కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దినేష్ గుండు రావు ప్రకటించడం, దీంతో సోమశేకర తన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పడంతో తాత్కాలికంగా ఆ సమస్యకు తెరపినప్పటికీ, కుమార స్వామి సోదరుడు రేవణ్ణ రూపేణ మరో ఉపద్రవం ముంచుకు వస్తున్నది. ఇలాంటి ప్రతి విషయాన్ని బిజెపి తమకు అనుకూలంగా మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నది. ●

వలసల కట్టడికి ఆపరేషన్!

అమెరికా

గన్ని మోహన్

అమెరికాలో అక్రమంగా ప్రవేశిస్తున్న వలసలను కట్టడిచేసేందుకు ఆదేశం ఇంటిలిజెన్స్, సెక్యూరిటీ హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగాలు వేసిన వలలో మొత్తం 600 మందికిపైగా ఉచ్చులోనికి వచ్చారు. పే అండ్‌స్టే కింద చెపుతున్న ఈ అమెరికా వీసా కుంభకోణంలో ఎక్కువ మంది భారతీయులే ఉండటం గమనార్హం. దేశవిదేశాల్లో ఓపక్క భారీఎత్తున భారత ప్రజ్ఞాపాటవాలు చాటిచెపుతున్న భారతీయులుంటే మరోపక్క విదేశాల్లో ఉద్యోగాలుచేస్తూ ఆర్జనతో భారత్‌లో కొంత కూడబెట్టుకునే లక్ష్యంతో వెళుతున్నవారు ఇంకొంతమంది ఉంటున్నారు. ఇటీవల అమెరికా చేపట్టిన వీసా ఆంక్షల నేపథ్యంలో హెచ్‌వన్‌బి వీసాలపై వచ్చేవారికి విపరీతమైన ఆంక్షలు నెలకొన్నాయి. కేవలం భారత్ నుంచే కాకుండా ఇతర దేశాలనుంచి సైతం ఈ వలసలు ఎక్కువయ్యాయి. పొరుగుననే ఉన్న మెక్సికోనుంచి సులువుగా సరిహద్దును దాటుకుని అమెరికాలోప్రవేశిస్తున్న అంశంపై ట్రంప్ యంత్రాంగం ఇటీవలే సీరియస్‌గా దృష్టిసారించింది. అమెరికాలో ఉన్నత చదువులు చదువుకుంటూ అక్కడే ఉద్యోగాలుచేసుకుని మరింత ఉన్నతస్థితికి వెళ్లాలన్న ఆశలతో వెళ్లిన భారతీయ విద్యార్థులు అనూహ్యంగా డెట్రాయిట్‌లోని ఫార్మింగటన్ హిల్స్‌లోని యూనివర్సిటీ పేరిట వెల్లువెత్తిన కుంభకోణంలో చిక్కుకున్నారు. ఒకవిధంగా అక్రమ వీసాలను కట్టడికి హోంలాండ్ సెక్యూరిటీ (డిహెచ్‌ఎస్) అధికారులు చేపట్టిన అండర్‌కవర్ ఆపరేషన్ అనే చెప్పాలి. మొత్తం అక్రమ వలసల విధానాన్ని వెలుగులోనికి తెచ్చేందుకు డిహెచ్‌ఎస్ అండర్‌కవర్ ఆపరేషన్ నిర్వహించిందన్నవాదన కూడా ఉంది. ఇపుడు అరెస్టు చేసిన విద్యార్థులకోసం భారతీయ దౌత్యఅధికారులు చేస్తున్న యత్నాలు ఎంతవరకూ ఫలిస్తాయన్నది కూడా చెప్పలేనిపరిస్థితి నెలకొంది. అమెరికా వలసలు, కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం మొత్తంగా 130 మందిని అరెస్టుచేస్తే వారిలో 129మంది భారతీయులే ఉన్నారు. గ్రేటర్ డెట్రాయిట్ ప్రాంతంలోని ఫార్మింగ్టన్ యూనివర్సిటీ అనే నకిలీ వర్సిటీ పేరిట పే అండ్ స్టే పేరుతో చేపట్టిన కుంభకోణంలో వందలాదిమంది విద్యార్థులు చిక్కుకున్నారు. వీరిలో భారతీయులే అధికంగా ఉన్నట్లు తేలింది. ఒకవిధంగా ఈ నకిలీ వర్సిటీని అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ అధికారులే ప్రారంభించారని తెలుస్తోంది. అక్రమ విద్యార్థి వీసా రాకెట్‌గుట్టును బైటపెట్టేందుకు ఈ విధానం అనుసరించారని సమాచారం. ఈ వర్సిటీలో చదువుతూ అక్కడే ఉండేందుకువీలుగా ప్రవేశాలు పొందినట్లు తేలింది. అంతేకాకుండా వీరందరికీ ఈ వర్సిటీ నకిలీ వర్సిటీ అనికూడా తెలుసునని అమెరికా అధికారులు చెపుతున్నారు. వీరందరినీ వెనక్కిపంపించాల్సి ఉంటుందని చెపుతున్నారు. వీరిని అరెస్టుచేయడంతోపాటు అవసరమైతే భారత్‌కు వెనక్కి పంపించడంఅనేది సరైన శిక్షపడిన తర్వాతమాత్రమేనని చెపుతున్నారు. అక్రమవలసల కట్టడికి విధానం చేపట్టడంలో ఎలాంటి తప్పులేదు. అయితే నకిలీ వర్సిటీ నడుస్తున్నదని తెలిసి కూడా ఆ వర్సిటీ యాజమాన్యంపై అమెరికా ప్రభుత్వం చర్యలు ఎందుకు



హోంల్యాండ్

తీసుకోలేదని భారతీయ విద్యార్థులువేస్తున్న ప్రశ్నలకు సమాధానం లేదు. అయితే కేవలం హోంల్యాండ్‌సెక్యూరిటీ విభాగం చేపట్టిన అండర్‌కవర్ ఆపరేషన్‌తో బైటపడిన ఈ బాగోతం వెనుకకుట్ర ఎవరిది అంటే అమెరికా ఇంటిలిజెన్స్ అధికారులదే ఈ ఆపరేషన్ అని చెపుతున్నారు. అంతకు ముందే వలసలు, కస్టమ్స్ అధికారులు ఈ నియామకాలు చేస్తున్న ఎనిమిది మందిని వివిధ సెక్షన్లకింద అరెస్టులు చేసారు. వారిలో ఎనిమిది మంది భారతీయులు లేదా భారతీయ సంతతికి చెందినవారుండటం ఆశ్చర్యం గొలిపింది. వీరిసాయంతోనే వందలాదిమంది విదేశీయులను అమెరికాలో అక్రమంగా నివసించేందుకువీలు కల్పిస్తూ వారిని విద్యార్థులుగా చూపించి స్టేలు ఏర్పాటుచేస్తున్నట్లు చెపుతున్నారు. గత ఏడాదే అమెరికా ఐసిఇ విభాగం సుమారు 2,50 లక్షలమందికిపైగా భారతీయ విద్యార్థులు వివిధ అమెరికా వర్సిటీల్లో ఎన్‌రోల్ అయి ఉన్నట్లు గుర్తించింది. వీరుకాకుండా చైనా దేశంనుంచి సుమారు 4.81 లక్షలమంది నమోదయ్యారు. అయితే మొట్టమొదటి సారిగా భారీ సంఖ్యలో భారతీయ విద్యార్థులు అరెస్టు కావడం ఇదే మొదటిసారి. వివిధ ప్రాంతాల్లో పనిచేస్తూనే ఈ నకిలీ వర్సిటీల్లో ఎన్‌రోల్ అవుతున్నారు. అమెరికాలోని ఐదు కాన్సులేట్లు ఇపుటు అమెరికాతో సంప్రదింపులు జరిపి వారిని రక్షించకుంటే వీరందరి భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు. ప్రస్తుతం విద్యార్థులందరినీ ఫ్రైరీల్యాండ్ డిటెన్షన్ సెంటర్‌లో ఉంచారు. అల్వరాడో, టెక్సాస్ కేంద్రాల్లో వీరున్నారు. విదేశీ విద్యార్థులకు ఎఫ్, అండ్ ఎం వీసాలను అమెరికా మంజూరుచేస్తుంది. వీరంతా అమెరికాలో చదువుకునేందుకు న్యాయబద్ధంగా అనుమతి పొందినట్లవుతుంది. అయితే విద్యార్థి ఎక్ఛేంజి విసిటర్ ప్రోగ్రామ్ క్రింద ఇరుదేశాలనుంచి ధృవీకరణ అవసరం అవుతుంది. అయితే ఐసిఇ లెక్కలప్రకారంచూస్తే ఫార్మింగన్ వర్సిటీ ఎలాంట ఇకోర్సులను ఆఫర్‌చేయడంలేదు. విద్యార్థులు ఈ వర్సిటీలో ఎన్‌రోల్ అయి రెండుమూడేళ్లపాటు అమెరికాలో కొనసాగుతూ అక్కడే ఉద్యోగాలుచేసి తదనంతరం వెనక్కు తిరిగి వచ్చేందుకు వీలుగా చేసిన ఉచ్చులో వీరంతా అత్యాశకుపోయి ఇరుక్కున్నారు. విదేశీమోజు, ఉన్నతవిద్యపేరుతో వివిధ ప్రైవేటు వర్సిటీలు వేస్తున్న వలలో చిక్కుకుంటున్నది కూడా ఎక్కువగా భారతీయ విద్యార్థులేనని ఈ తాజా ఉదంతం తెలియజేస్తోంది. ఇకనుంచయినా ధృవీకకరణలేని విదేశీ యూనివర్సిటీలపేరుతో వేస్తున్న ఉచ్చులో చిక్కుకోకుండా ఉండాలంటే అధికారికంగా అన్ని క్లియరెన్సులు పొందినతర్వాత మాత్రమే ఆదేశాలు అనుమతిస్తే ఇలాంటి విధానాలకు చెక్‌పెట్టినట్లవుతుంది. కేవలం భారత్‌నుంచే కాదు ఇతర దేశాలనుంచి సైతం అమెరికాకు వస్తున్న అక్రమ వలసలకు ఆదేశమే చెక్‌పెట్టాల్సిన అవసరం ఉంది. భారత్‌తో స్నేహబంధాలు దండిగా ఉన్న అమెరికా యంత్రాంగం ఈ అక్రమ వలసల కట్టడికి రెండుదేశాల మధ్య పటిష్టమైన ఒప్పందం జరగాల్సిన అవసరాన్ని కూడా ఈ ఉదంతం స్పష్టం చేస్తోందనడంలో ఎలాంటి సందేహంలేదు. ●

రాజకీయ గతిని మార్చే ఆయుధం ఓటు

ఆర్.వి.ఎం. సత్యం

వివిధ వర్గాలకు, ప్రజలకు సేవచేయడానికి రాజకీయరంగమే ముఖ్యవేదిక. సమాజానికి సమర్థనాయకుల కొరత ఏర్పడింది. ఏనాడైతే పూర్తినిజాయితీ పరులు ధర్మబద్ధులు ప్రజల అవసరాల కోసం, జాతిపురోగతి కోసం అహర్నిశలు శ్రమించే వాళ్ళు నాయకులవుతారో ఆనాడే ఏ దేశమైనా గొప్పదనాన్ని ఖ్యాతిని పొంది ప్రజల మనసుల్లో సుస్థిరంగా నిలుస్తుంది. కులం మతాన్ని తమస్వార్థ ప్రయోజనాలకు వాడుకునే వారే అధికంగా ఉన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన ప్రభుత్వాన్ని ఒక ప్రైవేటు వ్యవస్థలా మార్చేశారు. ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న అన్ని పథకాలు, పాలసీలు బాగున్నా, క్రింది స్థాయిలో అమలు చేయాల్సిన అధికారులు పూర్తిగా వైఫల్యం చెందుతున్నారు. దేశంలో ఏ పథకం ప్రవేశపెట్టినా పేదవారిని దృష్టిలో పెట్టుకోని చేయాలి. ప్రతిపౌరుడికి ఆర్థిక భద్రత కల్పించాలి. అధికారంలోకి వచ్చాక రాజకీయ పార్టీలు, పాలనావ్యవస్థలోని అధికారులు కోట్లాది మంది జీవితాలను ప్రభావితం చేయలేకపోతున్నారు. అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు, తప్ప ప్రజల జీవన విధానాన్ని మెరుగు పరిచే ప్రయత్నం చేయడంలేదు. నీతినిజాయితీ, నిబద్ధత కలిగిన వ్యక్తులనే ఎన్నుకోవాలి. ఓట్లేసిన ప్రజలకు అర్ధరాత్రి అయినా సరే కష్టముందంటే క్షణంలో మానవత్వం కలిగిన వ్యక్తిగా సామాజిక బాధ్యత కలిగిన నేతలా అక్కడ వాలిపోవాలి. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా అవసరాలను గుర్తించి సమస్యను ఎప్పటికపుడు పరిష్కరించే వారికే ఓటు వేయాలి. తమ బతుకులకు భరోసా కల్పించాలి. మార్పునకు శ్రీకారం చుడుతూ నాణ్యతతో కూడిన విద్య, ఉచితవైద్యం, ఉపాధి భరోసా కల్పించే వారికే పెద్దపీటవేయాలి. ప్రజా ప్రతినిధుల్ని ఎన్నుకోనే సమయంలో వారి విద్యా నడవడిని గమనించి ప్రజలు ఎన్నుకోవాలి. ప్రజాసేవ చేసే నాయకులను గుర్తించి ఓటు హక్కును వినియోగించుకోవాలి. ప్రస్తుత రాజకీయల్లో విలువలు తగ్గిపోయాయి. డబ్బులు తీసుకుని ఓట్లువేయడం వల్ల రాజకీయ నాయకులు మనపై ఖర్చు పెట్టింది సంపాదించాలని చూస్తున్నారు. గెలుపే లక్ష్యంగా ఎన్నికల్లో దాని పైన దృష్టి పెడుతున్నారు. నీతి నిజాయితీతో కూడిన అవినీతిరహిత సమాజ నిర్మాణానికి, ఆదర్శవంతమైన పాలన అందించే వారికే ఓటును వేయాలి. సచ్చరితులకే ప్రజలు పట్టం కట్టినపుడు ప్రజాస్వామ్య ఫరిడల్లితుంది. ఓటర్లు చైతన్యవంతుడై దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో వుంచుకోని నేటి ఓట్ల కోసం కాదు, రేపటి తరం కోసం ఆలోచించేవాళ్లకు అధికార పగ్గం అప్పగించండి. మనం వేసే ఓటు సమర్థుడికి పడితే మనకు ప్రయెజనం కలగడంతో పాటు, దీర్ఘకాలికంగా మన తరువాత తరాలకు మేలు చేకూరుతుంది. అసమర్థులకి పట్టం కడితే క్షమించేలేని నేరం అవుతుంది. అందుకే ఓటు అత్యంత విలువైనది. దాన్ని సమర్థులకే వేయడం ఎంత ముఖ్యమో వృధాకాకుండా చూడటం అంతే ముఖ్యం. గెలుపే పరమావధిగా భావించే రాజకీయ పార్టీలు ప్రజల్ని ఓటర్లుగానే చూస్తున్నారు. కులం, మతం, వర్గాల పేరుతో విడగొట్టే మద్యం డబ్బుతో ఓట్లు కొనుగోలు చేసి పదవులు దక్కించుకోంటున్నారు. అదే ప్రజల అభివృద్ధి నిధులను కొల్లగొడుతూ రాజకీయం అంటే పెట్టుబడి, రాబడి వ్యాపారంగా మార్చేశారు. దేశంలో 73శాతం సంపద ఒక్క శాతం వ్యక్తుల వద్ద ఉంది. జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలి. ప్రస్తుతం ప్రజల జీవవ శైలి మారుతుంది. ప్రతి పనిలో వేగం సమయభారం కీలకంగా మారుతున్నాయి. అంబేద్కర్ చెప్పినట్లు ఓటును ఆయుధంగా మలిచి తమను తాము పరిపాలించుకోవాలన్నారు. ప్రజాసేవలో సీనియారిటీ కన్న, సిన్సియారిటి ముఖ్యం. ప్రపంచంలోని ఏ ప్రజాస్వామ్యదేశంలో జరగనంతగా ధన ప్రవాహం రాజకీయ జోక్యం మూలంగా ప్రజాస్వామ్యం వాటి మనుగడకు నష్టం వాటిల్లేలా ఉంది. ఓటు ఒక ప్రజాస్వామికం. ఓటు ఒక భవిష్యత్" సమాజాబివృద్ధికి, ప్రగతిశీలానికి ఒక ఆయుధం. ఈ రోజు ప్రజలకు కావలసింది పాలకుల సానుభూతి కాదు. ప్రజల



స్వయం సమృద్ధి సాధించడం కావాలి. ఓటు చైతన్యం సమాజాభివృద్ధికి బాట. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచిపోయినా దారిద్ర్యాన్ని రూపుమాపడం, నిరక్షరాస్యత రూపుమాపడం, అవినీతిని అంతమోదించడం ఇంకాను చేయలేకపోతున్నారు. మన దేశం ప్రజల్ని గురించి స్వచ్ఛంగా ఆలోచించి అవగాహన చేసుకున్న నాయకుడు మహాత్మాగాంధీ తర్వాత ఇంకోకరు లేకపోవడం దేశానికి పెనుశాపమైంది. రాజు ఎవరైనా సామాన్యుడు ఏడుస్తూనే ఉన్నాడు. నియోజకవర్గంలో లక్ష ఓట్లు వుంటే అందులో 75శాతం పోలైతే ఐదు పార్టీలు పంచుకోగా 35వేల ఓట్లు వచ్చిన వారు ఎమ్మెల్యేలవుతున్నారు. ఆ ఎమ్మెల్యేలు మిగతా 65వేల మంది వ్యతిరేకులుగా చూస్తున్న దుస్థితి ఏర్పడింది. ప్రజలు ఆర్థిక శక్తిని పెంపొందించాలి. పాలకులు అవలంభిస్తున్న ఆర్థిక విధానాల వల్లే దేశం అధోగతి పాలవుతున్నది. సమాజంలో ఓటు అంగడి సరుకులా మారింది. ఓటరు జీవితం దుర్భరం నాయకుల జీవితాలు రాజభోగాలు. రాజకీయ వ్యవస్థ రోజు రోజుకు నేరమయం, అవినీతిమయంగా రూపాంతరం చేందుతుంది. ప్రస్తుతం డబ్బు ఖర్చు చేయనిదే ఎంత గోప్ప నాయకుడైనా ఎన్నికల్లో గెలిచే పరిస్థితి లేదు. రాజకీయ వ్యాపారం అయిపోవడంతో వారసత్వరాజకీయాలు పెరిగిపోయాయి. ఎన్నికల్లో డబ్బులు పంచే వారికి ఓటు వేయకుండా తిరస్కరిస్తేనే రాజకీయవ్యవస్థలో మార్పువస్తుంది. దామాషా ప్రాతిపదికన నిర్వహించే ఎన్నికల ప్రక్రియ రావాలి. సామాన్య ప్రజలకు పాలనా రంగానికి మధ్య వున్న అగాధాల్ని పూడ్చాలి. నోటు తీసుకోని ఓటువేసే విధానానికి స్వస్తి పలకాలి. ఎన్నికల హామీలు కూడా లిఖిత పూర్వకంగా తీసుకోవాలి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చని యెడల కోర్టుకు ఆశ్రయించే పరిస్థితి వుండాలి. ఓటు అంటే డబ్బు. ఓటు అంటే మన బతుకు తాము డబ్బులిచ్చి ఓటు కొన్నందున ప్రజలు కూడా డబ్బులిచ్చే పనులు చేయించుకోవాల్సిన చందంగా సదరు ప్రజా ప్రతినిధుల ఆలోచనా విధానం వుంది. ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమయ్యారు. ఎన్నికలు హామీలను నెరవేర్చకపోతే రికాల్ చే విధానాలను సవరించుకోని అమలుకు ప్రభుత్వ ఎన్నికల సంస్కరణలుగా తీసుకోవాలి. పరిపాలనలో రాజకీయ జోక్యం పెరిగిపోయింది. ప్రభుత్వ ఉద్యోగులు స్వేచ్ఛగా పని చేయలేకపోతున్నారు. ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తం కాకపోవడంతో వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వ్యవస్థ మారాలంటే ఎన్నికల విధానంలో మార్పులు రావాలి. ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రజలదే బాధ్యత ఓటు కోనుగోలు చేయకుండా డబ్బుకు అమ్ముడూపోని ప్రజా ప్రతి ప్రతినిధులు గెలిపించుకునే పరిస్థితి రావాలి. ఎన్నికలో చేసిన వాగ్దానాలు అఫిడవిట్ రూపంలో నెరవేర్చే విధంగా మార్పులు రావాలి. సమర్థులైన నాయకులు రావాలంటే, భావితరాల భవిష్యత్తు బాగుపడాలంటే, ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి. అవినీతి రాజకీయాలకు ఓటు విలవను చాటాలి. నోట్లు కళ్ల జూపి అవకాశాలు మాకిస్తే అందనివి అందిస్తామంటూ ఆకాశంలో చందమామను చూపిస్తున్నారు. ఓటు విలువనూ అంగడి సరుకుగా మార్చేస్తున్నారు. రాజకీయాల్లో ప్రతి ఒక్కరూ డబ్బుకు ప్రాధాన్యతనిస్తున్నారే తప్ప, సమాజ మార్పు కోసం తక్కువమంది తపన పడుతున్నారు. ఓటే మీ ఆయుధం వేయడం మీ ధ్యేయం. ఓటే మన అభ్యున్నతికి నిదర్శనం. ఓటుతోనే మన ప్రజాస్వామ్య వికాసం. ఓటర్లే మన సమస్యల పరిష్కారం. ఓటును అమ్ముకోని చేటు తెచ్చుకోకు. నీ భవితకు దిక్సూచి ఓటు. ఆలోచించి వేయి నీ ఓటు. ఓటు నీ జన్మ హక్కు అని చాటి చెప్పాలి. తెలివైన ఓటరు ఓటును అమ్ముకోడూ, ఓటును నమ్ముకున్న వాడూ చెడిపోలేదు ఎపుడూ, పేదోళ్లపాలన కోసం నిజాయితికీ ఓటేయ్యాలి. సామాన్యుడికి పట్టం కట్టి ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలి. సామాజిక, ఆర్థిక, రాజకీయ విప్లవం రావాలి. ప్రతి ఒక్కరిలో ఓటు చైతన్యం రావాలి. తెలిసి ఓటేస్తే గెలుపు ప్రజలది. తెలియక ఓటేస్తే ఓటమి ప్రజలది. "బెటర్ వోట్ బెటర్ రూల్ "ఓటును వజ్రాయుధంగా వినియోగించినపుడే ప్రజాస్వామ్యం పచ్చపచ్చగా పరిఢవిల్లుతుంది. పదికాలాలు నిలుస్తుంది. రాజకీయ గతిని మార్చే ఆయుధం ఓటు. ●

బహుమతులు - అభిరుచులు



బహుమతి అనేది చిరకాలం జ్ఞాపకం ఉండేలా ఇవ్వాలన్నది కొందరి అభిరుచి. అయితే ఈ తరహా బహుమతులు కొంత ఖరీదు అయినా కొంతకాలమైనా ఇష్టంగా ఉపయోగించుకునే అవకాశాలున్నాయి. ముందు చిన్నపిల్లల బహుమతి నుంచి ప్రారంభిస్తే ఆడుకోవడానికి శబ్దం చేసే బొమ్మలు, గిలకలు కొత్తగా వస్తున్న పక్క పరుపులు దిళ్లు వంటివి అయితే కొంతకాలం వాడతారు. డ్రస్సులు, సబ్బులు, పౌడర్లు కూడా ఇస్తుంటారు. అవి వారి అభిరుచిని బట్టి ఉంటుంది. అదే కొంచెం జ్ఞానం తెలిసిన పిల్లయితే ఆటవస్తువులు, చిన్న స్కూటర్లు, కార్లు వంటివి కొని ఇవ్వవచ్చును. ఈ రోజుల్లో ఏ బొమ్మ కొనాలన్నా 500 నుంచి మొదలు పెట్టి పదివేలు దాటుతున్నాయి. నాకు తెలిసిన ఒకరు పిల్లాడు ఆడుకోవడానికి గిటారు, కీబోర్డు కొనిచ్చారు. క్రమక్రమంగా ఆ పిల్లాడిలో అవి నేర్చుకోవాలనే తపన మొదలయ్యింది. ఒకవిధంగా పిల్లల్లో సృజనాత్మకత వారు వాడే బొమ్మల్ని బట్టి వస్తుంది. అందుకే పిల్లలకిచ్చే బహుమతుల వల్ల వారిలో ఆసక్తి అభిరుచి పెరుగుతాయి అని మనం గ్రహించవచ్చు. అంతేకాదు వారికి సంగీతంలో అభిరుచి వస్తుంది. కొంచెం ఎదిగిన పిల్లలైతే కథల పుస్తకాలు, డ్రాయింగ్ పుస్తకాలు ఇస్తే రంగుల బాక్సులు ఇస్తే వారికి చిత్రకళపై అవగాహన వస్తుంది. ఇక డాన్స్ వేసే భంగిమల బొమ్మలు ఇవ్వడం వల్ల డాన్స్‌నేర్చుకోవాలనే ఆసక్తి వస్తుంది. చదివే ఆసక్తి కలుగుతుంది. ఒక పిల్లాడు సంగీతం పాడుతూ చేతులతో పుస్తకంలో కాగితాలు చింపడం మొదలుపెట్టాడు. అపుడు ఆ టీచరు వాడికి పేపర్‌తో రకరకాల బొమ్మల తయారీ గురించి వివరిస్తే వాడికి ఒక కొత్త ఆసక్తి వచ్చింది. ఈవిధంగా బహుమతులు పిల్లల్లో ఆసక్తి కల్గించేలా ఉండాలి. ఇంక స్టేజీమీద జరిగే ప్రొగ్రామ్స్‌తో రకరకాల లామినేషన్స్ మెమెంటాలు ఇస్తూ ఉంటారు. వాటిని జాగ్రత్తగా భద్రపరచుకోవాలి. జీవితకాలం అట్టే పెట్టుకుని రేపటి తరానికి స్ఫూర్తిగా ఉంచాలి. బర్త్‌డేలు, పంచ పేరంటాలు, ఉపనయనం, గృహప్రవేశం, పెళ్లి వంటివాటికి అయితే వారికి ఇంటిలో ఉపయోగించే వస్తువులు, బట్టలు, కిచెన్‌వేర్ వంటివి ఇస్తే గుర్తుగా ఉంటుంది. కుక్కర్లు, ప్యాన్‌లు, పాన్లు , డిన్నరుసెట్టు, 'టి' సెట్లు వంటివి మంచివి. ఆ మధ్య ఒక పెళ్లిలో సీల్‌ఫ్యాన్‌లు, డిజిటల్ కెమెరా వంటివి ఇచ్చారు. వారి అనుబంధం రక్తసంబంధం బట్టి ఉంటుంది. వారికి ఉపకరించే వస్తువులయితే ఆనందంగా వినియోగించుకొంటారు. ఈమధ్యకాలంలో రిటన్‌గిఫ్ట్ ప్రహసనం మొదలయ్యింది. మనం ఇచ్చిన గిఫ్టుకి సరిపడా తిరిగి గిఫ్ట్ అభినందనలతో అని ఇచ్చేస్తున్నారు. మేం చేసిన ఫోన్ పిలుపులకి మీరు వచ్చినందుకు అభినందనలు అంటూ ఈ బహుమతులను ఇస్తున్నారు. ఎక్కడెక్కడినించో అభిమానంతో వచ్చి మనల్ని దీవించి మనతో ఆనందం పంచుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఇప్పుడు అందరి జీవితాలు బిజిబిజీగా ఉంటున్నాయి. ఉద్యోగమో, ఉపాధియో ఏదోరకంగా బిజీగా ఉంటున్నారు. అటువంటి వారు తమ ఆహ్వానం అందుకుని వచ్చినందుకు ప్రత్యేక అభినందనలు తెలపడం సహజం అనేకంటే మినిమమ్ కర్టసి అని చెప్పాలి. ఇక బహుమతి విషయానికి వస్తే గాజుపింగాణి వంటి వస్తువులు ఇవ్వడం అంతమంచిది కాదు. అవి ఎక్కువకాలం వాడుకోలేరు. అవి పగిలిపోతే బాగుండదు. ఎక్కువకాలం ఉపయోగపడే వస్తువు ఇస్తే బాగుంటుంది. ఈమధ్య ఆన్‌లైన్ బుకింగ్‌లు వచ్చాక వేడుకకు తగినట్లుగా బహుమతులు మనం వెళ్లకపోయినా వేరే ఊరికి పంపవచ్చును. ఇంక వివిధ సంఘకార్యక్రమాల్లో సేవాసంస్థల్లో 'కిట్స్' అని రిటరిన్ గిఫ్ట్ ఇస్తూ ఉంటారు. అందులో ఒక పెద్ద ఐటమ్, మెమెంటోగాని, లంచ్‌కప్స్, లేదా పాన్, చిన్నకుక్కర్ వంటివి పెట్టి కాగితం బుక్స్ పెట్టి ఇంకా గృహపరిక రాలు, బిస్కట్లు చాక్‌లెట్స్ వంటివి ఉంచి బహుమతిగా ఇస్తూ ఉంటారు. తమ ఉనికిని తెలిపేందుకు ఇది ఒక విన్నూత్న పద్ధతి. ఇవి ఎక్కువ సేవాసంస్థల్లో ఉంటుంది. ఇలా సాహితి సంస్థల్లో కూడా ఇస్తున్నారు. ఇది ఒక సాంప్రదాయం. మనం వెళ్లినందుకు అభినందనలు ఈవిధంగా తెలుపుతారు. మనకెన్ని పనులు ఉన్నా మనసిచ్చిన బహుమతి ఒక రూపమని భావిస్తాం. ఒక్కొక్కసారి మనం ఇచ్చిన బహుమ తికన్నా ఎక్కువ విలువైన రిటన్‌గిఫ్ట్ ఉంటాయి. కనుక మనం ఇచ్చే బహుమతులు అకేషన్‌ను బట్టి అందిస్తే అందరికి అభినందనే, ఒక మధుర జ్ఞాపకమే. అందుకే అభిరుచులను బట్టి ఎంపిక చేసుకోవడంలోనే మన విజ్ఞత ఉంది.

ఒకవిధంగా పిల్లల్లో సృజనాత్మకత వారు వాడే బొమ్మల్ని బట్టి వస్తుంది. అందుకే పిల్లలకిచ్చే బహుమతుల వల్ల వారిలో ఆసక్తి అభిరుచి పెరుగుతాయి అని మనం గ్రహించవచ్చు. అంతేకాదు వారికి సంగీతంలో అభిరుచి వస్తుంది. కొంచెం ఎదిగిన పిల్లలైతే కథల పుస్తకాలు, డ్రాయింగ్ పుస్తకాలు ఇస్తే రంగుల బాక్సులు ఇస్తే వారికి చిత్రకళపై అవగాహన వస్తుంది. ఇక డాన్స్ వేసే భంగిమల బొమ్మలు ఇవ్వడం వల్ల డాన్స్‌నేర్చుకోవాలనే ఆసక్తి వస్తుంది. చదివే ఆసక్తి కలుగుతుంది. ఒక పిల్లాడు సంగీతం పాడుతూ చేతులతో పుస్తకంలో కాగితాలు చింపడం మొదలుపెట్టాడు. అపుడు ఆ టీచరు వాడికి పేపర్‌తో రకరకాల బొమ్మల తయారీ గురించి వివరిస్తే వాడికి ఒక కొత్త ఆసక్తి వచ్చింది.

- ఎన్.వాణిప్రభాకరి





ఎంతకాలం పొదుపు చేయాలి?



పొదుపు చేయడం మంచిదే, కానీ అది ఎంతకాలం చేస్తే మనకు ప్రయోజనకరమో కూడా తెలుసుకోవాలి. ఆ డబ్బు దేనికోసం అనే ఖచ్చితమైన ఆలోచనలు, నిర్ణయాలు ఉండాలి. పొదుపుకు ఎంత సొమ్ము అవసరమో, దాన్ని సాధించడం కోసం అందుబాటులో ఉండే మార్గాలేమిటో తెలుసుకోవాలి.

అప్పుడే ఎంత పొదుపు చేయాలో, ఎంతకాలం చేయాలో అర్థమవుతుంది. పరిస్థితులు అనుకూలించని సందర్భాలు వస్తే మరోసారి మీ లక్ష్య సాధనను పునఃసమీక్షించుకోవాలి. భవిష్యత్తులో ఎదురయ్యే ఎలాంటి పరిస్థితులైనా తట్టుకోవాలనుకుంటే మనం మర్చిపోకూడనిది ఏమిటంటే ఆదాయినికి తగ్గట్టే ఖర్చూ ఉండాలి. అందులో పొదుపూ చేయాలి. అత్యవసరాల కోసమే కాదు. భవిష్యత్తు కసం ఎంతో కొంత దాచుకోవాలనుకునేది ఎవరూ కాదనలేని నిజం. ఇప్పటి లెక్కలతో రానున్న ఐదారేళ్ల కాలాన్ని కూడా సరిపోల్చలేం. అందుకే, సాధ్యమైనంత మేరకు దాచుకోవాలి. మరో పదేళ్ల తర్వాత ఆర్థికంగా హాయిగా ఉండాలంటే ఇప్పుడు కొంత కష్టపడటంలో తప్పులేదు. కాబట్టి, పొదుపు చేయడం కోసం ముందుగా కొంత పక్కనపెట్టి ఆ తర్వాతే ఇంటి ఖర్చుల లెక్కలు వేసుకుంటే ఆర్థిక క్రమశిక్షణ అలవడుతుంది. నికర ఆదాయంలో కనీసం 10 శాతమైనా పెట్టుబడికి కేటాయించాలన్నది నిపుణుల మాట. సొమ్ముకు రోజువారీ వడ్డీ ప్రయోజనం అందుతుంది. మనలో చాలామంది చిల్లరకు పెద్ద ప్రాధాన్యం ఇవ్వరు. కానీ, ప్రతిపైసా కూడా ఎంతో విలువైనదనే సంగతి మనం మర్చిపోకూడదు. ❑

ఇక్కడ గుర్తుంచుకోవా ల్సిన విషయం ఏమిటంటే దీర్ఘకాలిక పెట్టుబడులకే ప్రాధాన్యం ఇవ్వాలి. అంతేకానీ, ఇప్పు డు పెట్టి, ఏడాదికి రెట్టింపు కావాలనే ఆశ అసలుకే ఎసరు తెస్తుంది. అవసరానికి ఎవరినీ చేయిచాచి అడగకుండా, అప్పులు చేయకుండా ఉండాలంటే వచ్చింది వచ్చినట్లు ఖర్చు చేసే ధోరణిలో మార్పు చేసుకోవాలి. ఒక్కసారి గత ఆరునెలల బ్యాంకు ఖాతా వివరాలను పరిశీలించండి. అందులో నుంచి తీసిన ప్రతి రూపాయినీ ఎలా వ్యయం చేశారో గుర్తుకు తెచ్చుకోండి. మీ ఖర్చుకు సంబంధించిన అలవాటును అది బహిర్గతం చేస్తుంది. ప్రస్తుతం కొన్ని బ్యాంకు వెబ్‌సెట్లు మీ ఖర్చులను నమెదు చేసుకునేందుకు, మీ ఖర్చుల గురించి విశ్లేషణలు అందించేందుకు వీలు కల్పిస్తున్నాయి. వీటిలో మీ వివరాలు నమోదు చేసుకోండి.

ఖర్చులపై నియంత్రణ అవసరం

ఖర్చులను బట్టి సంపాదన పెరగదు తగ్గదు, వ్యయానికి హద్దులు విధించుకోవడం కొంత కష్టమే. అయితే, ఖర్చుల మీద నియంత్రణ పెరిగితే అంతగా అత్యవసరం కాని ఖర్చులకు అడ్డుకట్ట పడుతుంది. అవసరాన్ని బట్టి సొమ్మును వాడుకోవడం వల్ల బ్యాంకు ఖాతాలో ఉన్న

కడుపు మంటకు బెండతో చెక్



బెండకాయలోని మ్యూకస్ వంటి పదార్థము కడుపులో మంట నుంచి ఉపశమనాన్ని ఇస్తుంది. పీచు, విటమిన్ 'సి' దీనిలో చాలా ఎక్కువ. మ్యూకస్ పదార్థం గ్యాస్ట్రిక్ సమస్యలను, ఎసిడిటీకి చక్కని పరిష్కారం. దీనిలోగల డయూరిటిక్ లక్షణాల వల్ల యూనరీ ట్రాక్షన్ ఇంఫెక్షన్‌ను నయం చేయడంలో సహకరిస్తుంది. బెండకాయ డికాషన్ తాగితే జ్వరం తగ్గుతుంది. చిన్నచిన్న ముక్కలుగా కోసి నీటిలో మరిగించి చల్లారాక తాగితే టెంపరేచర్ తగ్గుతుంది. చక్కెర నియంత్రణలోనూ సుగుణం చూపుతుంది. బెండకాయ నిలువుగా చీల్చి రెండు సగాల్ని గ్లాసు నీటిలో రాత్రంతా ఉంచి, మరునాటి ఉదయము ముక్కలు తీసివేసి ఆ నీటిని తాగాలి. ఇలా రెండు వారాల పాటు తాగితే షుగర్ స్థాయిలు తగ్గుతాయి. దీనిలో ఉండే పెక్టిన్ బ్లడ్ కొలెస్ట్రరాల్‌ను తగ్గిస్తుంది.

బెండకాయలో 90శాతం నీరు, 6.4శాతం పిండి పదార్థాలు, 1.9శాతం మాంసకృత్తులు, 0.2 శాతం కొవ్వుపదార్థాలు, 1.2 శాతం పీచు, 0.7శాతం ఖనిజ లవణాలు ఉండి, 33కిలో కేలరీలు శక్తిని ఇస్తాయి. 66మి.గ్రా, సున్నం 56మి.గ్రా, భాస్వరం 0.30మి.గ్రా, ఇనుము ఉన్నాయి. కెరోటిన్ 52మైక్రోగ్రాములు, 0.07మి.గ్రా. థయమిన్, 0.1మి.గ్రా, రైబోఫ్లేవిన్, 0.6మి.గ్రా, నియాసిన్, ఫోలిక్ ఆమ్లం 105 మైక్రోగ్రాములు, 'సి' విటమిను 13మి.గ్రాలు ఉన్నాయి. ఇవేగాక సూక్ష్మధాతువులైన మెగ్నీషియ (53మి.గ్రా), సోడియం (6.9మి.గ్రా) పొటాషియం (103మి.గ్రా), రాగి (113మి.గ్రా), మాంగనీస్ (149మి.గ్రా) జింక్ (417మి.గ్రా) లాంటి సూక్ష్మపరిమాణంలో ఉంటాయి. ❐

అనుకూల స్పందనే మేలు

ఎపుడైనా మనం ఏమి అనుకుంటామో అదే జరిగి తీరుతుంది. మనం సానుకూలంగా మంచి జరగాలని ఆశిస్తే మంచే జరుగుంది. కానీ ఎక్కువ మంది ప్రతికూలంగా ఆలోచించడం, వక్రంగా వ్యవహరించడం వల్ల ఫలితాలు కూడా వ్యతిరేకంగానే వస్తాయి. దీన్ని మన ఖర్మ, దుర దృష్టంగా లెక్కగట్టి దులిపేసుకుంటారు.

కానీ అనేక అధ్యయనాల్లో తేలిందేమంటే మనం అనుకున్న లక్ష్యాన్ని చేరడానికి ముందు నుంచే మన మనసుకు పాజిటివ్ సంకేతాలను అందించాలి. అనుక్షణం ఇలాంటి సంకేతాలు మేదడుకు చేరుతూ ఉండాలి. శరీరంలోని అన్ని అవయవాలూ పాజిటివ్‌గానే స్పందించేలా తయారవ్వాలి.




అపుడు అనుకున్న లక్ష్యం చేరువ కావడం అనేది అసాధ్యం కాదు. అయితే అనుకు న్నంత తేలికైన వ్యవహారం కాదు...పాజిటివ్‌గా ఆలోచించడం. ఎంతో క్రమశిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధి ఉంటే తప్ప పాజిటివ్‌గా ఆలోచిచడం కుదరదు.

మనిషి జీవితంలో కీకలమైంది, కష్టతరమైంది, అత్యంత ప్రధాన మైంది యుక్తవయస్సు. దీన్ని సక్రమంగా, సరైనదిశలో ప్రణాళికా బద్ధంగా మల చుకొని వ్యవహరిస్తే అనుకున్న లక్ష్యాలు ముంగిట వచ్చి వాలతాయి. ఇలా చేసిన వారే అన్ని పోటీ పరీక్షల్లో టాపర్స్‌గా నిలుస్తున్నారు. జీవితంలో కూడా టాప్ పొజిషన్‌లో ఉంటారు. కానీ ఇపుడున్న పరిస్థితులు అందుకు సహకరించడం లేదు. పెరుగుతోన్న పోటీ యువతను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అందివచ్చిన అవకాశాలు పక్కదారి పట్టేలా చేస్తున్నాయి. పాశ్చాత్య సంస్కృతి ప్రభావం మన మీద పడటంతో అన్నింటా అరాచకమే రాజ్యం ఏలుతోంది. దీన్ని అధిగమించాలన్నా, అనుకున్నది సాధిం చాలన్నా ప్రతి వ్యక్తీ స్వీయ క్రమశిక్షణ అవశ్యం.

సానుకూల దృక్పథం ఎంతో ముఖ్యం. జీవి తంలో అత్యున్నత స్థాయికి చేరుకున్న వారిని ఎవరినైనా పరిశీలించండి వారంతా ఆశా వాదులు గానే ఉంటారు. పాజిటివ్‌గా ఆలోచించిన వారై ఉంటారు. ఆశావాదం లేకపోతే జీవితం లేదు.

భవిష్యత్‌పై భరోసాతో ప్రతిఅడుగు ముందుకు వేయాలి. ప్రతి క్షణాన్ని నిరాశా, నిస్పృహలకు లోనుచేసుకుంటూ విలువైన కాలాన్ని ఖర్చు చేస్తే మిగిలేది ఏమీ ఉండదు. అందుకే ఆశావాదంతో క్షణ క్షణాన్ని గడపాలి. ఆశించిన విజయాన్ని సొంతం చేసుకోవడానికి సంసిద్ధులవ్వాలి. పాజిటివ్‌గా ఆలో చిస్తే ఏమి జరుగుతుంది? ఆలోచించినంత మాత్రాన అనుకున్నది ఎలా సాధ్యం అవుతుంది? కేవలం అనుకుంటేనే అయిపోతే ఇంట్లో కూర్చొని అదే పనిగా గొనుక్కుంటూ



ఉండవచ్చు కదా? ఇలాంటివే ఎన్నో ప్రశ్నలు, సందే హాలు వస్తాయి. అయితే శాస్త్రీయంగా ఆలో చించాలి. తర్కంగా అనుసరించాలి. గాలిలో దీపంపెట్టి దేవుడా రక్షించు అంటే సాధ్యం అవుతుందా? అలాగే మొక్కుబడిగా పెద వులు కదలిస్తూ, అసాధ్య మైన కోర్కెల్ని సైతం తీర్చమని కోరు కుంటే తీరతాయా? కానేకావు. దేనికైనా ఒక విధానం ఉంటుంది. ఫార్ములా ఉంటుంటి. అసలు మీరేమి కావాలనుకుంటు న్నారు? దాన్ని ఎలా సాధించాలనుకుంటున్నారు? దీనికోసం మీరు ఎలా వ్యవహరించాలని ఆశిస్తున్నారు? వీటన్నింటికీ మీదగ్గర సమాధానం ఉంటే మీరు సరైన మార్గంలో వెళ్లగలుగుతారు. అందుకే యోగులు, రుషులు సైతం చేతిలో కమండలం, రుద్రాక్షలు, జపమాలను సైతం పట్టుకొని తదేకదీక్షతో, ఏకాగ్రతతో ఎందుకు వ్యవహరి స్తారు? వారు అనుకున్నది సాధించడం కోసమే. అనుకున్న లక్ష్యానికి చేరువ కావడంలో అనేక అవాంతరాలు కొన్ని సందర్భాల్లో వచ్చి చేరే ప్రమాదం కూడా ఉంటుంది. గులాబీ పువ్వుకు కూడా ముల్లుంటుంది. ముల్లు కుచ్చుకుంటుందని భయపడితే అందమైన గులాబీ సొంతం కాదు. అలాగే విజయం కూడా. ❑

సంఘంలో అందరూ సమానమే..

అంతర్వాణి



నేను సిటీబస్సులో ప్రయాణిస్తున్నాను. నాపక్కన ఒక ముస్లిం యువతి కూర్చుంది. ఒక బస్టాప్ నుంచి మరో ముస్లిం మహిళ ఎక్కింది. ఆమెను చూడగానే నాపక్కన ఉన్న యువతి ఆ మహిళను పిలిచి, 'ఆంటి కాస్త సర్దుకోరా' నన్ను అంటూ ఆమెను తన పక్కన కూర్చోపెట్టుకుంది. సరే నేను కూడా సర్దుకున్నాను. ఆమె ఎవరో ఈ యువతికి తెలియదు. తరువాతి బస్టాప్‌లో ఆ మహిళ దిగిపోయింది. మరో మహిళ ఎక్కింది. ఆమె వద్ద చంటిపిల్లాడు ఉన్నాడు. కానీ ఈ యువతికి మాత్రం ఆమెకు కాస్త చోటు ఇద్దామనే ఆలోచన రాలేదు. నేను చూసి, 'కాస్త సర్దుకుని, ఆమెను కూర్చోనివ్వండి' అన్నాను. తన వర్గానికి చెందిన మహిళ రాగానే ముస్లిం యువతి చోటు ఇచ్చింది. కానీ ఒక చంటిపిల్లాడితో తన పక్కనే నిలబడ్డా, సర్దుకుని, కూర్చోని ఆమెకు సీటు ఇద్దామనే ఆలోచన రాలేదు. ఎందుకని? మన మతానికి చెందినవారని, మన ప్రాంతానికి చెందిన వారనే భావన వల్ల. ప్రతివారికి మతాభిమానం, కులాభిమానం, ప్రాంతీయాభిమానం, భాషాభిమానం తప్పనిసరిగా ఉంటాయి. 'మనమారే' అనే భావన మనసు అగాధంలో ఒక అభిమానాన్ని ఏర్పాటు చేసుకుంటుంది. ఇది తప్పు కాదు. కానీ దీనితోపాటు కాస్త మానవత్వం, మానవీయత అనేది కూడా ఉండాలి కదా! యేసుప్రభువు అందరికీ వర్షాన్ని ఇస్తున్నాడు. అందరికీ గాలిని, నీటిని, వెలుగును, ప్రకృతి సంపదను అనుభవించే స్వేచ్ఛను ఇచ్చాడు. అయితే తనను వెంబడించేవారికి దేవుడు మరిన్ని ప్రత్యేక వనరులను సమకూరుస్తాడు. 'నా తండ్రి చేత ఆశీర్వదింపబడినవారలారా, రండి, లోకము పుట్టినది మొదలుకొని మీకొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి. నేను ఆకలిగొంటిని, మీరు నాకు భోజనము పెట్టితిరి, దప్పిగొంటిని, నాకు దాహమిచ్చితిరి, పరదేశినై యుంటిని నన్ను చేర్చుకొంటిరి, దిగంబరినై యుంటిని, నాకు బట్టలిచ్చితిరి, రోగినైయుంటిని, నన్ను చూడవచ్చితిరి, చెరసాలలో ఉంటిని నాయొద్దకు వచ్చితిరని చెప్పును. అందుకు నీతిమంతులు-ప్రభువా, యెప్పుడు నీవు ఆకలిగొనయుండుట చూచి నీకాహారమిచ్చితిమి? నీవు దప్పిగొనియుండుట చూచి యెప్పుడు దాహమిచ్చితిమి? ఎప్పుడు రోగివై యుండుటయైనను, చెరసాలలో ఉండుటయైనను చూచి, నీయొద్దకు వచ్చితిమని ఆయనను అడిగెదరు. అందుకు రాజు-మిక్కిలి అల్పులైన యీ నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని వారితో అనును' (మత్త 25:34-40). అల్పులైనవారికి, నిస్సహాయులకు, మన సాయం అవసరమైన వారికి సాయం చేస్తే, అది దేవుడికి సాయం చేసినట్లే అవుతుంది. కాబట్టి దానధర్మాలు అనేవి పేరుప్రఖ్యాతలను పొందేందుకు కాదు. లేదా మనకెంతో మంచి గుణం ఉందని ఇతరులు గుర్తించి, మనల్ని గొప్పగా భావించాలని కాదు. కుడిచేత్తో సాయం చేస్తే, అది ఎడమచేతికి కూడా తెలియకుండా ఉండేంత రహస్యంగా మన సాయం ఉండాలి. సంఘాల్లో మేం అంత డబ్బు ఇచ్చాం, పేదలకు సాయం చేస్తున్నాం, చర్చిలలో ఫర్నిచర్‌ను కొనిచ్చాం అంటూ గొప్పగా చెప్పుకునేవారున్నారు. కొందరైతే వాటిపై తమ పేర్లను కూడా రాసి ఇస్తారు. దేవుడు ఏమో రహస్యంగా చేయమంటే మనం మాత్రం అందరూ గుర్తించాలని చేస్తాం. ఇది దేవుడి ఆజ్ఞ ను తృణీకరించమే అవుతుంది. దేవుడి మెప్పుకోసం మన దానధర్మాలు ఉండాలే తప్ప ఇతరుల మెప్పుకోసం కాదు. పేదలు సంఘానికి వస్తే వారిని ఎవరూ గుర్తించరు. వారిని ఒక పలకరింపుతో వదిలేస్తారు. ధనవంతులు, గొప్పహోదాలో ఉన్నవారు వస్తే, వారితో మాట్లాడటమే తమ స్టేటస్‌గా భావించేవారున్నారు. యాకోబు పత్రికలోని సత్యాలను మనం విస్మరిస్తున్నాం. పదవులు, హోదాలు, డబ్బు ఏవి ఉన్నా అవన్నీ సంఘం బయటే తేడాలు. సంఘంలో అందరూ సమానమే. దేవుడి సన్నిధిలో బేధమేమీ లేదు. ఇలాంటి భావనతో దేవుడిని సేవిస్తూ, మానవీయత భావంతో ముందుకు పయనిద్దాం.


- పి.వాణీపుష్ప

లవర్స్ డే




వింక్ గర్ల్ ప్రియా ప్రకాష్ వారియర్ , రోషన్ నటించిన లవర్స్‌డే సినిమా ప్రేమికుల దినోత్సవం ఫిబ్రవరి 14న రిలీజ్‌కు సిద్ధమైంది.. తెలుగు, మలయాళంతోపాటు కన్నడ, తమిళ భాషల్లో ఈచిత్రం ఏకకాలంలో విడుదల కానుంది.. క్రేజీ డైరెక్టర్ ఒమర్ లులు దర్శకత్వం వహించిన ఈచిత్రానిన తెలుగులో నిర్మాతలు ఎ.గురురాజ్, సిహెచ్ వినోద్‌రెడ్డి , సుఖీభవ సినిమాస్ బ్యానర్‌పై అందిస్తున్నారు. నిర్మాతలు మాట్లాడుతూ, జనవరి 23న స్టైలిష్‌స్టార్ అల్లు అర్జున్‌గారు ముఖ్యఅతిథిగా జరిగిన ఆడియో వేడుక సూపర్‌హిట్ అయ్యిందన్నారు. ఆయన రాకతో తమ సినిమాకు మరింత క్రేజ్ ఏర్పడిందన్నారు.. చిన్న చిత్రానికి బన్నీ అందించిన సహకారం మరువలేని దన్నారు.. ఆడియో విడుదల తర్వాత ప్రకాష్‌వారియర్‌కు మరింత క్రేజ్ ఏర్పడిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సినిమాను తెలుగు ప్రేక్షకుల దగ్గరకు చేర్చేందుకు, సంపూర్ణమైన వినోదాన్నిఅందించేందుకు సన్నాహాలు చేస్తునా ్నమన్నారు.. ఈచిత్రంలో 8 పాటలు ఉంటాయని తెలిపారు.. ప్రేమికుల దినోత్సవం కానుకగా ఈనెల 14న ప్రేక్షకుల ముందుకు ఈచిత్రం రాబోతోందన్నారు..

'దండుపాళ్యం 4'



వెంకట్ మూవీస్ బ్యానర్‌పై కెటి నాయక్ దర్శకత్వంలో వెంకట్ నిర్మిస్తున్న చిత్రం దండు పాళ్యం4.. ఈసినిమా ప్రెస్‌మీట్‌ను శనివారం హైదరాబాద్‌లో నిర్వహించారు. నిర్మాత వెంకట్ మాట్లాడుతూ, దండు పాళ్యం4 ను కొత్తవాళ్లతో చేశామన్నారు. తాను, డిఎస్‌రావుగారు నటించామన్నారు. అలాగే అరుణ్ బచ్చన్, సంజీవ్‌కుమార , బుల్లెట్ సోము, రంగాయన విఠల, స్నేహ, రాక్‌లైన్ సుధాకర్ ఇలా చాలా మంది పనిచేశామన్నారు. నటులకు ఎనిమిది నెలలపాటు శిక్షణ కూడ ఇప్పించామన్నారు. మాసీ లుక్ గెటప్‌ను మెయిన్ టెయిన్ చేశామన్నారు. టైం తీసుకుని సినిమా చేశామన్నారు. డైరెక్టర్ కెటినాయక్‌గారు సినిమాను చక్కగా డైరెక్టు చేశారన్నారు.. దండుపాళ్యం 3భాగలకు లేని అబ్జక్షన్ మా సినిమాకు మాత్రం ఎందుకో తెలియటం లేదన్నారు. ఒప్పుకుంటే కట్స్ ఏం చేయాలో చెబతామని, లేకుంటే రిఫ్యూజ్ చేస్తానని అన్నారు.. సినిమాను మార్చిలో విడుదల చేయాలనుకుంటున్నట్టు తెలిపారు.. దర్శకుడు కెటినా యక్ మాట్లాడుతూ, సినిమాను చక్కగా తెరకెక్కించామని, అయితే కారణాలు చెప్పకుండా సినిమాను తిరస్కరించటం ఎందుకో తెలియలేదన్నారు. సినిమా బాగా వచ్చిందని, ఆడియెన్స్‌కు ఏం కావాలో దాన్ని సినిమాలో అందించామన్నారు. ఆర్‌సి వెళ్లటానికి కారణాలు తెలియటం లేదన్నారు. కార్యక్రమంలో ముత్యాల రాందాస్, బెనర్జీ మాట్లాడారు..

'యాత్ర' ప్రీరిలీజ్ వేడుక



వైఎస్ నిర్వహించిన పాదయాత్రలో ముఖ్యఘట్టాలను ఎంచుకుని రూపొందించిన సినిమా యాత్ర.. మలయాళ నటుడు మమ్ముట్టి వైఎస్ పాత్రలో నటించారు.. 70 ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మహి వి.రాఘవ్ దర్శకత ్వంలో విజయ్ చిల్లా, శశిదేవిరెడ్డి ఈచిత్రాన్ని నిర్మించారు.. ఈనెల 8న విడుదల కానుంది. ఈసందర్భంగా హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. మమ్ముట్టి మాట్లాడుతూ, తాను తెలుగు మాట్లాడలేనని, కానీ అర్థంచేసుకుంటానని అన్నారు. కానీ సినిమా కోసం కష్టపడి నేర్చేకున్నానని అనానరు. తెలుగు భాష అంటే చాలా ఇష్టం అన్నారు. ఇటాలియన్ ఆఫ్‌ది ఈస్ట్ అని తెలుగు భాషను పిలుస్తారనానరు. 21 ఏళ్ల తర్వాత తెలుగులో సినిమా చేయటం చాలా ఎగ్జయిట్ అయ్యానన్నాను. సినిమా ప్రారంభానికి ముందుగానే డైలాగులు తీసుకుని నేర్చుకుని చేశానన్నారు. తప్పులున్నా కరెక్టు చేసుకుని నటించానన్నారు.. ప్రేక్షకులే ఈసినిమాను పెద్దహిట్ చేయాలన్నారు.. నిర్మాత విజయ్ చిల్లా మాట్లాడుతూ, ఫిబ్రవరి 8న ఈచిత్రం విడుదల కాబోతోందని, వైఎస్ అభిమానులకే కాదు. ప్రతి కుటుంబం చూడదగ్గ సినిమా అన్నారు..దర్శకుడు మహి.వి.రాఘవ్ మాట్లాడుతూ, మమ్ముట్టిగారికి తాను ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. ఆయనతో పనిచేసే అవకాశం ఇచ్చినందుకు థ్యాంక్స్ అన్నారు. శ్యామ్‌దత్, శ్రీరామ ఆదిత్య, సుధీర్‌బాబు, అశ్రిత, యలమంచిలి రవి, కెఎల్ దామోదర్ ప్రసాద్, సంగీత దర్శకుడు కె, తదితరులు మాట్లాడారు.



'స్వయంవద' ఫస్ట్‌లుక్

ఆదిత్య అల్లూరి, అవికారావు జంటగా లక్ష్మి చలనచిత్ర పతాకంపై వివేక్ వర్మ దర్శకతవ ంలో రాజా దూర్వాసుల నిర్మిస్తున్న చిత్రం స్వయం వద..సినిమా ఫస్ట్‌లుక్‌ను ప్రముఖ నిర్మాత లగడపాటి శ్రీధర్ ఆవిష్కరించారు..ఈసందర్భంగా నిర్మాత శ్రీధర్ మాట్లాడారు.. స్వయం వద సినిమా టైటిల్ ఎంత పవర్‌ఫుల్‌గా ఉందోసినిమా కూడ అంతే పవర్‌ఫుల్‌గా ఉంటుందని భావిస్తున్నానని అన్నారు.. ఫస్ట్‌లుక్



చాలా ఇంప్రెసింగ్‌గా ఉందన్నారు. దర్శక,నిర్మాతలు ఎంతో కష్టపడి ఈసినిమాను తెరకెక్కించారన్నారు. చిన్నసినిమాగా విడుదలై పెద్ద విజయాన్ని అందుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.. దర్శకుడు వివేక్ వర్మ మాట్లాడుతూ, స్వయం వద అనేది సంస్కృత పదం అన్నారు.దీనికి చాలా ప్రత్యేకత ఉందన్నారు. తన గురించి తానే సర్వస్వం అనే ఓ పాత్ర గురించి సినిమాలో చెప్పబోతున్నామని ఇందులో హీరోయిన్ మొత్తం ఆరు గెటప్స్‌లో కన్పిస్తుందన్నారు. అన్ని గెటప్స్‌లోనూ డిఫరెంట్ వేరియేషన్స్ ఇస్తూ చాలా చక్కగా నటించింది అవికారావు .. హీరో ఆదిత్య అల్లూరి కొత్తవాడైనా చక్కగా నటించాడని అన్నారు.. అందరికీ నచ్చేలా సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కించామన్నారు.. నిర్మాత రాజా మాట్లాడుతూ సినిమా పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు చివరి దలో ఉన్నాయన్నారు. టీజర్‌ను ఈనెల 10న విడుదల చేస్తామని, సినిమా మార్చినెలలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు.. కార్యక్రమంలో హీరోయిన్‌తోపాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

మొగ్గ నుంచి విచ్చుకున్న పుష్పంగా

కపూర్ గాళ్ జాన్వీ స్పీడ్ తెలిసిందే.. బాలీవుడ్‌లో సోనమ్ తర్వాత ఆ రేంజ్‌లో ఫ్యాషనిస్టాగా పాపులర్ అయ్యింది.. ఇటీవల డబు రత్నానీ క్యాలెండర్‌పై అదిరిపోయే ఫోజుతో షాకిచ్చింది.. టాప్ మోడల్‌లా జాన్వీ ఇచ్చిన ఫోజు యువతరంలోకి దూసుకెళ్లింది.. ఆ రూపం ఇంకా బోయ్స్ కళ్లముందు నుంచి చెరిగిపోకముందే హలో తాజాసంచి కవర పేజీపై దర్శనమిచ్చింది.. అపుడు మొగ్గ నుంచి విచ్చుకున్న పూర్తి పుష్పంగా మారినంతంగా కన్పిస్తోంది.. మామ్ శ్రీదేవికి వారసురాలిగా జాన్వీ తనస్థాయిని కాపాడుకోవటాఇనకి ఎంతగా తపిస్తుందో తాజా ఫొటోషూట్లు చెప్పకనే చెబుత ున్నాయి..కెరీర్ పరంగా చూస్తే జాన్వీ ప్రస్తుతం కరణ్‌జోహార్ తెరకెక్కించనున్న భారీ హిస్టారికల్ చిత్రం 'తక్త్'లో నటించేందుకు రెడీ అవుతోంది.. ఈసినిమాలో కరీనాకపూర్, రణవీర్‌సింగ్, భూమి ఫెడ్కేర్, విక్కీ కౌనల్‌వంటి స్టార్ స్టార్లతో కలిసి నటించనుంది.



'కొత్తగా మా ప్రయాణం'

ప్రియాంత్ హీరోగా యామిని భాస్కర్ హీరోయిన్‌గా రమణ మొగిలి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం కొత్తగా మా ప్రయాణం.. ఈసినిమా ప్రేక్షకులను అలరించి విజయం సాధించిన సందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. హీరో ప్రియాంత్ మాట్లాడుతూ, చాలా ఆనందంగా ఉందన్నారు మా చిత్రం జనవరి25న విడుదలైందని, థియేటర్లు దొరకక పోయవటంతో కేవలం 30 థియేటర్లలో మాత్రమే రిలీజ్ చేయగలిగామని తెలిపారు. అయినా రెండో వారం కూడ ఇంత సక్సెస్‌గా నడుస్తుందంటే చాలా ఆనందంగా ఉందన్నారు. థియేటర్లను మరిన్ని పెంచుతామన్నారు. ఈచిత్రం ఇంకా చాలా మందికి రీచ్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో ఆర్టిస్టు రామారావు, రామకృష్ణ, దేవేందర్ తదితరులు మాట్లాడారు..

యూత్‌కోసం 'లవ్ 20-20'



మోహన్ మీడియా క్రియేషన్స్‌లో మోహన్ వడ్లపట్ల, మహేందర్ వడ్లపట్ల, జో శర్మ , మెక్విన్ గ్రూప్‌యుఎస్ఎ సహకారంతో వడ్లపట్ల సినిమాస్ సమర్పిస్తున్న కొత్త చిత్రం లవ్2020.. ఈచిత్రం ద్వారా అరవింద్, మోహిని (మిస్ టీన్ కెనడా 2012) హీరో హీరోయిన్లుగా పరిచయం అవుతునానరు.. ఈచిత్రం బెంగళూరు, నాగర్హోలే నేషనల్ పార్క్, కూర్గ, కుషాల్ నగర్, ఊటీ , ఇడుక్కి (కేరళ) , హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోషూటింగ్ జరుపుకుని, ఈనెల 1 నుంచి 6వరకు నవి ముంబైలోని ముఖ్యప్రాంతాలోల ప్యాచ్‌వర్క్‌తోపాటు ఫైనల్ సాంగ్, షూటింగ్ కూడ పూర్తిచేసుకోనుందని తెలిపారు. ఈచిత్రం సెంథిల్‌కుమార్ దర్శకత్వంలో కొత్త కథాంశంతో తెరకెక్కుతోందన్నారు. ఈచిత్రానికి ప్రత్యేకంగా యూత్‌కు కనెక్ట్ అయ్యే విధంగా లవ్20-20 టైటిల్‌ను ఖరారు చేసినట్టు తెలిపారు. ఏప్రిల్‌లో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని వివరించారు.

'ఒకటే లైఫ్'



సూపర్‌గుడ్ ఫిలింస్ అధినేత ఆర్‌బి చౌదరి తనయుడు జితిన్ రమేష్ హీరోగా లార్డ్ వెంకటేశ్వర ఫిలింస్ పతాకంపై నారాయణ్ రామ్ నిర్మిస్తున్న చిత్రం ఒకటే లైఫ్.. హ్యాండిల్ విత్ కేర్ అన్నది ఉప శీర్షిక.. ఎం. వెంకట్ దర్శకుడు. శృతి యుగల్ హీరోయిన్‌గా నటిస్తునన చిత్రం సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసకుని యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. ఫిబ్రవరిలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.. తెరాస నేత హరీష్‌రావు ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేసినట్టు తెలిపారు.. ఆర్‌బి చౌదరి తనయుడు జితన్ రమేష్ హీరోగా వస్తుండటంతో ఈ చిత్రంపై అంచనాలు పెరిగాయి.. దర్శకుడు వెంకట్ మాట్లాడుతూ, టెక్నాలజీ పేరుతో పరుగులెడుతున్న నేటితరం.. హ్యూమన్ రిలేషన్స్‌కు, ఎమోషన్స్‌కు ప్రాధాన్యత ఇవ్వాలన్న కాన్సెప్ట్‌తో యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన చిత్రమన్నారు. ఈసినిమా ఫిబ్రవరిలో విడుదలకు సిద్దంగా ఉందన్నారు.. నిర్మాత రామ్ మాట్లాడుతూ, దర్శకుడు ఈచిత్రాన్ని తెరకెక్కించిన విధానంగా హైలెట్ నిలుస్తుందన్నారు. ఈచిత్రం మంచి విజయంసాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు.



న్యూ ఫొటో షూట్
నిక్కీ తాంబోలి





కుటుంబం

వార్త, విజయవాడ, ఆదివారం ఫిబ్రవరి 3 2019

జీవితం ఒక హారివిల్లు

మనజీవితంలో మూడు దశలుంటాయి. మొదటిది ఎడ్యుకేషన్ స్టేజ్. ఇక్కడ తల్లిదండ్రులపై ఆధారపడి చదువు నైపుణ్యాలు పెంచుకుటాం. దాదిపు ఇది ఇరవై అయిదు సంవత్సరాల వరకు ఉంటుంది. తర్వాత మన అర్హతకు



తగ్గ ఉద్యోగం వస్తుంది. దీని తర్వాత ఎక్యుమిలేషన్ ఫేస్ ప్రారంభమవుతుంది. ఆ వయసులో సంపద సృష్టించగలుగుతాం. ఈ స్టేజ్‌లో లగ్జరీ ఎంజాయ్‌మెంట్ తగ్గించుకుని సేవింగ్స్, ఇన్వెస్టింగ్‌పై దృష్టి పెట్టాలి. తర్వాత డిస్పిలేషన్ స్టేజ్ మొదలవుతుంది. ఇక్కడ ఖర్చులు అంటే చదువులు, పెళ్లిళ్ల మొదలగునవి ఉంటాయి. ఒకరోజు కూలీ శారీరక శ్రమతో కొంచెం సంపాదిస్తాడు. ఒక ఉద్యోగి కొంత శారీరక, మానసిక శ్రమతో ఎక్కువ జీతం రూపంలో సంపాదిస్తాడు. ఒక బిజినెస్‌మెన్ టీం వర్క్‌తో ఇంకా ఎక్కువ సంపాదిస్తాడు. కానీ ఒక ఇన్వెస్టర్ తానుకష్టపడకుండా ఇతరుల కష్టంపై సరిమగ్గా ఇన్వెస్ట్ చేసి చాలా సంపాదిస్తాడు. మన ఆలోచనలను నాటి పనులని పంటగా పొందుతాడు. పనులని నాటి అలవాట్లను, నాటి స్వభావాదులను పంటగా పొందాలి. స్వభావాదులను నాటి విధి వంశాన్ని పంటగా పొందాలి. ఆనందం అనుభవించాలంటే ప్రేమ, జ్ఞానం కలిగి ఉండటం ఎంతైనా అవసరం. మన బలహీనతకు పరిష్కారం దాన్ని గురించి చింతించటం కానేకాదు. బలాన్ని గురించి ఆలోచించడమే తగిన మందు. నిగ్రహంలేని మనస్సు మనలను కిందికి దించుతుంది. నిగ్రహించ బడ్డ మనస్సు మనలను సంరక్షిస్తూ మనలను స్వతంత్రులను చేస్తుంది. గృహనిర్మాణానికి మాత్రమే కాదు ప్లాన్, చక్కని జీవిత నిర్మాణానికి ప్లాన్ అవసరం. జీవితంలో ఇక తలుపు మూసుకుపోయిందంటే మరో తెలుపు తెరుచుకుంటుంది. ఎంత సేపు మూసిన తలుపు వైపే చూస్తూ తలపట్టుకొని కూలిపోకండి. ఫుట్‌బాల్ క్రీడలో ఫుట్‌బాల్ క్రీడాకారునికి గోల్ ఎక్కుడుందో తెలుసుకోకపోవడం ఎంత ఘోరమో జీవితంలో గోల్‌ను ఆలోచించకపోవడం అంతే. రోజంతా చుట్టూ ఉన్న వాతావరణాన్ని సంతోషంగా, ఉల్లాసభరితంగా మార్చుకోవాలి. అందరితో ఉత్సాహంగా, ఉల్లాసంగా నవ్వుతూ గడిపే ప్రయత్నం చేయాలి. జీవితంలో ప్రతిరోజు ప్రతి గంట, ప్రతి నిమిషం, ప్రతిక్షణం హాపీగా జాలిగా గడపాలని అనుకుంటూ లైఫ్ స్టైయిల్‌ను మార్చుకోవాలి. జీవితంలో ఆందోళనకు గురిచేసే అంశాలను గుర్తించి ఆ అంశాలను సరిదిద్దుకోవాలి. వాటికి దూరంగా ఉండాలి. అసూయ, ద్వేషం, నెగటివ్ ఎమోషన్స్ ఇవన్నీ హృద్రోగాలకు గురిచేస్తాయి. అందుకే ఆనందంగా ఉండేందుకు ప్రయత్నించాలి.



అమ్మ ముందుచూపు




అమ్మకు వంద రూపాయల విలువల తెలుసు. పది రూపాయల విలువ తెలుసు. రూపాయి విలువా తెలుసు. కాబట్టే లక్షరూపాయల వస్తువు కొంటున్నప్పుడు పదివేలైనా తగ్గించమని బేరమాడుతుంది. అదేవిధంగా పది రూపాయలు పెట్టి ఆకుకూరలు కొంటున్నప్పుడు రూపాయి తగ్గించమనీ అడుగుతుంది. తల్లిగా, భార్యగా, మెంటర్‌గా, కేర్‌టేకర్‌గా, కుక్‌గా, న్యూట్రిషనిస్ట్‌గా ఆమెకు జీతం కనుక లెక్కగడితే అంకెలు సరిపోవు. అందుకే గృహిణి బాధ్యత నిర్వహిస్తున్న మహిళలను సంపాదిస్తే తెలుస్తుంది అని చిన్నబుచ్చకూడదు. కుటుంబానికి అమ్మ జీతం తీసుకోని సిఇవో. ఆ సంగతి మరిచిపోవద్దు. తను ఏ వస్తువును వృథా చేయదు. ఒక్క అన్నం మెతుకును కింద పడనీయదు. నాలుగు బెండకాయలు మిగిలితే పడేయకుండా పులుసుకైనా వాడుతుంది. పాత దుప్పట్లతో బొంత కుడుతుంది. పాత నోట్‌బుక్స్‌లోని కాగితాలను విడిగా తీసి, ఒక పుస్తకంగా చేసి జమాఖర్చులకు రాసుకునేందుకు వాడుతుంది. వాడకుండా పక్కన పెట్టిన బట్టలను దాచిపెట్టి అవి ఉపయోగపడే వారికి ఇస్తుంది. అమ్మ పోపులడబ్బా ఓ ఎమర్జెన్సీ ఫండ్. వేలకు వేలు సంపాదించే నాన్న కూడా నెలాఖరున ఓ వంద రూపాయల ఇవ్వమని అడుగుతాడు. చివరి గురించి ఆలోచిస్తూ నెల మొదట్లో ఖర్చు చేయగల ముందు చూపు అమ్మకు మాత్రమే సొంతం. అమ్మకు అప్పులంటే భయం. డబ్బు ఉన్నప్పుడే కొనమంటుంది. కొన్నప్పుడే ఆనందించమంటుంది. క్రెడిట్ కార్డులు వాడేసి స్థోమతకు మించిన ఖర్చులు చేయడం తెలివి తక్కువని కోప్పడుతుంది. లక్షరూపాయలు పెట్టి పెద్ద టీవి కొందామని ఇంటిల్లిపాది ప్రతిపాదిస్తే అమ్మ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఆ లక్షకు మరో లక్ష కలిపి మంచి కాలేజీలో చేరి చదువుకోవాలంటుంది. ఎందుకంటే అది వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతుంది. సూపర్‌మార్కెట్‌కు వెళ్లినప్పుడు ఆర్థిక మానసికవేత్తలా మార్కెట్ శక్తుల వలలో పడదు. డిస్కౌంట్ల ప్రభావానికి లోనవదు. కళ్ల ముందు కోటి సరుకులు కనిపించినా ప్రతి వస్తువు ఎంత వరకు అవసరం అన్నతీరులో అవసరం, అత్యవసరం అనుకుంటూ విభజిస్తుంది. అత్యవసరం అనుకున్న వస్తువులనే ముందుగా కొంటుంది. మిగులు బడ్జెట్ ఉన్నప్పుడు మాత్రమే అవసరం వైపు అడుగు వేస్తుంది. ఆ అవసరం కూడా తనకి కాదు, భర్తకీ పిల్లకీ. అందుకే అమ్మ మాట వినాలి. అది ఎవరికైనా వరహాల మూటలా పనిచేస్తుంది.

సరదాగా నవ్వుకోవాలి

సంసారం అన్నాక ఎన్నో బంధాలు బాధ్యతలు. ఇద్దరు వ్యక్తులు కలిసి కాపురం చేస్తున్నప్పుడు అభిప్రాయభేదాలు రాకుండా ఉండవు. తాము అనుకుంటున్నట్లుగానే జరిగితే బాగుంటుందని ఇద్దరికీ ఉంటుంది. మనసులో ఉన్న అభిప్రాయం చెప్పడం వేరు. జరిగి తీరాలని శాసించడం వేరు. ఎవరికి వారు తమ వాదనే గెలవాలన్న అహంకారం ప్రదర్శిస్తే చినికి చినికి గాలివానవుతుంది. సర్దిచెప్పడానికి మూడో వారి ప్రమేయం అవసరమవుతుంది. అందుకే తెలివైన వారు





వాదన జోలికి వెళ్లరు. ఆవేశానికి తావివ్వరు. ఒకరి ఆధిపత్యం అసలు ఉండదు. స్నేహపూరిత వాతావరణంలో సామరస్యంగా చర్చిస్తారు. మంచి చెడూ విశ్లేషించుకుని తగిన నిర్ణయం తీసుకుంటారు. అది ఉమ్మడి నిర్ణయమే అవుతుంది. ఎవరో ఒకరిదే పైచేయి కాదు. భార్యాభర్తలిద్దరి మధ్యా అలాంటి స్నేహం ఉన్నన్నాళ్లూ వారి బంధానికి ఎలాంటి ఢోకా లేదంటున్నారు నిపుణులు. సరదాను పంచుకునేవారి జోలికి రావడానికి సమస్యలు కూడా భయపడతాయి. ఇద్దరూ రోజు తమకు ఎదురయ్యే సరదా సన్నివేశాలను భాగస్వామితో పంచుకుంటూ ఉంటే ఇద్దరి మధ్యా విభేదాలు వచ్చే సందర్భాలు తగ్గుతాయని ఒక సర్వేలో తేలింది. కాబట్టి ఇంట్లోనూ బయటా జరిగే సరదా సంఘటనలను చెప్పుకొని కాసేపు మనసారా నవ్వుకోవటం అలవాటైతే ఇక సంతోషం మన వెంటే ఉంటుంది. జీవితం రొటీన్‌లో పడకుండా నిత్యనూతనంగా ఉండాలంటే సరదా పనులు చాలా చేయవచ్చు. కొత్త కళో, కొత్త వంటో నేర్చుకుని వాటిని ప్రదర్శించే క్రమంలో చేసే ప్రయోగాలు ఇంట్లో బోలెడన్ని సరదా సన్నివేశాలను సృష్టిస్తాయి.

ప్రకృతిని కళ్లముందుంచే త్రిడి కర్టెన్లు



ఒకప్పుడు ఇంటి కిటికి నుండి అందమైన చందమామ కనిపిస్తే ఎంతో కనువిందుగా ఉండేది. సన్నజాజి తీగ వరండాలో పరిమళాన్ని పంచేది. కానీ ఇప్పుడు అపార్ట్‌మెంట్లు, గేటెట్ కమ్యూనిటీలతో ఊసులే కాదు, ఊహాలకూ చోటు లేకుండా పోతోంది. అందుకే సరికొత్తగా వచ్చిన కర్టెన్ల వల్ల బెడ్‌రూం కిటికీ నుండి ప్రకృతి సోయగాన్ని ఆస్వాదించవచ్చు. హాల్లోని కిటికీ నుంచి చూస్తూ పూదోట అందాల్ని చూసేయవచ్చు. అది ఎలాగా అంటారా.. ఈ కర్టెన్లలో మాయలు ,మంత్రాలు లాంటివేమీ లేవు. ఇప్పటి వరకు మనం కర్టెన్లను కేవలం అడ్డుతెరలుగా మాత్రమే వాడాం. అందుకోసం వాల్‌పెయింట్‌కి సరిపోయేలా, లేదా దేవుడి నిలువెత్తు ప్రతిరూపాలు, ఎంబ్రాయిడరీతో పూలు, లతలు వేసినవి ఉండేవి. ఇప్పుడు బయటి ప్రకృతిలోని అందాలన్నీ ఇంట్లోకి వచ్చేలా త్రిడి ప్రింటెడ్ కర్టెన్లను రూపొందిస్తున్నారు. అపార్టుమెంటు గోడలకు ప్రకృతి అందాలు జోడిడ్తున్న త్రీడి ప్రింటెడ్ కర్టెన్లు కళ్ల ముందు పచ్చదనాన్ని చూపిస్తున్నాయి. వాగూవంకలూ, పారే సెలయేళ్లు, బీచ్ అందాలు, మైమరపించే పూలకొమ్మలూ ఒక్కటేమిటి బయటి ప్రపంచంలోని అందాలన్నింటిని నట్టింట్లోకి తీసుకొచ్చేస్తున్నాయి. గోడకు కిటికీ ఉన్నట్లు కిటికీకి అవతల పూలమొక్కలో, వాగూవంకలో ఉన్నట్లు కనికట్టు చేసేస్తున్నాయి. అథిధుల కళ్లన కట్టిపడేస్తున్నాయి. ఈ కర్టెన్లను చూస్తుంటే మీకూ నిజమేననిపిస్తుంది మరి! ఇంకెందుకాలస్యం మీకు నచ్చిన ప్రదేశాన్ని ఇక మీ ఇంట్లోకి ఆహ్వానించేయండి.



రచనలకు ఆహ్వానం

కుటుంబ సంబంధాలు, అనుబంధాలలో వస్తున్న మార్పులు,
ఆధునిక సాంకేతికత ప్రభావం, ఆదర్శవంతమైన జీవనం, గృహోపకరణాల వినియోగం సంబంధిత అంశాలపై రచనలు 'కుటుంబం' శీర్షికకు పంపండి.
చిరునామా:ఎడిటర్, వార్త దినపత్రిక, 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.
ఇ మెయిల్:
features@vaartha.com

పిల్లలకు చదువు ఒక్కటే కాదు

పిల్లలకు చదువు చెప్పడం అంటే పాఠాలు మాత్రమే కాదు. చదువు రూపంలో ఎన్నో నేర్పించాల్సి ఉంటుంది. ఉన్నత విద్యావిధానాన్ని అనుసరిస్తున్న జపాన్‌లో అక్షరాస్యతోపాటు, టెక్నాలజీ, మ్యాథ్స్‌లను విద్యార్థులకు నేర్పిస్తారు. ఇక్కడ పిల్లలకు ఆరేళ్ల వరకు ప్రాథమిక విద్య ఆ తరువాత మూడేళ్ల జూనియర్ హైస్కూల్ ఉంటుంది. వీరికి పరీక్షలు ఉండవు. ఆ తరువాత మరో మూడేళ్లపాటు హైస్కూల్ చదవాలి. తరువాత ఏం చదవాలో వారి ఆసక్తి మేరకు ఎంచుకోవచ్చు. ఇక్కడ పిల్లలకు చదువుతోపాటు సత్ప్రవర్తన, దేశ సంప్రదాయాలు, కళలు వంటి విషయాలలో శిక్షణ ఇస్తారు. ఇతరులను గౌరవించడం, తోటివారితో కలిసి పనిచేయడం, సమానభావం వంటి అంశాలను కూడా నేర్పిస్తారు. టీచర్ల పట్ల గౌరవంతో పాటు అనుబంధం ఉండేలా చూస్తారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు, ఎవరి తరగతి గదులను వారే వంతులవారిగా శుభ్రం చేసుకోవడంలో విద్యార్థులకు శిక్షణ ఇస్తారు. అంతేగాక పోషకాహారానికి అధిక ప్రాధాన్యత ఇస్తారు. సింగపూర్‌లో అయితే పిల్లలకు చిన్నప్పటి నుండే గణితం అలవాటు చేస్తారు. దాంతో పిల్లలు చిన్న వయసు నుండే అంతర్జాతీయ స్థాయి అవార్డులను పొందుతారు. ప్రాథమిక స్థాయి నుండే పిల్లలను పోటీ తత్వంతో పెంచుతారు. ఇక్కడి విద్యార్థులు గణితం, సైన్సులలో పొందే శిక్షణా విధానాన్ని మిగతా దేశాలు సింగపూర్ మోడల్ పేరుతో అనుసరిస్తుంటారు. ప్రపంచ విద్యా వ్యవస్థలో ఫిన్‌లాండ్ ప్రముఖ స్థానంలో ఉంది. ప్రాథమిక స్థాయి తరువాతే ఇక్కడ పాఠశాలల్లో విద్యార్థులకు హోంవర్క్ ఉంటుంది. పరీక్షలు ఉండవు. 16వ ఏట మాత్రం ఒక పరీక్ష ఉంటుంది. సంప్రదాయ కళలకు ఇక్కడ ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. సామాజిక నైపుణ్యాలను అలవరుస్తారు. ఆత్మగౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ఎలా పెంచుకోవాలో నేర్పిస్తారు. పిల్లలకు అర్థమయ్యేలా ప్రయోగాత్మక బోధన ఉంటుంది. దీంతో విద్యార్థులకు పాఠాలు గుర్తుండిపోతాయి.





స్టాక్ మార్కెట్లకు బడ్జెట్ ఎఫెక్ట్!

ముంబై, ఫిబ్రవరి 2: ప్రధాని నరేంద్రమోడీ రైతులకు, మధ్య తరగతి ప్రజలకు అనుగుణంగా ఉండే బడ్జెట్‌ను ప్రవేశపెట్టి సంచనలమే సృష్టించారు. ఎన్నికలు కాలం దగ్గరపడుతుండ డంతో ఈ బడ్జెట్ కచ్చితంగా ఓటు బ్యాంకులను బలోపేతం చేస్తుండ నడంలో ఏ మాత్రం సందేహం లేదు. అయితే ఈ బడ్జెట్ వల్ల ఏఏ స్టాక్స్ పెరుగుతాయో, ఏఏ స్టాక్స్ తగ్గుతాయో అన్న సందేహాలు ఇన్వెస్టర్లలో నెలకొన్నాయి. ఈ బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ రైతులకు పెద్ద పీట వేశారు. సంవత్సరానికి ఎకరానికి రూ.ఆరువేల చొప్పున నగదు సాయం చేయనుండడంతో రైతుల వ్యవసాయానికి చేయూతగా నిలుస్తుంది. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఇదే రైతులకు రుణ మాఫీలు కూడా ఇవ్వడంతో ఇప్పుడు వారి కొనుగోలు శక్తి పెరిగినట్లేనని ఎనలిస్టులు భావిస్తున్నారు. వ్యవసాయం జోరందుకోనుండటంతో, వ్యవసాయ ఉపకర ణాలు, పనిముట్లు వంటి వాటికి డిమాండ్ పెరిగింది. మహీంద్రా, ఐషర్ ఇండియా వంటి కంపెనీల షేర్లు కూడా పెరగవచ్చు. అలాగే ఎరువులు, సిమెంట్ కంపెనీలకు కూడా డిమాండ్ పెరగవచ్చు. అదేవిధంగా రియాల్టీ కూడా 2020 వరకూ నమోదు అయ్యే ప్రాజెక్టులకు పన్ను మిన హాయింపు లభించడంతో రియాల్టీ రంగం జోరందుకుంది. గృహ నిర్మాణంలో కూడా ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన పథకం కొనసాగింపు కూడా మధ్య తరగతి ప్రజలను ఇళ్ల కొనుగోలువైపు నడిపిస్తాయి. అంతేకాకుండా రూ.2కోట్ల వరకూ పన్ను మినహాయింపు కూడా రియల్ ఎస్టేట్ రంగం లో పెట్టుబడులు పెరగడానికి కారణమవుతుందని ఎనలిస్టు లు భావిస్తున్నారు. ఒక సంవత్సరం పన్ను మినహాయింపు కొత్త ప్రాజెక్టులకు ఉపయోగకరంగా ఉంది. కాబట్టి, మళ్లీ రియాల్టీ రంగం జోరందుకోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నా రు. పిఎస్‌యు బ్యాంకులు కూడా ఈ బడ్జెట్‌లో ప్రభు త్వ రంగ బ్యాంకులకు 2.6 లక్షల కోట్ల నిధులను మూల ధనంగా కేటాయిస్తున్నట్లు పలు ప్రభుత్వ రంగ బ్యాంకులు కేంద్రాన్ని, రిజర్వ్‌బ్యాంకు ను కూడా కోరాయి. ఇప్పుడు ఈ నిధుల కేటాయింపుతో ఆయా బ్యాంకుల షేర్లు పెరిగే అవకాశముంది. వినియోగ రంగం కూడా మధ్య తరగతి ప్రజలకు పన్ను మినహాయిం పుల, రూ.5లక్షల ఆదాయంలోపు ఇన్‌కం టాక్స్ లేకపోవ డం వంటి అంశాలు మధ్యతరగతి రంగానికి పూర్తిగా లాభం చేకూర్చినట్లు. టాక్స్ రాయితీలతో వారి కొనుగోలు శక్తి పెరగనుందని, వినియోగదారులు ఎక్కువగా ఉన్న ఆటో, ఎఫ్‌ఎంసిజి, బిల్డింగ్ మెటీరియల్, ఇన్సూరెన్స్ వంటి రంగాలు పెరగవచ్చని వారు భావిస్తున్నారు. ప్రధా నంగా ఎఫ్‌ఎంసిజి రంగం ఈ 2020 ఆర్థిక సంవత్సరం భారీ లాభాలను సాధించవచ్చని ఎనలిస్టులు పేర్కొంటు న్నారు. సిమెంట్ రంగం కూడా గత సంవత్సరం పతన దిశలోనే నడిచిన సిమెంట్ రంగం, ఈ బడ్జెట్ తర్వాత పెరిగే అవకాశముందని ఎనలిస్టులు భావిస్తున్నారు. నిర్మాణ రంగం పెరగడం, బడ్జెట్‌లో పన్ను మినహాయింపులు దక్కడంతో పలు ప్రాజెక్టులు పట్టాలెక్కనున్నాయి. దీంతో సిమెంట్ గిరాకీ పెరగొచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

సెన్సెక్స్, నిఫ్టీలకు ఓటాన్ అకౌంట్ జోష్!



ముంబై, ఫిబ్రవరి 2: ప్రపంచ స్టాక్ మార్కెట్ల ప్రోత్సాహం, బడ్జెట్‌పై సానుకూల అంచనాలు గత వారం చివర్లో దేశీయ స్టాక్ మార్కెట్లకు జోష్‌నిచ్చాయి. తొలి మూడు రోజులూ పతన దిశలోనే నడిచిన మార్కెట్లు, జనవరి ఎఫ్‌అండ్‌ఒ సిరీస్ చివరిరోజు జోరందుకుంది. మధ్యంతర బడ్జెట్ ప్రోత్సాహాన్నివ్వడంతో ఇన్వెస్టర్లు శుక్ర వారం కూడా కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో సెన్సెక్స్ 444పాయింట్లు పెరిగి 36,469వద్ద స్థిరపడింది. దీనివల్ల 36,000పాయింట్ల మార్క్‌ను సులభంగా దాటింది. ఈ దారిలో నిఫ్టీ కూడా 113పాయింట్లు పెరిగి 10,894వద్ద నిలిచింది. దీనివల్ల 11వేల పాయింట్ల చేరువలో నిలిచింది. గత వారం బ్లూచిప్స్‌తో పోలిస్తే మధ్య, చిన్న తరహా షేర్లలో అమ్మకాలు తలె త్తాయి. దీంతో బిఎస్‌ఇలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు నికరంగా 0.3శాతం క్షీణించాయి. సెన్సెక్స్ దిగ్గజాలలో ప్రోత్సాహకర ఫలితాల వల్ల హెచ్‌సిఎల్ టెక్, యాక్సిస్ బ్యాంకు 7.5శాతం చొప్పున పెరిగాయి. ఎల్‌అండ్‌టి 3 శాతం పుంజుకోగా, జనవరిలో వాహన విక్రయాల కార ణంగా మారుతిసుజుకి 7శాతం పెరిగింది. షేరుకి రూ.55డివిడెండ్ ప్రకటించిన హీరోమోటో కార్ప్ 5శాతంపైగా పుంజుకుంది. బడ్జెట్ ప్రతి పాదనలు ఈ షేర్లకు జోష్‌నిచ్చినట్లు నిపుణులు భావిస్తున్నారు. వేదాంతా, ఎస్‌బ్యాంకు 16శాతం క్షీణించాయి. చిన్న షేర్లలో దివాన్ హౌసింగ్ 47 శాతం కుప్పకూలగా, స్టేరిలైట్ టెక్, లిండే ఇండియా, ఇంటెలెక్ట్ డిజైన్, స్టార్, శంకరబిల్డ్, అజంతా, మ్యాక్స్ ఫైనాన్స్, పిటిసి, ఇన్ఫీబీమ్, అదానీ పవర్, ఇండోకౌంట్, రిలయన్స్ కేపిటల్, ఐబి హౌసింగ్, అదానీపోర్ట్స్, కిర్లోస్కర్‌ఆయిల్, గోద్రెజ్ సిపి, ఐబి రియల్టీ, ముత్తూట్, మదర్‌సన్ సుమీ తదితరాలు 21నుంచి 8శాతం మధ్య క్షీణించాయి.



బులియన్ ధరలు

	2 న	క్రితం
ఢిల్లీ	ముగింపు	ముగింపు
24 క్యారెట్లు (10గ్రా)99.9	32930	32320
22 క్యారెట్లు (10గ్రా)99.5	31050	30440
వెండి .999 (కేజి)	42668	41528
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32910	32300
22 క్యారెట్లు (10గ్రా)99.5	31030	30420
వెండి .999 (కేజి)	42679	41534
చెన్నయ్		
24 క్యారెట్లు10గ్రా)	32900	32330
22 క్యారెట్లు	31020	30450
వెండి బార్ (కేజి)	42685	41522
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	32940	32340
22 క్యారెట్లు (10గ్రా)	31060	30460
వెండి (కేజి)	42675	41537
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31980	32330
22 క్యారెట్లు (10గ్రా)99.5	30100	30450
వెండి .999 (కేజి)	42668	41528
విశాఖపట్నం		
24 క్యారెట్లు10గ్రా)	32900	32330
22 క్యారెట్లు	31020	30450
వెండి బార్ (కేజి)	42668	41528

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)	(Rs. Per Kg)	
ఫామ్‌గేట్	(Farmgate)	80
డ్రెస్డ్	(Dressed)	102
విత్ స్కిన్	(with skin)	148
స్కిన్‌లెస్	(Skinless)	168

వేదాంత షేర్ల జోలికి వెళ్లవద్దు



ముంబై, ఫిబ్రవరి 2: వేదాంత కంపెనీ షేర్లను విక్రయించమని లేదా అ కంపెనీ షేర్లకు ఇన్వెష్టర్లు దూరంగా వుండాలని చాలా మంది విశ్లేషకులు చేస్తున్న సిఫారసు పట్ల ఎవరు ఆశ్చర్యం వ్యక్తం చేయకపోవడం సహజమే. వాల్కన్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీలో వేదాంత తమ అనుబంధ కంపెనీ కేయిరీన్ ఇండియా హోల్డింగ్స్ కంపెనీ ద్వారా పెట్టుబడిపెట్టడానికి నిర్ణయించడం వల్ల చాలా విశ్లేషకులు వేదాంతకు దూరంగా వుండమని హెచ్చరికలు చేస్తున్నారు. ఆంగ్లోమెడికల్ కంపెనీలో వేదాంత పెట్టుబడులు పెట్టడం ఏమాత్రం సమంజసం కాదని, దాని వల్ల షేరు విలువ తగ్గడవ కాయమని ఎడల్వస్ సెక్యూరిటీస్ గట్టిగా చెబుతున్నాయి. శుక్రవారం నాడు మార్కెట్లో వేదాంత షేర్లు 18శాతం పతనమై 163 రూపాయలకు దిగజారింది. ఫ్యూచర్‌లో మరింత పతనమవుతుందేమో వేచి చూడాలి. వాల్కన్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ అనిల్ ఆగర్వాల్‌కు చెందిన కంపెనీ. ఆ కంపెనీ ఆంగ్లో అమెరికన్ కంపెనీలో పెట్టుబడులు పెట్టడం అంత లాభదాయకం కాదని కోటక్ ఇనిస్టిట్యూషనల్ ఈక్విటీస్ తమ నివేదికలో పేర్కొంది. 2018 డిసెంబర్‌లో వేదాంత కంపెనీ 1431కోట్ల రూపాయలని వాల్కన్ ఇన్వెస్ట్‌మెంట్స్‌కి జమచేసి ఆంగ్లో అమెరికన్ కంపెనీలో కంపెనీలో ఈ మొత్తం షేర్లు తీసుకోవలసిందిగా కోరింది. అంతేకాకుండా మరో 20 బిలియన్ల మోత్తాన్ని వాల్కన్ ఇన్వేస్‌మెంట్స్‌క ఇచ్చేందుకు సిద్ధపడింది. అంటే మున్ముందు కొన్ని పెట్టుబడులు వేదాంత నుంచి వాల్కన్ కూడా పరఫరా అవుతాయనకన మాట. దీని వల్ల వేదాంత షేరు హోల్డర్లకు ఏమాత్రం లాభం వుండదని బ్రోకరు సంస్థలు అంచనా వేస్తున్నాయి. ఇక వేదాంత బా ్యలెన్స్ షీట్ చేస్తే ఆ కంపెనీకి 19వేల కోట్లు నికర అప్పు ఉండనే వుంది. 23,333 కోట్లు హిందుస్థాన్ జింక్ లిమిటెడ్‌కు ఇవ్వగా మిగిలేది ఎంత? ఇక ఇపుడు 1431కోట్లు వాల్కనోకు ఇచ్చింది. ఈ అంశం వేదాంతకు నేగిటీవ్ ఫ్యాక్టర్. ఇక ఆంగ్లో అమెరికన్ కంపెనీలో కేయిరింగ్ ఇండియా హోల్డింగ్‌కు ఓటింగ్ రైట్ వుండదు. ఆ ఓటింగ్ రైట్‌లో వాల్కన్ ఇన్వెస్ట్‌మెంట్‌సకు మాత్రమే వుంటుంది. అంటే వేదాంత షేరు హోల్డర్లకు తమ పెట్టుబడిపై ఈధికారం వుండదు. ఈ అంశాలను దృష్టిలో వుంచుకోని విశ్లేషకులు వేదాంత షేర్ల జోలికి వెళ్లవద్దని సిఫారసు చేస్తున్నారు.

గుడ్ల ధరలు

Ph:040-23234068

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	395	Hyderabad
నెక్ రేట్లు (3 - 2 - 2019) (రిటైల్ ధర రూ4.55	NECC RATES (Retail Price Rs.4.55)	
విజయవాడ	395	Vijayawada
గోదావరి	395	Godavari
విశాఖపట్నం	395	Visakha
వరంగల్	397	Warangal
చిత్తూరు	428	Chittoor
చెన్నై	435	Chennai
ముంబయి	450	Mumbai
న్యూఢిల్లీ	412	New Delhi
కోల్‌కతా	426	Kolkata
బెంగళూరు	425	Bangalore
నమక్కల్	425	Namakkal

మహానగరం రియాల్టీలో శంకరపల్లి టాప్!

ఎగబడుతున్న రియాల్టీ డెవలపర్లు
ఊపందుకుంటున్న కొనుగోళ్లు



హైదరాబాద్, ఫిబ్రవరి 2: హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌మార్కెట్లో ఇప్పుడు శంకరపల్లి మండలం పరిధిలో మాత్రం ధరలు భారీగా పెరిగాయి. ఈ ప్రాంతంలోని ఎక్కువ భూములు, స్థలాలను ఇప్పటికే పెద్ద పెద్ద సంస్థలు, బడాబాబులు, రాజకీయ నేతలు కొనుగోలు చేశారు. ఇప్పుడు ఈ ప్రాంతంలో లావాదేవీలన్నీ రియల్‌ఎస్టేట్ కంపెనీల మధ్యే నడుస్తున్నాయి. ఈ ప్రాంతం హైదరాబాద్‌కు పశ్చిమ శివారు ప్రాంతం. దీంతో రియల్టర్ల చూపంతా ఇప్పుడు ఈ ప్రాంతంవైపు ఉంది. ఐటి కారిడార్‌కు సమీపంలోనే ఉండడంతో ఐటి ఉద్యోగులూ ఈ ప్రాంతంపై ఎక్కువ మొగ్గుచూపుతున్నారు. రోడ్ల అభివృద్ధితో శంకరపల్లి మండలంలో రవాణా సౌకర్యాలు బాగా మెరుగుపడ్డాయి. రిసార్ట్‌లు, ఫామ్ హౌస్‌లు ఈ ప్రాంతంలో ఎక్కువే. దీంతో ఈ ప్రాంతంలో అనేక గృహ నిర్మాణ ప్రాజెక్టులు వచ్చేశాయి. మరికొన్ని కంపెనీలు ఈ ప్రాంతంలో భారీ ప్రాజెక్టులు చేపట్టేందులకు ముందు కొస్తున్నాయి. హైదరాబాద్‌తోపాటు నగర శివార్లలోనూ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందనే భావన కూడా పెరిగింది. మెట్రో తొలిదశ ఇప్పటికే సాగుతోంది. కొత్త మెట్రో రూటు నిర్మాణానికి రంగం సిద్ధమవుతోంది. అదనంగా ప్రాంతీయ వలయ రహదారి, ఆకాశ వంతెనలు, మూసీ నది సుందరీకరణ, ఇలా అనేక అభివృద్ధి పనులు ప్రారంభమయ్యే అవకాశముంది. దీంతో శంకరపల్లి ప్రాంతంలో ప్లాట్లను కొనుగోలు చేయడానికి ఎక్కువ మంది ఆసిక్తి చూపుతున్నారు. సుస్థిరమైన ప్రభుత్వం ఉండటంతో మరో ఐదేళ్ల వరకు ఈ ప్రాంత రియల్ ఎస్టేట్‌రంగ అభివృద్ధికి ఎలాంటి ఢోకాలేదని రియల్ రంగాలు పేర్కొంటున్నాయి.

స్వల్పకాలిక రుణాలకు కార్పొరేట్ మొగ్గు!





న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: స్వల్పకాలిక రుణ నిధి అనేది ఆసక్తి గత వ్యక్తులు తమ పెట్టుబడులను స్వల్ప కాలానికి సంస్థలలో పెట్టుబడి పెట్టే ఒక అవకాశం. మ్యూచువల్ ఫండ్ స్కీమ్ ద్వారా మూడు సంవత్స రాలకు లోబడి పెట్టుబడి పెట్టిన పెట్టుబడులపై వచ్చే ఆదాయమే స్వల్పకాలిక రుణ నిధులు అనవచ్చు. స్వల్పకాలిక రుణ నిధులను బ్యాంకు పత్రాలు, కార్పొరేట్ పేపర్, ప్రభుత్వ పత్రాల ద్వారా పెట్టుబడిగా పెట్టవచ్చు. వడ్డీ రేటులో మార్పులు: స్వల్పకాలిక రుణనిధి పెట్టుబడు లలో వచ్చే వడ్డీరేటులో స్వల్ప మార్పులు ఉంటాయి. రుణ సిద్ధాంతం ప్రకారం మార్కెట్ రుణ విలువ తగ్గితే వడ్డీరేటు పెరుగుతుంది. అలాగే రుణ విలువ పెరిగితే వడ్డీరేటు తగ్గుతుంది. దీంతో స్వల్పకాలిక రుణ నిధిపై మార్కెట్ వడ్డీరేటు వల్ల ప్రభావత మవుతుందని చెప్పవచ్చు. తక్కువ సున్ని తత్వం కలిగిన స్వల్ప కాలిక నిధి ఇంటరెస్ట్ రేట్లు, భద్రత, స్థిరమైన లాభాలు రావడం అనేది ఉంటుంది. ఫ్లెక్సిబిలిటీ: ఇలాంటి స్వల్ప కాలిక రుణ నిధులను తమకు అను కూలంగా ఉన్న సమయంలో పెట్టుబడి పెట్టవచ్చు. ఫిక్సెడ్ డిపాజిట్ల కంటే కూడా స్వల్పకాలిక రుణ నిధుల ద్వారా తక్కువ సమయంలో ఎక్కువగా వడ్డీరేటును పొందవచ్చు. టాక్స్ ఎఫిసియంట్: సంవత్సరానికి పైగా పొందే స్వల్పకాలిక రుణ నిధుల పెట్టుబడులపై తక్కువ స్థాయిలో పన్ను విధించడం జరుగుతుంది. బ్యాంకులలోని ఫిక్సెడ్ డిపాజిట్లతో పోలిస్తే తక్కువ పన్నుల భారం ఉండే అవకాశం ఉంటుంది. సాధారణంగా ఆర్థిక వ్యవస్థలో మార్పులు స్వల్పకాలిక రుణ నిధి పెట్టుబడులపై కూడా ఉంటుంది. ఈ మార్పుల కారణంగా వడ్డీరేట్ల రూపంలో వచ్చే ఆదాయంలో కూడా మార్పులు జరిగే అవకాశముంది. క్రెడిట్ రిస్క్: కంపెనీలు పెట్టుబడులను సమకూర్చుకునేందుకు తాము జారీచేసిన స్వల్పకాలిక రుణ నిధుల పెట్టుబడులపై తిరిగి పొందే అదాయాలలో కూడా తేడాలుంటాయి. కంపెనీలకు పెట్టుబడులు అత్యధిక లాభాలు చేకూర్చితేనే తమ పెట్టుబడులకు పెట్టుబడిదారులు లాభాలను పొందే అవకాశం ఉంటుంది. నష్టపోవాల్సి వస్తుంది. అందుకే పెట్టుబడిదారులు కంపెనీ యొక్క పూర్తి వివరాలను తెలుసుకుని పెట్టుబడి చేస్తే లాభాలు పొందే అవకాశముంది. ద్రవ్యోల్బణ రేటు రిస్క్: తక్కువ కాలానికి అంటే రెండు నుంచి మూడు సంవత్సరాలకు సంబంధించిన పెట్టుబడి కావడం వల్ల తక్కువ స్థాయిలోనే లాభాలు ఉంటాయి. స్వల్పకాలిక రుణ పెట్టుబడి నిధులపై ద్రవ్యోల్బణం కూడా ప్రభావితం చూపే అవకాశముంది. దీర్ఘకాలిక పెట్టుబడుల ద్వారా దీర్ఘకాలంలో ఎక్కువ మొత్తంలో లాభాలను పెట్టుబడిదారులు ఆర్జించే అవకాశముంది.

పుంజుకుంటున్న చమురు ధరలు



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: వారాంతాన అంతర్జాతీయ మార్కెట్లలో చమురుకు డిమాండ్ పుట్టడంతో రేట్లు కూడా 3శాతం పెరిగాయి. లండన్ మార్కెట్లో బ్రెంట్ బ్యారల్ 1.9 డాలర్లు పెరిగి 62.75 డాలర్లకు చేరింది. ఈ దారిలోనే న్యూయార్క్ మార్కెట్లో నైమెక్స్ బ్యారల్ కూడా 1.5శాతం పెరిగి 55.26 డాలర్ల వద్ద నిలిచింది. ఇవి ఆరు వారాల గరిష్టం కావడం విశేషం. వెనిజులాపై అమెరికా ఆంక్షలు విధించడంతో ఆ దేశం నుంచి చమురు ఎగుమతు లకు విఘాతం కలుగు తోంది. దీంతో చమురు సరఫరాలు తగ్గుముఖం పట్టగా, గతవారం అమెరికా 15 రిగ్గులను కుదించుకుంది. మరోవైపు జనవరిలో అమెరికా వ్యవసాయేతర ఉపాధి గణాంకాలు అంచనాలను మించుతూ 3.04లక్షలకు చేరాయి. ఇవి 2018 ఫిబ్రవరి తర్వాత అత్యధికం కాగా, ఆర్థిక వ్యవస్థ జోరుకు నిదర్శనమని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే చైనా ఉత్పత్తి రంగం జనవరిలో మూడేళ్ల కనిష్టానికి చేరడం ద్వారా వాణిజ్య వివాద ప్రభావాన్ని పట్టి చూపుతున్నట్లు వివరించారు. కాగా, ధరలకు స్థిరత్వాన్ని తీసుకువచ్చే బాటలో సౌదీ అరేబియా, లిబియా ఉత్పత్తి తగ్గింపును చేపట్టడం ధరల పెంపునకు కారణమైనట్లు పేర్కొన్నారు. లిబియాలో షరారా చమురు క్షేత్రంలో కార్మిక సమస్యల కారణంగా ఉత్పత్తి క్షీణించినట్లు తెలియచేశారు.

ఐదు లక్షలకు పైబడిన శ్లాబ్‌పై పూర్తి బడ్జెట్‌లోనే పరిశీలన



కేంద్ర ఆర్థిక మంత్రి పీయూష్‌గోయల్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: ఆదాయపు పన్ను పరిమితి ఐదులక్షలకు పెంచిన దరిమిలా ఆ పైశ్లాబ్‌లకు సడలింపులు అనేది పూర్తిస్థాయి బడ్జెట్‌లోనే చర్చించడం జరుగుతుందని ఆర్థిక మంత్రి పీయూష్‌గోయల్ వెల్లడించారు. ఆర్థికరంగపరంగా పునరేకీకరణదిశగా శరవేగంగా కదులుతున్న దేశంలో పన్నుబేస్ పెరిగిందని, రాబడులు కూడా పెరుగుతున్నట్లు ఆర్థిక మంత్రి వెల్లడించారు. ఐదులక్షలకుపైబడి పన్నులు చెల్లించేవారికోసం 2019-2020 బడ్జెట్‌కు సంబంధించి తదుపరి పరిశీలన చేయడం జరుగుతుందని అన్నారు. వచ్చే ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలోనే వస్తుందని, ప్రధాన బడ్జెట్‌లో ఇతర పన్ను ప్రతిపాదనలను పరిశీలిస్తుందని అన్నారు. ఈ అంశం తదుపరి ఆర్థికమంత్రి చేతిలో ఉంటుందని, తాత్కాలిక బడ్జెట్‌కే తాను పరిమితమని పేర్కొన్నారు. పూర్తిస్థాయి బడ్జెట్ వచ్చేంతవరకూ మరిన్ని అంశాలు పరిశీలించాల్సిన అవసరం ఉందని, చిన్న పన్ను చెల్లింపు దారులకు మేలు జరుగుతుందన్నారు. వచ్చే కొత్త ఆర్థిక మంత్రికి పూర్తిస్థాయి బడ్జెట్ బాధ్యతలుంటాయని అన్నారు. ఐదేళ్లపాటు ఈ ప్రభుత్వ రికార్డు సుస్థిరంగా ఉందని పన్ను చెల్లింపుదారులకు అనేక రాయితీలు ఇచ్చామన్నారు. ఎనిమిది లక్షలకు పైబడిన సాలుసరి ఆదాయం ఉన్నవారికి కూడా తాత్కాలిక బడ్జెట్‌ను పరిగణనలోకి తీసుకుంటే పన్నుశ్లాబ్‌లజోలికి వెళ్లలేదని, ప్రస్తుత శ్లాబ్‌లు కొనసాగుతాయన్నారు. ఐదులక్షలకులోపు ఉన్న వారికి మాత్రమే తాత్కాలిక ఉపశమనం ఉంటుందన్నారు. జిడిపి గణాంకాల్లో ఆర్థికవృద్ధి గణాంకాలు పూర్తిగా రాలేదని పన్నుబేస్, రాబడులు కూడాపెరిగాయన్నారు. ఇదే జిడిపి గణాంకాల్లో ప్రతిబింబిస్తుందని చెప్పారు. నాలుగేళ్లపాటు తమ ప్రభుత్వం బడ్జెట్‌లో పొందుపరిచిన అంశాలను అమలు చేసిందని, ఆర్థికలోటు కట్టడి లక్ష్యాలకు చేరుకున్నదన్నారు. సవరించిన అంచనాల్లో 3.36శాతం 2018-19 సంవత్సరానికి లోటు ఉంటే 3.30శాతానికి వచ్చిందన్నారు. క్షేత్రస్థాయి నుంచి అందిన సమాచారం ప్రకారంచూస్తే బడ్జెట్ విధానంలో కట్టుదిట్టమైన ప్రణాళికలను అమలుచేసినట్లు చెప్పారు. సబ్సిడీల పరంగా ఆర్థిక క్రమశిక్షణకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చామని, 1.60 లక్షల కోట్లు చెల్లించకుండా యుపిఎ ప్రభుత్వం నిలిపివేసిందని, తమ ప్రభుత్వం సబ్సిడీలు చెల్లించిందని చెప్పారు. ఇపుడు రైతులకు ఇచ్చే కిసాన్ సమ్మాన్‌నిధి సబ్సిడీలతోపాటు కొనసాగుతుందా అన్న ప్రశ్నపై ఆయన మాట్లాడుతూ సుమారు 70 మిలియన్ల రైతులు అరెకరానికి తక్కువే ఉన్నవారున్నారని, ఆరువేల రూపాయలు గ్రామాల్లో ఉన్న రైతులకు ఎంతోమేలు జరుగుతుందన్నారు. ఈ ఆదాయ వనరులు సబ్సిడీకి ఎలాంటి సంబంధంలేదని అన్నారు.

ఖండాంతరాలు వ్యాపించిన తెలంగాణ విత్తన ధృవీకరణ

నాణ్యతపై రైతులకు అవగాహన

హైదరాబాద్, ఫిబ్రవరి 2: నాణ్యమైన విత్తనాలను ఎగుమతి చేయడంలో తెలంగాణ రాష్ట్ర విత్తన ధృవీకరణ సంస్థ ఖ్యాతి ఖండాంతరాలకు చేరుకుందని ఆసంస్థ డైరెక్టర్ డాక్టర్ కె కేశవులు వెల్లడించారు. అర్జెంటీనాలో ఓఇసిడి అంతర్జాతీయ విత్తన ధృవీకరణ సాంకేతిక వర్కింగ్ గ్రూప్ సమావేశం శుక్రవారం జరిగింది. అంతర్జాతీయ విత్తన ధృవీకరణలో సాధించిన ప్రగతిని గురించి ఆయన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరోపియన్ ఈక్వలన్స్ విత్తన ధృవీకరణ అధికారాలు కూడా సాధించే దిశగా ఇండియా ప్రయత్నాలు చేస్తోందన్నారు. ముఖ్యంగా 2016-17 సంవత్సరంలో 720 టన్నులు, 2017-18లో 802 టన్నుల విత్తనాలను ఇతర దేశాలకు ఎగుమతి చేశామని తెలిపారు. ప్రతీ సంవత్సరం అంతర్జాతీయ విత్తన ధృవీకరణపై వర్క్‌షాప్‌లు ఏర్పాటు చేయడమే కాకుండా రైతులకు అవగాహన కార్యక్రమాలను, విత్తనోత్పత్తిదారులకు ప్రి సీజనల్ సమావేశాలను ఏర్పాటు చేసి కావాల్సిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తున్నట్లు వివరించారు. అంతర్జాతీయ ఓఇసిడి ప్రముఖులతో శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదేవిధంగా తెలంగాణలో విత్తనం తయారు కావడానికి అనుకూల వాతావరణ పరిస్థితులు, అవకాశాలు, సదుపాయాలు ఉండడంతో తమ రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న నాణ్యమైన విత్తనం కోసం పలు దేశాలు ఆసక్తి కనపరుస్తున్నాయని చెప్పారు. సౌత్ ఆఫ్రికాలో ఎక్కువ మొత్తంలో సోయాబీన్ విత్తనోత్పత్తిని అధునాతన పద్దతుల ద్వారా చేపడుతున్నామని వెల్లడించారు. తెలంగాణలోని నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో సోయాబీన్ విత్తనోత్పత్తి చేస్తారని దీనికి కావాల్సిన మరింత పరిజ్ఞానాన్ని సౌత్ ఆఫ్రికా ప్రతినిధులు ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేశారని తెలిపారు. ఆసియా ఖండంలో మొదటి సారిగా హైదరాబాద్‌లో జూన్‌లో జరుగనున్న అంతర్జాతీయ విత్తన సదస్సు ఇస్టాకు సంబంధించిన పోస్టర్స్,బ్రోచర్లను విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇస్టా సెక్రటరీ జనరల్ ఆండ్రియాస్ మాట్లాడుతూ సౌత్ ఆఫ్రికా దేశాల నుండి కూడా ఎక్కువ మొత్తంలో ఈ సదస్సులో పాల్గొంటారన్నారు. కాగా అర్జెంటీనాలో జరిగిన ఈ అంతర్జాతీయ ఓఇసిడి విత్తన ధృవీకరణ సమావేశంలో లేబిలింగ్ సెక్యూరిటీ, రీజనల్ సీడ్ కోఆపరేషన్, జన్యు స్వచ్ఛత పరీక్షలు, జన్యు మరియు జీవ సాంకేతిక పద్ధతులు, శిక్షణ, అవగాహన వర్క్‌షాప్‌లుపై కూలంకుషంగా చర్చించారు. అనంతరం ఇండియాకు యూరోపియన్ ఇక్విలిన్స్ విత్తన ధృవీకరణ అధికారాలపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఓఇసిడి అంతర్జాతీయ విత్తన ధృవీకరణతోపాటు యూరోపియన్ దేశాలకు విత్తన ఎగుమతికి కావాల్సిన యూరపియన్ ఈక్విలిన్స్ విత్తన ధృవీకరణ అధికారాల కోసం ఇండియా దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో యూరోపియన్ కమిషన్ ప్రతినిధి డాక్టర్ పైవిమన్నర్‌కోరపితో పాటు, 60 దేశాల నుండి ప్రతినిధులు పాల్గొనగా, ఇండియా తరపున తెలంగాణ విత్తన ధృవీకరణ సంస్థ అధికారులు హాజరయ్యారు.



ఖాతాల్లోకి నేరుగా నగదు సరికొత్త రాజకీయ మంత్రం

హైదరాబాద్, ఫిబ్రవరి 2: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిన్న సమర్పించిన బడ్జెట్ పూర్తిగా ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన బడ్జెట్ అని విశ్లేషకులందరూ నిర్ధారించడం ఒక ఎత్తైతే, సామాన్యులు కూడా అదే అభిప్రాయాన్ని వ్యక్తంచేయడం విశేషం. ఈ ఊటాన్ ఎకౌంట్ బడ్జెట్లో ప్రభుత్వం మూడు వర్గాలను విశేషంగా ఆకర్షించడానికి ప్రయత్నాలు చేసింది. ఒకటి రైతులు, రెండు సగటు జీవి, మూడు సంస్థాగత వ్యాపారులు. వ్యాపారులకంటే రైతులు, మధ్యతరగతి కుటుంబీకులనే ఆకర్షించే ప్రయత్నం ఎక్కువ చేసింది. మధ్యతరగతికి చెందిన ఉద్యోగులను సంతృప్తి పరిచేందుకు, రైతులను తమ వైపు ఆకర్షించేందుకు వీలైనంత మేరకు రాయితీలు కల్పించడమే కాకుండా, వారి ఖాతాల్లోకి నగదు నేరుగా చేరేందుకు చర్యలు గైకొంది. 'మీరు ఓట్లు ఇవ్వండి మేము నేరుగా నోట్లు ఇస్తాం' అన్న నినాదం నేరుగా చెప్పకపోయినా, మొత్తం బడ్జెట్‌ను పరిశీలించిన తర్వాత ఎవరికైనా ఈ భవనే కలుగుతోంది. ఓటరుకి నగదు నేరుగా చేరడమనేది ఓట్లు తెచ్చే ప్రప్రక్రియ అని తెలంగాణలో జరిగిన ఎన్నికల్లో స్పష్టమైంది. కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బంధు పథకంలోని అసలు రహస్యం ఇదే. ప్రభుత ్వం తలపెట్టిన ఈ పథకం తెలంగాణలో విజయవంతం కావడమే కాకుండా, ఒడిషాలో కూడా ఈ తరహా పథకం ప్రవేశపెట్టడానికి మార్గం చూపించింది. ఈ రెండు చోట్ల కూడా నేరుగా నగదు చెల్లించే అవకాశం ప్రభుత్వం తీసుకురావడంపై విశ్లేషకులు అభ్యంతరాలు వ్యక్తం చేసినా, ఎన్నికల రంగంలో ఇది సత్ఫలితాలను ఇచ్చింది. అధికారాన్ని కట్టబెట్టి మళ్లీ గద్దెనెక్కేలా చేసింది. ఈ అంశాన్ని మోడీ ప్రభుత్వం ఆదిలోనే గ్రహించి తెలంగాణ రైతుబంధు పథకం వివరాలను సేకరించి, తన పథకాన్ని బడ్జెట్లో ప్రకటించింది. నిజానికి ఓటరుకు లబ్ధిచేకూర్చడమనేది నేడే ప్రారంభం కాలేదు. తమిళనాడులో ఓటర్లకు ఆకట్టుకునేందుకు అటు డిఎంకెగానీ, ఇటు అన్నా డిఎంకె గానీ ఈ రకమైన ప్రయోజనాలు చాలా కలిగించాయి. పడిబియ్యం పథకం ఆంధ్రప్రదేశ్‌లో ఎన్‌టిఆర్ కిలో రూపాయి బియ్యంతో ప్రారంభమైన ఓటర్లకు నగదు పథకానికి శ్రీకారం చుట్టిందని చెప్పవచ్చు. తమిళనాడులో సెల్‌ఫోన్లు, టెలివిజన్లు, స్టీల్ సామాగ్రి ఇవన్నీ కూడా ఓటర్లను ఆకర్షించేందుకు పేద ప్రజలను తమ వైపు తిప్పుకునేందుకు వేసిన చిట్కాలు. ఇప్పుడీ పథకం వస్తువుల బదులు నేరుగా నగదు బ్యాంకుల్లో జమచేసేటటువంటి పథకంగా రూపొంది ంది. పల్లెల్లో ఉండే రైతులు, శ్రమజీవులు నియోజక కేంద్రాలకు వచ్చి ఓట్లు వేస్తారు. అందువల్ల ఆ ఓట్లు కావాలంటే వారికి ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరాలి. ఇదే సూత్రాన్ని రాజకీయ నాయకులు ఓట్లు రాబట్టుకునేందుకు అమలు చేస్తున్నారు. ఇక మధ్యతరగతి కుటుంబీకులు సాధారణంగా పోలింగ్ రోజున వచ్చి ఓట్లు వేసేందుకు అంతగా సిద్ధపడరు. కేవలం సెలవు తీసుకుని ఏ సినిమాకో, షికారుకో వెళ్లే అలవాటు అందరికీ కాకపోయినా, కొందరికైనా ఉంది. అందువల్ల ఆయా వర్గాలకు ప్రయోజనం కలగచేసి వారి ఓట్ల ను కూడా తమ ఖాతాలో వేసుకునేందుకు టాక్స్ రాయితీని 5 లక్షలకు పెంచారు. ఇది కాకుండా 40వేల వేతనం పైబడే టాక్స్‌ని 50వేలకు పెంచి నేరుగా కొంత ఆదా అయ్యేటట్లుగా ప్రయోజనం కలగచేశారు. ఈ చిట్కాకూడా ఫలిస్తుందని వారి ఓటు కూడా తమకే దక్కుతాయని కేంద్రం భావించింది. అయితే కేంద్రం దృష్టి సారించని మరోకోణం కూడా ఉంది. అదే నిరుద్యోగం. నిరుద్యోగులకు నేరుగా నగదు చెల్లించే పథకం ఏదీ లేకపోవడం, ప్రవేశపెట్టకపోవడం లోటని చెప్పలేము గానీ, ఎందుకనో వెనకంజా వేశారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్ర బాబు ప్రభుత ్వం పెన్షన్లను రెట్టింపు చేయడం, నిరుద్యోగులకు కొంత భృతిని చెల్లించడం నగదుతో కూడిన పనే. అందువల్ల ఈ జనరంజక పథకాలు ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాలలో ఎవరైనా తేలికగా చెప్పవచ్చు. ఏది ఏమైనా నిన్నటి బడ్జెట్ పట్ల జనం ఆకర్షితులయ్యారు. అయితే వారంతా పోలింగ్ రోజున ఏటువైపు ఓట్లు వేస్తారో అన్నది అప్పుడే చెప్పలేం. ఎందుకంటే ఇది తాత్కాలిక బడ్జెట్. ఓటర్ల మనసులు కూడా తాత్కాలికమే. ఏదీ ఏమైనా, కేంద్రం ఏ పార్టీ రావాలన్నా, లేదా రాష్ట్రాల్లో అధికారం చేజిక్కించుకోవాలకున్నా, ఈ ప్రత్యక్ష నగదు చెల్లింపు పథకాలు భారత ప్రజాస్వామ్యంలో ఇక నుంచి భాగమై తీరుతాయి. అది ఆర్డినెన్స్ కావచ్చు, చట్టం కావచ్చు, లేదా బడ్జెట్ కేటాయింపులు కావచ్చు .



మూడోసారి లక్షకోట్ల మార్కు దాటిన జిఎస్‌టి రాబడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: వస్తుసేవల పన్ను చట్టం అమలు అయిన తర్వాత మూడోసారి ఈ ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికం మొదటినెలలో అంటే జనవరి నెలలో లక్ష కోట్ల రూపాయల వసూళ్లను అధిగమించడం విశేషం. గత ఏడాది జనవరి నెల వసూళ్లతో పోలిస్తే 14శాతం రాబడులు పెరిగాయని సాక్షాత్తూ ఆర్థిక మంత్రి పార్లమెంటులో ప్రకటించారు. జనవరి నెలకుగాను జిఎస్‌టి వసూళ్లు రూ.1,02,503 కోట్ల రూపాయలుగా ఉందని వెల్లడించారు. మూడోసారి ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష కోట్ల మార్కును దాటాయి. జనవరి నెలలో వసూళ్లకు అంచనావేసింది. 2019 ఆర్థికసంవత్సరంలో మూడోసారి జిఎస్‌టి వసూళ్లు లక్ష కోట్లను అధిగమించాయి. మొత్తం 73.3 లక్షల మంది జిఎస్‌టిఆర్ 3బి రిటర్నులు జనవరి 31వ తేదీవరకూ దాఖలయ్యాయి. అంతకుముందు నెలలో 72.44 లక్షల రిటర్నులు దాఖలయితే రిటర్నుల దాఖలు శాతం కూడా పెరిగింది. 2019 జనవరి నెల వసూల్లు 14శాతం అంతకుముందు ఏడాదికంటే పెరిగాయి. గత ఏడాది జనవరినెలలో 89,825 కోట్లు మాత్రమే వసూళ్లున్నాయి. వివిద పన్ను తగ్గింపులు కూడా జరిగాయి. కొన్ని ఉత్పత్తులపై పన్నుశ్లాబ్‌లను



సంబంధించి డిసెంబరునెల లావాదేవీల ద్వారా వచ్చే వసూళ్లను పన్ను రాబడులుగా పరిగణిస్తారు. అదే డిసెంబరునెలలో 94,726 కోట్లు సాధించిన జిఎస్‌టి అంతకుముందు నెల నవంబరులో 97,637 కోట్లతో పోలిస్తే తక్కువే. గతంలో జిఎస్‌టి వసూళ్లు లక కోట్ల మార్కు దాటినవి అక్టోబరులో ఉంది. ఆ నెలలో 1,00,710 కోట్లు వసూళ్లు జరిగింది. మొత్తం 1,02,503 కోట్లలో జనవరి నెలకు సంబంధించి సిజిఎస్‌టిపరంగా 17,763కోట్లు, ఎస్‌జిఎస్‌టిపరంగా 24,826 కోట్లు, ఐజిఎస్‌టిపరంగా 51,225 కోట్లు వసూళ్లుచేసారు. సెస్‌రూపంలో 8690 కోట్లు వసూలుచేసినట్లు ఆర్థిక మంత్రిత్వశాఖ మార్చడంతో వినియోగదారులకు ఎంతో ఊరటనిచ్చింది. స్థూల జిఎస్‌టి రాబడులు గడచిన మూడునెలల కాలంలో 14శాతం గరిష్టంగా పెరిగాయి. జిఎస్‌టి గణాంకాలను లక్షకోట్ల మార్కును అధిగమించాయని ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ శుక్రవారం తన తాత్కాలిక బడ్జెట్‌లోనే ప్రకటించారు. జనవరి నెల వసూళ్లు 1,03.లక్షల కోట్లుగా ఉంటాయని అంచనావేసిన సంగతి తెలిసిందే. అందుకు అనుగుణంగానే వసూళ్లు వచ్చాయి. జిఎస్‌టి వసూల్లు సగటున నెలకు 97,100 కోట్ల రూపాయలుగా ఉన్నాయి. గత ఏడాది 89,700 కోట్ల రూపాయలుగా ఉన్నట్లు ఆర్థికశాఖ గణాంకాలు చెపుతున్నాయి.


భారతీయులు ఏ తెగకు చెందినవారు?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: భారతదేశంలో ప్రజలు ఏ ఖండం నుంచి ఇక్కడి వచ్చారు. 50వేల సంవత్సరాల క్రిందట ఈ దేశంలోని ప్రజలంతా ఆఫ్రికా, ఇరాన్,ఆసియా దేశాలకు చెందినవారని, వారంతా వలస వచ్చి భారతజాతీ ఆవిర్భావానికి కారణమయ్యారని జన్యు పరీక్షలలో తేలినట్లు సైంటిస్టులు చెబుతున్నా, ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలను, వారి భాషలను, సాంస్కృతిక సాంప్రదాయలను, ఆచార వ్యవహారాలను పరిశీలించిన తర్వాత ఒకపుడు ఆఫ్రికా ఇరాన్ మధ్య ఆసియా దేశాలకు చెందిన వలసదారులని అంటున్నారు. బ్రిటన్‌కు చెందిన హ్యూడల్ ఫీడ్ యూనివర్సిటీ భారతజాతీయులపై పరిశోధనలు చేసి ఒక నివేదికను ఇచ్చింది. ఆ నివేదిక ఆదిలో భారతదేశంలో నివసించిన వారంతా ఆఫ్రికా, ఇరాన్ మధ్య ఆసియకు చెందిన వలసదారులని పేర్కొన్నారు. వారంతా వేట ప్రధాన జీవనాధారంగా ఒక ప్రాంతం నుండి మరోకప్రాంతానికి ప్రయాణం సాగిస్తూ, భారతదేశానికి వచ్చి అక్కడ స్థిరపడ్డారని తన మంచు యుగం ముగిసిన తరువాత ఇరాన్ నుంచి 20వేల సంవత్సరాల క్రిందట కొంత మంది వలసదారులు వచ్చారని పరిశోదన అనంతరం నిర్ధారించారు. మైటో కాండ్రియన్ డిఎన్ఎలు మైక్రోమోజోమ్ వేరియేషన్‌లో పరిశీలించిన తరువాత నిర్ధారణ చేశారు. లోహపు యుగం అనంతరం కోంత మంది వలస దారులు భారతదేశ బాట పట్టారని నివేధికలో పేర్కొన్నారు. కోంత మంది గుర్రాల మీద వలసవచ్చారని, వారంతా సంస్కృతం అనిపించేలాగ ఒక భాషను మాట్లాడుతుండే వారని గ్రీకు, లాటిన్ పారిబాషిక పదాలతో సంస్కృతానికి సంబంధం వున్న భాష వంటి భాషను వాడారని యూనివర్సిటీ తన నివేదికలో పేర్కొంది. భారత ప్రజల ఉనికి గురించి ఎన్నో విరుద్ధభావాలు వ్యాప్తిలో వున్నాయి. ఒకరు వెలిబుచ్చిన అభిప్రాయాలతో మరోకరు ఏకీభవించని సందర్భాలు కూడా ఎన్నో వున్నాయి. అయితే బ్రిటన్‌కు చెందిన ఈ యూనివర్సిటీ వైజ్ఞానికంగానూ ఇతర అంశాలను దృష్టిలో వుంచుకోని ఒక పత్రాన్ని రూపోందించింది. ఆ పత్రంలో పలువురు ఏకీభవించే అంశాలను చేర్చింది. ఇపుడు తాజాగా విడుదల చేసిన ఈ పత్రం ఆసక్తిదాయకంగా వుంది.

నివేదికలో ఆ యూనివర్సిటీ పేర్కొంది.

విదేశాలకు వెళ్లే విద్యార్థుల సంఖ్య తగ్గుతుందా?

ముంబై, ఫిబ్రవరి 2: భారత దేశం నుంచి విదేశాలకు ముఖ్యంగా అమెరికా వెళ్లి చదువుకోవాలనుకుంటున్న విద్యార్థుల సంఖ్య గతంలో కంటే ఇప్పుడు తగ్గుతున్న సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. 2019లో ఇది మరింత స్పష్టంగా ఘోచరించే అవకాశముంది. నిజానికి అమెరికా లేదా, ఆస్ట్రేలియా, బ్రిటన్ వంటి దేశాలు వెళ్లి డిగ్రీలు సంపాదించిన ఉద్యోగుల్లో స్థిరపడాలని అనుకునే వారు ఎక్కువగా మధ్యతరగతి కుటుంబీకులే. విదేశాలకు తమంత తాము డబ్బు ఖర్చుపెట్టుకుని చదువుకునే స్థోమత చాలా మందికి ఉండదు. కానీ పట్టుదల వల్ల, బ్యాంకులు రుణాలు ఇవ్వడం వల్ల, భవిష్యత్తులో ఏదోరక ంగా చేసిన అప్పులు తీర్చుకుంటామనే భరోసా ఉండడం వల్ల విదేశాలకు వెళ్లి చదువుకునేందుకు సిద్ధపడుతున్నారు. వారు ఆశిస్తున్నట్లుగానే ఒక రెండు, మూడేళ్లు కష్టపడి చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ డిగ్రీలు తెచ్చుకుంటున్నారు. ఆ తర్వాత మంచి ఉద్యోగాలు సంపాదించుకుంటున్నారు. ఈ మూడు, నాలుగు సంవత్సరాలు వారి జీవితంలో ట్రాయిల్ పీరియల్ కింద లెక్క. ఒక సారి విదేశాలకు వెళ్లి స్థిరమైన ఉద్యోగాల్లోకి చేరిన తర్వాతే ఇండియా వచ్చే మధ్యతరగతి విద్యార్థి కుటుంబీకులు చాలా మంది ఉన్నారు. మూడేళ్ల పాటు తల్లిదండ్రులను వదిలేసి, పెళ్లయితే భార్యబిడ్డను వదిలేసి అక్కడ ఉండి నిలదొక్కుకుంటున్నారు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారుతున్నది. ముఖ్యంగా అమెరికా వెళ్లి చదువుకునే విద్యార్థులకు కొత్త చిక్కులు వస్తున్నాయి. ఉదాహారణకు ప్రభుత్వమే నకిలీ యూనివర్సిటీలు పెట్టి వలపన్ని వారిని పట్టుకుని దేశం నుంచీ పంపించడం వారిని నేరస్థులుగా భావించడం, మనపరంగా ఎంత వరకు న్యాయం. అక్కడికి వెళ్లిన వారు నేరుగా ఉద్యోగాలు చేసుకునే అవకాశాలు ఉన్నట్లయితే చదువుకుంటూ చిన్న ఉద్యోగాలు తమను తాము పోషించుకోగలుగుతారు. కానీ ఆ అవకాశాలు ప్రభుత్వం ఇవ్వనందు వల్ల ముఖ్యంగా అమెరికా ప్రభుత్వం కల్పించకపోవడం వల్ల అడ్డదారులు తొక్కుతున్నారు. నేరం కావాలని చేయడం లేదని, తప్పని పరిస్థితుల్లో చట్టాల అతిక్రమనకు పాలుపడుతున్నారని చాలా మంది చెబుతారు. నకిలీ సర్టిఫికెట్ల జారీతో వారేమీ ఉద్యోగాలు సంపాదించుకోవడం లేదు. చిన్నా చితకా పనులు చేసుకుంటూ ఇండియాలో ఉన్న వారికి భారం కాకుండా అప్పుల బరువునుంచి తప్పుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అలాంటి వారు ఇప్పుడు అమెరికాలో వేలల్లో ఉన్నారు. వారందరికి నేరస్థులుగా భావించడం ఎంత వరకు సమంజసం. ఈ ప్రశ్నే ఇప్పుడు అమెరికాలోని తెలుగు విద్యార్థులు అడుగుతున్నారు. వారి గోస అదే. నైపుణ్యం లేకపోవడం వేరు, చిన్నాచితకా ఉద్యోగాల కోసంచట్ట వ్యతిరేకంగా పనిచేయడం వేరు. ఇప్పుడు అరస్టైన చాలా మంది విద్యార్థులు నైపుణ్యం లేకపోవడం వల్ల కాదు. అమెరికా చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యోగాలు వెతుకోవడం. ఇది కరక్టని ఎవరూ చెప్పలేవు. కానీ తప్పని కూడా మనం చెప్పలేం. తప్పని పరిస్థితుల్లో ఈ అడ్డదారులు తొక్కవలసి వస్తుంది. దీనికి ప్రభుత్వం వారిని విడిపించి ఇక్కడికి తీసుకురావడం కాదు. వారికి చట్టబద్ధంగా ప్రవర్తించే అవకాశం కలగచేయాలి. దానికి ఏ రాష్ట్రప్రభుత్వాలు కానీ, కేంద్రం గానీ కృషి చేయగలుగుతుందా? చేయలేవు? ఎందుకంటే ఆ దేశం చట్టాలు ఆ దేశానికి ఉన్నాయి. మనం కలగచేసుకోలేము. కానీ అభ్యర్థిస్తే ఆ ప్రభుత్వం ఆమోదిస్తే సవరణలు జరగవచ్చు. ఆ దిశగా కొంత కృషి జరిగితే మాటిమాటికి ఈ నకిలీ సర్టిఫికెట్ల గోలా తలెత్తకపోవచ్చు. డాలర్ల మోజుతో మనం కూడా చట్టాలను అతిక్రమించడం మంచిది కాదు. అందువల్ల విదేశీ చదువుకు వెళ్లే ముందు ఈ అంశాలను కూడా విద్యార్థులు దృష్టిలో పెట్టుకోవాలి. దొరికితే దొంగ దొరకకపోతే దొర ఇది మానవసహజమైన నైజం. కాదనలేము కదా.



వార్త, విజయవాడ, ఆదివారం 3 ఫిబ్రవరి 2019

ఇవిఎం లపై ఇసిని కలుస్తాం: రాహుల్



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: నాలుగున్నరేళ్ల కాలంలో కేంద్రంలోని భాజపా ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ధ్వజమెత్తాడు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పైనా విమర్శలు గుప్పించారు. ఏడాదికి రూ.6వేల చొప్పున ఇస్తానన్న సొమ్ము రోజుకు రూ. 17 వస్తుందన్నారు. ఈ చర్య రైతులను అవమానించడమేనని విమర్శించారు. ఈవిఎం లపై సందేహాలున్నాయని, ఈ మేరకు ఎన్నికల సంఘం అధికారులను కలిసి అభిప్రాయాలు చెబుతామని తెలిపారు. ఈవిఎంలకు సంబంధించిన డాక్యుమెంట్‌ను కూడా ఎన్నికల సంఘానికి అందజేస్తా మన్నారు. ఈవిఎంలపై రాజకీయ పక్షాలతోపాటు ప్రజలకు కూడా అనేక అనుమా నాలున్నాయని వివరిం చారు. భవిష్యత్ కార్యాచర ణపై ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో "సేవ్ ది నేషన్- సేవ్ డెమోక్రసీ" పేరుతో ఎన్డీయేతర పక్షాలు సమా వేశ మయ్యాయి. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ఎపి సిఎం తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, కాంగ్రెస్ నేత గులాం నబీ ఆజాద్, డెరాక్ ఒబ్రె యిన్ కనిమోళి, శరద్ యాదవ్ శరద్ పవార్, ఆంటోని, అహ్మద్ పటేల్‌రాం గోపాల్ యాదవ్, కోదండ రామ్‌తోపాటు వివిధ పార్టీలకు చెందిన నేతలు సమావేశంలో పాల్గొ న్నారు. అనంతరం రాహుల్ మీడియాతో మాట్లాడుతూ మోడీ ప్రభు త్వంపై విమర్శలు గుప్పించారు. మోడీ హయాంలో వ్య వస్థల న్నీ నిర్వీర్య మయ్యాయని దుయ్య బట్టారు. ఎన్డీయే పాలనలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిం దని ఆరోపించారు. రూ. 30వేల కోట్లు అనిల్ అంబా నీకి నేరుగా లబ్ధి చేకూర్చారన్నారు.

పౌరసత్వ బిల్లుకు మమత మద్దతు కోరిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: ఎన్‌డిఎ సర్కార్ తీసుకొచ్చిన పౌరసత్వ ముసాయిదా బిల్లుకు మద్దతున్నివ్వాలని తృణమూల్ కాంగ్రెస్‌ను మోడీ కోరారు. బిల్లుకు రాజ్య సభలో టిఎంసి మద్దతు తెలపాలన్నారు. పశ్చిమబెంగాల్‌లో లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టిన మోడీ శనివారం ఠాకూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు.ఇదే సభలో మమతా బెనర్జీపై మోడీ పలు విమర్శలు గుప్పించారు. ప్రజల్లో తమకు దక్కుతున్న ఆదరణ చూసి మమతా ఓర్వలేకపోతున్నారని, అందుకే బిజెపి కార్యకర్తలపై దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. మమతా పాలనలో గ్రామీణ ప్రజలు కష్టాలు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ఒకప్పుడు ఇండియా వదిలి బయటికి వెల్లిన వాళ్లంతా తిరిగి హిందువులుగా, సిక్కులుగా, క్రిస్టియన్లుగా, పార్సీలుగా దేశానికి వస్తున్నారని.. వాళ్లంతా మనవాళ్లు కాబట్టే వారికి సౌరసత్వాన్ని కల్పించేందుకు ముసాయిదా బిల్లు తీసుకొస్తున్నామని చెప్పారు. బెంగాల్ ప్రజలంతా దానికి సహకరించాలని కోరారు.ప్రస్తుతం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం ఆరంభం మాత్రమేనని, లోక్‌సభ ఎన్నికల తర్వాత తీసుకొచ్చే బడ్జెట్‌లో రైతులు, యువత, ఇతర అన్ని వర్గాలకు మరింత ప్రాధాన్యతనిస్తామని అన్నారు. తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ ద్వారా 12 కోట్లు రైతులు, 30-40 కోట్ల మంది కార్మికులు, 3 కోట్లు మంది మధ్య తరగతి ప్రజలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు.

ప్రజలను మోసం చేయడానికి మోడీ డ్రామాలు

కర్ణాటక సి.ఎం. కుమారస్వామి

బెంగుళూరు, ఫిబ్రవరి 2: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బాంబే మిఠా యిలాగా ఉందని కర్ణాటక ముఖ్యమంత్రి హెచ్.డి కుమారస్వామి వ్యంగ్యంగా అన్నారు. ప్రజలను తాత్కాలికంగా మభ్య పెట్టాలని చూసిన కేంద్రం ప్రభుత్వాన్ని చూసి జాలి వేస్తుందని సిఎం కుమార స్వామి చెప్పారు. బెంగుళూరులో మీడియాతో మాట్లాడిన కుమారస్వామి కేంద్ర బడ్జెట్ సంపూర్ణంగా విఫలం అయ్యిందని, ఇది ప్రజలకు ఏ మాత్రం మేలు చేయదని ఆరోపించారు. ప్రజలను మెప్పించడానికి ప్రయత్నించిన మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని కుమారస్వామి అన్నారు.కర్ణాటక ప్రభు త్వం 44 లక్షల మంది రైతులకు ప్రయో జనం కోసం రూ. 48 వేల కోట్ల రుణమాఫీ చేసిందని కుమారస్వామి గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాల గురించి ఏం పట్టించుకుందని ముఖ్యమంత్రి కమార స్వామి ప్రశ్నించారు.సబ్ అర్బన్ రైలు ప్రాజెక్ట్‌కు అంగీకరించాలని, బడ్జెట్‌లో నిధులు కేటాయి స్తామని తన మీద ఒత్తిడి చేశారని, అయితే ఎలాంటి నిధుల కేటాయించలేదని కుమారస్వామి ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నించిందిన ఆరో పించారు.

వాట్సాప్ ద్వారా పుస్తకం రాసిన శరణార్థికి ఆస్ట్రేలియా టాప్ ప్రైజ్!

ఆస్ట్రేలియా, ఫిబ్రవరి 2: పపువా న్యూగినియాలోని ఓ శరణార్థి క్యాంపులో ఉన్న ఇరాన్ వ్యక్తికి అస్ట్రేలియాలోనే అతిపెద్దదైన సాహిత్య పురస్కారం లభించింది. అస్ట్రేలియా పౌరసత్వం కోరుతూ బోటులో దేశానికి చేరుకున్న శరణార్థుల్లో ఒకడైన బెహరౌజ్ బూచానీకి ఈ బహుమతి దక్కింది. అస్ట్రేలియాలోని శరణార్థి శిబిరాల్లో ఒకటైన మనుస్ ఐలాండ్ క్యాంపులో ఉంటున్న బూచానీ తన మొబైల్ ఫోన్‌లోని వాట్సాప్ ద్వారా పుస్తకం రాశాడు.'నో ఫ్రెండ్స్ బట్ ది మౌంటెన్స్' పేరుతో అతడు రాసిన తొలి పుస్తకమే అస్ట్రేలియాలోనే అత్యున్నత సాహిత్య పురస్కారానికి ఎంపికవడం గమనార్హం. ఇందుకు గాను అతడు72, 390 డాలర్లు అందుకోనున్నాడు. ఆరేళ్ల క్రితం శరణార్థిగా అస్ట్రేలియా వచ్చిన బూచానీ.. వెయ్యిమందికి పైగా శరణార్థులు క్యాంపుల్లో మగ్గుతున్నట్లు తెలిపాడు. తనకు అత్యుత్తమ సాహిత్య పురస్కారం దక్కినా ఈ ఆనంద క్షణాలను జరుపుకోబోనని బూచానీ పేర్కొన్నాడు. తనచుట్టూ వందలాది మంది అమాయకులు ఇంకా బాధనడుతూనే ఉనా న్నరని పేర్కొన్నాడు.

షహాబుద్దీన్ మేనల్లుడి కాల్చివేత!

సివాన్, ఫిబ్రవరి 2: ఆర్జేడీ మాజీ ఎంపి మొహమ్మద్ షహాబుద్దీన్ మేనల్లుడు యూసుఫ్ శుక్రవారం రాత్రి దారుణ హత్యకు గురయ్యారు. గుర్తుతెలియని వ్యక్తులు ఆయనపై కాల్పులు జరపడంతో యూసుఫ్ అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి హంతకుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ప్రతాప్ పూర్ గ్రామంలో యూసుఫ్‌ను దుండగులు కాల్చిచంపినట్టు సివాన్ ఎస్‌పి నవీన్ చందర్ మీడియాకు తెలిపారు.యూసుఫ్ ఛాతీపై దుండ గులు బుల్లెట్ల వర్షం కురిపించడంతో అతను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడని, షహబుద్దీన్ కుమారుడు మొహమ్మద్ ఒసామాకు యూసుఫ్ అత్యంత సన్నిహితంగా మెలిగేవాడని పోలీసు వర్గాలు తెలిపాయి. స ంఘటన అనంతరం షహబుద్దీన్ మద్దతుదారులు రోడ్లను దిగ బ్ంధించి ఈ కేసులో పోలీసులు సత్వర చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు.ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్‌కు సన్నిహిత సహచరుడైన షహబుద్దీన్‌కు సివాన్‌లో గట్టి పట్టు ఉంది. గతేడాది ఆగస్టు 30న హైకోర్టు సమర్థించింది. షహబుద్దీన్ ప్రస్తుతం బీహార జైల్లో ఉన్నారు.

బిజెపి కేడర్‌పై హింసను రెచ్చగొడుతున్న తృణమూల్ కాంగ్రెస్

బెంగాల్ ర్యాలీలో ప్రధాని మోడీ

ఠాకూర్‌నగర్(బెంగాల్),ఫిబ్రవరి 2: బిజెపి కార్యకర్తలపై రాష్ట్రంలో తృణ మూల కాంగ్రెస్ పార్టీ అధినేత్రి హింసను రెచ్చగొడుతున్నారని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలకు ప్రచారాన్ని ముమ్మరం చేసిన నరేంద్రమోడీ ఠాకూర్‌నగర్‌లో పార్టీ కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. ఎన్నికల్లో బిజెపి కార్యకర్తలను భయాందోళనలకు గురిచేసేందుకు టిఎంసి అధినేత్రి బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇప్పటినుంచే హింసను ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా తమ రాజకీయ లబ్ధికోసం ప్రతిపక్షాలుప్రస్తుతం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. రుణమాఫీలవంటి తాత్కాలిక తాయిలాలతో రైతులను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. ముస్లిమేతర కులాలకు మైనార్టీ కులాలకు పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌లనుంచి వచ్చినవారికి భారత పౌరసత్వం కల్పించేందుకు నిర్దేశించిన సిటిజెన్‌షిప్ సవరణ బిల్లును ఖచ్చితంగా అమలుకు తెస్తామని స్పష్టంచేసారు. మతపరమైన విద్వేషాలకు తావులేకుండా సర్వమతసమానత్వంప్రాతిపదికన ఈ బిల్లు అమలుచేస్తామన్నారు. ఎస్‌సికులానికి చెందిన మాతువా కుల జాతాలో పాల్గొన్న మోడీ మాట్లాడుతూ మమతా దీదీ ఆమె పార్టీ కార్యకర్తలు ఎందుకు హింసకు పాల్పడుతున్నారో ఇపుడు అర్థం అవుతున్నదని అమాయకులను చంపివేస్తున్నారని ఆరోపించారు. బిజెపికి మీరంతా అభిమానం చూపిస్తున్నందువల్లనే వారు అసహనానికి గురవుతున్నారరని ఆరోపించారు. పార్లమెంటులోప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్ చరిత్రాత్మక ముందడుగు అని రైతుల సంక్షేమానికిమధ్య తరగతి సంక్షేమానికి బడ్జెట్‌లో ఎక్కువ ప్రాధాన్యత చూపించామన్నారు. ఈ రంగాలు ఏళ్లతరబడి నిర్లక్ష్యానికి గురయ్యాయని స్వాతంత్రం వచ్చినతర్వాత ఈ వర్గాల సంక్షేమంపై దృష్టిసారించింది బిజెపియేనని పేర్కొన్నారు. తమ రాయితీలకారణంగా 12 కోట్ల చిన్నరైతులకు మేలుజరుగుతుందని, 30-40 కోట్ల మంది అంఘటిత రంగ కార్మికులకు ప్రయోజనం కలుగుతుందని, మూడుకోట్ల మంది మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఊతం ఇచ్చినట్లవుతుందని అన్నారు. ర్యాలీగ్రౌండ్‌లో అలజడి చోటుచేసుకోవడంతో మోడీ ప్రసంగం 14 నిమిషాలకే కుదించారు. ర్యాలీకి ముందుప్రధాన మంత్రి మాతువా ఠాకుంబరిని సందర్శించారు. బారోమా ఆశీస్సులు తీసుకున్నారు. ప్రస్తుతం ఈకులానికి ఆమె అధినేత్రిగా ఉన్నారు. మాతువా మహాసంఘ్ వ్యవస్థాపకులు హరిష్‌చంద్ర ఠాకూర్ సతీమణి అయిన ఆమె ఇపుడు మాతువా కులానికి నాయకత్వం వహిస్తున్నారు. దుర్గాపూర్‌లోజరిగిన ర్యాలీలో మాట్లాడుతూ తృణమూల్ కాంగ్రెస్ పశ్చిమబెంగాల్‌లోప్రజాస్వామ్యాన్ని ఖూనీచేసిందని ఆరోపించారు. బిజెపి ఎన్నికల ప్రచారాన్ని రాష్ట్రంలోప్రారంభించిన ప్రధాని మోడీ బెంగాల్‌ప్రజలు మార్పును కోరుతున్నారని, మమతా ప్రభుత్వాన్ని కూలదోసేందుకే నిర్ణయించుకున్నారని జోస్యం చెప్పారు. గత ప్రభుత్వాలు బెంగాల్‌లో అనుసరించిన ప్రజాస్వామ్య వ్యవస్థ విధ్వంసకర విధానాలనే మమతా అనుసరిస్తున్నారని ఆరోపించారు. అప్పుడు కొనసాగిన విదానం ఇపుడు వీలుపడదని కూడా మమతాకు తెలుసని ఆయన అన్నారు. ట్రిపుల్ టి అంటే తృణమూల్ తోలాబాజీ టాక్స్ వంటివి ప్రజల ఆకాంక్షలను కూల్చివేస్తున్నాయని అన్నారు. తోలాబాజీ అంటే వ్యూహాత్మక దోపిడీ విధానం ప్రస్తుతం బెంగాల్‌లో నడుస్తున్నదని అన్నారు. టిఎంసి కేడర్‌తో ఎలాంటి చర్యలనయినా ప్రతిఘటిస్తున్న బిజెపి కార్యకర్తల ధైర్యసాహసాలను అభినందించారు. మీ అభిమానమే మాకు బలం అని మీఉత్సాహమే మమ్మల్ని ముందుకు నడిపిస్తుందని అన్నారు. మీరు నాకిస్తున్న దీవెనలే దీదీకి నిద్రలేకుండా చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. టిఎంసి కార్యకర్తలకు సే ్వచ్ఛనిచ్చారని, హింసనుప్రోత్సహిస్తున్నారరని ఆరోపించారు. బిజెపి అమిత్‌షా ర్యాలీ సందంర్భంగా తూర్పు మిడ్నాపూర్‌లో అరాచకశక్తులు పేట్రేగిపోయాయని, ర్యాలీ వేదిక బయట విధ్వంసానికి పాల్పడ్డారని బిజెపి నేతలు ఆరోపించారు.



స్వాతంత్రం సిద్ధించిన అనేక దశాబ్దాల తర్వాత కూడా బెంగాల్‌లోని గ్రామాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని పేర్కొన్నారు. తృణమూల్ కాంగ్రెస్ సిండికేట్ రూపొందించడంలో మాత్రమే బిజీగా ఉందని, మమతా బెనర్జీకి బెంగాల్ అభివృద్ధిపై శ్రద్ధలేదని పేర్కొన్నారు. టిఎంసి ప్రాజెక్టులవైపు చూడలేనిపరిస్థితి ఉందని, సిండికేట్‌ను పెంచేందుకే చూసోత ందని ఆరోపించారు. గతనెలలో మమతా బెనర్జీ యునైటెడ్ ఇండియా ర్యాలీని భారీ ఎత్తున కోల్‌కత్తాలో నిర్వహించిన అంశాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ మోడీ దీదీపై చురకలు వేసారు. నాలుగేళ్లక్రితం వరకూ ఒకరి ముఖాలు ఒకరు చూసుకోని నాయకులు నేడు పరస్పరం ఆలింగనం చేసుకుంటున్నారని మోడీ ఎద్దేవాచేసారు. భారత్‌కు ఇరుగుపొరుగుదేశాలనుంచి వచ్చిన ముస్లిమేతరులు హిందూలు, సిక్కులు, పార్సీలు, క్రైస్తవులకు భారత పౌరసత్వం కల్పించేందుకు నిర్దేశించిన పౌరపత్రం సవరణలు అమలుచేసి తీరుతామని ఆయన పేర్కొన్నారు.

అక్రమ వీసా చట్రంలో 129మంది భారతీయులు

విద్యార్థుల కోసం హాట్‌లైన్ తెరిచిన భారత ఎంబసి



వాషింగ్టన్, జనవరి 2: అమెరికాలో నకిలీ విద్యార్థి వీసా రాకెట్ కలకలం సృష్టించింది. విద్యార్థి వీసా ముసుగులో వందల మంది విదేశీయులకు అమెరికాలో అక్రమంగా నివసించేందుకు, ఉద్యోగం చేసుకునేందకు వీలు కలి ్పంచిన 8మంది దళారులను ఇక్కడి ఇమ్మిగ్రెషన్ అధికారులు అరెస్టు చేశారు. నకిలీ విద్యార్థి వీసాలతో అక్రమంగా తమ దేశంలో ఉంటున్న 130 మంది విదేశీయులను కూడా అదుపులోకి తీసుకున్నారు. కాగా.. వీరిలో 129 మంది భారతీయులేనని అధికారులు తాజాగా వెల్ల డించారు.మరోవైపు ఆరెస్టయిన విద్యార్థులకు సాయం చేసేందుకు అమెరికాలోని భారత ఎంబసీ24 గంటల పాటు పనిచేసే హాట్‌లైన్‌ను తెరిచింది. విద్యార్థులు వారి కుటుంబసభ్యులతో నిరంతరం అందుబాటులో ఉండేందుకు ఓ నోడల్ అధికారిని కూడా నియమించింది. టెక్సాస్‌లోని డిటెన్షన్ సెంటర్‌లో ఉన్న భారత విద్యార్థులకు అక్కడి భారత కాన్సులేట్ అధికారులు కలిశారు. విదా ్యర్థులకు అన్ని విధాల సాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఇదిలా ఉండగా అండర్‌కవర్ ఆపరేషన్‌లో భాగంగా అధికారులు ప్రారంభించిన ఫార్మింగ్‌టన్ యూనివర్శిటీ నకిలీదని విద్యార్థులకు తెలియదని ఇమ్మిగ్రెషన్ అటార్నీ అధికారులు చెబుతున్నారు. ఈ వ్యవహారంలో ఫెడరల్ అధికారుల తీర్పును తప్పుబట్టారు. అమెరికాలో కొన్ని యూనివర్సిటీలు తొలి రోజు నుంచే కరిక్యూలర్ ప్రాక్టికల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహిస్తామని, ఇది కూడా అలాంటిదేనని భావించి విద్యార్థులు చేరినట్లు తమకు తెలిసిందని అట్లాంటా అటార్నీ మైఖెల్ సోఫా తెలిపారు. విద్యార్థి వీసా కార్యక్రమాన్ని దుర్వినియోగం చేసేవారిని వలపన్ని పట్టుకోవాలని అమెరికా ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసిఈ) అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగా ఐసిఒలోని అంతర్గత భద్రత దర్యాప్తు (హెచ్‌ఎస్‌ఐ) కు చెందిన ప్రత్యేక ఏజెంట్లు మిచిగన్ రాష్ట్రంలోని ఫార్మింగ్‌టన్ హిల్స్‌లో 'ఫార్మింగ్‌టన్'విశ్వవిద్యాలయం పేరుతో ఒక నకిలీ విద్యా సంస్థను ఏర్పాటు చేశారు. డెట్రాయిట్ ప్రాంతంలోని ఒక చిన్న భవనంలో దీన్ని నిర్వహించారు. యూనివర్సిటీకి సంబంధించిన సమాచారాన్ని వెబ్‌సైట్‌లో ఉంచారు. ఈ విషయం తెలియని 8మంది ఈ యూనివర్సిటీలో 600 మందికి పైగా విద్యార్థులను అక్రమంగా చేర్చేందుకు ప్రయత్నించి, అధికారుల వలలో చిక్కారు.

ఈ 8మందిని అరెస్టు చేసిన అధికారులు గురువారం నాటికి 130 మంది విద్యార్థులను కూడా అదుపులోకి తీసుకున్నారు. మిగతా వారిపై కూడా నిఘా పెట్ట ినట్లు తెలుస్తోంది.

వీసా తెచ్చిన తంటా.. భార్యా పిల్లల్ని వదిలేసి, దేశం విడిచిన మహ్మద్ అబ్దుల్

యుకె, ఫిబ్రవరి 2: ఓ కుటుంబం విడిపోవడానికి ఎన్నో కారణాలు ఉంటాయి. భార్యాభర్తల మనస్పర్థలు, కాపురంలో కలహాలు, ఆర్థిక సమస్యలు.. అయితే ఆ కుటుంబం విడిపోవడానికి ఇవేవి కిరణం కాలేదు, ఆ దేశ చట్టం కారణమైంది. అవును.. యుకెలో కొత్తగా అమలులోకి వచ్చిన కుటుంబ వీసా నిబంధన కారణంగా ఓ కుటుంబం విడిపోయింది. కట్టుకున్న భార్యాపిల్లల్ని వదిలేసి.. అతను బతుకు తెరువు వెతుక్కుంటూ పోవాల్సి వచ్చింది. కెనడా దేశానికి చెందిన మహ్మద్ అబ్దుల్ అనే వ్యక్తి.. యుకెలోని బ్రిస్టోల్ సిటీలో నివాసం ఉంటున్నాడు. భార్య నోరాహ్‌తో పాటు నలుగురు పిల్లలతో అతని జీవితం హాయిగా గడిచిపోతోంది. అతని భార్య నోరాహ్ ఇంగ్లండ్ దేశస్థు రాలు. అతని సంతానం కూడా యుకెలో పుట్టడంతో వారికి కూడా యుకె పౌరసత్వం వచ్చింది. మహ్మద్ అబ్దుల్ రెహమాన్ మాత్రం కెనడాలో ఉద్యోగం చేస్తూ.. భార్యాపిల్లల దగ్గరకు వెళ్లి వస్తూ ఉండేవాడు. తరచూ విజిటర్ వీసాతో యుకెకి వచ్చిపోతూ ఉండేవాడు. వీసా గడువు ముగుస్తుందనగా నిత్యం రెన్యువల్ కోసం దరఖాస్తు చేస్తుండేవాడు.

అయితే యుకె గవర్న మెంట్ తీసుకువచ్చిన కొత్త నిబంధన అతనికి శాపమైంది. కనీసం 62,500 యూరోలు (దాదాపు రూ. 51 లక్షలకు పైనే) ఆదాయం కలిగిన వారే యుకెకి విజిటర్స్ వీసా మీద వచ్చి, కొన్నాళ్లు ఉండేందుకు అర్హులంటూ కొత్త చట్టం తీసుకువచ్చింది యుకె. అబ్దుల్‌కు అంత ఆదాయం లేదు. ఆస్తులు కూడా ఆ విలువను చేరుకోకపోవడంతో అబ్దుల్ వీసా తిరస్కరించింది యుకె ప్రభుత్వం. దాంతో మనోడు



భార్యాపిల్లలను వదిలేసి.. కెనడా వెళ్లా ల్సి వస్తోంది. అబ్దుల్‌కు మద్దతుగా కొందరు సోషల్ మీడియాలో క్యాంపెయిన్ మొదలుపెట్టారు. వీసా నిబంధనలను మార్చాలంటూ యుకె గవర్నమెంట్‌ను తిట్టిపోస్తూ చివాట్లు పెడుతున్నారు.

బడ్జెట్ బాగా లేదన్నా అరెస్ట్ చేస్తారా: మమతా బెనర్జీ



కోల్‌కతా, ఫిబ్రవరి 2: విపక్షాలను రాజకీయంగా ఎదుర్కోలేకనే.. ప్రధాని ఇలా వ్యక్తిగత దాడులకు పాల్పడుతున్నారం టూ ఆగ్రహం వ్యక్తం చేశారు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ. శుక్రవారం కేంద్ర ప్రభుత్వం మధ్యంతరం బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన అనంతరం మమతా మీడియాతో మాట్లాడుతూ.. 'నాకు హిందీ సరిగా రాదు. చాలా జాగ్రత్తగా మాట్లాడుతు న్నాను. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యం తర బడ్జెట్ అర చేతిలో వైకుంఠం చూపినట్లుగా ఉంది. ఈ బడ్జెట్ వల్ల జనాలకు ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఇలా అంటున్నందుకు వారు (నరేంద్ర మోడీ) నన్ను అరెస్ట్ చేయ వచ్చు. కానీ నేను ఇలాంటి వాటికి భయపడను.అంతేకాక 'ప్రస్తుతం నరేంద్ర మోడీ ప్రభు త్వం విపక్షాలను రాజకీ యంగా ఎదుర్కోలేక.. వ్యక్తిగత దాడు లకు పాల్పడుతున్నదనే విషయం జనాలందరికీ తెలుసు. అందు లో భాగంగానే ఏదో ఒకటి చేసి ప్రతిపక్షాలను ఇబ్బందులకు గురి చేయండి అంటూ మోడీ.. అధికారులను ఆదేశిస్తున్నారు. ప్రధాని ఒత్తిడి మేరకే అధికారులు అలా చేస్తున్నారు. ఈ విషయంలో అధి కారుల మీద నాకు ఎలాంటి కోపం లేదు. కానీ ఇలాంటి చర్యలకు పూనుకుని మోడీ ప్రతిపక్షాలను తీవ్రంగా అవమా నిస్తున్నార'ని మమతా ఆరోపించారు.అయితే మమతా మోడీపై అలా విరుచుకుపడటానికి కారణం ఉంది. సంచలనం సృష్టిం చిన కోట్ల రూపా యల 'శారద పోంజి' స్కాం విచారణ నిమిత్తం సిబిఐ అధికారులు రెండు రోజుల క్రితం మమతా పర్సనల్ సెక్రటరీని అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో మమతా, మోడీపై ఆగ్ర హం వ్యక్తం చేశారు. అంతే కాక, వ్యక్తిగత రాగద్వే షాలకు తావు లేకుండా పవిత్రంగా రాజకీయాలు చేయగలరా అంటూ మమతా, మోడీకి సవాలు విసిరారు.

ఆవర్గాలలకోసమే పన్నురాయితీ

ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 2: యూపిఎ హయాంలో సగటు ద్రవ్యోల్బణం 10శాతం ఉండగా ఎన్డీఏ హయాంలో అది 4.5శాతానికి తగ్గిందన్నారు. కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ. దీన్ని బట్టి చూస్తే మధ్య తరగతి వారి ఖర్చులు పెరిగిపోయాయని అర్థం అవుతోందన్నారు. ఏడాదికి రూ.7.5 లక్షలు నుంచి రూ.8లక్షలు సంపాదిస్తున్న వారికే కాస్తో కూ



స్తో మిగులుతోందన్న అరుణ్‌జైట్లీ అందుకే ఏడాదికి రూ.5లక్షలు సంపాదిస్తున్న ప్రతి ఒక్కరికీ ట్యాక్స్ రిబేట్ కల్పిస్తున్నామని చెప్పారు. దీంతో కేంద్రంపై రూ.18వేల కోట్లు భారం పడిందన్నారు. ఆ తర్వాత స్టాండర్డ్ డిడక్షన్ బెనిఫిట్ రూ. 4వేల కోట్లు ఉందని గుర్తు చేశారు. అయితే ఇందులో కొంతలో కొంతైనా పరోక్ష పన్నుల రూపంలో వెనక్కు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రూ.12వేల కోట్ల నుంచి రూ. 14వేల కోట్లు పరోక్ష పన్నుల రూపంలో వచ్చే అవకాశం ఉందన్నారు అరుణ్ జైట్లీ.ట్యాక్స్ రెవిన్యూలు విస్తరించబడ్డాయని చెప్పిన అరుణ్ జైట్లీ ఆదాయపు పన్ను శాఖ బేస్‌తో పాటు రిటర్న్స్ కూడా పెరిగాయి అన్ని చెప్పారు. జీఎస్టీ కలెక్షన్లలో కూడా స్థిరత ్వం వచ్చిందని జైట్లీ వెల్లడించారు. ఇక రైతుల కోసం తీసుకొచ్చిన కొత్త పథకం తో ప్రభుత్వంపై రూ. 24 వేల కోట్లు వ్యయం పెరిగిందన్నారు. మరోవైపు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి డబ్బులు మొత్తం ఒకే సారి బదిలీ అవుతాయా అన్న ప్రశ్నకు ఇందుకోసం ఓ కమిటీని ఏర్పాటు చేసినట్లు జైట్లీ వివరించారు. రిజర్వ్ బ్యాంకు వద్ద నిధులు ఏమేరకు ఉన్నాయో ముందుగా తెలుసుకుని ఆ తర్వాత ఏమి చేయాలన్న దానిపై ఆలో చిస్తామన్నారు. అయితే ఇప్పటి వరకు రిజర్వ్ బ్యాంక్ నిధులను పరిగణలోకి తీసుకోలేదని జైట్లీ స్పష్టం చేశారు. అదే జరిగితే కచ్చితంగా అది బోనాంజానే అవుతుందని జైట్లీ అభిప్రాయ పడ్డారు.

తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం ఆరుగురు మృతి!


తమిళనాడు, ఫిబ్రవరి 2: తమిళనాడులో రోడ్డు ప్రమాదం జరిగింది. తిరువన్నామలై వద్ద లారీ, వ్యాన్ ఢీ కొనడంతో ఆరుగురు మృతి చెందారు. మరో 31 మందికి గాయాలయ్యాయి. వీరిలో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉంది. కాంచీపురంలో ఓ వేడుకలో పాల్గొని తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తున్నది. క్షతగాత్రుల్ని చంగల్‌పట్టు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితులంతా ఒకే గ్రామానికి చెందిన వారిగా తెలుస్తుంది.అర్థరాత్రి ఒంటిగంట సమయంలో ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు.

రాఖీ కట్టినా విమర్శలు ఆపరు: జయప్రద



ముంబై, జనవరి 2: అమర్‌సింగ్‌ను తాను గాడ్‌ఫాదర్‌గా భావిస్తుంటే కొందరు వ్యక్తులు మా ఇద్దరికి లేనిపోని సంబంధాలు అంటగట్టారని సినీనటి, మాజీ ఎంపి జయప్రద ఆవేదన వ్యక్తం చేశారు. సమాజ్‌వాదీ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు, రాంపూర్ ఎమ్మెల్యే అజమ్‌ఖాన్ తనపై ఓ సారి యాసిడ్ దాడికి కూడా యత్నించాడని ఆమె ఆరోపించారు. క్విన్స్‌లైన్ లిగరేచర్ ఫెస్టివల్‌లో రచయిత రామ్ కమల్‌తో సంభాషించారు. అందులో ఆమె మాట్లాడుతూ ఒక మహిళగా రాష్ట్రంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్నందుకు ఆజంఖాన్ లాంటి వ్యక్తుల నుంచి బెదిరింపులు ఎదుర్కొంటున్నాను. నా ప్రాణానికి గండం ఉంది. నేను ఇంటి నుంచి బయటికి వెళితే క్షేమంగా తిరిగి వస్తానో? లేదో కూడా మా అమ్మకు చెప్పలేకపోతున్నాను. ఏ ఒక్క రాజకీయ నాయకుడు నాకు మద్దతుగా నిలవలేదు. మూలాయం సింగ్ కూడా ఈ విషయంలో ఎటువంటి సహాయం చేయలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

సామాజిక మాధ్యమాల్లో మార్ఫింగ్ చేసిన తన చిత్రాల గురించి తెలిపి ఆత్మహత్య చేసుకోవాలనుకున్నానని జయప్రద తెలిపారు. ఈ సమయంలో అమర్‌సింగ్ డయాలసిస్ చికిత్సలో ఉన్నారని, ఏం చేయాలో పాలుపోక మానసిక క్షోభ అనుభవించానని చెప్పారు. తాను ఆస్పత్రిపాలైన సందర్భంలో ఎవరూ అండగా నిలవలేదని డయాలసిస్ చేయించుకుని తిరిగి వచ్చిన అనంతరం అమర్‌సింగ్ మాత్రమే చేయుతనిచ్చారని ఆమె వివరించారు. అలాంటి వ్యక్తిని తాను గాడ్‌ఫాదర్‌గా భావిస్తుంటే అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అమర్‌సింగ్‌కు రాఖీ కట్టినా ఇలాంటి ఆరోపణలు ఆపరని అందుకే వాటిని లెక్కచేయనని అన్నారు. ఈ పురుషాదిక్య ప్రపంచంలో రాజకీయాల్లో రాణించడం మహిళలకు నిజమైన యుద్ధంలాంటిదని ఆమె అభివర్ణించారు. పార్టీలో ఎంపిగా ఉన్న సమయంలోనూ అజమ్‌ఖాన్ వేధించాడని ఆమె ఆరోపించారు. తనపై యాసిడ్ దాడికి యత్నించాడని ఆ మరుసటి రోజు తానింకా బతికే ఉన్నానా? అనే అనుమానం కలిగిందని చెప్పారు. ఇంటి నుంచి బయలుదేరేటపుడు క్షేమంగా తిరిగి వస్తానో? లేదోనని తన తల్లితో పలు మార్లు అన్నట్లు ఆమె గుర్తు చేసుకున్నారు. ఇటీవలే విడుదలైన సినిమా మణికర్ణిక పాత్రలో తనను తాను చూసుకున్నానని చెప్పారు. ప్రతి మహిళ అవసరాన్ని బట్టి ఓ దుర్గాదేవిగా మారాలని పిలుపునిచ్చారు.

Career
విద్య-ఉపాధి-వికాసం



అంచలంచెలుగా 'యూట్యూబ్'తో వెండితెరకు!

ప్రస్తుతం ఏచిన్న విషయాన్నైనా యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేసి ప్రపంచానికి తెలియజెప్పడం యువతకి పెద్ద సరదా. ఇది సరదాగా మొదలైనది ఉపాధిగా మంచి అవకాశాలను అందిస్తుంది. యూట్యూబ్ ప్రతిభను ప్రదర్శించేందుకు అంతర్జాతీయ వేదిక. ఇది కొంతమందిని రాత్రికి రాత్రే స్టార్లుగా మార్చేస్తుంది. మరికొంత మందికి కావల్సినంత ఆదాయాన్ని తెచ్చిపెడుతుంది. సృజనాత్మకతే పెట్టుబడిగా యూట్యూబర్‌గా మారి సంపాదించేందుకు వీలుకల్పిసు_ంది. ఎంటర్‌టైన్‌మెంట్, ఎడ్యుకేషన్, కామెడీ, బ్యూటీ,ఫ్యాషన్,ఫిట్‌నెస్ రంగాల్లో యువత తమ ప్రతిభను చాటుతోంది. యూట్యూబర్‌గా సక్సెస్ సాధించి సినిమా అవకాశాలను చేజిక్కించుకోవచ్చు.సృజన,నవ్యత, నాణ్యత ఉంటే ఎవరైనా యూట్యూబర్‌గా మారొచ్చు. నేటి డిజిటల్‌యుగంలో వినోదంతోపాటు ఆదాయ వనరుగా నిలుస్తున్న యూట్యూబర్ కెరీర్‌ను తెలుసుకుందాం.

చాలామంది యూట్యూబ్‌లో ప్రతిభను ప్రదర్శించి వెండితెరకు వెళ్లినవారు ఉన్నారు. ఎంతోమంది పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారు. సృజనాత్మకత, ఆలోచనల్లో కొత్తదనం చూపగలిగిన వారు యూట్యూబ్ స్టార్‌గా ఎదగవచ్చు అంటున్నారు నిపుణులు. ఇందుకుగాను పెద్దగా పెట్టుబడి పెట్టాల్సిన పనిలేదు. ఫోన్ లేదా కెమెరాలతో వీడియో షూట్ చేయొచ్చు. వీటిని గూగుల్ సహాయంతో యూట్యూబ్ ఛానల్ అకౌంట్ ఓపెన్‌చేసి అప్‌లోడ్ చేయొచ్చు.

సృజానాత్మకతే దీనికి పెట్టుబడి

సంపాదన:

యూట్యూబ్ ఛానల్‌కు ప్రధాన ఆదాయ మార్గం ప్రకటనలు వీటిద్వారా వచ్చే ఆదాయం ద్వారానే యూట్యూబ్ ఛానల్ యజమానికి చెల్లింపులు జరుగుతాయి. ఇటీవలయూట్యూబ్‌లో స్పామ్ కంటెంట్ పెరిగిందంటూ ఫిర్యాదులు, వీడియోలను వాయిస్ ఓవర్‌తో తప్పుదోవ పట్టిస్తున్న సంఘటనలు ఎక్కువ అవడంతో గూగుల్ సంస్థ యూట్యూబ్ నిబంధనలను కఠినం చేసింది. దీంతో కొత్తదనం, నాణ్యతకు ప్రాధాన్యత పెరిగింది.వీటితోపాటు ఏడాది కాలంలో 4,000గంటల వాచ్‌టైం తప్పనిసరిగి ఉండాలనే నిబంధనను సైతం అమల్లోకి తెచ్చింది. కనీసం వెయ్యి మంది సబ్‌స్క్రైబర్స్‌తో రోజుకు 10 గంటల వాచ్ టైం ఉంటేనే ఆదాయం పొందేందుకు వీలుంటుంది.

ముఖ్యమైన పనిముట్లు:

యూట్యూబ్ ఛానల్ ప్రారంభించడానికి పెట్టుబడి అవసరం లేకున్నా వీడియోలను కొన్ని టూల్స్ ద్వారా ఆకర్షణీయంగా రూపొందించవచ్చు. దాంతో వ్యూస్ పెంచుకోవడంతో పాటు సబ్‌స్క్రిప్షన్స్‌కూడా పెరుగుతాయి.

ఛానల్ ప్రారంభించే ముందు మీరు ఎంచుకునే అంశంపై స్పష్టత ఉండాలి. దానికోసం కొంత పరిశోధన చేయాలి. వీక్షకులకు ఆసక్తి కలిగించే అంశాలను మాత్రమే ఎంపిక చేసుకోవాలి.వీడియో రికార్డింగ్ కోసం 720పి రెజల్యూషన్ కంటే ఎక్కువ నాణ్యతతో రికార్డిండ్ చేస్తే మేలు. బడ్జెట్ అనుకూలిస్తే తక్కువ బడ్జెట్‌లో అందుబాటులో ఉండే కెనాన్ 1300డి వంటి బ్రాండెడ్ కెమరాలు తీసుకొని వాటితో వీడియోలు చేయొచ్చు.

ట్రైపాడ్స్ తీసుకుంటే రికార్డింగ్ సులువు అవుతుంది. మార్కెట్‌లో తక్కువ పెట్టుబడితో ట్రైపాడ్స్ కొనుగోలు చేయొచ్చు.

మైక్రోఫోన్ ఆధారంగ చక ్కటి ఆడియోతో పాటు వీడియో రికార్డింగ్ సాధ్యపడుతుంది. ఇది ప్రేక్షకుల ఆదరణ పొందడానికి ఉపయోగపడుతుంది.

బ్లూస్క్రీన్ లేదా గ్రీన్ స్రీ క్రన్ ఉపయోగిస్తే బ్యాక్‌గ్రౌండ్ ఎడిటింగ్ తేలికవుతుంది.

వీడియో రికార్డింగ్ చేసే క్రమంలో అవాంతరాలు రావడం సహజం. వాటిని డిలీట్ చేయడానికి ఎడిటింట్ టూల్స్ ఉపయోగపడతాయి. వీడియో,ఆడియో ఎడిటింగ్‌టూల్స్ ఉపయోగించి వీడియోను ప్రొఫెషనల్‌గా తీర్చిదిద్దొచ్చు. ముఖ్యంగా వీడియో ఎడిటింగ్‌కోసం థర్డ్ పార్టీ సాఫ్ట్‌వేర్లను ఉపయోగించుకోవచ్చు. యూట్యూబ్‌లోనూ ఇన్ బిల్డ్ ఎడిటింగ్ టూల్స్ ఉంటాయిని వాటిని ఉపయోగించుకుంటే కోరుకున్న ఔట్ ఫుట్ వస్తుందని నిపుణులు చెబుతున్నారు.

వ్యూస్‌పెరిగేకొద్దీ:

యూట్యూబ్‌లో డబ్బులు రావాలంటే వ్యూ స్ ఎక్కువగా రావాలి. అదేవిధంగా క్రమం తప్పకుండా వీడియోలు అప్‌లోడ్ చేయాలి. ఛానల్ ప్రారంభించిన మొదట్లోనే డబ్బులు రావు. మొదటి పేమెంట్ రావాలంటే బ్రేక్ ఈవెన్ అమౌంట్ దాటాలి. తర్వాత రెగ్యులర్‌గ ఆదాయం అందుతుంది.

ఇండియాలో కంటే అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో వీడియోలు చూస్తే ఆ ఛానల్ ఓనర్‌కు ఆదాయం ఎక్కువడా ఉంటుంది.

వ్యూస్ పెంచుకునేందుకు కొన్ని చిట్కాలు పాటించడం తప్పనిసరి. ప్రధానంగా టైటిల్స్ ఆకర్షి ంచే విధంగా ఉండాలి. అదేవిధండా థంబ్‌నైల్స్ కూడా చూపరులను కట్టిపడేసేవిగా కనిపించాలి. తెలుగులో ఛానల ప్రారంభిస్తే తెలుగు భాషలోనే కీవర్డ్స్ ఇవ్వాలి. ఇక యూట్యూబ్ నుంచి కూడా ఆటోమెటిక్, సజెస్టెడ్ కీవర్స్ వస్తుంటాయి. వాటిని ఉపయోగించుకోవాలి. ఎంటర్‌టైన్‌మెంట్ విభాగాల వీడియోలు ట్రెండింగ్‌లో నిలుస్తున్నాయి. ఎడ్యుకేషన్ వంటి సంప్రదాయ విభాగాలు ట్రేడింగ్ వీడియోల్లో కనిపించట్లేదు.

వైరల్ అయితే కాసులే

ప్రస్తుతం ఒక వీడియో వైరల్ అయితే చాలు ఎంతోపేరు, డబ్బు వస్తుంది. వినోదాత్మక జానర్ ఎంచుకొని కొత్తగా వీడియోలు చేస్తే త్వరగా వీక్షకుల సంఖ్య పెరుగుతుంది. కొత్తగా ఛానల్ పెట్టాలనుకుంటే ఫ్రెష్‌గా, ప్రొఫెషనల ్‌గా తీయాలి. వాయిస్ ఓవర్ యాంకర్లను పెట్టి కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్లొచ్చు. అప్‌లోడ్ చేసే క్రమంలో కీవర్డ్స్ కూడా సరిపోయేవి ఇస్తే ఛానల్‌కు ప్రేక్షకులు ఎక్కువగా వస్తారు. ఛానల ప్రమోషన్స్‌కు ఫేస్‌బుక్ లాంటి సామాజిక మాధ్యమాలను కూడా ఉపయోగించుకోవాలి. అందులోనూ చెల్లింపు ప్రమోషన్స్ కూడా అందుబాటులో ఉన్నాయి. వీటి ద్వారా త్వరగా ప్రేక్షకులను చేరే అవకాశం ఉంది. డేటా వినియోగం బాగా పెరగడంతో యూట్యూబ్ వీడియోలు బాగా చూస్తున్నారు. నేను అప్‌లోడ్ చేసే పోటీ పరీక్షల, ఎడ్యుకేషన్, విభాగానికి సంబంధించిన వీడియోలకు ప్రత్యేకంగ ప్రేక్షకులున్నారు. వారు మాత్రమే ఈ వీడియోలను చూస్తున్నారు. ప్రస్తుతం యూట్యూబ్ అంత తేలిగ్గా డబ్బులు ఇవ్వడం లేదు. నిబంధనలు కఠినంగా ఉన్నాయి. ఎక్కడైనా సరే కష్టపడితే ఫలితం తప్పకుండా ఉంటుంది. ఈరంగంలో అది వెంటనే తెలుస్తుంది.




పోటీ పరీక్షలకు సిద్ధమవ్వండిలా..

ప్రస్తుతం వివిధ ఉద్యోగ నియామక పరీక్షల్లో అర్థమెటిక్ విభాగానికి అత్యంత ప్రాధాన్యం ఉంటుంది.

అర్థమెటిక్‌లో భాజనీయతా సూత్రాలు, లాభనష్టాలు, కాలం-దూరం, సగటు, దశాంశభిన్నాలు, శాతాలు, కాలం-పని ట్రైన్ ప్రాబ్లమ్స్, భాగస్వామ్యం, భగస్వామ్యం, బారువడ్డీ-చక్రవడ్డీ, నిష్పత్తి-అనుపాతం, సూక్షీ ్మకరణలు, వైశాల్యాలు, నంబర్ సిరీస్, గసాభా-కసాగు,ఘనపరిమాణాలు, పడవలు-ప్రవాహాలు తదితర అంశాలనుంచిప్రశ ్నలు అడుగుతారు.

మాథ్స్‌కు సంబంధించిన ప్రఖ్యాత శాస్త్రవేత్తలు, వారు ప్రతిపాదించిన సిద్ధాంతాలు, ప్రసిద్ధిగాంచిన రంగాలు కూడా తెలుసుకోవడం మంచిది.

నంబర్లపై పట్టు సాధిస్తే మిగితా ప్రిపరేషన్ అంతా సులవవుతుంది. నంబర్ సిస్టమ్స్, బాడ్‌మస్ నిబంధనలను తెలుసుకోవాలి. కూడికలు, తీసివేతలు, భాగహారాలు,గుణకారాలు, శాతాలు వంటి ప్రాథమిక అర్థమెటిక్ ఆపరేషన్ లో వేర్వేరు మోడల్స్‌ను ప్రాక్టీస్ చేయాలి. ఎక్కాలు, వర్గాలు-వర్గమూలాలు, ఘన మూలాలను



గుర్తుంచుకుంటే ప్రశ్నకు వేగంగా సమాధానం గుర్తించొచ్చు. ఆరునుంచి పదో తరగతి వరకు ఉన్న మాథ్స్ పుస్తకాలను క్షుణ్ణంగా చదవాలి. అర్థమెటిక్ కోసం తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో ఆర్‌ఎస్ అగర్వాల్ పుస్తకాలతోపాటు ఇతర ఏదైనా ప్రామాణిక మెటీరియల్‌ను అనుసరించొచ్చు.

11నుంచి పోలీస్ దేహదారుఢ్య పరీక్షలు

ఈనెల 11నుంచి దేహదారు ఢ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు షెడ్యూల్ విడుదల చేసింది. దేహదారుఢ్య పరీక్ష నిర్వహణకు 40 రోజుల పాటు నిర్వరామ షెగ్యూల్ ఉంటుందని, ఫి బ్రవరి 11నుంచి టెస్టులు నిర్వహించనున్నట్టు తెలిపారు. గత షెడ్యూల్‌లో ఉన్న హైదారాబాద్ గోషామహల్ స్టేడియం, వరంగల్ కాకతీయ వర్సిటీ గ్రౌండ్‌ను ఫిజికల్ టెస్టుల నిర్వహణ జాబితా నుంచి తొలగించామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఫిజికల్ టెస్టులను హైదరాబాద్‌లోని మూడు గ్రౌండ్లు, కరీంనగర్, నిజామాబాద్ ,



ఆదిలాబాద్, సంగారెడ్డి, నల్లగొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్, వరంగల్ జిల్లా కేంద్రాల్లోని హెడ్‌క్వార్టర్స్ గ్రౌండులో నిర్వహించనున్నారు. గతంలో డౌన్‌లోడ్ చేసుకున్న అడ్మిట్ కార్డులు కాకుండా మళ్లీ కొత్తగా రిక్రూట్‌మెంట్ బోర్డు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. అడ్మిట్ కార్డు డౌన్‌లోడ్‌లో సాంకేతిక సమస్యలుంటే 9393711110లేదా 9391005006 నంబర్లను సంప్రదించాలని సూచించారు. లేదా support@tslprb.inమెయిల్‌కుఫిర్యాదు చేయొచ్చని పేర్కొన్నారు.

కొత్త ఉద్యోగాలు ..కొన్ని సూచనలు

ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగం సంపాదించటం ఒకెత్తు దానిలో నిలుదొక్కుకోవటం మరోఎత్తులా మారింది. కొత్తగా ఉద్యోగంలోచేరిన వారు మొదట కొంత ఆందోళనకు గురవ్వటం సహజం. కాని కొంత అవగాహనతో మెలిగితే దాన్ని దూరం చేసుకోవచ్చు. ఏదైనా ఫస్ట్ ఇంప్రెషన్ ఈజ్ బెస్ట్ ఇంప్రెషన్ కాబట్టి ఉద్యోగంలో చేరిన మొదటి రోజునుంచే మంచి ఇంప్రెషన్‌ని సంపాదించుకోవాలి. మళ్లీ దాన్ని నిలబెట్టు కోవాలికూడా. దానకి మీరుచేయాల్సిందేంటో చూద్దాం. మనం చేరగానే అక్కడి వాతావరణాన్ని పూర్తిగా గమనించాలి. ఆతరువాత అందరితో సంబంధాలను కలిగి ఉండాలి. అక్కడ ఉన్నపనిని పూర్తిని అవగాహన చేసుకోవాలి. అందరితో కలిసిపోవాలి. చిన్నచిన్న తేడాలు ఉంటే వాటిని సరిదిద్దుకోవాలి. కంపెనీ విధివిధానాలు,రాసిన రాయని నిబంధనలు, మర్యాదలు వివిధ విష యాలకు సంబంధించి అందరితో కలిసిపోవడం ప్రధానం. మనకి తెలియని విషయాలు ఎవరు చెప్పినా వినాలి. మొదట మనం మంచి శ్రోతలం కావాలి. తెలియని విషయాలను అడిగి తెలుసు కోవడంలో తప్పులేదు. అదేవిధంగా ఎదుటివారిని తక్కువచేయడం, చిన్నచూపుచూడటం వంటివి చేయవద్దు. ముందు మన మార్కు సమయ పాలనతోనే మొదలవుతుంది. దానిని తప్పక పాటించాలి. మనకంతా కొత్తగా ఉంటే అక్కడ చెప్పింది చేయడమే మేలు. మీరు ముందుగా ఆఫీసు పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి. అదేవిధంగా మనం దేనిమీదైనా అభిప్రాయం ఏర్పరచుకునే ముందు దానిని గురించి పూర్తిగా



తెలుసుకోవాలి.ఆఫీసులో ఏవేవి ఎక్కడెక్కడ ఉన్నాయి, అడిగితెలుసుకోవడం ముఖ్యం. ఏదైనా సమస్యను ఎవరికి చెప్పాలో కూడా తెలుసు కోవాలి. మనం పనిచేసేచోట నమ్మకాన్ని పెంచుకోవాలి.దీనికి మనం ప్రత్యేకంగా చేయాల్సిదంటూ ఏమీ ఉండదు. చేసేపనిలో నిజాయితీ ఉంటే సరిపోతుంది. ఉద్యోగంలో చేరగానే మనం ఎవరిదగ్గరైతే పనిచేయాల్సి వస్తుందో వారు చెప్పినట్లు చేస్తూ మీ అభిప్రాయాలను సున్నితంగా తెలియజేస్తూ ఒప్పించాలి. ఈకొత్తదనం ఎన్నిరోజులుంటుంది. అది కొంతకాలమే. ఆ తరువాత మీరు మామూలుగా అయిపోవాలి. కొత్త ఆఫీసులో చేరాక పాత ఆఫీసుతో దీన్ని పోల్చవద్దు. మీరు చేరిన చోట ఎలా ముందు కెళ్లాలో దానికి మార్గం సుగమం చేసుకోవాలి. మన ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలి. మన పనితీరుతోనే ఆఫీసులో మంచి పేరు సంపాదించుకోవాలి. పనిని చూసి మనల్ని గుర్తించే స్థాయికి మనం ఎదగాలి. దానికిగాను కృషిచేయాల్సి ఉంటుంది. మీ పనితీరును మీరే వారంవారం పర్యవేక్షించుకుంటూ ఉండాలి. ఎప్పటికప్పుడు తప్పులను సవరించుకుంటూ కొత్త నైపుణ్యాలను నేర్చుకుంటూ ముందుకుసాగాలి. మీరు గుర్తుంచుకోవల్సిన మరోవిషయం. ఎక్కువపని చేస్తూ, తక్కువమాట్లాడటం చేయాలి. పని మొదలు పెడితే అది పూర్తియ్యేవరకు వేరే ఆలోచన ఉండకూడదు. అది ఎంత ముఖ్యమో ఆపనిని కేటాయించిన సమయంలో పూర్తిచేయగలగడం కూడా అంతేముఖ్యం. ఆఫీసులో అందరితో సరదాగా ఉంటూ, వారు నిర్వహించే అన్ని కార్య క్రమాలలో పాల్గొంటూ మీ జాబ్‌ను విజయవంతులు కండి.

మిసైల్ సైంటిస్ట్‌లవ్వాలంటే..



మిసైల్ సైంటిస్ట్ ప్రధానంగా మిసైల్ డిజైన్ అండ్ మ్యాను ఫాక్చరింగ్ కార్యకలాలపాల్లో పాల్గొంటాడు.ఇంజినీరింగ్ డిగ్రీతో ఈ కోర్సుకు అర్హులు. ఎరోస్పేస్/ ఎలక్ట్రికల్ / మెకానికల్/ కంప్యూటర్ సైన్స్ మెటలనర్జికల్ తదితర బ్రాంచుల్లో ప్రథమ శ్రేణిలో ఇంజినీరింగ్ డిగ్రీ ఉత్తీర్ణులైన వారు మిసైల్ వంటి విభాగాల్లో సైంటిస్ట్‌గా స్థిరపడొచ్చు. దేశంలో డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఇండియన్ నేవీ, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్‌కు అవసరమైన రక్షణ వ్యవస్థలు, పరికరాలను అభివృద్ధి చేస్తోంది. ఇందులో భాగంగా డిఆర్‌డివో వివిధ మార్గాల్లో సైంటిస్ట్‌ల రి క్రూట్ మెంట్ చేపడుతుంది. వీటిదా ్వరా నచ్చిన విభాగంలో సైంటిస్ట్‌గా అడుగు పెట్టొచ్చు. **విధానం:** డైరెక్ట్‌ఎంట్రీ: సైంటిస్ట్‌ఎంట్రీ టెస్ట్ ద్వారా క్లాస్‌వన్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేస్తోంది. **అర్హత:** కెమికల్/ కంప్యూటర్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, మెకానికల్ స్పెషలైజేషన్లతో బిఇ/ బిటెక్ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత. **పరీక్షతేదీ:** ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ మొదటి ఆదివారం ఉంటుంది.

ఎపి గురుకులాల్లో...



ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ రాష్ట్రంలోని 38సాధారణ, 12 మైనార్టి గురుకుల పాఠశాలల్లో 2019-20విద్యాసంవత్సరానికిగాను ఐదో తరగతి లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది. అర్హత: సంబంధిత జిల్లాలో 2017-18, విద్యాసంవతసరాల్లో నిరవధికంగా ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదివి ప్రస్తుత విద్యాసంవత్సరం 2018-19 లో నాలుగో తరగతి చదువుతూ ఉండాలి. అభ్యర్థి తల్లి, తండ్రి లేదా సంరక్షకుల వార్షికాదాయం లక్షకు మించకూడదు. **వయోపరిమితి:** ఒసి, బిసి విద్యార్థులు సెప్టెంబరు 1, 2008నుంచి ఆగస్టు 31,2010మధ్య జన్మించినవారై ఉండాలి. ఎస్సి, ఎస్టిలకు సెప్టెంబరు 1నుంచి ఆగస్టు 31, 2008 మధ్య జని ్మంచిన వారు కూడా అర్హులే.

ఎంపికవిధానం: ప్రవేశపరీక్ష ద్వారా, **ప్రవేశపరీక్షతేదీ:** మార్చి9, నాలుగో తరగతి స్థాయిలో జరిగే ఈ పరీక్ష తెలుగు/ ఇంగ్లీష్, ఉర్దూ/ ఇంగ్లీష్‌మీడియంలో ఉంటుంది. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో,

ఫీజువివరాలు: రూ.50, దరఖాస్తు ఆఖరుతేదీ: ఫిబ్రవరి 20, **వెబ్‌సైట్**:https://aprjdc.apcfss.in

కర్ణాటక-నిట్‌లో ఎంబిఎ


సూరత్కల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట ఆఫ్ టెక్నాలజి 2019-21గాను ఎంబిఎ ప్రోగ్రాంలో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతుంది. **ఖాళీలసంఖ్య:** 64, ఏదైనా విభాగంలో



బ్యాచిలర్స్ డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు క్యాట్ -2018, జిమ్యాట్-2018,సిమ్యాట్-2018స్కోర్ ఉండాలి. **ఎంపికవిధానం:** క్యాట్-2018 జిమ్యాట్-2018, సిమ్యాట్-2018స్కోర్‌తోపాటు గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా, **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్‌లో, **ఫీజువివరాలు:** రూ.600/- **దరఖాస్తు ఆఖరుతేదీ:** మార్చి 5 **వెబ్‌సైట్:** www.nitk.ac.in

యుజి ప్రవేశాలు

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2019-20 విద్యాసంవత్సరానికిగాను దూరవిద్య ద్వారా డిగ్రీ కోర్సుల ప్రవేశాలకుదరఖాస్తులు కోరుతుంది. **అర్హత:** ఇంటర్ ఉత్తీర్ణులైన వారికి నేరుగా ప్రవేశాలు కల్పిస్తారు. ఇంటర్ ఉత్తీర్ణులు కాని వారు ప్రవేశపరీక్ష రాయవలసి ఉంటుంది. **వయోపరిమితి:** జులై 1 నాటికి 18



సంవత్సరాలు నిండి ఉండాలి. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా, **ఫీజువివరాలు:** రూ.300/-**దరఖాస్తుఆఖరుతేదీ:** మార్చి 28, **ప్రవేశపరీక్ష తేదీ:** ఏప్రిల్ 28. వెబ్‌సైట్:www.draouonline.in

పాఠకులకు సూచన :

ఈ శీర్షికపై మీ అభిప్రాయాలను, సూచనలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాం.వివిధ స్థాయిల్లోని కోర్సులు, వృత్తి విద్యలు, ఆయా రంగాలలోని ఉపాధి అవకాశాలు, విద్యార్థుల అధ్యయన ప్రణాళికలు, కొత్త విద్యావిధానాలు, దేశ విదేశాల్లో అందుబాటులో ఉన్న ఉపాధిఅవకాశాలు, వ్యక్తిత్వ వికాసం, సంబంధిత అంశాలపై రచనలు 'కెరీర్' శీర్షికకు పంపండి.

చిరునామా:

ఎడిటర్, వార్త దినపత్రిక 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

Email: vaarthacareer@gmail.co

రేషన్ దుకాణాలద్వారా అంగన్‌వాడీలకు బియ్యం పంపిణీ

హైదరాబాద్, ఫిబ్రవరి2, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాలకు రేషన్ దుకాణాల ద్వారా బియ్యం పంపిణీ శుక్ర వారం పౌర సరఫరాల విభాగం ప్రారంభించింది. రాష్ట్రంలోని 35,700 అంగన్‌వాడీ కేంద్రాలకు సమీపంలోని రేషన్ దుకాణాల నుంచి ఈ పాస్ యంత్రాల ద్వారా బియ్యం పంపిణీని మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం. జగదీశ్వర్, డైరక్టర్ విజయేందిర బోయి, పౌర సరఫరాల కమిషనర్ డాక్టర్ అకున్ సబర్వాల్‌లు ప్రారంభించారు. ఈ సందర ్భంగా మేడ్చల్ జిల్లా ఈ ప్రక్రియను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎం.ఎల్.ఎ మల్లారెడ్డితో పాటు ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ బియ్యం పంపిణీలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చూడాల ని అధికారులను ఆదేశించారు. బియ్యం నాణ్యతలో రాజీ పడరాదని ఆయన సూచించారు. కాగా మహబూబ్‌నగర్ జిల్లా నారాయ ణపేటలో జరిగిన మరో కార్యక్రమంలో ఎం.ఎల్.ఎ రాజేందర్ రెడ్డి, కలెక్టర్ రోనాల్డ్ రాస్‌లు బియ్యం పంపిణీని ప్రారంభించారు. జగిత్యాలలో ఎం.ఎల్.ఎ సంజయ్ కుమార్, కామారెడ్డిలో కలెక్టర్ సత్యనారాయణ, నల్లగొండలో కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, మంచి ర్యాలలో జాయింట్ కలెక్టర్ సురేందర్ రావు, నిర్మల్ జిల్లాలో కలెక్టర్ ప్రశాంతిలు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

రెండు వాహనాలమధ్య నలిగి వాహనదారుడు మృతి



ఉప్పల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : ది ్వచక్ర వాహనంపై స్వంత పనిమీద ఉప్పల్ నుంచి చర్లపల్లికి వెళుతున్న ఒక వ్యక్తిని ఆర్టీసి బస్సు, ట్యాంకర్ ఢీకొట్టడంతో అక ్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ అనంతచారి తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ లక్ష్మారెడ్డికాలనీకి చెందిన గౌరిశెట్టి అంజనేయులు(62) ప్రైవేటు ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే శుక్రవారం ఉదయం 8.45 గంటల ప్రాంతంలో ఇంటి నుంచి బయలుదేరి చర్లపల్లికి వెళ్లేందుకు తన ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఉప్పల్ చౌరస్తా వద్ద ఉన్న హోటల్ వద్ద ఆర్‌టిసి బస్సు ఢీకొట్టడంతో అంజనేయులు ట్యాంకర్ కింద పడ్డాడు. దీంతో ట్యాంకర్ అతని తలపై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో వెంటనే స్పందించిన ట్రాఫిక్ సిఐ కాశీవిశ్వనాద్, ఇతర పోలీసులు సంఘటనా స్థలంలో మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. రోడ్డుపై రక్తంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుండడంతో పోలీసులు మట్టిపోసి మానవత్వాన్ని చాటుకున్నారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారని, మృతుడి కుమారుడు వెంకటరమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్టీసీ బస్సు, ట్యాంకర్ డ్రైవర్‌లపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

6.3 కోట్ల 'రుతు'రుమాళ్లు పంపిణీ

- రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం
- మార్చి, ఏప్రిల్, మే నెలలకు పంపిణీ
- డీలర్లకే అప్పగించే అవకాశం
- టెండర్ల ప్రక్రియ ప్రారంభం

రాజంపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్తరాష్ట్రంలో 8,9,10 తరగతుల బాలికలకు 'రుతు'స్రావం వల్ల ఇబ్బంది పడకుండా ఉచితంగా రుతు రుమాళ్లు పంపిణీ చేయాలని ఇప్పటికే చర్చించిన రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. 6.3 కోట్ల రుతు రుమాళ్లు కొనుగోలుకు నిర్ణయం తీసుకొంది. ఈ మేరకు బాలికలకు అందజ సేందుకు వీలైనంత త్వరగా కొనుగోలు చేసే బాధ్యతను రాష్ట్ర పౌరసరఫరాల సంస్థకు అప్పగించింది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ గురువారం టెండర్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. 6.3 కోట్ల శానిటరి నాప్‌కిమ్స్ వంద చొప్పున ప్యాకెట్లలో ఉండేలా సరఫరా చేసేందుకు టెండర్లను కూడా ఆహ్వానిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ఒక్కో ప్యాకెట్‌లో 7, 8 ప్యాడ్‌లు ఉండేలా సరఫరా చేయాలని పౌరసరఫరాల సంస్థ టెండరు నోటిఫికేషన్‌లో పేర్కొంది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 8, 9, 10 తరగతుల బాలికలకు అందజేసేందుకు మూడు నెలలకు అవసరమైన ప్యాడ్‌లను సరఫరా చేయాలని నిర్ణయం తీసుకొంది. వీటిని గుత్తేదారులు రాష్ట్రంలోని 13 జిల్లాల్లోని మండలస్థాయి స్టాక్ పాయింట్లకు సరఫరా చేయాలని నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఈ వేలం ద్వారా టెండర్లను చేపట్టింది. ఈనెల 11 చివరి గడువుగా నిర్ధేశించింది. టెండర్ల ప్రకియ పూర్తయిన 15 రోజుల్లోగా పౌరసరఫరాల సంస్థకు చెందిన మండలస్థాయి స్టాక్‌పాయింట్లకు చేర్చేలా టెండర్లలో షరతు విధించింది. వీటిని ్నంటిని చూస్తే మార్చి 1 నుంచి బాలికలకు రుతు రుమాళ్లు పంపిణీ చేస్తారని తెలుస్తోంది.



డ్రగ్స్ మాఫీయాను అరికట్టాలి: సిరిసేన

శ్రీలంక,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: ఫిలిప్పీన్స్‌లో మత్తుపదార్థాలను అక్కడి ప్రభుత్వం పూర్తిగా అణ చివేసిందని, ఇది మంచి పరిణామమని శ్రీలంక అధ్యక్షుడు సిరిసేన పేర్కొన్నారు. ఇటీవల ఆయన ఆ దేశాన్ని సందర్శించి వచ్చారు. ఈ సందర్భంగా సిరిసేన మాట్లాడుతూ ఫిలిప్పీన్స్ అధ్యక్షుడిని కొనియాడారు. డ్రగ్స్ మాఫీయాతో గత 43 సంవత్సరాలుగా నలిగిపోతున్న దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత అని ఆయన అన్నారు. డ్రగ్స్ మాఫీయాపై ప్రభుత్వాలు కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఇది జాతీయ సమస్యగా భావించి, జాతీయస్థాయిలోనే శిక్షలను విధించాలని సిరిసేన కోరారు. 1976లో మత్తు పదార్థాలను సరఫరా చేసేవారికి ఉరిశిక్షలను అమలు చేసారని, అలాంటి చట్టాలు మళ్లీ రావాలని కోరారు.



ఫిలిప్పీన్స్ ప్రభుత్వం డ్రగ్స్ నిరోధానికి అమలు చేస్తున్న కఠినమైన చట్టాలు ఎంతో బాగున్నాయని, ఈ సందర్భంగా సిరిసేన ఆ దేశ అధ్యక్షుడు రోడ్రిగో డ్యూటరీస్‌ను కొనియాడారు. డ్రగ్స్ సరఫరా వల్ల 2016లో వేలాదిమంది అమా యకులు మరణించారని, వీరి పాపం మనపై ఉంటుందన్నారు. పొరుగుదేశాల నుంచి వస్తున్న అక్రమ మత్తుపదార్థాలను అరికట్టేందుకు ఆయా దేశాలు కఠినంగా ఉండాలని, దీన్ని నివారి ంచా లని ఆయన కోరారు. శ్రీలంకలో 1,299 మంది ఖైదీలు మత్తుపదార్థాలను సరఫరా చేసిన నేరం కింద ఉన్నారన్నారు. ఇటీవల శ్రీలంక పోలీసులు 90 కిలోల హెరాయిన్ సీజ్ చేసారని, ఇది కొలంబోలోని విలాసవంతమైన అపార్ట్‌మెంట్‌లో లభించిందని సిరిసేన పేర్కొన్నారు. ఈ కేసులు ఇద్దరు అమెరికా పౌరులు, ఇద్దరు శ్రీలంక వాసులు, ఒకరు అఫ్ఘనిస్థాన్‌కు చెందిన వారిని పోలీసులు అరెస్టు చేసారన్నారు.

పాలమూరు పెద్దలకు కాంగ్రెస్ బాధ్యతలు

- లోక్‌సభ ఎన్నికల వేళ అధిష్ఠానం కీలక నిర్ణయం
- డాక్టర్ చిన్నారెడ్డి, సంపత్, వంశీమినహా అందరికీ పదవులు
- పార్లమెంట్ ఎన్నికలకు సమాయత్తమవుతున్న నేతలు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త ప్రతినిధి: కాంగ్రెస్ అధిష్టాన వర్గం 3 నెలలకు ముందే లోక్‌సభ ఎన్నికలకు సమాయత్తం అవుతోంది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల షాక్ నుంచి ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న కాంగ్రెస్ పార్టీ రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటేందుకు వ్యూహాత్మకంగా ముందుకెళ్తోంది. దక్షిణాదిలో కీలక రాష్ట్రమైన తెలంగాణలో కాంగ్రెస్ కమిటీలను ఏర్పాటు చేశారు. ప్రదేశ్ ఎన్నికల కమిటీ, ప్రచార కమిటీ, పబ్లిసిటీ కమిటీ, మీడియా సమన్వయ కమిటీ, ఎన్నికల సమన్వయ కమిటీలను ఏర్పాటు చేశారు. ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ నిర్ణయం ప్రకారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కమిటీలలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పెద్దలకు చోటు లభించింది. సీనియర్లతోపాటు పలువురు నేతలకు బాధ్యతలు అప్పజెప్పారు. వనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిన్నారెడ్డి, ఆలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌లకు పై కమిటీలలో స్థానం లభించలేదు. ఏఐసీసీ కార్యదర్శి, సభ్యులుగా ఉన్నందున వారిని రాష్ట్ర కమిటీలో పదవీ ఇవ్వలేదని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీచంద్‌రెడ్డికి కూడా ఎలాంటి బాధ్యతలు అప్పజెప్పలేదు. రాబోయే మూడు నెలల కాలంలో పార్లమెంట ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల బరిలో దిగేందుకు అభ్యర్థులను ఎంపిక చేయడం, అందరి అభిప్రాయాలు సేకరించి జాబితాను రూపొందించడం, ఎన్నికలో అందరిని సమన్వయ పరుస్తూ కమిటీలు పని చేయడం,



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించడం లాంటి బాధ్యతలు అప్పజెప్పడంతో జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు లోక్ సభ ఎన్నికలపై దృష్టి సారించారు. ఏఐసీసీ రాష్ట్ర స్థాయిలో ప్రకటించిన కమిటీలలో భాగంగా ప్రదేశ్ ఎన్నికల కమిటీలో కేంద్ర మాజీ మంత్రి ఎస్. జైపాల్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు నంది ఎల్లయ్య, టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి, గద్వాల మాజీ ఎమ్మెల్యే డీకే. అరుణలకు చోటు లభించింది. అదేవిధంగా సినీనటి విజయశాంతి చైర్మన్‌గా కొనసాగుతున్న ఎన్నికల ప్రచార కమిటీలో డీకే అరుణకు కోచై ర్మన్‌గా నియమించారు. సీనియర్ నాయకులు డాక్టర్ మల్లురవిని కొత్తగా ఏర్పాటు చేసిన పబ్లిసిటీ కమిటీలో కన్వీనర్‌గా నియ మించారు. అదేవిధంగా కొల్లాపూర్ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి.ని సభ్యులుగా నియమించారు. మీడియా సమన్వయ కమిటీలో డాక్టర్ మల్లురవికి బాధ్యతలు అప్పగించారు. ఎన్నికల కోఆర్డినేషన్ కమిటీలో రేవంత్‌రెడ్డి, నంది ఎల్లయ్య, జైపాల్‌రెడ్డి, మల్లురవితోపాటు డీకే అరుణకు కూడా చోటు దక్కింది. మల్లురవి, డీకే. అరుణలకు మూడు కమిటీలలో అవకాశం కల్పించగా, జైపాల్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి, నంది ఎల్లయ్యలకు రెండేసీ కమిటీలలో స్థానం కల్పించారు. మొత్తంౖ న కాంగ్రెస్‌లో పాలమూరు పెద్దలకు సముచిత స్థానం కల్పించి లోక్‌సభ ఎన్నికలకు సమాయత్తం చేయడం పట్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అడవుల సంరక్షణకు పోలీసుశాఖ సహాయం: కొత్వాల్

హైదరాబాద్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: అడవుల సంరక్షణకు సర్కారు పెద్ద పీట వేయడంతో ఈ విషయంలో పోలీసు, అటవీ శాఖ మరింత సమన్వయంతో పనిచేసేందుకు నిర్ణయించింది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అనేక చెక్ పోస్టుల వద్ద అటవీ, పోలీసు అధికారులు సంయుక్తంగా పహారా కాస్తుండడం తెలిసిందే. తాజాగా శుక్రవారం నాడు అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ పృథ్వీరాజ్ సమక్షంలో నగర పోలీసు ఉన్నతాధికారులు, అధికారులతో నగర పోలీసు కమిషనర్ అంజనీ కుమార్ భేటీ అయ్యారు. బషీర్‌బాగ్‌లో జరిగిన ఈ భేటీలో అడవుల సంరక్షణ, కలప స్మగ్లింగ్, స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపే అంశంపై చర్చించారు. అడవుల సంరక్షణలో పోలీసు శాఖ తనవంతు సహాయం ఎప్పుడూ అందిస్తుందని ఈ సందర్భంగా కమిషనర్ అంజనీ కుమార్, అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్‌కు హామీ ఇచ్చారు. నగరంలో తల దాచుకున్న అటవీ సంపదను దోచుకునే స్మగ్లర్ల భరతం పట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు. జంట నగరాలలో అటవీ సంపదను కాపాడేందుకు తమ వంతు సహాయం అందిస్తామని ఆయన తెలిపారు. ఈ విషయంలో నగర పోలీసు అధికారులకు ఆ యన దిశా నిర్దేశం చేయడంతో పాటు నేరగాళ్ల విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎంతటి వారైనా వదిలిపెట్టవద్దని ఆయన ఆదేశించారు, ఈ సమావేశంలో అదనపు పోలీసు కమిషనర్లు దేవేంద్ర సింగ్ చౌహాన్, (శాంతి భద్రతలు), శిఖా గోయల్ (క్రైం అండ్ సిట్), తోట మురళీ కృష్ణ, (సాయుధ బలగం), ఎం. శివప్రసాద్ (పరిపాలన) అన్ని విభాగాల డిసిపిలు, అదనపు డిసిపిలు, ఎసిపిలు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

భానుప్రియ ఇంట వేధింపుల కేసులో ట్విస్ట్



చెన్నై, ఫిబ్రవరి 2: భానుప్రియ ఇంట్లో మైనర్ బాలిక వేధింపుల కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. ఈ కేసులో మైనర్ బాలిక సంధ్యను, ఆమె తల్లి ప్రభావతిని చెన్నై పోలీసులు అరెస్ట్ చేశారు. భానుప్రియ ఇంట సంధ్య వేధింపులకు గురి కాలేదని తేల్చారు. ఆ ఇంట్లో దొంగతనానికి పాల్పడినట్లు నేరం రుజువు కావడంతో మైనర్ బాలిక సంధ్యతో పాటు, ఆమె తల్లి ప్రభావతిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దొ ంగతనం కేసు నుంచి బయటపడేందుకు భానుప్రియపై తప్పుడు ఫిర్యాదు చేశారని చెన్నై పోలీసులు తేల్చారు. కొన్ని రోజుల క్రితమే.. భానుప్రియ ఇంట్లో దొంగతనం చేసింది నిజమేనని, తనను చూడడానికి వచ్చిన తల్లికి ఇంట్లో ఉన్న డబ్బు, నగలు, ఖరీదైన వస్తువులు ఇచ్చి పంపించేదానినని మీడియా ముందు ఒప్పుకుంది పని అమ్మాయి సంధ్య. అలా దొంగిలించిన విషయం భానుప్రియకు తెలిసి.. తిరిగి ఇచ్చేయాలని అడగడంతో తన తల్లి కేసు పెట్టినట్టు మీడియాతో చెప్పింది. లక్షలు ఖరీదైన వాచ్‌తోపాటు ఐపాడ్, ఐఫోన్, బంగారు నగలు తల్లికి పంపించినట్టు మీడియాకు తెలిపింది సంధ్య.మీడియాలో తనపై ఆరోపనలు రావడ ంతో వెంటనే మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరణ ఇచ్చింది భానుప్రియ. 'సంధ్యను నిర్బంధించినట్టు ఆరోపిస్తున్న ప్రభావతి.. వచ్చి తన నగలు తనకు ఇచ్చి కూతుర్ని ఇప్పుడే తీసుకుపోవచ్చు' అంటూ తెలిపింది. నగలు తిరిగి ఇవ్వాలని అడిగినందుకు తనపై తప్పుడు కేసు పెట్టిందని వివరించింది. దీంతో ఈ కేసుపై విచారణ చేపట్టిన పోలీసులు.. సంధ్య.. బీరువా తాళాలు ఎక్కడ పెడతారో గమనించి రూ. 1.50 లక్షల నగదు, నగలు దొంగిలించి తల్లికి ఇచ్చిందని, ఆపై భానుప్రియ కుటుంబీకులు నిలదీస్తే, నేరం అంగీకరించి నగలను వెనక్కు తెచ్చిందని పోలీసులు తెలిపారు. మిగతా డబ్బు అడుగతారని భావించి, తప్పుడు కేసును పెట్టారని, వారిద్దరినీ మరింత లోతుగా విచారిస్తున్నామని అన్నారు.

హత్యకు గురైన ప్రణయ్ భార్య అమృత మగబిడ్డకు జన్మనిచ్చింది

- భయాందోళనలో ప్రణయ్ కుటుంబం

సైఫాబాద్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో కుల వివక్షతో హత్యకు గురైన ప్రణయ్ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం స ృష్టించింది. ప్రణయ్ భార్య అమ ృత హైదరాబాద్ నగరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో గత నెల 30వ తేదీన మగ బిడ్డకు జన్మనించిందని ప్రణయ్ తల్లిదండ్రులు బాల స్వామి, ప్రేమలత తెలిపారు. అమృతకు జన్మించిన మగ బిడ్డ అచ్చం ప్రణయ్ పోలికలు కలిగియున్నారని,
బిడ్డపుట్టిందన్న సంతోషం ఒక వైపు ఉంటే మరొక వైపు భయాందోళనలతో జీవిస్తున్నామని రోదిస్తూవారు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పివోడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు వి.సంధ్య, ప్రజా సంఘం నాయకురాలు సజియతో కలిసి వారు మాట్లాడారు. ప్రణయ్ హత్యానంతరం తమ కుటుంబం, అమృత పోలీసుల రక్షణతోనే కొనసాగుతూ వచ్చామని, ఆ కుటుంబాన్ని, కోడలు అమృతకు, పుట్టిన మగబిడ్డకు ప్రమాదం ఉందని ఆరోపించారు. వ నిందితులకు ఐఎస్ ఐతో సంబంధాలు ఉన్నాయని, ఏక్షణం ఎంజరుగుతుందోన్న భయాందోళనలలో తాము ఉన్నామని కన్నీరుమున్నీరుగా విలపిస్తూ తెలిపారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని,భయాందోళనలతో జీవిస్తున్నామని రోదిస్తూవారు ఆందోళన వ్యక్తంచేశారు.

మహారాష్ట్రలో మూడుసార్లు భూకంపం

మహారాష్ట్ర, ఫిబ్రవరి 2: మహారాష్ట్రలోని పాల్‌గఢ్ జిల్లాలో శుక్రవారం భూమి మూడు సార్లు కంపించింది. భూకంపం ధాటికి ఇల్లు కూలడంతో రెండేళ్ల చిన్నారి మృతి చెందింది. శుక్రవారం మధ్యాహ్నం 2.06 గంటలకు మొదటిసారి, 3.53 గంటలకు రెండోసారి కంపించిన భూమి 4.57 గంటలకు మరోసారి కంపించింది. భూకంపం తీవ్రత అత్యధికంగా 4.1గా నమోదైంది. స్వల్ప వ్యవధిలో ఇలా మూడు సార్లు భూమి కంపించడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఇళ్లలోకి వెళ్లేందుకు భయపడుతున్నారు.

బాలవికాస ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు పంపిణీ

వర్ధన్నపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: బాలవికాస సేవాసంస్థ ఆధ్వర్యంలో మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో వృద్దులకు పండ్లు పంపిణి చేశారు, ఈ నెల 4న బాలవికాస వ్యవస్థపకురాలు బాలథెరిస్సా జన్మదినం పురష్కరించుకోని దమ్మన్నపేట, రామవరం, దివిటిపెల్లి, ల్యాబర్తి, గ్రామంలోని వృద్దులకు, అనాథాలకు పండ్లు పంపిణి చేయడం జరిగిందని సంస్థ ప్రతినిధులు రాణి, కవిత,స్వామి,గ్రామంలోని మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

రాలిపోతున్న మామిడి పూత

- గోరుచుట్టుపై రోకలిపోటు
- వాతావరణంలో మార్పులు
- ముంచుతున్న తేనె మంచు
- ఆందోళనలో రైతులు

కడప, ఫిబ్రవరి2 ప్రభాతవార్త:రాయలసీమ ప్రాంతంలో కొన్నేళ్లుగా సరైన వర్షాలు కుర వలేదు. తీవ్ర వర్షాభావ పరిస్థితులతో కరువు తాండవిస్తోంది. ఎన్నడు లేని విధంగా కరువు దాపురించింది. ఈ ఏడాది 65 శాతం లోటు వర్షపాతంతో రాష్ట్రంలోనే అగ్రస్థానంలోను, దేశంలో రెండవ అతి తక్కువ వర్షపాతంగా అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. వ్యవసాయ సాగు సంక్షోభంలో పడింది. ఖరీఫ్, రబీ సాగుచేసి పంటలు ఎండిపోయి రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిలిచాయి. వర్షాలు లేకపోవడంతో భూగర్భ జలం అడుగంటిపోయి తాగేందుకు నీరు కూడా దొరకరి పరిస్థితి కనిపిస్తుంది. సాగు చేసిన పంటలు అప్పులు, కన్నీళ్లు మిగిల్చితే మామిడి తోటలపై ఆశలు పెట్టుకున్న రైతులకు వాతావరణంలో వస్తున్న అనూహ ్య మార్పులతో తేనె మంచు రూపంలో రైతులను నట్టేట ముంచుతున్నా మామిడి రైతుల దయనీయంగా మారిన వైనంపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.

రాయలసీమ జిల్లాలో మామిడి తోటలు ఎక్కువగా సాగుచేస్తారు. రాష్ట్రంలోని ఉద్యాన మామిడి పంటకు కడప, చిత్తూరు పెట్టింది పేరు. ఈ రెండు జిల్లాల్లో సుమారు 68 వేల హెక్టార్లలో మామిడి తోటలు సాగుచేస్తున్నారు. అనంతపురం, కర్నూలు జిల్లాల్లో 12 వేల హెక్టార్ల పైబడి మామిడి పంటలు సాగుచేస్తున్నారు. గత ఏడాది మామిడి దిగుబడులు ఆలస్యంగా రావడంతో పాటు ఒక్కసారిగా మార్కెట్‌కు రాకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ముందుగా వచ్చిన మామిడి పంటకు టన్ను 25 వేల నుంచి 38 వేల వరకు ధర పలికింది. బెనిషా విమామ్పసందు ఖాదర్ రకాలు ముందుగా మార్కెట్‌కు రావడంతో రైతులకు ఆశా జనకంగా ధరలు దక్కాయి. వ్యాపారస్తులు కూడా విదేశాలలో ఈ పండ్లకు గిరాకీ ఉండడంతో ఎక్కువ ధరతో కొనుగోలు చేశారు.

రానురాను మార్కెట్‌లోకి ఎక్కువ పంట రావడంతో రైతులు, దళారులు ఒకటై ధరలను తగ్గించి వేశారు. వారు నిర్ణయించిన రేటు ప్రకారమే అమ్మకాలు చేయడం జరిగింది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ ఏడాది



అయిన మామిడి దిగుబడి బాగా వస్తుందని ఆశ పడిన రైతులకు నిరాశే మిగిలిందని చెప్పవచ్చు. నవంబర్, డిసెంబర్‌లలో రావలసిన మామిడి పూత కనిపించకపోవడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. వేల రూపాయలు ఖర్చుచేసి మందులు పిచ్చికారి చేశారు. జనవరి 2వ వారం నుంచి మామిడి పూత విరపూసింది. ఆలస్యంగా వచ్చిన పూత బాగా రావడంతో రైతుల ఆశలు హద్దులు దాటాయి. మామిడి పంట బాగాదిగుబడి వస్తుందని సంబరపడ్డారు. చేసిన అప్పులు తీరిపోతాయని ఆశపడ్డారు.

రైతుల ఆశలపై తేనె మంచు రూపంలో వారి ఆశలను ఆడియాశలు చేస్తూ రైతులను తీవ్ర నష్టంలోకి ముంచేసింది. మామిడి రైతుల పరిస్థితి గోరుచుట్టుపై రొకలిపోటు చందంగా తయారైంది. దోబుచు లాడుతూ మామిడి పూత ఒక్కసారిగా విరబు సింది. మంచురూపంలో రైతులకు కొత్త కష్టం వచ్చిందని రైతులు అల్లాడి



పోతున్నారు. ఇప్పటికే వేల రూపాయలు అప్పులు చేసి మందులు పిచ్చికారి చేశామని రైతులు తెలిపా రు. కరువుతో అల్లాడుతూ ఏ పంట పెట్టిన నష్టాలు తప్ప లాభాలు లేవని రైతులు కన్నీరు కార్చారు. మామిడి పంట దిగుబడి బాగా వచ్చి మా బ్రతుకులు మారుస్తుందని అనుకుంటే ఈ ఏడాది మంచు, చీడ మా బ్రతుకులను నాశనం చేసిందని రైతులు గగ్గోలు పెడుతున్నారు.

చెట్టు నిండా కొమ్మలతో నిండుగా వచ్చిన పూత మంచు కారణంగా నల్లగా మారి కండ్ల ఎదుటే రాలిపోతుందని రైతులు అల్లాడిపోతున్నారు. ఈ చీడ నివారణ కోసం ఎన్ని మందులు పిచ్చికారి చేసిన ఫలితం కనిపించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన అప్పులు తీరే మార్గం కనిపించలేదని, బ్రతుకుదెరువు కష్టంగా మారిందని, మా బ్రతుకులు దిక్కుతోచని సి ్థతిలో కొట్టుమిట్టాడుతున్నాయని మామిడి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వేకోడూరు, రాజంపేట, వీరబల్లి, సుండ్రుపల్లి, రాయచోటి, రామాపురం, చక్రాయపేట, కడప, సిద్దవటం, బద్వేలులతో పాటు పులివెందుల నియోజక వర్గంలో మామిడి పంటలు రైతులు సాగు చేస్తున్నారు. రైల్వేకోడూరు, రాజంపేట, రాయచోటి నియోజక వర్గంలోని పండించే బెనిషా పంటకు దేశంలోనే కాకుండా ఇతర దేశాలలో భారీ గిరాకీ ఉంటుంది. ఈ దపా వచ్చిన పూతలో 50 శాతం పూత నిలబడితే దిగుబడి బాగా ఉంటుందని వ్యాపారస్తులు తెలిపారు. 20 శాతం కూడా పూత నిలబడే పరిస్థితి కనిపించలేదని రైతులు తెలిపారు.

కొంత మంది వ్యాపారస్తులు పూతపైన కోతలు కొనుగోలు చేస్తారు. మరి కొంత మంది వ్యాపారస్తులు పిందే దశలో ఉండగా కొనుగోలు చేస్తారు. ఢిల్లీ, జయపూర్, ముంబయి, చెన్నై, కలకత్త, మైసూర్ ప్రాంతాల్లో ఉండే వ్యాపారస్తులే కాకుండా విదేశాలైన దుబాయ్, సింగపూర్, మలేషియా, కువైట్ నుండి మామిడి వ్యాపా రస్తులు ఇక్కడికి రావడం జరుగుతుంది.

ఈ వ్యాపా రస్తులు తిరుపతి, మదనపల్లి, చిత్తూరు, కడప, రాజంపేట, రాయచోటి ప్రాంతాల్లో ఉంటూ దళారుల ద్వారా తోటలు కొనుగోలు చేస్తుం టారు. మొదటి రకానికి చెందిన మామిడి పంటను ఇక్కడి నుంచి విదేశాలకు ఎగుమతి చేస్తారు. జిల్లాలో రైల్వేకోడూరు, రాజంపేట, రాయచోటి, చక్రాయపేట, వీరబల్లెలో మార్కెట్ యార్డుల ద్వారా ప్రతినిత్యం వందలాది లారీలతో మన దేశంలోనే ముంబయి, ఢిల్లీ, నాగపూర్, కలకత్తాకు ప్రతి నిత్యం వందలాది లారీల్లో మామిడి కాయలను తరలి స్తారు. ప్రతి రోజు కోట్ల రూపాయలు మామిడి వ్యాపారం సాగుతుంది. ఈ దఫా మామిడి దిగుబడి భారీ తగ్గే అవకాశం కనిపిస్తున్నాయని, అందులో వాతావరణ మార్పులతో కాయపైన కూడా మచ్చలు ఏర్పడే అవకాశం ఉందని వర్షాలు లేకపోవడంతో సైజు కూడా భారీగా తగ్గే అవకాశంతో వ్యాపారస్తులు తోటలు కొనుగోలు చేయడంలో ఆసక్తి చూపడం లేదని దళారులు తెలిపారు.

కొంత మంది వ్యాపారస్తులు మొక్కుబడిగా రైతులకు కొంత నగదును చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. ఎక్కువ రేటు పెట్టి కొనుగోలు చేయడా నికి వ్యాపారస్తులు వెనుకంజ వేస్తున్నట్లు తెలిసింది. కరువు ప్రాంతం రాయలస మలో మామిడి పంటలపై పెట్టుకున్న రైతుల ఆశలు ఆవిరి అయిపోతున్నాయని రైతులు గగ్గోలు పెడుతు న్నారు. సరైన మార్కెట్ యార్డును నిర్మించడంలో ప్రభుత్వం కూడా విఫలమైందని, ప్రభుత్వం మామిడి రైతులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారిని ఆదుకోవాలని మామిడి రైతులు కోరుతున్నారు.

కోడికత్తిపై ఎన్ఐఎ రిపోర్టుతో ముఖంచాటేసిన కేంద్రం

కేంద్రం సహకరించి ఉంటే రాష్ట్రంలో అద్భుతాలే: సిఎం



అసెంబ్లీలో విష్ణుకుమార్‌రాజుపై నిప్పులుకక్కుతున్న సిఎం బాబు

అమరావతి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: ప్రతిపక్షనేత జగన్ కోడికత్తిపై రాద్ధాంతం చేయడానికి బిజెపితోచేతులుకలిపి ఎన్ఐఏచే దర్యాప్తు చేయించారని చివరికి ఆ రిపోర్టులో వాస్తవాలు వెల్లడి తో కేంద్రం ముఖంచాటేసిందని ముఖ్యమంత్రి చంద్ర బాబు స్పష్టంచేశారు. బిజెపినే టార్గెట్‌గా చేసుకొని ఈ అసెంబ్లీ సమావేశాలను నిర్వహించనున్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో బిజెపి ఎమ్మెల్యే విష్ణు కుమార్‌రాజుపై బాబు తీవ్రస్థాయిలో శుక్రవారం ధ్వజ మెత్తారు. కేంద్రం సహకరించిఉంటే రాష్ట్రంలో అద్భు తాలు చేసేవాడినని పేర్కొన్నారు. బిజెపికి పుట్టగతు లుండవని బిజెపి,వైఎస్సార్సీలు రాష్ట్రంపై చేస్తున్న కుట్రలు, పన్నాగాలపై ఆయన విరుచుకుపడ్డారు. రా ష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోవడంపై విష్ణుకుమార్‌రాజును పరోక్షంగా హెచ్చరిస్తూ కేంద్రం పై విరుచుకుపడ్డారు. కేంద్రం విభజనహక్కులు, ప్రత్యే క హోదాను అమలుచేయకుండా రాజకీయ స్వప్రయో జనాలకోసం ఏపికి తీవ్రఅన్యాయం చేస్తోందని దీనిపై బిజెపి నాయకులు స్పందించకుండా కేవలం రాజ కీయ కోణంలో చూస్తున్నారని బాబు ధ్వజమెత్తారు. ప్రధాని నరేంద్రమోడీ రోషం, కోపం ఉంటే జనానికి చాటిచెప్పాలని రాజ్యాంగాన్ని కాలరాస్తున్న బిజెపికి ప్రజలు గుణపాఠం చెప్పేరోజులు అసన్నమయ్యా యని బాబు పేర్కొన్నారు. సమస్యలపై కేంద్రాన్ని ప్రశ్నిస్తే తమపైకి కేంద్రం సంస్థలను పురికొల్పు తున్నారని జనం ప్రతిక్రియల్ని చూస్తున్నారని కేవలం రాజకీయకోణంలో రాష్ట్రంలోని 5 కోట్ల తెలుగుప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని బాబు ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులపై తాము ప్రశ్నిస్తే ముఖ్యమంత్రిగా బిజెపినేతలు విమర్శలు చే స్తున్నారని ఆయన ఆరోపించారు. 2019ఎన్నికల్లో ప్రజలు తమ సత్తాను చాటుకొని బిజెపికి పుట్టగతు లేకుండా చేస్తారని అన్నీ వర్గాలు ఏకపక్షంగా టిడిపికే పట్టం కడతారని గుర్తుచేశారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం సహకరించకుండా రాష్ట్రంచేస్తున్న అభివృద్ధిని ఓర్వ లేక తమపై కక్షసాధింపు చర్యలకు దిగారని బిజెపి రాజకీయ భవిష్యత్ ప్రజలే నిర్ణయిస్తారని ఆయన స్పష్టంచేశారు. నిన్నామొన్నటిదాకా బిజెపి శాసనసభ్యు లు కేంద్ర నేతలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై కితాబిచ్చి ఇప్పుడు అవినీతి ఆరోపణలు చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. రాజకీయాల్లో అందరు ఉద్దండులే ఉన్నారని, కేవలం తమ స్వప్ర యోజనాలకోసం ఏ ఒక్కరు నాటకాలాడిన ప్రజా వ్యతిరేకంగా పనిచేసినా వారికి రాజకీయ మనుగడ ఉండదని బాబు పేర్కొన్నారు. 2019ఎన్నికల్లో తాము తిరిగి అధికారంలోకి వస్తామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ వ్యవహారశైలి ఏమాత్రం మంచిదికాదని ఒకవేళ ఆ యన రాజకీయ స్వప్రయోజనాలకోసం తమపై బుర ద చల్లేముందు ఆయన గతచరిత్రను తెలుసుకోవాలని నిన్నామొన్నటి వరకు కాంగ్రెస్‌పార్టీలో ఉంటూ వైఎ స్సార్సీలోకి వెళ్ళడానికి దాదాపుగామారితాడని అక్కడ సముచిత స్థానం లభించదని గుర్తించి బిజెపి పంచన చేరారని ఆయన రాజకీయ రాజనీతి ఏమిటో తెలుసు కోవాలని బాబు సూచించారు. రాజకీయాలు చేయడం లో తాము గతంలో ఏంచేశామని,ప్రస్తుతం ఏం చేస్తు న్నామని గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. ఏదేమైనా రాజకీయ స్వప్రయోజనాల కోసం బిజెపి ఆడుతున్న జగన్నాటకాలను మానుకోవాలని లేని పక్షంలో ప్రజలు తగిన గుణపాఠం నేర్పుతారని రాష్ట్రంలో బిజెపికి ఏఒక్క స్థానం లభించదని 2014 ఎన్నికల్లో టిడిపితో పొత్తుపెట్టుకున్న సందర్భంగా రెండు ఎంపి, నాలుగు ఎమ్మెల్యే స్థానాలు దక్కాయని ఆయన వెల్లడించారు.

టిడిపి పాలనలోనే రాష్ట్రం సుభిక్షం

వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించండి: బాలకృష్ణ



శనివారం హిందూపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

హిందూపురం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ విడిపోయి లోటుబడ్జెట్‌లో పడిపోయినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థ పాలనతో రాష్ట్రం సుభిక్షంగా ఉంటోందని వచ్చే ఎన్నికల్లో మరోసారి టిడిపిని ఆదరించాలని నందమూరి బాలకృష్ణ పిలుపునిచ్చారు. హిందూపురంలో రెండురోజుల పర్యటన సందర్భంగా బాలయ్య సతీసమేతంగా శనివారం సాయంత్రం పట్టణానికి వచ్చారు. తొలుత శ్రీ సూగూరు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల ప్రభుత్వం ఆటోలకు లైఫ్ ట్యాక్స్ రద్దు చేయడంతో ఆటోవాలాలు సంఘీభావంగా రావడంతో వారితో కలిసి ఉత్సాహంగా బాలయ్య ఆటో నడిపాడు. తదుపరి పసుపుకుంకుమ-2 కార్యక్రమం స్థానిక ఎంజిఎం క్రీడామైదానంలో ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం బాలయ్య మాట్లాడుతూ ఎన్నో రకాల ఒత్తిళ్లు ఎదురవుతున్నప్పటికీ అన్ని రంగాలు, అన్ని వర్గాల సంక్షేమం కోసం టిడిపి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. చంద్రన్న పెళ్లి కానుకతో బిసిలు, మైనార్టీలకు ఆర్థిక సాయం ఇస్తున్నామని చెప్పారు. హిందూపురం నియోజకవర్గ అభివృద్ధి పనులపై రూపొందించిన స్క్రిప్టును బాలకృష్ణ చదివి వినిపించారు. రూ.194 కోట్ల వ్యయంతో గొల్లపల్లి నుంచి పట్టణానికి త్రాగునీటిని ఇచ్చేందుకు పైపులైన్ పనులు జరుగుతున్నాయని త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. హిందూపురం ప్రాంతంలో అన్ని చెరువులకు హంద్రీనీవా నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. దీనివల్ల బోర్లు రీచార్జ్ అయి వ్యవసాయం మెరుగు పడుతుందన్నారు. సూరప్పకుంటలో ఎకో పార్కు నిర్మాణానికి భూమిపూజ చేశామని, అన్ని రోడ్లు సిమెంటు రోడ్లుగా మార్చుతున్నామని చెప్పారు. షాదీఖానాల నిర్మాణాలవల్ల ముస్లింలకు సౌలభ్యం కలుగుతుందన్నారు. అంతకుముందు బాలయ్య సతీమణి వసుంధరాదేవి మాట్లాడుతూ చంద్రబాబు తనకు మాత్రమే అన్న కాదని, పసుపుకుంకుమ కింద రూ.10 వేలు చొప్పున ఇచ్చి అందరికీ అన్నగా నిలిచాడని అన్నారు. ఎంపి నిమ్మల క్రిష్టప్ప మాట్లాడుతూ త్రాగునీటి పథకంపనులు ఆలస్యంగా జరుగుతున్నప్పటికీ నాణ్యమైన పైపులైన్ ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. మోడి ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో ఎపికి ఒరిగిందేమి లేదన్నారు. మోసం చేసే మోడి కావాలా, జనం కోసం పనిచేసే చంద్రబాబు కావాలా జనం తేల్చుకోవాలని పిలుపునిచ్చారు. మునిసిపల్ చైర్‌పర్సన్ ఆర్.లక్ష్మి మాట్లాడుతూ మునిసిపాల్టీలో పసుపుకుంకుమ-1, 2 కింద మొత్తం రూ.39.25 కోట్లు ప్రభుత్వం ఇచ్చిందని సిఎం, బాలయ్యకు థ్యాంక్స్ అంటూ చెప్పి మహిళలతో చెప్పించారు. మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల అభివృద్ధి, పసుపుకుంకుమ కింద మంజూరైన మొత్తం, మొదలగు వివరాలను వెల్లడించారు. రాష్ట్రమంతా నేడు పండుగ జరుపుకుంటోందని స్పష్టం చేశారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రంగనాయకులు, మాజీ చైర్మన్ అనిల్‌కుమార్, నాయకులు వెంకటస్వామి, అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే పిఎ వీరయ్య, టిడిపి ఇన్‌ఛార్జి శ్రీనివాసరావు, ఆలిండియా ఎన్‌బికె ఫ్యాన్స్ కన్వీనర్ సతీష్, బాలాజీ, వైస్‌చైర్మన్ రోషన్‌అలీ, డిఆర్‌డిఎ పిడి వెంకటేశులు, స్వయంసహాయక సంఘాల మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

పేదలకు రెసిడెన్షియల్ పాఠశాలలను తీసుకొచ్చిన తొలివ్యక్తి ఎన్టీఆర్

ప్రపంచ మేటినగరాల్లో అమరావతి ఒకటిగా నిలుస్తుంది: సిఎం



శనివారం హైదరాబాద్ గండిపేటలోని ఎన్టీఆర్ మోడల్ స్కూలు వార్షికోత్సవంలో ఓ విద్యార్థికి సర్టిఫికెట్ ప్రదానం చేస్తున్న సిఎం చంద్రబాబు

హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: పేదలకు రెసిడెన్షియల్ పాఠశాలలను తీసుకొచ్చిన దేశంలోనే మొదటి వ్యక్తి అని ఏపి సిఎం, టిడిపి జాతీయాధ్యక్షులు ఎన్. చంద్రబాబునాయుడు స్పష్టంచేశారు. శనివారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మోడల్ స్కూల్‌లో జరిగిన వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చంద్రబాబుతో పాటు, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ భువనేశ్వరి, ఏపి పంచాయతీరాజ్, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈసందర్బంగా చంద్రబాబు మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే వారి పిల్లల కోసం ఎన్టీఆర్ స్కూల్‌ను ఏర్పాటు చేశామని, ప్రస్తుతం పేద విద్యార్థులకు కూడా చదువుకునే అవకాశం ఎన్టీఆర్ ట్రస్టు ఇస్తోందన్నారు. ఎన్టీఆర్ మోడల్ స్కూల్స్‌ను భువనేశ్వరీ భవిష్యత్తులో యూనివర్సిటీ స్థాయికి తీసుకెళ్తా రన్న నమ్మకం తనకు ఉందన ఆనరు. సమాజానికి ఏదైనా చేయాలన్న ఉద్దేశంతోనే ఎన్టీఆర్‌ట్రస్టు ద్వారా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. విద్యార్థులు మేనేజ్‌మెంట్ టీచర్లు అందరూ కలిసి ఎన్టీఆర్ ఎడ్యుకేషన్‌ను అగ్రగామిగా తీర్చిదాద్దాలని ఆయన పిలుపునిచ్చారు. ఇండియాకు అతిపెద్ద ఆస్తి యువతఅని, మరో పదేళ్లలో ఇండియా యంగ్ ఇండియా తయారవుతోందన్నారు. ఎన్టీఆర్ ట్రస్టు భవిష్యత్తులో పెద్ద వ్యవస్థగా మారుబో తుందన్నారు. హెరిటేజ్ సంస్థను భువనేశ్వరీ పాతికేళ్లు విజయవంతంగా నడిపారన్నారు. ఏదైనా పని అనుకుంటే ఫలితం వచ్చేవరకు కష్టపడి పనిచేసేతత్వం భువనేశ్వరిదని తెలిపారు. టెక్నాలజీ పరంగా మనం ముందున్నామనామని చంద్రబాబు పేర్కొన్నారు. చదువు జీవితాలను మార్చుతోందని, పిల్లలకు తల్లిదండ్రులు ఎంత మంచి చదువు ఇస్తారనేదే ముఖ్యమన్నారు. రాజకీయ నాయకులు పిల్లలు పెద్దగా చదవరు కానీ..మా కుటుంబం విద్యకు అధిక ప్రాధాన్యత ఇసో_ందని చంద్రబాబు పేర్కొన్నారు. లోకేష్, బ్రహ్మణీలు స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలకు వెళ్లి చదివారంలే ఆ ఘనత భువనేశ్వదన్నారు. గతంలో ఇదే కంపౌండ్‌లో పొటికల్ క్లాసులు నిర్వహించామన్నారు. మంచి నాయకులను తయారు చేయాలన్న ఉద్దేశంతోనే ఎన్టీఆర్ గండిపేటలో నాయకు లకు అవగాహన క్లాసులు నిర్వహించారని ఆయన గుర్తుచేశారు. భవిష్యత్తులో ప్రపంచ మేటీ నగరాల్లో అమరావతి ఒకటిగా నిలుస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. ఎన్టీఆర్ మోడల్ స్కూల్ నుంచి చదువుకున్న చాలా మంది విద్యార్థులు న్యాయవిద్యను అభ్యసు_న్నారన్నారు. అమరావతిలో నిరి ్మంచే 9 సిటీల్లో జస్టిస్ సిటీగా శ్రీకారం చుట్టామన్నారు. నారా భువనేశ్వరీ మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్టును ఏర్పాటుచేసిన సిఎం చంద్రబాబు జీవితం యువతకు ఆదర్శమన్నారు. విద్యార్థులంతా చంద్రబాబు మాదిరిగా కష్టపడాలని సూచించారు. చంద్రబాబు ఏపి, తెలంగాణ రాష్ట్రాల భవిష్యత్తును క్రియేట్ చేశారన్నారు. ముందుచూపుతో ఎంతో అభివృద్ధి చేశారన్నారు. విద్యార్థులకు లక్ష్యం ఉండటం చాలా ముఖ్యమని, విద్యార్థులు దేశ సైనికుల వలే కష్టపడాలన్నారు. లక్ష్యాన్ని చేరుకుంటే జీవతం సంతోషంగా ఉంటుందన్నారు. ఎన్టీఆర్ ట్రస్టు నాణ్యమైన విద్యకు ప్రాధా న్యత ఇస్తోందన్నారు. ఈకార్యక్రమానికి హెరిటేజ్ ఫుడ్స్ అధ్యక్షుడు సాంబశివరావు, ట్రస్ట్ సీఈవో విష్ణువర్ధన్, సీవోఓ మోహన్‌రావు, ఎన్టీఆర్ మోడల్ స్కూల్ డైరెక్టర్ ఎన్ఎస్ ప్రసాద్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

షర్మిలపై వేధింపుల కేసు.. ఇద్దరు నిందితుల అరెస్టు

హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: వైఎస్సార్సీ నాయకురాలు షర్మిలపై వాట్సాప్‌లో జరిగిన వేధింపుల కేసులో హైదరాబాద్ పోలీసులు ఎట్టకేలకు పురోగతి సాధించారు. నెల రోజులక్రితం ఈ విషయమై షర్మిల నగర పోలీసు కమిషనర్ అంజనీకుమార్‌కు ఫిర్యాదు చేయడం తెలిసిందే. దీనిపై కేసు నమోదు చేసిన సిసిఎస్ పోలీసులు భిన్న కోణాల్లో విచారణ చేయడం తెలిసిందే. ఇందులో భాగంగా పలు ఛానళ్లకు చెందిన నిర్వాహకులకు, ఫేస్ బుక్ నిర్వాహకులకు తాఖీదులు జారీచేసి వారిని విచారించారు. చివరకు ఈ కే సులో గుంటూరుకు చెందిన ఓ వ్యక్తితోపాటు ఆదిలాబాద్‌కు చెందిన మరో వ్యక్తి పాత్రపై ఖచ్చితమైన ఆధారాలు సేకరించిన తరువాత సిసిఎస్ పోలీసులు అక్కడికి శనివారం నాడు వెళ్లి వారిని అదుపులోకి తీసుకున్నారు. వీరిని హైదరాబాద్‌కు తరలించారు. కాగా గుంటూరులో పట్టుబడ్డ యువకుడు ప్రకాశం జిల్లా చోడవరం ప్రాంతానికి చెందిన పెద్దిశెట్టి వెంకటేష్‌గా పోలీసులు తెలిపారు. ఆ దిలాబాద్‌కు చెందిన యువకుడి పేరును వారు వెల్లడించలేదు. ఇద్దరిని ఆదివారం మెజస్ట్రేట్ ఇంట్లో ఆయన ఎదుట హాజరుపరిచి రిమాండుకు పంపనున్నారు.

గీతం వేదికగా జపాన్ జాబ్ ఫెయిర్

రాష్ట్ర ప్రభుత్వ చొరవతో జపాన్ కంపెనీల రాక

విశాఖపట్నం, జనవరి 2, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవతో దేశంలో తొలిసారిగా జపాన్‌లోని పలు కంపెనీలు విశాఖలోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా ఫిబ్రవరి 4, 5 తేదీల్లో జపాన్ జాబ్ ఫెయిర్‌ను నిర్వహిస్తున్నామని గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.బాలాజీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గీతం ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ విభాగం లీప్ (లుక్ ఫర్ ఎంప్లాయిస్ ఇన్ ఆంధ్రప్రదేశ్) సంయుక్తంగా జపాన్ జాబ్ ఫెయిర్‌ను నిర్వహిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. జపాన్‌కు చెందిన టోక్యోల్యాబ్స్, డెన్సో, జపాన్ కంపెనీల నుంచి 13 మంది ప్రతినిధుల ఈ జాబ్ ఫెయిర్‌లో పాల్గొం టారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన 300 మంది ఇంజనీరింగ్ తదితర కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు గీతంలో ప్రాథమిక ఎంపికకు సంబంధించిన ఇంటర్వ్యూలను జపాన్ జాబ్ ఫెయిర్‌లో నిర్వహిస్తారని, ఎంపికైన వారికి రూ.12 నుంచి 15 లక్షల రూపాయల వార్షిక వేతనం లభించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇంజనీరింగ్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, యుఐ, ఎక్స్ డవలపర్ వంటి నైపుణ్యాలకు ఈ ఎంపిక జరుగుతోందన్నారు. గ్లోబల్ ఎస్సెట్ కమ్యూనిటీ సహితం భవిష్యత్తులో తన నియామకాలను చేపట్టడానికి జపాన్ కంపెనీలు ఇప్పటికే ఎంపిక చేసుకున్నాయని వారికి 4,5 తేదీలలో జపాన్ జాబ్ ఫెయిర్‌లో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నారని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న గీతం ట్రైరింగ్ ప్లేస్‌మెంట్ అధికారి గురుమూర్తి గంగాధరన్ తెలిపారు.

విజయవంతంగా 100 ఉచిత వైద్య శిబిరాలు

లక్ష మందికి పైగా రోగులకు ఎంపిఎం ట్రస్టు ఆరోగ్య పరీక్షలు



ఉచిత వైద్యశిబిరంలో పాల్గొన్న గీతం అధ్యక్షుడు శ్రీభరత్

ఎంవిపి కాలనీ (విశాఖపట్నం), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: వైద్య పరీక్షలు చేయించుకోవడానికి ఇంటి నుంచి రవాణా చార్జీలు కూడా భరించలేని స్థితిలో ఎందరో పేద ప్రజలు రోగాలను మౌనంగా భరిస్తున్నారు. ఆకర్షణీయ నగరంలో ఈ దుస్థితిని పారద్రోలాలంటే ప్రజల వద్దకే నిరంతరం మన సేవలు అందుబాటులో ఉండాలి. ఏడాది క్రింతట స్వర్గీయ డాక్టర్ ఎంవివిఎస్ మూర్తి పెద్దల సమక్షంలో వెల్లడించిన అభిప్రాయం ఇది. ఉచితంగా వైద్యా శిబిరాలను ఏర్పాటుచేయడానికి ఎంపిఎం ట్రస్టు, ఎన్టీఆర్ సేవా సమితి ట్రస్టుతో కలిసి 100 ఉచిత వైద్య శిబి రాలను నిర్వహించడంద్వారా విశాఖ నగరంలో లక్ష మంది ప్రజలకు ఆరోగ్యసేవలు అందించడం విశేషం. పక్కా ప్రణాళికతో నగరపాలక సంస్థ వార్డుల పరిధిలో వైద్యశిబిరాలను ఏర్పాటుచేయడమేకాక తీవ్రఅనారోగ్యంతో అవస్థలు పడుతున్న వారిని గుర్తించి వారిని గీతం అస్పత్రికి ఉచిత రవాణాద్వారా తీసుకువెళ్ళి అత్యవసం సేవలు అందించటం గమనార్హం. గీతం దంత వైద్యా కళాశాల అసుపత్రి, జిమ్‌సర్ అసుపత్రి వైద్య నిపుణలు, పెద్ద ఎత్తున సిబ్బంది ఈ వైద్యా శిబిరాలలో పాల్గొని సహాకారం అందిస్తున్నారు. వైద్యా శిబిరాలలో భాగంగా దంత పరీక్షలు, కంటి వైద్యా పరీక్షలు, స్త్రీ సంబందిత పరీక్షలు, సాధరాణ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు 15వేల మందికి ఈ ఉచిత వైద్యా శిభిరాల ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి 5వేల వరకు ప్రత్యేకంగా కళ్ళజోళ్ళు తయారు చేయించి వారి నివాస ప్రాంతాలకు వెళ్ళి కళ్ళ జోళ్ళను పంపీణీ చేసారు. దంత పరీక్షలు చేయించుకున్న వారికి కట్టుడు పళ్ళను అమర్చడం ఇతర శస్త్ర చికిత్సలను అందిస్తున్నారు. ప్రతి ఉచిత వైద్య శిబిరంలోని మందులను సైతం అక్కడికక్కడే పంపిణీ చేస్తుండటం ప్రజలను విశేషంగా అకర్షిసోంది.

వైద్యశిబిరాలను కొనసాగిస్తాం: శ్రీభరత్

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు స్వర్గియ అన్న నందమూరి తారక రామారావు పిలుపు స్పూర్తిగా ఎంపిఎం టస్టు ఆధ్వర్యంలో ప్రారంభమైన ఉచిత వైద్య శిభిరాలను ఇక పైనా కొనసాగిస్తామని గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ ప్రకటించారు. స్థానిక 13వార్డుల్లోని సీతంపేట వద్ద ఫిబ్రవరి ఒకటిన 101వ వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఎంపిఎం ట్రస్టుద్వారా ఎన్టీఆర్ సేవా సమితి కార్యకర్తలు అందించిన సహాకారం మరువలేనిది అన్నారు. ఖర్చుకు వెనకాడకుండా సేవే పరమార్ధంగా వైద్యశిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. వృద్దులు, మహిళలు, చిన్నపిల్లలు ఈ వైద్యశిబిరాలద్వారా ప్రయోజనంపొందడం ఎంతో అనందాన్ని కలిగిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఇ.వాసు, ఇ.వెంకటలక్ష్మి, పి.గిరి, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బహుళ ప్రయోజనకారి జిశాట్ 31 ఉపగ్రహం

2535 కిలోల బరువుతో నింగికి ఎగరనున్న కమ్యూనికేషన్ శాటిలైట్

6న ఫ్రెంచి గయానా నుంచి ఏరియన్-5 రాకెట్‌ద్వారా ప్రయోగం

శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో బహుళ ప్రయోజ నకారైన ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధమవుతోంది. జిశాట్31 పేరుతో రూపొందించిన ఈ కమ్యూనికేషన్ ఉపగ్ర హాన్ని 6 తెల్లవారుఝామున ఫ్రెంచిగయానా నుంచి ప్రయోగిస్తున్నారు. 2535 కిలోల బరువు ఉన్న ఈ ఉప గ్రహం అంతరిక్షం నుంచి భారత భూభాగంతో పాటు దీవి ప్రాంతాలను పరిశోధించి శాస్త్రవేత్తలకు సమాచారం అందించే సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ ఉపగ్రహం వలన అనేక ఉపయోగాలు కలగనున్నట్లు శాస్త్రవేత్తలు అంటున్నారు. 6వ తేదీన తెల్లవారుఝామున భారత కాలమానం ప్రకారం 2.31 గంటలకు ఫ్రెంచిగయానాలోని ఏరియన్ స్పేస్ అంతరిక్ష కేంద్రంనుంచి మరో రెండు దేశాలకు చెందిన ఉపగ్రహాలతోపాటు జిశాట్31ని ప్రయోగిస్తున్నారు. ఏరియన్5 (విఎ247)రాకెట్‌ద్వారామన కమ్యూనికేషన్ శాటిలైట్‌ను ప్రయోగిస్తున్నారు. భారత కమ్యూ నికేషన్ ఉపగ్రహాలలో ఇది 40వదిగా శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. శక్తివంతమైన కెయుబాండ్ ట్రాన్స్‌పాండర్ల తో నిర్మించిన ఈ ఉపగ్రహం అంతరిక్షంలోని జియో స్టేషనరి ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టనున్నారు. 15 సంవత్సరాల కాల పరిమితితో నిర్మించిన ఈ ఉపగ్రహం వలన విశాట్ నెట్‌వర్క్, ముఖ్యంగా టెలివిజన్ డిజిటల్ సమాచార డిటిహెచ్ రంగాలలో పలుఉపయోగాలు సిద్ధించనున్నట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. భారత్‌లోని పలు భూభాగాలతోపాటు మారుమూల ద్వీపాలను చిత్రీకరించడంతోపాటు సముద్రాల గమనంకూడా తెలుసుకునే అవకాశం ఉంది.

మహిళా రుణాలు పది వేలు గ్రాంట్‌గానే ఇస్తున్నాం

ప్రతిపక్షాల ప్రచారాన్ని నమ్మకండి: మంత్రి సునీత



మంత్రి పరిటాలసునీత సమక్షంలో టీడీపీలోకి చేరుతున్న బీజేపీ కార్యకర్తలు

అనంతపురం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి: మహిళలకు రెండవసారి రూ.10 వేలు ఇస్తుంటే ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని మహిళలు భాగుంటేనే కుటుంబం భాగుంటుందని మంత్రి పరిటాల సునీత వెల్లడించారు. మళ్లీ మళ్లీ చెబుతున్నాం.. రూ.10వేలు గ్రాంట్ ఇస్తున్నాం.. తిరిగి కట్టనవసరం లేదు. కావాల్సిన విధంగా వాటిని వినియోగించుకోవచ్చని, ప్రతిపక్షాల ప్రచారాన్ని నమ్మవద్దని ఆమె పేర్కొన్నారు. శనివారం అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు, పాపంపేట, ఇటుకలపల్లి ప్రాంతాలలో పసుపు-కుంకుమ-2 కార్యక్రమంలో భాగంగా మహిళలకు చెక్కులు, పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రా ష్ట్ర వ్యాప్తంగా 94లక్షల మంది మహిళా సభ్యులు వున్నారని వీరికి మూడు విడతల్లో పసుపు-కుంకుమ-2 కార్యక్రమం కింద 9,381.12కోట్ల రూపాయలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు జమా చేస్తామన్నారు. ప్రతిగ్రామంలోనూ రెట్టింపు అయిన పింఛన్లు పంపిణీ చేస్తున్నామని డ్వాక్రా మహిళలకు రెండవసారి పసుపు-కుంకుమకింద రూ.10వేలు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పండగ వాతావరణంలో ఈ కార్యక్రమాల్లో మహిళలు పాల్గొంటున్నారన్నారు. ఫిబ్రవరి నెల నుంచి వృద్దులకు, వితంతువులకు, చేనేత కార్మికులకు, కల్లుగీత కార్మికులకు, మత్స్యకారులకు, ఒంటరి మహిళలకు, డప్పు కళాకారులకు, చెప్పులు కుట్టేవారికి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు నెలవారీగా పింఛన్‌ను రూ.2వేలకు పెంచినట్లు ఆమె తెలిపారు. దివా ్యంగులకు, హిజ్రాలకు నెలవారి పింఛన్ రూ.3వేలు చేశామన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రూ.3,500 చేసినట్లు ఆమె వివరించారు. నిరుద్యోగ భృతి రూ.1000 నుంచి రెండు వేలు చేసే విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిశీలిస్తున్నారన్నారు. రాష్ట్రంలో డ్వాక్రా మహిళలు ఆర్థికంగా, సామాజికంగా లాభాలు పొందుతున్నారంటే అది సీఎం చంద్రబాబునాయుడు తీసుకుంటున్న చర్యలే కారణమని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడి వెంకటేశ్వర్లు, జడ్పిటిసి సభ్యులు వేణుగోపాల్, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలోకి చేరిన బిజెపి నాయకులు

అనంతపురం రూరల్ మండలం విద్యారణ్య నగర్‌లో బీజేపీకి చెందిన మల్లెల వడ్డే నారాయణస్వామి, తన్మయ్ తదితరుల కార్యకర్తలు టీడీపీలోకి మంత్రి సమక్షంలో చేరారు. వారికి కండువాలు కప్పి మంత్రి స్వాగతం పలికారు. ప్రధాని మోదీ రాష్ట్రానికి చేస్తున్న మోసాన్ని తట్టుకోలేకే బీజేపీ వారు కూడా టీడీపీలోకి చేరుతున్నారని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.

కమిటీల నియామకంలో దూకుడు పెంచిన జనసేన

ఐదుగురితో స్క్రీనింగ్ కమిటీ నియామకం



ఐదుగురితో కూడిన జనసేన స్క్రీనింగ్ కమిటీ సభ్యులు

అనంతపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త ప్రతినిధి: సినీ నటుడు పవన్‌కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీ సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయడం అభ్యర్థుల ఎంపికలో కీలక నిర్ణయాలు తీసుకునే విషయంలో కమిటీల నిర్మాణంలో దూకుడు పెంచింది. ఇటీవలే రాష్ట్రస్థాయి రాష్ట్రస్థాయిలో వీర మహిళా చైర్మన్‌గా రేఖ జవ్వాజీ (కర్నూలు)ని నియమించారు. నలుగురు వీరమహిళకు వైస్ చైర్మన్‌లుగా కనుమూరి కవిత(బీమవరం), షేక్ జరీనా (నరసరావుపేట), ఫ్రీయాసౌజన్య (రాజమండ్రి), జి.శ్రీవాని(హైదరాబాద్)లను నియమించారు. వీరితోపాటు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా కమిటీలను నియమించిన విషయం తెలిసిందే. ఇదే విధంగా శనివారం రాబోయే ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికకు సంబంధించి ఐదు మందితో కూడిన స్క్రీనింగ్ కమిటీని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ప్రకటించారు. కమిటీలో మాదాసు గంగాధరం (మాజీ ఎమ్మెల్సీ, నెల్లూరు), అరహంఖాన్ (హైదరాబాద్), హరిప్రసాద్ (సీనియర్ జర్నలిస్టు), మహేందర్‌రెడ్డి (హైదరాబాద్), తమ్మిరెడ్డి శివశంకర్ (రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి, విశాఖపట్నం), జనసేన పార్టీ అభ్యర్థుల ఎంపిక విషయంలో అనుసరించే విధానాన్ని కూడా ప్రకటించడం విశేషం. శాసనసభ, లోక్‌సభకు పోటీచేసే అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్న తర్వాత స్క్రీనింగ్ కమిటీ పరిశీలిస్తుంది. అభ్యర్థుల బలాబలాలపై సర్వే చేస్తుంది. వ్యక్తిగత బలాబలాలు, గెలవగల సత్తా, ఎన్నికల్లో ఎదుర్కొనే బలం, ప్రజా సేవపై చిత్తశుద్ధి తదితర వాటిని స్క్రీనింగ్ కమిటీ పరిశీలించి తుది నివేదికను జనసేన జనరల్ బాడీకి నివేదిస్తుంది. ఆ తర్వాత జనసేన జనరల్‌బాడీ పూర్తిస్థాయిలో పరిశీలించి సంబంధిత అభ్యర్థులను నామినేషన్లను సిఫార్సు చేస్తారని, ఒకవేళ ఎన్నికల్లో అవకాశం కల్పించలేక పోతే నామినేటెడ్ పదవి ఇస్తామని చెప్పడం, తదితర హామీలు ఇవ్వాలని పార్టీ బావిస్తోంది. ఇప్పటికే సీపీఐ, సీపీఎంతో కలిసి జనసేన కూటమిగా ఎన్నికల బరిలో దిగాలని బావిస్తోంది. కూటమిలో ఇచ్చే స్థానాలు కూడా జనరల్‌బాడీ గుర్తిస్తుంది. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో జనసేన ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశలో అభ్యర్థుల ఎంపిక దశలోనే పారదర్శకంగా వుంటుందని జనసేన జనసేన ముఖ్యులు చెబుతున్నారు. త్వరలో 25 మందితో కూడిన సెంట్రల్ కమిటీని, రా ష్ట్ర కమిటీని కూడా జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ప్రకటిస్తారని, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి 11 మందితో కూడిన పార్లమెంట్ కమిటీని నియమిసు_న్నారని, ఈ నెల 6 నుంచి 10వ తేదిలోపు ఈ కమిటీలను ప్రకటించే అవకాశం వుందని జనసేన నాయకులు ప్రభాతవార్తకు తెలిపారు.

శ్రీ సద్గురు స్వామీజీ మృతి

రామాపురం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: మండలంలోని నీలకంఠ్రావుపేట సమీపంలో గల దర్గా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సద్గురు దర్గా స్వామీజీ శనివారం సాయంత్రం 5.30 గంటలకు మృతిచెందారు. దర్గా స్వామీజీ(88)కి రాష్ట్రంలోనే కాకుండా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో కూడా భక్తులు అధిక సంఖ్యలో ఉన్నారు. దర్గా స్వామీజీ పేరుతో ట్రస్టును ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు ఉచిత విద్య, ఉచిత భోజనం, ఉచిత బస్సు సౌకర్యంతో పాటు వందలాది మంది పేద విద్యార్థులకు ఫీజును కూడా చెల్లిస్తూ ఉండేవారు. అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు దర్బార్‌నగర్‌లోని శ్రీ జలీల్ మస్తాన్‌వలి, అలీషావలి బాబా గార్లకు కులమతాలకు అతీతంగా పూజలు నిర్వహించేవారు. ప్రతి ఏడాది ఫిబ్రవరి నెలలో పౌర్ణమి సమయంలో పెద్ద ఎత్తున ఉరుసు నిర్వహించేవారు. అనేక మంది స్వామీజీకి లక్షలాది మంది భక్తులు, ముస్లింలు, హిందువులు ఉండటం విశేషం. స్వామీజీ మృతిచెందడంతో భక్తులు కన్నీరు మున్నీరయ్యారు. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డిలు వేలాది మంది భక్తులు స్వామి వారిని చూసేందుకు తరలివచ్చారు.

జగన్ మాకొద్దంటున్న ప్రజలు

పసుపు, కుంకుమ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి జవహార్

అన్నదేవరపేట - ప్రభాతవార్త ప్రతినిధి: ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డిని మాకొద్దుబాబు ప్రజలంటున్నారని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్యామ్యూల్ జవహార్ అన్నారు. శనివారం తాళ్లపూడి మండలం అన్నదేవరపేటలో జరిగిన పసుపు - కుంకుమ రెండు కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ పథకం కింద తీసుకున్న చెక్కులు మారవంటూ వైసీపీ నేతుల చేస్తున్న ప్రచారాన్ని తీవ్రంగా దుయ్యబెట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి కుటుంబాన్ని పెద్ద కొడుకుగా ఆదుకుంటున్నారని ఆయన పథకాలను ప్రజలు పూర్తి విశ్వసిస్తారన్నారు. అయితే వైసీపీ నాయకులు మాకొద్దుబాబు చంద్రబాబు అంటూ చేస్తున్న ప్రచారాన్ని ప్రజలు నమ్మడం లేదన్నారు. తిరిగి వారే మాకొద్దుబాబు జగన్ అంటూ తిప్పి కొడుతున్నారన్నారు. మండలంలోని 11 గ్రామాలలో మంత్రి జవహార్ పర్యటించి చెక్కులు, నగదు పంపిణీ చేశారు. పలు గ్రామాల్లో బిజీపీ విధానాలను ఎండగట్టారు. మాటూరు వెంకట్రావు, జొన్నలగడ్డ సుబ్బారాయ్ చౌదరి పాల్గొన్నారు.

సిఎం ఏకపక్ష నిర్ణయాలతో రాష్ట్రానికి అన్యాయం

తిరుపతి ప్రెస్‌క్లబ్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : సీఎం ఏకపక్ష నిర్ణయాలతో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరుగుతోందని బీజేపీ జాతీయ నాయకురాలు కె. శాంతారెడ్డి తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు రాజధాని నిర్మాణం పేరుతో ఇటు కేంద్రం నుంచి అటు దాతల నుంచి అధిక మొత్తంలో విరాళాలు సేకరించడం జరిగిందన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులకు లెక్కలు చెప్పలేని దుస్థితిలో సీఎం ఉన్నారన్నారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులకు సరైన లెక్కలు చూపి నీ నిజాయితీని నిరూపించుకోవాలే తప్ప, లెక్కలు అడిగినారని కేంద్ర అసలు నిధులే ఇవ్వలేదని చెప్పడం దారుణమన్నారు. గో సంరక్షణకు రూ. 750 కోట్లు కేంద్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. విద్యార్థుల ఉన్నత విద్యకు రూ. 2లక్షల కోట్లు పెంచడం జరిగిందని తెలిపారు. అలాగే రైల్వే నూతన మార్గాల నిర్మాణానికి రూ. 3లక్షల కోట్లు కేటాయించడం జరిగిందని, ఈ విధంగా 33 అంశాలను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. మంచినీటి కోసం కేంద్రం నుంచి రూ. 80 కోట్లు తేవడం జరిగిందనీ, మీ వల్ల కాదు అని చెప్పండి..మేమే కేంద్రానికి వెళ్ళి నిధులు తెస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నేతలు చంద్రబాబు, సుబ్రమణ్యంయాదవ్, రమేష్, శేఖర్, ప్రసాద్, విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

నవాజ్ షరీఫ్‌ను ఆస్పత్రికి తరలించండి

జైలు అధికారులకు పాక్ ప్రభుత్వం ఆదేశం

లాహోర్, ఫిబ్రవరి 2: అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్‌ను జైలు నుంచి ఆస్పత్రికి తరలించారని పాక్‌లోని పంజాబ్ ప్రావిన్స్ ప్రభుత ్వం అధికారులను ఆదేశించింది. కొద్దిరోజుల క్రితం ప్రత్యేక వైద్య బృందం ఆయన ఆరోగ్య పరిస్థితిని పరిశీలించింది. ఆయనలో హృద్రోగ సమస్యలు అధికమవుతున్నాయని గుర్తించిన వైద్యులు ఆస్పత్రికి తరలించి అవసరమైన చికిత్స అందించాలని సూచించారు. దీనిపై స్పందించిన పంజాబ్ ప్రభుత్వం 'నవాజ్ షరీఫ్ వివిధ అనారోగ్య సమస్యలు, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఆయనను అన్ని విధాల సురక్షితంగా ఉంచేందుకు ఆస్పత్రికి తరలించాలని జైలు అధికారులను ఆదేశించినట్లు పేర్కొంది. లాహోర్‌లోని ఆస్పత్రికి షరీప్‌ను తరలించాలని, అదే సమయంలో తగిన భద్రత కల్పించాలని సూచించింది. దీనిపై పంజాబ్ సమాచార శాఖా మంత్రి ఫయాజుల్ హాసన్ చౌహాన్ మాట్లాడుతూ నవాజ్‌ను ఆస్పత్రికి తరలించే ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. ఆరుగురు వైద్యులతో కూడిన బృందం ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. షరీఫ్‌కు జైలులో అత్యుత్తమ వైద్య సదుపాయాలు కల్పించామని, ఆస్పత్రికి తరలించాలనే సూచనపై ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరాలు లేవని తెలిపారు. గతంలో షరీఫ్‌కు హృద్రోగ సమస్యలు తలెత్తడంతో లాహోర్‌లో చికిత్స పొందారు. వైద్య పరీక్షల అనంతరం ఆయనను తిరిగి జైలుకు తరలించారు. దీనిపై షరీఫ్ వ్యక్తిగత వైద్యుడు అద్నాన్ ఖాన్ మాట్లాడుతూ...మొదటి నుంచి షరీఫ్ ఆరోగ్యం బాగోలేదని, ఈవిషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా సరిగా స్పందించలేదని ఆరోపించారు. షరీఫ్ కుటుంబ సభ్యులు కూడా ఆయనను ఆస్పత్రికి తరలించాలని కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నారు. తమ నాయకుడికి సరైన వైద్య సదుపాయాలు కల్పించడంలేదని పిఎంఎల్ నేతలు ఆరోపిస్తున్నారు.

స్టీల్‌మిల్ కేసులో శిక్ష అనుభవిస్తున్న షరీఫ్

అల్-అజీజ్ స్టీల్ మిల్ అవినీతి కేసులో నవాజ్‌కు ఏడేళ్ల శిక్ష పడింది. ప్రకటించిన ఆస్తులను మించి పెట్టుబడులు ఉండటంతో ఇస్లామాబాద్‌లోని అవినీతి నిరోధక న్యాయస్థానం ఆయనకు ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. పనామా పత్రాల కుంభకోణానికి సంబంధించి షరీఫ్‌కు వ్యతిరేకంగా మూడు కేసులు నమోదయ్యాయి. అందులో...సౌదీ అరేబియాలోని అల్-అజీజియా స్టీల్ మిల్ ఏర్పాటు కేసు ఒకటి. ఈకేసులోనే ప్రస్తుతం ఆయన కోట్ లఖ్‌పత్ జైలులో ఉన్నారు. ఈమిల్లు ఏర్పాటుకు సమకూర్చిన పెట్టుబడులు ఎక్కడి నుంచి వచ్చాయో షరీఫ్ చెప్పలేకపోయారంటూ న్యాయస్థానం శిక్ష విధించింది.

మహిళా సంక్షేమ పథకాల అమలులో ఏపికి సరిరారు: బొజ్జల

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: మహిళా సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్‌కు ఏ రాష్ట్రం కానీ ఏ నాయకుడు కానీ సరిరారని మాజీ మంత్రి శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అన్నారు. శనివారం శ్రీకాళహస్తి మున్సిపాలిటిలోని 1 నుంచి 14 వార్డుల వరకు పసుపు కుంకుమ, పెన్షన్ల పంపిణి కార్యక్రమాల్ని నిర్వహించారు. 14 సభలకు ముఖ్య అతిధిగా బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హాజరయ్యారు. ఊరూ వాడ సంబరం అన్నట్లు మారింది. ఏ వార్డులో చూసినా మహిళల సంబరాలు చోటు చేసుకున్నాయి. ఓ వైపు పెంచిన పెన్షన్లతో మహిళల ముఖాల్లో ఆనందం మరో వైపు పసుపు కుంకుమ కార్యక్రమాల్లో ప్రభుత్వం ప్రకటించిన డ్వాక్రా మహిళలకు చెక్కుల పంపిణితో కళ కళ లాడింది. ఈ సందర్భంగా బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం కానీ ఏ నాయకుడు కానీ మహిళలకు సంబంధించి ఆలోచించారా? అని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్నప్పటి నుంచి మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేశారన్నారు. మహిళల అభ్యున్నతికి డ్వాక్రా మహిళా సంఘాల్ని ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. 1999లో సంఘాలను ప్రోత్సహించుటకు ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి ఆ శాఖను తనకు అప్పగించారన్నారు. మహిళల్ని పదికాలాల పాటు అభ్యున్నతికి వారి ఆర్థికాభివృద్ధికి సంఘాలకు ఆర్థిక సహాయం అందించిన ఘనత కూడా చంద్రబాబుదే అన్నారు. మహిళలపై ఉన్న చిన్నచూపును గుర్తించిన చంద్రబాబు నాయుడు వారి పేర ప్రతి ప్రభుత్వ పథకం



శ్రీకాళహస్తిలోని మున్సిపల్ పరిధిలో పసుపు కుంకుమ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి బొజ్జల కేక్ కట్ చేసి మహిళలకు తినిపిస్తున్న దృశ్యం

అమలుకు చట్టం చేశారన్నారు. ఇంటి పట్టాలు, పక్కాగృహాలు రేషన్ కార్డులు వారి పేర ఇచ్చిన ఘనత కూడా చంద్రబాబుదే అన్నారు. అప్పులతో పరిపాలనను అందిస్తే ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ, పరిశ్రమలతో యువతకు ఉద్యోగవకాశాలు, రాజధాని నిర్మాణానికి పక్కాపథకం, రాష్ట్రంలోని వనరులతో పాటు విదేశీ పెట్టుబడిదారుల్ని ఆకర్షించు కుంటూ రాష్ట్రాభివృద్ధికి పరుగులు తీయటమే కాకుండా చిత్తూరు జిల్లాలోని శ్రీకాళహస్తి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి విద్యారంగంలో ప్రాధాన్యత ఇచ్చారన్నారు. 'అభివృద్ధియే అజెండాగా' తెలుగుదేశం నాలుగున్నర సంవత్సరాల్లో ఎన్నో పథకాలు రూపొందించి అమలు చేశారన్నారు. నేడు మహిళలకు పసుపు కుంకుమ పథకంలో డ్వాక్రాసంఘాల్లో ఉన్న మహిళలకు రూ.10 వేలు ఇవ్వటం గమనిస్తే మహిళాభ్యున్నతికి చంద్రబాబు ప్రభుత్వం ఎంత కట్టుబడి పని చేస్తుందో తెలుస్తుందన్నారు.

అభివృద్ధిని గమనించి ఆశీర్వదించండి:

రాష్ట్రాన్ని అప్పులతో అప్పగిస్తే నేడు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడుపుతున్న చంద్రబాబునాయుడు ప్రభుత్వానికి ప్రజల అండదండలుండాలని గోపాల కృష్ణారెడ్డి పిలుపు నిచ్చారు. నేడు పెన్షన్లు పెంచాము. అలాగే మహిళలకు అన్ని రంగాల్లో రాణించుటకు కట్టు బడి పని చేస్తున్నారు. చంద్రబాబునాయుడు చెల్లెల్ల ఆశీర్వాదమే శ్రీరామరక్షగా భావిస్తున్నారు. రాబోవు ఎన్నికల్లో అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి. చేపట్టిన పథకాలు ప్రాజెక్టులు పూర్తికావాలంటే మళ్ళీ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలి ఆయన సిఎం కావాలంటే నియోజక వర్గాల్లో తెలుగుదేశం పార్టీ గెలవాలి. అందుకు అక్క చెల్లెలు సహాకరించాలని గోపాలకృష్ణారెడ్డి వివిధ సభల్లో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో వార్డు కౌన్సిలర్లతో పాటు చైర్మెన్ ముత్యాల పార్థసారధి, శాప్ మాజీ చైర్మెన్ పిఆర్ మోహన్, వైస్ చైర్మెన్ మిన్నల్ రవి, మార్కెటింగ్ కమిటి చైర్మెన్ చెంచయ్య నాయుడు, పాల సరఫరా సంఘ చైర్మెన్ రావిళ్ళ మునిరాజ నాయుడు, టౌన్ బ్యాంకు ఉపాధ్యక్షుడు పులి రామచంద్రయ్య, మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్‌బాబు హాజరయ్యారు. ప్రతి సభలోనూ కమిషనర్ రమేష్‌బాబు సిఎం సందేశాల్ని చదివి వినిపించారు.

శనిత్రయోదశికి భారీ సంఖ్యలో కదలి వచ్చిన భక్తులు

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం త్రయో దశి సందర్భంగా భక్తజనులు కదలితరంగాల్లా కదలి వచ్చారు. ఆలయంలో ఎటు చూసినా భక్త జనసందోహం చోటు చేసుకుంది. రాసుల్లో శని ఏలిన నాటిదిగా ఉండటంతో కొందరు శనిదేవునికి పూజలు చేస్తే మంచిదనే భావంతో తరలివచ్చారు.. శుక్రవారం రాత్రి నుంచే శ్రీకాళహస్తిలో భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. భక్తులో చోటుచేసుకున్న భయంతో ఆలయంలోని శనిశ్వరునికి అభిషేకాలు జరిపించుకొనుటకు తంటాలు పడ్డారు. ఉదయం 6 గంటల నుంచి స్థానికులతో పాటు తమిళనాడు, కేరళ, కర్నా టకల నుంచి వచ్చిన భక్తులు శనిశ్వరుని విగ్రహానికి అభిషేకాలు జరుపు కొనుటకు పోటీలు పడ్డారు. నువ్వుల నూనె, నువ్వులు, నల్లగుడ్డ కోసం పట్టణంలో తంటాలు పడ్డారు. దక్షిణభారత దేశంలోని శివాలయాల్లో శనీశ్వ రుని విగ్రహం ఉన్న ఆలయం శ్రీకాళహస్తి రెండవది. అంతేకాక పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో నవగ్రహ శాంతి పూజలు, రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకుంటే మంచి జరుగుతుందనే నమ్మకం భక్తుల్లో ఉంది.పురాణాల్లో పేర్కొనటమే కాదు. శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో కాలుమోపితేనే తమ సమస్యలకు నివృత్తి లభిస్తుందని భావిస్తున్నారు. ఈ నేపధ్యంలో తమిళనాడు నుంచి భక్తులు తండోపతండాలుగా వాయులింగేశ్వరుని దర్శనభాగ్యానికి పరితపిస్తున్నారు. శనివారం శనీశ్వరునికి వందలాది అభిషేకాలు జరిగిఉంటాయని భావిస్తున్నారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీత్రయోదశి సందర్భంగా హాజరైన భక్తులు

అభిషేకాల అనంతరం దర్శనానికి తొసులాట తొక్కిసలాట వాదోపవాదాలు, ఘర్షణలకు పాల్పడ్డారు. ముఖ్యంగా అమ్మవారి ఆలయం వద్ద అధికారులు ఎన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నా భక్తులకు అక్కడ ఉండే సిబ్బందికి ఘర్షణ తప్పటం లేదు. శనివారం కూడా అదే జరిగింది. ఆలయ పర్యవేక్షణకు టెంపుల్ ఇన్స్‌పెక్టర్లున్నా, సాక్షాత్తు ఆలయ కార్యనిర్వహణాధికారే పర్యవేక్షిస్తున్నా భక్తుల్లోని అసంతృప్తిని పరిష్క రించలేకపోతున్నారు. శనివారం సాయంత్రానికే పట్టణంలో భక్తుల తాకిడి అధికంగా ఉంది. కర్నాటక నుంచి స్పెషల్ బస్సుల్లో జనం రావటమే కాకుండా టూరిజం బస్సులుకూడా అధిక సంఖ్యలో కనబడుతున్నాయి. ఆలయంలో క్యూలైన్లు కట్టుదిట్టంగాఉన్నా భక్తుల సంఖ్య అధికంగా ఉండటం తో కొంత ఇబ్బంది చోటు చేసుకుంటుంది. క్యూలైన్లలో కనీసం మూడు నాలుగు గంటలు నిరీక్షించాల్సి రావటంతో భక్తులు తిప్పలు పడుతున్నారు. ఉదయం నుంచి భక్తులు తండోపతండాలుగా రావటంతో విశేష సంఖ్యలో పూజలు జరిగాయి. శనీశ్వరాలయం వద్ద పూజలు జరుపుకొనుటకు భక్తులు ఎంతో ఇబ్బంది ఎదుర్కొన్నారు.

ఇఓ ప్రత్యేక పర్యవేక్షణ: శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీని గుర్తించిన ఇఓ శ్రీరామరామస్వామి ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకున్నారు. వేకువ జాము నుంచి ఆయనే స్వయంగా పర్యవేక్షించారు. శనీశ్వరాలయం వద్ద మొదటి పూజలు జరిపించుకున్నారు. వచ్చిన భక్తులకు ఇబ్బంది లేకుండా ఆయన అక్కడే భైఠాయించి పర్యవేక్షించారు. అంతేకాక స్వామి అమ్మవార్ల ఆలయాల వద్ద ఇబ్బంది లేకుండా భక్తుల దర్శనాలు జరగాలని ఆదేశించారు. ప్రతి గంటకు ఆయన పర్యవేక్షించారు. భక్తుల్ని దర్శనాలకు సంబంధించి అడిగి తెలుసుకున్నారు.ఓ వైపు భక్తులతో మమేకం కావటం మరో వైపు శివరాత్రి పనులను పర్యవేక్షించుకున్నారు.ఆలయంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎఇఓ ఎన్ కృష్ణారెడ్డి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, పిఆర్ఓ బాబు గంగాధరంలు పర్యవేక్షించారు. వచ్చిన విఐపిలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు.

మిలిటెన్సీ స్పిరిట్‌తో ఆవిర్భవించిందే ప్రరవే

- సామాజిక దృక్పథం, నిబద్ధత ప్రధమ లక్ష్యాలు
- ప్రజాస్వామిక రచయితల వేదిక జాతీయ సదస్సులో వక్తల అభిభాషణ

ప్రభాతవార్త, విశాఖపట్నం: ప్రజాస్వాయిక రచయిత్రుల వేదికకు ఒక స్పష్టమైన సామాజిక దృక్పథంతో మిలిటెన్సీ స్పిరిట్‌తో ఆవిర్భావించిన సంస్థని ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక (ప్రరవే) జాతీయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. శనివారం ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని హిందీ విభాగంలోని సెమినార్ హాలులో కొండపల్లి కోటేశ్వరమ్మ సభాప్రాంగణంలో పదేళ్ళ ప్రరవే వార్షిక సదస్సు జరిగింది. ఈ సదస్సుకు జాతీయ స్థాయిలో ఉన్న అనేక మంది రచయిత్రులు, సంఘీభావంగా అనేమంది రచయితలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా స్త్రీల అస్తిత్వ చైతన్యం- సాంస్కృతిక సవాళ్లు అన్నా అంశంపై వివిధ కోణాల్లో ప్రముఖ రచయిత్రులు ప్రసంగించారు. ముం దుగా వాక్ విత్ రైటర్స్ పేరిట నిర్వహించిన ర్యాలీని ప్రముఖ రచయిత్రి కృష్ణబాయి, జి.సీతామహాలక్ష్మి, అనిల్ డానీ, డైసీ బైంజిమన్, హేమ శ్రీ ప్రారంభించారు. ఈ ప్రారంభ సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ కథా రచయిత వివి మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పదేళ్ల క్రితం ఏర్పాడిన ప్రరవే అనేక అవాంతరాలను అధిగమించి సమాజానికి ఉన్నత సాహిత్యన్ని అందిం చిందన్నారు. ఒక సాహిత్య సంస్థను నిర్వహించాలంటే రెండు విమర్శలు ప్రధానంగా ఉంటాయన్నారు. అంతర్గత కారణాలను, బహిర్గత కారణాలను విశ్లేషించుకొని మరో పదేళ్లపాటు సాహిత్యాన్ని సృజన చేసే విధంగా అనేక వ్యూహాల్ని రచించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో సాహిత్య అనేక రూపాలలో ఆవిర్భవించిందని, దాని కొనసాగింపుగా రచనా శైలిని మరింత పదనెక్కించాల్సిన తరుణం ఆసన్నం ఆయ్యిం దన్నారు. సదస్సుకు ప్రారంభోన్యాసకులుగా విచ్చేసిన ప్రపముఖ దళిత కవి సతీష్ చందర్ మాట్లాడుతూ సాహిత్యం వివిధ రూపాలలో స్త్రీవాద సాహిత్యం, మైనార్టీల సాహిత్యం, దళిత సాహిత్యం, హిందూత్వ సాహిత్యం ఇలా అనేక రూపాలలో పురుడు పోసుకుంటూ వచ్చిందన్నారు. నూతన సాహిత్యం, సాహిత్యవాదం ఆవిర్భవించిన ప్రక్రియలో రచయితలు పలు విమర్శలు ఎదుర్కొంటూ ఉంటారని, ఆలాంటి అనుభవం తనకూ ఎదురైందని పలు సంఘటనలను తనదైన శైలిలో వివరించారు. దేశంలో మతోన్మాదం విచ్చలవిడిగా చెలరేగిపోతుందన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు అనేక రూపాల్లో ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో ఒక వైపు స్త్రీని ఉన్నతంగా చిత్రకరిస్తూనే మరో వైపు దళిత, మైనార్టీ మహిళలపై, బాలికలపై క్రూరంగా దాడులు చేడయం దారుణం అన్నారు.

ఈ దేశంలో ప్రాచీన కాలం నుంచి నేటి వరకు మహిళలపై జరుగుతున్న దాడులు రూపాలు మారాయి తప్ప, పీడన, హింస మాత్రం మారలేదని అనేక చారిత్రిక ఘటనలను వివరించారు. ప్రరవే జాతీయ అధ్యక్షురాలు అనిశెట్టి రజిత సభాధ్యక్షత వహించారు. ఈ సదస్సులో బోల్షివిక్ సదస్సు పత్రాల పుస్తకాన్ని స్త్రీవిముక్తి రాష్ట్ర నాయకుకురాలు ఎం. లక్ష్మీ ఆవిష్కరించారు. అరుణాంక లత పుస్తక సమీక్ష చేశారు.

ప్రరవే జాతీయ కార్యదర్శి కె.ఎన్.మల్లేశ్వరి సభకు సదస్సు లక్ష్యాలను వివరించారు. మొదటి సమా వేశంలో భాగంగా పితృస్వామిక సంప్రదాయాలు లైంగిక ఆధిపత్య ధోరణలపై విభిన్న కోణాల్లో చర్చించారు.

వివక్షల సాంస్కృతిక వ్యక్తికరణ వ్యవస్థలు, రూపాలు అన్న అంశంపై కొండవీటి సత్యవతి ప్రసంగించారు. సింగిల్ విమెన్ జీవితం సామాజిక సాంస్కృతిక సమస్యలు అంశంపై ప్రముఖ రచయిత్రి సజయ ఉపన్యాసించారు. లైంగిగ దాడులు- వేధింపుల సాంస్కృతిక మూలాలుపై యువ రచయిత్రి ఐలా బందగీ ప్రసంగించారు. పితృస్వామిక సంప్రదాయాలు- రాజకీయ కోణంపై ప్రొఫెసర్ ఎం.నళిని ప్రసంగించారు. సమన్వయ కర్తలుగా కొమర్రాజు రామలక్ష్మి అమరజ్యోతి వ్యవ హారించారు రెండో సమావేశంలో మహిళలు- కులమత జాతి సాంస్కృతిక సవాళ్లు అంశంపై సుదీర్ఘ చర్చ జరి గింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ పుట్టహేమలత అధ్యక్షత వహించారు.

ఈ అంశంపై విశాఖ ఐద్వా సంఘ నాయకురాలు ప్రియాంక, ప్రముఖ న్యాయవాది జహారా, పద్దం అనుసూయ, బి. అనురాధ ప్రసంగించారు. మందవరపు హైమావతి కొలిపాక శోభా రాణి సమన్వయ కర్తలుగా వ్యవహరించారు. ఈ సదస్సులో ప్రముఖ రచయిత్రులు కాత్యాయినీ విద్మాహే అరవసవెల్లి కృష్ణ ప్రరవే జాతీయ కార్యదర్శి రెహానా, కుప్పిలి పద్మ, ఎండ్లూరి మానస, పద్మభూషణ్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, ఆచార్య చందు సుబాబ్బరావు, మండపాక కామేశ్వరి చైతన్య స్రవంతి నిర్వాహకురాలు లలిత, ప్రముఖ రచయిత ఆచార్య కె.పి.సుబ్బారావు, అట్టాడ అప్పలనాయుడు, వర్మ, గౌతమ్, ఆచార్య డానీ, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అన్ని పండుగల కలయికే పింఛన్ల పండుగ

- వైఎస్సార్సీకి ఓట్లు అడిగే అర్హతలేదు
- చీఫ్‌విప్ పల్లె రఘునాథరెడ్డి

పుట్టపర్తిటౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : హిందూ, ముస్లిం, క్రైస్తవులంతా కలిసి చేసుకునే అన్ని పండగల కలయికే పింఛన్ల పండుగని ప్రభుత్వ చీఫ్‌విప్‌పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. పింఛన్ రెట్టింపు, పసుపు-కుంకుమ చెక్కుల పంపిణీ నియోజకవర్గ కేంద్రమైన పుట్టపర్తిలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, డప్పుకార్మికులు, చేనేత కార్మికులకు పింఛన్ల పంపిణీ, డ్వాక్రా మహిళలకు పసుపు-కుంకుమ కింద చెక్కులు అందజేయడం చరిత్రలో మరిచిపోలేని విషయమన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 50వేల మంది మహిళలకు పసుపు-కుంకుమచెక్కులు అందజేస్తున్నామని అదే విధంగా 37వేల మందికి రూ.8కోట్ల పిం ఛన్ల మొత్తాన్ని అందజేస్తున్నామన్నారు. జనవరిలో జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పింఛన్లు మంజూరు చేశామన్నారు. తెలుగు దేశం ప్రభుత్వం కడుపునింపే ప్రభుత్వం అన్నారు. తమకే ఓటు అడిగే అర్హత వుందన్నారు. ప్రతి కార్యక్రమాన్ని విస్మరిస్తూ అభివృద్ధికి అడ్డుపడుతున్న వైకాపాకు ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. రాష్ట్రంలోని రైతులందరికీ త్వరలో ప్రభుత్వం మంచి పథకాలు ప్రారంభిస్తోం దన్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తిలో పలువురు మహి ళలకు, వృద్ధులకు చెక్కులు, పింఛన్లు పంపిణీ చేశారు. అంతకుమునుపు పుట్టపర్తికి చెందిన డప్పు కార్మికులు పల్లెకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ షమి, కన్వీనర్ రామాంజినేయులు, మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి, పుడా చైర్మన్ కడియాల సుధాకర్, టీడీపీ నాయకులు శ్రీరామిరెడ్డి, మహ్మద్‌రఫి, శ్రీరామ్‌నాయక్, ప్రభాకర్, ప్రసాద్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యను సుమోటోగా స్వీకరించాలి

పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిట్టిబాబు



విలేకర్లతో మాట్లాడుతున్న పౌరహక్కుల సంఘం రాష్ట్ర నాయకులు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : జూట్ కార్మికుల సమస్యలను రాష్ట్ర హైకోర్టు సుమోటోగా స్వీకరించాలని ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.చిట్టిబాబు అన్నారు. విజయనగరం జిల్లా నెల్లిమర్ల జూట్ కార్మికుల స్థితిగతులు,సమస్యలను గురించి తెలుసుకునేందుకు శనివారం నెల్లిమర్ల వచ్చిన పౌరహక్కుల సంఘం రాష్ట్ర నాయకులు ఇక్కడి విలేకర్లతో మాట్లాడారు.విలేకర్ల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు చిట్టిబాబు మాట్లాడుతూ కార్మిక చట్టాలు అమలుకాకపోవడం వల్ల కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులు పడుతున్నదని అన్నారు. కార్మిక చట్టాలను కాలరాస్తున్న కంపెనీల యాజమానులకు కార్మిక శాఖ అధికారులు వత్తాసు పలకడం దారుణమని అన్నారు. విజయనగరం జిల్లాలో కార్మిక పరిస్థితులు దయనీయంగా ఉన్నాయని అన్నారు. చట్టాలు అమలు కాక కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయని చిట్టిబాబు అన్నారు. కార్మిక శాఖ అధికారుల తీరు విస్మయం కలిగిస్తున్నదని అన్నారు. ప్రధానంగా పని భారం దారుణంగా ఉన్నదని అన్నారు. 8 గంటల విధుల్లో కేవలం 20 నిముషాల మాత్రమే విశ్రాంతి ఇవ్వడం విచారకరమని అన్నారు. కార్మికుల స్తితిగతులపై హైకోర్టు జోక్యంచేసుకోవాలని అన్నారు. కార్మికులు కోరితే న్యాయపరమైన అంశాల్లో సహకరిస్తామని అన్నారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా చట్టాలు అమలు కావాల్సిన అవసంర ఎంతైనా ఉందని అన్నారు. ఐఎల్ఓ సూచనలను ప్రామాణికంగా తీసుకుని చట్టాలు అమలు చేయాలని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మిక చట్టాలు కాలరాయబడ్డాయని అన్నారు. ఈ సమావేశంలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుకా చంద్రశేఖర్,రా ష్ట్ర సహాయ కార్యదర్శి నంబూరి శ్రీమన్నారాయణ, విశాఖ జిల్లా నాయకుడు జి.రఘురామ్, ఇఫ్టూ కార్మిక సంఘం ప్రతినిధి పి.మల్లిక్ , కె.సింహాచలం, గంటా పాపారావు, బోని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర విభజనలో చంద్రబాబు కూడా భాగస్వామే!

- మోసం చేయడమే సిఎం నైజం
- ఎన్నికల ముందు తాయిలాలు
- అనంతపురం నగరానికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొస్తామన్న మాట ఏమైంది?
- అభివృద్ధి జరిగిందంటే అది వైఎస్ఆర్ హయాంలోనే : అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం టౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : రాష్ట్ర విభజన జరిగినపుడు చంద్రబాబుకూడా ముఖ్య భూమిక పోషించారని, 2014 సంవత్సరంలో రాష్ట్ర విభజన చేయడానికి లేఖ ఇచ్చింది వాస్తవం కాదా అని అనంతపురం మాజీ ఎంపి, వైకాపా సమన్వయకర్త అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం అనంతపురం నగర పరిధిలోని రుద్రం పేట పంచాయితీలో రావాలి జగన్- కావాలి జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపి అనంతతోపాటు ఎమ్మెల్సీ వెన్నపూస గోపాలరెడ్డి, రాష్ట్ర వైకాపా ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ రాగేపరుశురామ్, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి వాసంతి సాహిత్య, చిత్తూరు జిల్లా కోఆర్డినేటర్ శ్రీదేవి, వైకాపా నేత కొగటం విజయభాస్కర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ.. చంద్రబాబు ఎప్పుడూ మోస పూరితమైన వాగ్దానాలను ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. అనంతపురం నగరానికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొస్తా మని ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి, ఎంపి జేసీ దివాకర్‌రెడ్డి చెప్పినా ఇప్పటికీ ఆ హామీని నెరవేర్చలేదన్నారు. వారిద్దరి మధ్య తరచూ గొడవలవల్ల అనంతపురం నగరం అభివృద్ధి చెందలేదన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు లేనిపోని హామీలు ఇస్తున్నారని ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయని అదిచేస్తా.. ఇది చేస్తాఅని అంటున్నారని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని,



నవరత్నాల పథకంపై వివరిస్తున్న అనంత వెంకటరామిరెడ్డి

వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. నల్లచొక్కా వేసుకుని నిరసన తెలిపినంత మాత్రాన చంద్రబాబు చేసిన మోసాలను, అక్రమాలను జనం మరిచిపోరన్నారు. అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యేలను తిడుతున్న బాబు తీరు చూస్తుంటే నవ్వొస్తోందన్నారు. ఇన్నాళ్లూ వాళ్లతో జతకట్టిన చంద్రబాబు ఎన్నికల సమయంలో వారి నుంచి దూరమై బీజేపీ వారినే విమర్శిస్తున్నారన్నారు. ప్రజల నాడి తెలుసుకుని వైకాపా అధినేత వైఎస్ జగన్ ప్రకటించిన నవరత్నాలను చంద్రబాబు కాపీ కొడుతున్నారన్నారు. ప్రజలను వంచించడం, మోసం చేయడం చంద్రబాబుకు భాగా తెలుసన్నారు. వైఎస్ఆర్ హయాంలో అనంతపురం నగరం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. అనంతపురంలో తాగునీటి సౌకర్యం, రోడ్లు, మౌలిక వసతులు కల్పించిన ఘనత వైఎస్ఆర్‌దే నన్నారు. చంద్రబాబు చేసినన్ని మోసాలు దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం నగరాధ్యక్షురాలు చేనేత కృష్ణవేణి, రాష్ట్ర కార్యదర్శి గౌస్‌బేగ్, జిల్లా మైనార్టీ కార్యదర్శి సైఫుల్లా బేగ్, నగరాధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, అనంతపురం పార్లమెంట్ కార్యదర్శి రాధయాదవ్, ఆలమూరు శ్రీనివాసరెడ్డి, అరిశర్మ, ఫయాజ్, భారతీ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

మోడీ పర్యటన కోసం వేర్పాటువాదుల గృహనిర్బంధం!

శ్రీనగర్, ఫిబ్రవరి 2: ప్రధాని నరేంద్రమోడీ రాష్ట్ర పర్యటన కోసం జమ్ము కాశ్మీర్‌లోని వేర్పాటువాద నాయకులను గృహ నిర్బంధం చేయడాన్ని నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. నరేంద్రమోడీ పర్యటించినరోజున జమ్ముకాశ్మీర్‌ను పూర్తిగా బంద్ చేయాలని వేర్పాటువాదులు పిలుపునిచ్చారు. బిజెపి, పిడిపి విభజన తర్వాత ప్రధాని మోడీ మొదటిసారి నిర్వహిస్తున్న పర్యటన కావడంతో ఇపుడు వేర్పాటువాదులను ఆప్రాంత రక్షణదళాలు గృహనిర్బంధంలో ఉంచు తున్నాయి. రాష్ట్రంలోని టాప్ ముగ్గురు వేర్పాటువాద నాయకులను పోలీసులు ఇప్పటికే నిర్బంధంలో ఉంచారు. మీర్వాయిజ్ ఉమర్ ఫరూఖ్,, సయ్యద్ ఆలిషా గీలాని, యాసిన్ మాలిక్‌లను గృహనిర్బంధంలో ఉంచారు. ఆదివారం ప్రధానిమోడీ లడఖ్‌తోపాటు జమ్ముకాశ్మీర్‌లలో పర్యటనకు వస్తుండటంతో పోలీసులు ఈ ఏర్పాట్లు చేసారు. ఈ వేర్పాటువాదులు మోడీ పర్యటన సందర్భంగా రాష్ట్రంలో పూర్తిగా షట్‌డౌన్‌నిర్వహించాలని పిలుపునివ్వడమే కారణమని తెలిసింది. షేరే ఇకాశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ కేంద్రాన్ని ప్రధాని మోడీ సందర్శించాల్సి ఉంది. పోలీసులు, పారామిలిటరీ సిబ్బందిని అత్యధిక సంఖ్యలో ఈ వేదికవద్ద నియమించారు. సెక్యూరిటీ సిబ్బంది వచ్చే పోయే వాహనాలు, నగరంలోనికి ప్రవేశిస్తున్న వాహనాలను కూడా విస్తృత తనిఖీలు చేస్తున్నారు. మోడీ ఆదివారం సుమారు రూ.41 వేల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. అలాగే జమ్ము కాశ్మీర్, లడఖ్‌లలో బహిరంగ సభల్లో సైతం పాల్గొని ప్రసంగిస్తారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర యంత్రాంగం వేర్పాటువాద నాయకులను గృహ నిర్బంధంలోనికి నెట్టేస్తోంది.

మాల్యా విలాస వస్తువుల స్వాధీనానికి బ్యాంకుల పిటిషన్



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: బ్యాంకుల కన్సార్టియంకు ఉద్దేశపూర్వకంగా ఎగవేతదారునిగా 9100 కోట్ల బకాయిపడిన పారిశ్రామికవేత్త విజయ్ మాల్యాకు ఇపుడు లండన్‌లో ఉన్న విలాసవంతమైన భవనాన్ని వదులుకోవాల్సి వస్తోంది. యుబిఎస్ గ్రూప్ ఎజి ఈ భవనాన్ని స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించింది. అలాగే మాల్యాను భారతకు అప్పగించాలని అక్కడి న్యాయమూర్తి పేర్కొనడం వంటివి ఇపుడు మాల్యాకు చిక్కులు తెచ్చిపెట్టాయనే చెప్పాలి. ఇపుడు బ్యాంకుల కూటమి మాల్యాకు ఉన్న విలాసవంతమైన తెరచాపవడవలు, ఇతర విలువైన కార్లు వంటి వాటిని స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నాయి. భారతీయ బ్యాంకుల కూటమి సుమారు 1.3 బిలియన్ డాలర్ల విలువైన రుణాల రికవరీకోసం కొన్ని దస్త్రాలను సైతం సేకరించాయి. ఈ పడవలు, కార్లు, విలువైన పెయింటింగ్‌లను స్వాధీనం చేసుకుని వాటిని వేలంవేసి కొంతమొత్తం రికవరీకి ప్రయత్నిస్తున్నాయి. వీటన్నింటిని స్వాధీనం కోసం లండన్‌లో పిటిషన్లు దాఖలు చేసాయి. మాల్యా తన వాదనలను వినిపిస్తూ ఇవన్నీ ట్రస్టుల ఆధ్వర్యంలో ఉంటాయని, తనకు ఎలాంటి సంబంధం లేదని చెపుతున్నారు. 63 ఏళ్ల విలాసవంతమైన పారిశ్రామికవేత్తగా పేరున్న మాల్యా వీటిస్వాధీనంకోసం వేసిన పిటిషన్ విచారణ సమయంలో కోర్టులో లేరు. అయితే ఆయన యుకెలోనే ఉన్నారని, బ్రిటిష్ ప్రభుత్వం తనను భారతకు అప్పగించనే విషయమై తేవే నిర్ణయం ప్రకటనకోసమే ఎదురు చూస్తున్నట్లు తెలుస్తోంది. మాల్యాకు ఉన్న సూపర్ యాచ్(పడవలు) 95 మీటర్లు, ఇండియన్ ఎంప్రెస్50 మీటర్ల పొడవున్న ఫోర్స్ ఇండియాపేరిట మరోటి ఉంది. ఫోర్స్ ఇండియా ఎంప్రెస్‌లో ఉంది. ఇండియన్ ఎంప్రెస్‌ను మాల్టీస్‌కోర్ట్ సెప్టెంబరులో 35 మిలియన్ యూరోలకు అంటే 40 మిలియన్ డాలర్లకు వేలం వేసింది. కోర్టు దస్త్రాల వివరాల ప్రకారం ఫోర్స్ ఇండియా కంపెనీని మాల్టీస్ కంపెనీ నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇండియన్ ఎంప్రెస్ కూడా విక్రయించేతవరకూ కంపెనీ పరిధిలోనే ఉన్నదని చెపుతున్నారు. అలాగే ఎల్టాన్‌జాన్ పియానో పరంగామాస్తె పడవలో ఏర్పాటు చేసిన ఈ పియానో వాయిద్యంకోసం ఒక సంగీతప్రియుణ్ణి కూడా నియమించుకునేవారు. ఇపుడు ఈ పియానోను స్వాధీనంచేసుకొనేందుకు సైతం కోర్టు అనుమతులు అవసరం అవుతాయి. జడ్జి క్రిస్టఫర్ హాంకాక్ శుక్రవారం నాటి విచారణను వాయిదా వేసారు.

ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మిని మోక్ వంటి లగ్జరీ వెర్షన్‌తో పాటు 1960 మోడల్ విలాసవంతమైన కార్లు కొన్ని ఉన్నాయి. మొత్తం 27 కార్లవరకూ ఉన్నాయి. మాల్యాకు కార్లపై విపరీతమైన మోజు ఉంది. మాజీ ఎంపి కూడా అయిన మాల్యా వివిధ బ్యాంకుల నుంచి కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్‌కోసం 1.3 బిలియన్ డాలర్ల రుణాలను తీసుకున్నారు. 2005లో స్థాపించిన ఈ ఎయిర్‌లైన్స్ నష్టాలబాటపట్టి తెరమరుగు కావడంతో మాల్యా మొత్తం 16 బ్యాంకులకు 9100 కోట్ల బకాయిలు పడ్డారు. దీనిపై సివిల్ లాకేసులు భారతలోను, బ్రిటన్‌లోను నమోదయ్యాయి. బ్యాంకులు వాటి న్యాయవాదులకు ఇంగ్లండ్‌లో కేసులను రికిలించేందుకు అధికారాలిచ్చారు. బ్యాంకులుతనపై బహుళ ఫిర్యాదులచేసిన తనను ఇరకాటంలో పెట్టే కుట్రలు చేస్తున్నాయని మాల్యా తన ట్విట్టర్లో పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులను న్యాయపరంగా ఖర్చులకు వాడేందుకు అధికారం ఎక్కడిదని, ఇది ఎవరి బాధ్యతారాహిత్యమని మాల్యా ప్రశ్నించారు.

అన్యాయాన్ని నిగ్గదీసేందుకే నిరసనలు

- వందలాది ఎమ్మెల్యేలు బ్లాక్‌షర్టులు తొడగడం శాసనసభ చరిత్రలో నిలిచిపోతుంది
- సరిగా దృష్టిపెడితే ప్రతిగ్రామం టిడిపికి కంచుకోటే
- జెఏసి బంద్ విజయవంతం: సిఎం చంద్రబాబు

విజయవాడ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి: అన్యాయాన్ని నిగ్గదీసేందుకే నిరసనలు చేశామని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం శాసనసభ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. శనివారం సిఎం చంద్రబాబు పార్టీ నేతలతో టెలీకాన్ఫరెన్సు నిర్వహించి సమీక్షించారు. వందలాది మంది ఎమ్మెల్యేలు బ్లాక్‌షర్టులు ఎప్పుడు ధరించలేదన్నారు. ఒక్క క్షణం కూడా మనం ఏమరుపాటుగా వుండరాదన్నారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయం విస్మరించరాదన్నారు. నిరసనల్లో పాల్గొన్నవారందరికి ధన్యవాదాలు అన్నారు. ఆఖరుకు చివరి బడ్జెట్లో కూడా బిజెపి ఏపికి ద్రోహమే చేసిందన్నారు. ఏపి మాటే ఈ బడ్జెట్‌లో ప్రస్తావన లేదన్నారు. రోజుకు రు.16 ఇస్తే రైతులకు ఒరిగేదేమీలేదన్నారు. 5 ఎకరాల భూమి వుంటే రు.500ల బిక్ష వేస్తారా అని నిలదీశారు. కేంద్ర బడ్జెట్‌పేదలపై ఏమాత్రం ప్రభావం చూపలేదన్నారు. సామాన్యులకు ఈ బడ్జెట్‌తో ఒరిగిందేమీ లేదన్నారు. ఈబిసి రిజర్వేషన్ల ఆదాయ పరిమితి రు.8 లక్షలు, ఆదాయ పన్నుకు మాత్రం రు.5 లక్షలు పెట్టారన్నారు. ఇటువంటి విరుద్ధతలు అనేక మున్నాయన్నారు. నరేగా రాష్ట్రాన్నే అప్పు తెచ్చుకోమన్నారు. కేంద్రం ఇప్పటికి నరేగా బకాయిలు భారీగా చెల్లించాలన్నారు. బడ్జెట్లో నిరుద్యోగ సమస్యలను అడ్రస్ చేయలేదన్నారు. దేశంలో నిరుద్యోగంపై చైనా కూడా హెచ్చరించిందన్నారు. మన రాష్ట్రంలోనే 14లక్షల మందికి ఉపాధి కల్పించామన్నారు. ఒక్క కియాలోనే వేలాదిమందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. ఆటో మొబైల్, ఐటి, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు తెచ్చామన్నారు. ఎంఎస్ ఎంఈ పార్కుల్లో పెద్దఎత్తున ఉపాధి కల్పించామన్నారు. బిజెపి వైఫల్యం వల్లే దేశంలో నిరుద్యోగం పెరిగిందన్నారు. ఆఖరి బడ్జెట్లో కూడా నిరాశపరిచారన్నారు. ఈ5ఏళ్ళ మోదీ పాలన ఘోర వైఫల్యం అన్నారు. దేశమంతా పెద్ద సంక్షోభంలోకి బిజెపి నెట్టిందన్నారు. పేదల జీవితాల్లో మరో సంక్రాంతి ఫించన్ల పండుగ అన్నారు. ఈ మూడు రోజులు పెన్షన్ల పంపిణీలో అందరూ పాల్గొనాలి. ఫించన్ల పండుగలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. 54 లక్షల మంది ఫించన్లకు రు.14వేల కోట్లు, 94 లక్షల మహిళలకు రు.10వేల కోట్లు పసుపు కుంకుమ, కోటి 48 లక్షల మందితో మమేకమయ్యేందు పండుగ ఇది అన్నారు. ఫించన్లనగానే తెలుగుదేశం పార్టీ గుర్తుకు రావాలన్నారు. పసుపు, కుంకుమ అనగానే తెలుగుదేశం గుర్తుకు రావాలన్నారు. నాయకత్వ లోపాలను అధిగమించాలన్నారు. సరైన దృష్టిపెడితే ప్రతి గ్రామం టిడిపి కంచుకోటగా మారుతుందన్నారు.

కిన్నెరసాని, గోదావరి సంగమం వద్ద విషాదం

- ముగ్గురు యవకులు గల్లంతు
- మృతుల ఆచూకి కోసం గాలింపు

కుక్కునూరు, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త: స్నేహితులతో కలసి పుట్టిన రోజు వేడుకలు చేసుకుందామని తెలంగాణా రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహడ్ మండలం నాగినేనిప్రోలు, రెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఆరుగురు యువకులు శనివారం మండలంలోని వెలేరు గ్రామం సమీపంలోని కిన్నెరసాని- గోదావరి సంగమం వద్ద గోదావరిలో మునిగి గల్లంతైయ్యారు. నాగినేని ప్రోలు, రెడ్డిపాలెం గ్రామానికి చెందిన కందుల శ్రీనివాసరెడ్డి (21), శివారెడ్డి (21), శేషు (20) వీరితో పాటు మరో ముగ్గురు యువకులు పుట్టిన రోజు వేడుకల కోసం గోదావరి ప్రాంతానికి వెళ్ళారు. అక్కడ వారు కేక్ కట్ చేసి కొద్దిసేపు గోదావరి ఒడ్డున ఆడుకుని, స్నానం చేసేందుకు ముగ్గురు వ్యక్తులు నీటిలోకి దిగారు. దిగిన చోటు సుడిగండం కావడంతో ఒక్కసారిగా ముగ్గురు మునిగిపోయారు. వీరిని కాపాడేందుకు బయట ఉన్న ముగ్గురు యవకులు మునిగిపోయో వారిని కాపాడేందుకు ప్రయత్నించగా గోదావరి ఒడ్డున ఉన్న పశువుల కాపర్లు పెద్దగా అరచి మీరు దిగిన మునిగిపోతారని చెప్పి ఆరవడంతో ముగ్గురు వ్యక్తులు సంఘటనను చూస్తూ ఉండిపోయారు. జరిగిన ప్రమాదం గురించి వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులతో పాటుగా తెలంగాణా రాష్ట్రం బూర్గంపహడ్ పోలీసులకు, కుక్కునూరు పోలీసులకు సమాచారం అందించగా కుక్కునూరు సిఐ భగవాన్ ప్రసాద్, ఎస్‌ఐ పైడిబాబు, వేలేరుపాడు ఎస్‌ఐ మధు వెంకటరాజా, తెలంగాణా రాష్ట్రం పాల్వంచ డిఎస్‌పి మధుసూధనరావు, సిఐ ప్రవీణ్ కుమార్, బూర్గంపహడ్ ఎస్‌ఐ వెంకట అప్పయ్య, కుకున్నూరు తహసీల్దార్ రామాంజనేయులు, ఆర్‌ఐ వెంకటేశ్వర్లు, విఆర్‌ఓ రామ్మూర్తులు సంఘటనా స్థలానికి చేరుకుని గల్లైంతైన వారి మృతదేహాలు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ సంఘటన మధ్యాహ్నం సమయంలో చోటు చేసుకోగ, మూడు గంటలు నుండి రెవెన్యూ, పోలీస్ అధికారులు మృతదేహాలు కోసం గాలింపు చేపట్టిన ఆచూకి లభించలేదు. సంఘటనా వివరాలను పోలీస్, రెవెన్యూ ఉన్నాతాధికారులకు తెలియజేసారు. జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు గుంటూరు నుండి ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు సంఘటనా స్థలానికి బయలు దేరినట్లు అధికారులు తెలిపారు. చీకటి పడడంతో గాలింపు చర్యలను తాత్కలికంగా నిలిపివేసారు.



గోదావరిలో గల్లైంతైన వారి కోసం పోలీస్, రెవెన్యూ అధికారులు గాలిస్తున్న దృశ్యం

విభజనపై పాలక, ప్రతిపక్షాలు నిలదీయాలి

- చివరి సమావేశాల అవకాశాన్ని వినియోగించుకోండి
- ఎపి పై బిజెపికి ఎందుకింత కంటగింపు?
- మాజీ ఎంపి ఉండవల్లి ధ్వజం

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర విభజన చట్ట విరుద్ధంగా జరిగిందని, రాజకీయకోణంలో చట్టాలను తుంగలో తొక్కి విభజన చేశారని దీనిపై రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు పట్టనట్టు వ్యవహరిస్తున్నారని, రాష్ట్ర విభజనలో ఘోరమైన అవమానం జరిగిందని పాలక, ప్రతిపక్షాలు ఒప్పుకుంటున్నప్పటికీ దానికి బాధ్యులు నువ్వంటే నువ్వని ఒకరిపై ఒకరు నిందలు మోపుకోవడంతోనే కాలం వెళ్లబుచ్చు తున్నారని, ఉమ్మడిగా కేంద్రంపై చట్టబద్ధత కోసం ఎటువంటి తిరుగుబాటు చేయడంలేదని మాజీ ఎంపి ఉండవల్లి అరుణకుమార్ పేర్కొన్నారు. ఆయన తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం వై జంక్షన్ లోని ఆనం రోటరీ హాల్ నందు శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత నాలుగేళ్లుగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే కడుపు తరుక్కు పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన అంశంపై ఆంధ్రాకి చెందిన 14 మంది లోక్‌సభ సభ్యులను సభనుంచి సస్పెండ్‌చేసి సభలో బిల్లు ఆమోదింపచేశారన్నారు. అయితే దేశంలో ఏ రాష్ట్రానికి సంబంధించిన అంశమైనా అసెంబ్లీనుంచి తీర్మానం పొంది పార్లమెంటుకి దానిని పంపినపుడు ఖచ్చితంగా పార్లమెంటులో ఆ అంశంపై చర్చ జరపాలని అది చట్టబద్ధమని చెప్పారు. అప్పటి స్పీకర్ ఎటువంటి చర్చకు తావులేకుండా అన్ని బిల్లులు ఆమోదించేశామని చెబుతూ రాష్ట్రం నుంచి వచ్చిన ప్రతిపాదనలను కనీసం ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా విభజించేశారని చెప్పారు. జరిగిన అన్యాయం ఎలాగూ నష్టాన్ని పూడ్చలేకపోవచ్చు, కనీసం జరిగిన అన్యాయం పై నిలదీయకపోతే ఆ ఆంధ్రా వాళ్లు చేతకాని అసమర్థులు అని లెక్కగడతారని, ఇది ఆంధ్రులకు తలవంపు అన్నారు. ఫలితం ఎలాంటిదైనా నిలదీయక తప్పదన్నారు. ఇటీవల పార్లమెంటు సమావేశంలో ప్రధాని మోడీ స్వయంగా కాంగ్రెస్ వారే ఎపికి అన్యాయం చేశారని చెప్పారని, ఆ అన్యాయం ఎలాంటిదో వివరించ లేదన్నారు. ఈ అంశం పై ఇపుడు మాట్లాడుతూంటే పెళ్లి అయిన ఆర్నెలలకు పంతులు మంత్రాలు సరిగా చదవలేదంటే ఇపుడు ఏమి ఫలితం అని బిజెపి అంటున్నదని, దొంగలు పడ్డ ఆర్నెళ్లకు కుక్కలు మొరిగినట్లుంటుందని కాంగ్రెస్ అంటుందని ఎద్దేవా చేశారు. మన రాష్ట్ర పాలకప్రతిపక్ష ఎంపిలు కేంద్రాన్ని నిలదీస్తే కనీసం కుక్కమొరుగుతుందనైనా భావిస్తారన్నారు. రాష్ట్రం విడిపోయినపుడు 130 మంది ఆ విషయమై కోర్టులో కేసులు వేశారని, ఇపుడు వారంతా ఎవరికి వారు పట్టించుకోకపోవడంతో కేవలం నాతో కలిపి ఐదుగురం మిగిలా మన్నారు. తాను ప్రతీ మూడు నెలలకొకసారి కోర్టుకి హాజరై వారు అడిగిన వివరాలన్నీ అందజేస్తూ ఇంకా పోరాడుతూనే ఉన్నానన్నారు. ఈ అంశాన్ని బిజెపి, కాంగ్రెస్ పార్టీలు రాజకీయకోణంగానే చూస్తున్నాయన్నారు. తెలంగాణ విడిపోవడం వలన నాలుగేళ్లుగా ఆంధ్రులు ఎవరూ ఎటువంటి ఇబ్బంది పడలేదని, రాష్ట్రవిభజన వలన ఆంధ్రులెవరికీ ఎటువంటి కష్టంలేదని,అయితే విభజన తీరే బాగోలేదని, జరిగిన అన్యాయం పై సమాధానం కోరుతున్నారని పేర్కొన్నారు.

ఉపకరణాలు దివ్యాంగుల జీవితాల్లో మార్పునకు దోహదం చేస్తాయి

- దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీలో ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : ఎంతో విలువైన ఈ ఉపకరణాలు దివ్యాంగుల జీవితాల్లో పెను మార్పులకు దోహదం చేస్తాయని వారికి కాస్త వెన్నుతట్టి ప్రోత్సహిస్తే అద్భుతాలు చేసి చూపిస్తారని ఉరవకొండ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. అనంతపురం జిల్లా పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో శనివారం ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్, అలిమ్‌కో సంస్థలు సంయుక్తంగా దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యేతోపాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఢిల్లీరావు, ఐఓసీఎల్ హ్యూమన్ రిసోర్స్ జనరల్ మేనేజర్ ఎస్.ఎస్. ప్రసాద్, దివ్యాంగుల సంక్షేమశాఖ ఏడీ రవీంద్రకుమార్, అలిమ్‌కో మేనేజర్ కె.వి.రాజేష్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఉరవకొండ, గుంతకల్లు, యాడికి మండలాలకు చెందిన 249 మంది లబ్దిదారులకు 41 లక్షల రూపాయలు విలువచేసే ట్రైసైకిళ్లు, వీల్‌ఛైర్లు, క్రచెస్ అండ్ వాకింగ్ స్టిక్స్, స్మార్ట్‌కేన్ అండ్ బ్రైలీ కేన్, బీటీఈ డిజిటల్ హియరింగ్ ఎయిడ్-2, రోల్లటర్, మైసడ్ కిట్, స్మార్ట్ ఫోన్, కుష్టు వ్యాధిగ్రస్థులకు ఏడీఎల్ కిట్, మోటరైజిడ్ ట్రైసైకిళ్లను పంపిణీ చేశారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఉరవకొండ లాంటి మారుమూల ప్రాంతాల్లోనూ ఐఓసీఎల్, అలిమ్‌కో సంస్థలు సేవా కార్యక్రమాలను విస్తరించి ఎంతో గొప్పపని చేస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. దివ్యాంగులు నిస్తేజంతో ఉండే కాలం పోయిందని ఆత్మస్థైర్యంతో ముందుకు పోతున్నారని వారికి ప్రభుత్వాలు మరింత చేయూతనందించాల్సిన అవసరం, సర్టిఫికేట్ల జారీ సులభతరం, అవినీతి నిర్మూలన చేయాల్సి ఉందన్నారు. అంగవైకల్యాన్ని 40 శాతం కంటే తక్కువ చేయాల్సి ఉందని తెలిపారు. దివ్యాంగులుగా ఉండీ ఎందరికో ఆదర్శంగా నిలిచిన వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. జేసీ ఢిల్లీరావు మాట్లాడుతూ దివ్యాంగులకు సేవ చేస్తే వచ్చే ఆనందం అంతులేనిదని దాన్ని ఐఓసీఎల్, అలిమ్‌కో సంస్థలు నిరూపిస్తున్నాయన్నారు. అవయవాలు సరిగ్గా లేనివారు వికలాంగులు కాదని చెడు ఆలోచన, చెడు మనస్తత్వం కల్గినవారే నిజమైన వికలాంగులన్నారు. ఎందరో తాము సకలాంగులంటే తక్కువ కాదని నిరూపించుకొని ప్రపంచ దేశాల్లో అనితర సాధ్యమైన పనులుచేసి చరిత్ర సృష్టించారని వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఐఓసీఎల్ జీఎం ఎస్.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ సామాజిక సేవా బాధ్యతతో సంస్థ ప్రజలకు శుద్ధనీరు, విద్య, వైద్యం, ఆరోగ్యం కోసం సదుపాయాలు కల్పిస్తూనే సాంప్రదాయ కళలు, హస్తకళలు ప్రోత్సహిస్తున్నామన్నారు. నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు నైపుణ్యాన్ని అందిస్తూ ప్రోత్సహిస్తున్నామని, మహిళా సాధికారతకై కార్యక్రమాలు చేపడుతున్నామని మహిళా ఖైదీలతో హైదరాబాద్ చంచల్‌గూడ జైల్‌లో ఐఓసీఎల్ ద్వారా మహిళలతో పెట్రోల్ బంకు నడుపుతున్నామని వివరించారు. కాగా కార్యక్రమంలో అమ్మ తొలిదైవం వ్యవస్థాపకులు పాటిల్ రాజశేఖర్ ఆధ్వర్యంలో సంస్థ విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు అందరినీ కట్టిపడేశాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం. భాస్కర్‌బాబు, డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు, ఐఓసీఎల్ సీనియర్ మేనేజర్ అనీల్‌కుమార్, ఆపరేషన్స్ అసిస్టెంట్ మేనేజర్ శేషారెడ్డి పాల్గొన్నారు.



దివ్యాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, జాయింట్ కలెక్టర్ ఢిల్లీరావు, ఐఓసీఎల్ జనరల్ మేనేజర్ ఎస్.ఎస్.ప్రసాద్ తదితరులు

సంగీత కళా నిలయానికి 'శత' వసంతాలు!

ఫిబ్రవరి 3,4,5 తేదీలలో సంగీత, నృత్య కళాశాల శతజయంతి ఉత్సవాలు

ప్రభాతవార్త జిల్లా ప్రతినిధి-విజయనగరం: అక్కడ అడుగుపెడితే వీనులవిందైన సుస్వరాలు పలకరిస్తూ మన మనసుల్ని రంజింపచేస్తాయి. అక్కడి చెట్లు సరిగమల సవ్వడిని వినిపిస్తాయి. అక్కడ కాసేపు ఉంటే సంగీత సరస్వతి ఒడిలో సేదదీరినట్లుంది. సాంస్కృతిక రాజధానిగా విలసిల్లుతున్న విద్యల నగరం విజయనగరం ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిచెప్పిన కళాశాల.. ఆదిభట్ల, ద్వారం, ఘంటసాల, సాలూరి, ఆదిభట్ల వంటి మహనీయులు,గొప్ప కళాకారులు సంగీతంలో ఓనమాలు నేర్చిననేల అదే మన మహారాజా ప్రభుత్వ సంగీత, నృత్యకళాశాల. దక్షిణ భారతదేశంలోని మొట్టమొదటి సంగీత కళాశాలగా పేరొందిన ఈ కళాశాల స్థాపించి నేటికీ నిండునూరేళ్ళు పూర్తవుతున్నాయి. ఆ శుభసందర్భంలో కళాశాల శతజయంతి ఉత్సవాలను జరుపుకోవడం విజయనగరం జిల్లా వాసులందరికీ గర్వకారణం. 1919 ఫిబ్రవరిలో పూసపాటి విజయ రామగజపతిరాజు చేతుల మీదుగా విజయరామ గాన పాఠశాల"గా స్థాపించబడి అంచెలంచెలుగా ఎదిగిన తీరు అబురం అలక్ నారాయణ గజపతిరాజుల హయాంలో కళాశాలగా మార్పు చెంది దక్షిణ భారతదేశంలోనే తొలి నృత్య కళాశాలగా పేరుగాంచిన ఈ పాఠశాలను కేవలం ఒక అంధ విద్యార్థి కోసం నెలకొల్పారంటే ఆశ్చర్యం కలుగకమానదు. అప్పటి పూసపాటి విజయ రామగజపతిరాజు చాగంటి గంగరాజు కుమారుడు చాగంటి జోగారావు కోసం పాఠశాల నెలకొల్పారు. జోగారావు పుట్టుకతో అంధుడు కావడంతో ఆయనకు సంగీత పట్ల ఉన్న మక్కువను తండ్రి గంగరాజు గుర్తించి తన స్నేహితుడైన విజయరామరాజును వేడుకోగా, అప్పట్లో టౌన్‌హాల్‌గా ఉన్న దీనిని గాన పాఠశాలగా మార్పు చేశారు.

ఎందరో మహానుబావులు, గురువును మించిన శిష్యులు: విజయనగరం మహారాజ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో ఓనమాలు దిద్దిన ఎందరో మహానుబావులు సంగీత ప్రపంచంలో దేశ విదేశాల్లో కీర్తి గడించారు. ప్రముఖ గాయకుడు గంటశాల వెంకటేశ్వరరావు, సినీ నేపథ్యగాయని పి.సుశీల, సంగీత దర్శకులు సాలూరు రాజేశ్వరరావు, సంగీత కళానిధి నేదునూరి కృష్ణమూర్తి, నూకల చినసత్యనారాయణ వంటి ప్రముఖులు ఇక్కడ నుంచే తమ ప్రతిభకు పదును పెట్టారు. కొన్ని దశాబ్దాలు పాటు సినీసంగీత సామ్రాజ్యాన్ని ఏలిన ఘంటసాల, సుశీల ఉద్దండులు ఇక్కడ సరిగమలు దిద్దుకున్నవారే. ద్వారం వెంకటస్వామినాయుడు వద్ద శిష్యరికం చేసిన సుశీల 1950 నుంచి 1990 వరకు తెలుగు, తమిళ, హిందీ, కన్నడ మలయాల, బెంగాళి, ఒడిసా, సంస్కృతం, తులు, బడగ, సింహళి బాషల్లో యాభై వేలుకు పైగా గీతాలను ఆలపించారు. 2008 సంవత్సరంలో భారత ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు అందుకున్న సుశీల మనవారే అని చెప్పుకోవడం మనకు గర్వకారణం. ప్రముఖ కన్నడ విద్వాంసులు నూకల చిన్న సత్యనారాయణ వంటి వారెందరో విద్యాభ్యాసం చేసినవారే.

ఉద్దండులు హరికథా పితామహులు : ఇంతటి పేరుప్రఖ్యాతలు సంపాదించిన మన కళాశాలకు తొలి అధ్యక్షులుగా వ్యవహరించిన హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు భూపాలరాగం పాడితే నిద్రపోయే పక్షులు కూడా మేల్కొంటాయని ప్రతీతి. ఆటపాటల మేటిగా కుంభవాసరస్వతిగా సర్వకళా విధుడుగా విశిష్టఖ్యాతిని ఆర్జించిన ఆదిభట్లవారు ఆజన్న ప్రతిభాసిద్ధులు. 1864 ఆగస్టు 31 బలిజిపేట మండలం అజ్జాడలో జన్మించిన ఆదిభట్ల కాలికి గజ్జెకట్టి హరికథా ప్రక్రియ వికాసానికి విజయనగరంలోనే కృషి చేశారు.

పేదలు, మహిళల అభ్యున్నతే చంద్రబాబు ఆశయం

ఏలూరు (కొడమంచిలి) - ప్రభాతవార్త: పేదలను, మహిళలను బడుగు, బలహీనవర్గాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగానూ, వారి అభ్యున్నతే ఆశయంగానూ తలపెట్టిన పని చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుని ఆయన కృషివల్ల రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని రాష్ట్ర ఉపాధి, కల్పన శాఖామంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. శనివారం పసుపు, కుంకుమ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా పశ్చిమ గోదావరిజిల్లా ఆచంట మండలం కొడమంచిలి గ్రామంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. పసుపు, కుంకుమ -2 ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పంపిణీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నేడు ఒక పండుగ వాతావరణం నెలకొందన్నారు. డ్వాక్రా మహిళలు పెన్షన్‌దారుల ముఖంలో ఆనందం, సంతోషం కనబడుతున్నాయని ఇదే ముఖ్యమంత్రి ఆశించిందన్నారు. ప్రతి పేదవాడు మహిళ రాష్ట్రంలో సంతృప్తికరంగా ఉండటమే తన ధ్యేయమని ముఖ్యమంత్రి ఎన్నో సార్లు చెప్పారని అందుకు తగ్గట్టుగా సంస్కరణలు చేశారన్నారు. తద్వారా ప్రతి ఒక్కరికి ఎంతో లబ్ధి చేకూరిందని చెప్పారు. మండలంలో 264 గ్రూపులకు రూ. 2.63కోట్లు పంపిణీ చేశారు. 1306 మంది పెన్షన్ దారులకు 39.79లక్షల పంపిణీ చేశారు. ఏప్రిల్ నెలనాటికి 3వ విడతగా పసుపు, కుంకుమ నగదు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి మహిళ నేడు ఆర్థికంగా బలపడి ఎంతో గర్వంగా నిలిచారన్నారు. ఏఎంసి చైర్మన్ ఉప్పలపాటి సురేష్‌బాబు ప్రత్యేకాధికారి బి. సీతారామారావు, వైవీఎస్. సూర్యనారాయణ తదితరులు మాట్లాడారు.

ముఖ్యమంత్రి కొత్త చరిత్ర సృష్టించారు

- కాపు కార్పోరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు

నర్సాపురం, పిబ్రవరి 2 ప్రభాతవార్త: రాష్ట్రంలో నేడు జరిగిన చెక్కులు, నగదు పంపిణీ కార్యక్రమం దేశంలోనే చర్చనీయాంశంగా ఉందని స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పేదలను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సరికొత్త చరిత్ర సృష్టించి తనదైన సంస్కరణలు అమలు చేశారని మాజీ మంత్రి కాపు కార్పోరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. మండలంలోని గొంది గ్రామంలో జరిగిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు అధ్యక్షత వహించారు. దేశంలోనే ఎన్నో సంస్కరణలు అనేక రాజకీయపార్టీలు అమలు చేశాయని అయితే ముఖ్యమంత్రి చంద్రబాబులాగా భారీ స్థాయిలో ఒక్కేసారి పేదలను, మహిళలను, రైతులను, నిరుద్యోగ యువతను ఆదుకున్న వారు లేరని ఆ గౌరవం చంద్రబాబుకే దక్కిందన్నారు. నేడు రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఎంతో ఆనందంగా ఉన్నారని ఇందుకు చంద్రబాబు చేసిన సంస్కరణలే కారణమన్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ రూ. 1000 కోట్లు పైగా అభివృద్ధి పనులు చేయడమే కాకుండా రూ. 100 నుంచి రూ. 200 కోట్లలను పెన్షన్లు, డ్వాక్రా సంఘాలకు పంపిణీ చేసిన ఘనత కూడా ఆయనకే దక్కిందన్నారు. ఎమ్మెల్యే మాధవనాయుడు మాట్లాడుతూ 2014లో పెన్షన్ ఐదు రెట్లు భరోసాను ప్రకటించి నాలున్నరేళ్లలో దానిని 10 రేట్లు చేసిన ఏకైక నేత చంద్రబాబేనన్నారు. ఆయన చేపట్టిన ప్రతి సంస్కరణ కూడా దేశంలో ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిచిందన్నారు. పసుపు, కుంకుమ నిధులతో ప్రతి మహిళ కూఆ ఆర్థికంగా మరింత బలాన్ని చేకూర్చుకున్నారన్నారు. చిట్టవరం, కొప్పర్రు, గొంది, నర్సాపురం పట్టణాల్లో జరిగిన వివిధ సభల్లో సుబ్బారాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.

కేంద్రంపై ఎప్పటికప్పుడు ఒత్తిడి తెచ్చాం

వెలగపూడి, సచివాలయం, ఫిబ్రవరి2, ప్రభాతవార్త : ప్రత్యేకహోదా, విభజన చట్టంలో పేర్కొన్న అంశాలపై ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ఇప్పటికి మూడు పర్యాయాలు అఖిలపక్ష సమావేశాలు నిర్వహించాం. విభజన జరిగినప్పుడు వివిధ రాజకీయ పక్షాలు వివిధ రకాలుగా నిర్ణయాలు తసుకున్నా ప్రజా, ఉద్యోగ సంఘాలన్నీ రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాటాలు చేశారు. కనీసం అరగంట కూడా చర్చ జరగకుండా లోక్‌సభలో బిల్లు ఆమోదించారు. ఐదేళ్ళు ప్రత్యేకహోదా ఇస్తామని అనాడు నిండు సభలో హామీ ఇచ్చారు. చటంలో పేర్కొన్న అంశాలపై ప్రత్యేకహోదాపై తరువాత కేంద్రంలో అధికారం లోనికి వచ్చిన ప్రభుత్వం మాట మార్చింది. పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి పెరిగిన అంచనా వ్యయాన్ని భరిస్తామని అప్పటి మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం ఆఖరి మంత్రిమండలి సమావేశంలో ఆమోదించింది. త్రిసభ్య సంఘాన్ని నియమించాం. కుటుంబరావు, బాలసుబ్రహ్మణ్యం, ప్రేమ చంద్రారెడ్డితో నియమించాం. హోదాతో సహాచట్టం అమలుకు రాజీలేని పోరాటం. రాష్ట్ర ప్రభుత్వమైతే ఈ ప్రాజెక్టును శ్రద్ధగా చేస్తారని చెప్పి మనకు అప్పగించారు. తర్వాత మనకు లేనిపోని దురుద్ధేశాలు అంటగట్టారు. నేను చేయాల్సినంత చేశాను. హోదాతో సహాచట్టంలో అంశాల అమలుకు విశ్వ ప్రయత్నాలు చేశాం. ఖర్చుపెట్టిన రూ.4 వేల కోట్లు ఇంతవరకు చెల్లించలేదు. ప్రత్యేక ప్యాకేజి ఇస్తామని చెప్పి ఇవ్వలేదు. వెనుకబడిన జిల్లాలకు ఇచ్చిన రూ. 350 కోట్లు వెనక్కి తీసుకున్నారు. రూ.350 కోట్లు వెనక్కి తీసుకొని ఏడాదైనా స్పందన లేదు.

నరేగా కార్యక్రమం డిమాండ్ డ్రివెన్ ప్రోగ్రాం : కమిటీలు వేశారేతప్ప వాటి సిఫారసులు అమల్లో నిర్లక్ష్యం. కాంగ్రెస్ హయాంలోనే దాన్ని చట్టబద్దం చేశారు.నేనిచ్చిన నివేదిక, చౌహాన్ ఇచ్చి నివేదిక అమలు చేయలేదు. నరేగా నిధుల్లో మనకు రావాల్సిందే వచ్చింది తప్ప అది కేంద్రం మనకు ప్రత్యేకంగా ఇస్తుంది కాదు.పెట్రో కెమికల్ క్యారిడార్‌ను చట్టంలోపెట్టి అమలు చేయడం లేదు. కడప స్టీల్ ప్లాంట్ పెట్టకుండా 4 ఏళ్ళుగా జాప్యం. టాస్క్‌ఫోర్స్ సమావేశాల పేరుతో వాయిదాలు, చివరికి మనమే సొంతంగా పెట్టుకోవాల్సిన దుస్థితి. విశాఖ రైల్వేజోన్ కూడా ఇచ్చే పరిస్థితి లేదు. లాభాలొచ్చే పోర్టులయితేనే కావాలని కేంద్రం అంటోంది. మహారాష్ట్రకు భారీగా కరువు నిధులిచ్చి మనల్ని చిన్నచూపు చూశారు. మనం పన్నులు కట్టడం లేదా? మీకు పన్నులు కట్టకపోతే ఆ డబ్బులతో మేమే ఈ ప్రాజెక్టులన్నీ కట్టుకుంటాం. సార్వభౌమాధికార దేశంలో మనం ఉన్నాం. ఎవరి స్వయం ప్రతిపత్తి వారికి ఉంటుంది. ఓర్వకల్‌లో మనమే ఎయిర్‌పోర్టు కట్టుకున్నాం. ఎయిర్‌పోర్టులకు భూసేకరణ చేసి మనమే డబ్బులిచ్చి కేంద్రం విమానయాన శాఖకు అప్పగించాం. మన వనరులు, మన డబ్బులతో అభివృద్ధి అయినా కేంద్రానికి వాటిపై పన్నులు చెల్లిస్తున్నాం. పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టడానికి కుదరదు. ఓటాన్ ఎకౌంట్లు పెట్టాల్సిందే. ఈ సమావేశానికి ప్రజా సంఘాలు అధికం,రాజకీయ పార్టీ భాగస్వామ్యం తక్కువ. రాజకీయ లబ్ది చూసుకుంటాయిన ఆ పార్టీలు. 60ఏండ్లు హైదరాబాద్‌లో ఉన్నాం. రాజధాని లేకుండా ఇక్కడకు వచ్చాం. 58 శాతం జనాభాకు 46 శాతం ఆదాయం వచ్చేలా విభజించారు. దక్షిణ భారతదేశంలో మిగిలిన రాష్ట్రాలతో సమానంగా మేము అభివృద్ధి చెందాలంటే చేయూతనివ్వాలని కేంద్రాన్ని పదేపదే అభ్యర్థించాం. ఇదే వృద్ధిరేటుతో 15ఏళ్ళు కృషిచేస్తేనే పొరుగు రాష్ట్రాలతో సమాన స్థాయికి చేరుతాం.

5న టిటిడి రూ.300 ప్రత్యేక దర్శన టిక్కెట్ల విడుదల

తిరుమల, ఫిబ్రవరి2 ప్రభాతవార్త ప్రతినిధి: భక్తుల సౌకర్యార్థం 2019 మే నెలకు సంబంధించి రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను ఈనెల 5వతేదీ మంగళవారం టిటిడి విడుదల చేయనుంది. ఐటి అధికారులు ఈ మేరకు చర్యలు చేపట్టారు. ఆన్‌లైన్, ఈ దర్శన్ కౌంటర్లు, పోస్టాఫీసుల్లో ఈ టికెట్లను భక్తులు బుక్ చేసుకోవచ్చు. భక్తులు ఈ విషయాన్ని దృష్టి లో ఉంచుకుని ఆన్‌లైన్‌లో ముందస్తుగా రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను బుక్ చేసుకోవాలని టిటిడి కోరుతోంది.

అమెరికాలో తెలుగు విద్యార్థులకు బాసటగా ఆటా

డెట్రాయిట్: అమెరికాలో నకిలీ విద్యార్థి వీసా కేసులో అరెస్టయిన తెలుగు విద్యార్థులకు అమెరికా తెలుగు సంఘం (ఆటా) బాసటగా నిలిచింది. డెట్రాయిట్, బాటిల్ గ్రీక్‌లోని డిటెన్షన్ కేంద్రాల్లో ఉన్న విద్యార్థుల తరుపున వాదించేందుకు ఆటా చర్యలు చేపట్టింది. విద్యార్థుల తరుపున వాదించేందుకు చికాగో ఇమ్మిగ్రేషన్ అటార్నీలను ఏర్పాటు చేసింది. అటార్నీలతో పాటు డిటెన్షన్ సెంటర్లలో ఆటా ప్రతినిధులు పర్యటించారు. విద్యార్థుల కుటుంబ సభ్యుల ఫోన్ల ద్వారా సమాచారం తెలుసుకున్నామని, తమకు అందిన సమాచారం మేరకు చర్యలు చేపట్టామని అమెరికా తెలంగాణ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. సహాయం కావల్సిన వారు ఈమెయిల్: ఇన్ఫోయట్‌ఆటాయుఎస్‌ఏ. ఓఆర్‌జిలో సంప్రదించాలని కోరారు.



ప్రపంచ నంబర్ 1

ఐసిసి విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో మహిళల జట్టు ఓపెనర్ స్మృతి మంధాన నం.1 స్థానంలో నిలిచింది. కివీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో స్మృతి ఆతిథ్య జట్టుపై విజృంభించింది. దీంతో మూడు స్థానాలు ఎగబాకి మొదటి స్థానాన్ని చేరుకుంది.



దుబాయ్: గత కొన్నేళ్లుగా అంతర్జాతీయ మహిళల క్రికెట్‌లో పరుగుల వరద పారిస్తున్న భారత మహిళా క్రికెటర్ స్మృతి మంధాన ఎన్నో రికార్డులు నెలకొల్పింది. సూపర్ ఫామ్‌లో ఉన్న మందాన భారత్‌కు చిరస్మరణీయమైన విజయాలు అందించింది. నిలకడగా రాణిస్తున్న మంధాన తాజాగా వరల్డ్ నెంబర్‌వన్‌గా నిలిచింది. ఐసిసి విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో మహిళల జట్టు ఓపెనర్ స్మృతి మంధాన నం.1 స్థానంలో నిలిచింది. కివీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో స్మృతి ఆతిథ్య జట్టుపై విజృంభించింది. దీంతో మూడు స్థానాలు ఎగబాకి మొదటి స్థానాన్ని చేరుకుంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా మొదటి వన్డేలో 105, రెండో వన్డేలో 90పరుగులు చేసి అమ్మాయిల జట్టు సిరీస్ కైవసం చేసుకోవడంలో కీలకపాత్ర పోషించింది. అత్యుత్తమ ప్రదర్శనతో 2018 ఆరంభం నుంచి 15మ్యాచ్‌లు ఆడిన మంధాన రెండు సెంచరీలతో పాటు 8 అర్ధశతకాలతో చెలరేగింది. ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్లు ఎలిస్సీ పెర్రీ, మెగ్ లానింగ్‌ల కన్నా స్మృతి ముందంజలో ఉంది. న్యూజిలాండ్‌తో సిరీస్‌లోనూ ఆమె గొప్పగా రాణించింది. దీంతో తాజా ర్యాంకింగ్స్‌లో 64వ స్థానం నుంచి 61 స్థానానికి ఎగబాకింది.మరో బ్యాట్స్‌వుమెన్ జెమీమా రోడ్రిగ్స్ తొలి వన్డే 81పరుగులు చేసి ఆకట్టుకుంది. గతేడాది మార్చిలో అరంగేట్రం చేసిన జెమీమా ఇప్పటికే కేవలం ఏడు వన్డేలు మాత్రమే ఆడింది. బౌలింగ్ విభాగంలో స్పిన్నర్లు పూనమ్ యాదవ్, దీప్తి శర్మ ఐదు స్థానాలు మెరుగుపరుచుకుని ఎనిమిది, తొమ్మిది స్థానాల్లో నిలిచారు. కివీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో పూనమ్ ఆరు వికెట్లు తీయగా, దీప్తి నాలుగు వికెట్లు పడగొట్టింది. ఏక్తా బిస్త్ 13స్థానాన్ని కైవసం చేసుకుంది. రెండో వన్డేలో మూడు వికెట్లు పడగొట్టి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన ఝులన్ గోస్వామి ఈ జాబితాలో నాలుగో స్థానంలో నిలిచింది. టాప్-5 మంది బౌలర్లలో నిలిచిన ఏకైక టీమిండియా బౌలర్ ఝులన్ ఒక్కటే కావడం విశేషం.

శ్రీలంక జట్టుకు పరాభవం తప్పదు : రణతుంగ




కొలంబో: ఈ ఏడాది మేలో ఇంగ్లాండ్ వేదికగా జరిగే వన్డే ప్రపంచకప్‌లో శ్రీలంక జట్టుకు ఘోర పరాభవం తప్పదని మాజీ కెప్టెన్ అర్జున రణతుంగ హెచ్చరించారు. బోర్డు అధికారుల్లో అవినీతి ఎక్కువైందని... ఆటగాళ్లలో క్రమశిక్షణ కొరవడిందని...ఈ మెగా ఈవెంట్‌లో లంక తొలి రౌండ్ దాటడం కూడా కష్టమేనని ఆయన చెప్పుకొచ్చారు. ఈఏడాది ఇంగ్లాండ్ వేదికగా మే 30నుంచి వన్డే ప్రపంచకప్ ప్రారంభం కానుంది. ఈనేపథ్యంలో లంక మాజీ కెప్టెన్ రణతుంగ మాట్లాడుతూ బోర్డులో అవినీతి జరుగుతోంది. ఆటగాళ్లలో బృంద స్ఫూర్తి కొరవడింది. క్రికెటర్లు బహిరంగంగానే ఒకరినొకరు తిట్టిపోసుకుం టున్నారు. మ్యాచ్ ఫిక్సింగ్ కుంభకోణాలతో ఐసిసి వరుసగా దర్యాప్తులు చేస్తోందని అన్నారు. ప్రస్తుతం జట్టు పేలవ ప్రదర్శనకు బోర్డుతో పాటు కొంతమంది ఆటగాళ్లే కారణమని పరోక్షంగా ఆయన తెలిపారు. ఆటగాళ్లలో క్రమశిక్షణ పెంపొందించాల్సిన అసవరం ఉందని అన్నారు. ఇవన్నీ చూస్తుంటే ప్రపంచకప్‌లో లీగ్‌దశలోనే శ్రీలంక వెనుదిరిగి వచ్చే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. ఏదైమైనప్పటికీ జట్టులో ప్రేరణ పెంపొందించి మానసికంగా బలవంతులను మార్చేందు శిక్షణ ఇవ్వాలని రణతుంగ సూచించారు. కొంతమంది ఆటగాళ్లు దేశం కోసం కాకుండా వ్యక్తిగత లాభం కోసం ఆడుతున్నారని విమర్శించారు. అలాంటి వారిని వెంటనే తరిమి కొట్టాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీలంక టీ20 కెప్టెన్ లసిత్ మలింగ, తాత్కాలిక కెప్టెన్ తిసారీ పెరీరా సోషల్ మీడియాలో వ్యక్తిగత విమర్శలు చేసుకోవడంతో రణతుంగ ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీలంక బోర్డు వీరిని హెచ్చరించినా మారకపోవడం గమనార్హం. ప్రస్తుతం శ్రీలంక రవాణా శాఖ మంత్రిగా పనిచేస్తున్న రణతుంగ క్రికెట్ బోర్డు పగ్గాలు చేపట్టాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.

పెళ్లి పీటలెక్కనున్న టెన్నిస్ స్టార్



స్పెయిన్: మాజీ ప్రపంచ నంబర్‌వన్, స్పెయిన్ బుల్ రఫెల్ నాదల్ తన స్నేహితురాలు మేరీ పెరెల్లోను పెళ్లి చేసుకోబో తున్నాడు. ఇప్పటికే వీరిద్దరూ నిశ్చితార్థం చేసుకున్నారు. వచ్చే వేసవిలో నాదల్ వివాహం చేసుకోనున్నట్లు స్పెయిన్‌కు చెందిన హోలా మేగజైన్ కథనాన్ని ప్రచురించింది. గత 14ఏళ్లుగా వీరి మధ్య ప్రేమాయణం సాగుతుండగా...గతేడాది మే నెలలో ఫ్రాన్సెస్కాకు నాదల్ పెళ్లి ప్రతిపాదన చేశాడు. ఎటిపి టెన్నిస్ ఈవెంట్లు ముగిసిన తర్వాత, బహుశా అక్టోబర్ లేదా నవంబర్‌లో నాదల్ వెడ్డింగ్ జరిగే అవకాశాలు ఉన్నాయి. నాదల్ అకాడమీ లోనే పెరెల్లో పనిచేస్తుండటం విశేషం. ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్‌ను తన ఖాతాలో వేసుకున్న నాదల్ మొత్తం 17 గ్రాండ్‌స్లామ్‌లను గెలుచుకున్నాడు.

రాహుల్ సత్తాచాటుతాడు



తిరువనంతపురం: గత కొంతకాలంగా పేలవ ఫామ్‌లో ఉన్న భారత ఆటగాడు కెఎల్ రాహుల్‌కు దిగ్గజ ఆటగాడు, భారత్-ఏ జట్టు కోచ్ రాహుల్ ద్రవిడ్ మద్ధతుగా నిలిచాడు. కెఎల్ రాహుల్ తిరిగి సత్తాచాటుకుంటాడని ఆశాభావం వ్యక్తం చేశాడు. ఈమేరకు మూడు ఫార్మట్లలో శతకాలు చేసిన క్రికెటర్ కెఎల్ రాహుల్ అని గుర్తు చేశాడు. దాంతో అతని ఫామ్ గురించి తనకు ఎటువంటి ఆందోళన లేదన్నాడు. కెఎల్ రాహుల్ బ్యాటింగ్ సామర్థ్యం, నాణ్యతపై నాకు విశ్వాసముంది. అతడు నాలుగు రోజుల మ్యాచ్‌లు ఆడు తున్నాడు. అంతర్జాతీయ స్థాయిలో మూడు ఫార్మట్లలోనూ సత్తా చాటాడు. వన్డే, టెస్టు, టీ20ల్లో అతడికి శతకాలు ఉన్నాయి. అతడి ఫామ్ గురించి నేను ఆందోళన చెందడం లేదని ద్రవిడ్ అన్నారు. ప్రస్తుతం భారత్-ఏ జట్టు తరుపున రాహుల్ ఆడుతున్నాడు. ఇటీవల ఓ టివి షోలో మహిళ లపై కెఎల్ రాహుల్, హార్థిక్ పాండ్యాలు అసభ్యకర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అనంతరం సస్పెన్షన్‌కు గురైన వీరిద్దరూ కొన్ని రోజులు క్రికెట్‌కు దూరమయ్యారు. కాగా, వీరిపై విచారణ కొనసాగిస్తూనే బిసిసిఐ సస్పెన్షన్ ఎత్తివేయడంతో తిరిగి క్రికెట్ ఆడుతున్నాడు. కివీస్‌తో సిరీస్‌కు హార్థిక్‌కు చోటు దక్కగా, భారత్-ఏ జట్టు తరుపున రాహుల్ ఆడుతున్నాడు. ఇంగ్లాండ్ లయన్స్‌తో జరుగుతున్న అనధికార ద్వైపాక్షిక సిరీస్‌లో భాగంగా రెండు రోజుల క్రితం జరిగిన ఐదో వన్డేలో రాహుల్ పరుగులేమీ చేయకుండా నిష్క్రమించాడు.

చింతించాల్సిన పనిలేదు: ఎంఎస్‌కె



న్యూఢిల్లీ: నాణ్యమైన ఆటగాళ్ల కోసం టీమిండియా చింతించాల్సిన అవసరం లేదని భారత ఛీఫ్ సెలెక్టర్ ఎంఎస్‌కె ప్రసాద్ స్పష్టం చేశారు. గత రెండేళ్లుగా టీమిండియాలోకి వచ్చే యువ క్రికెటర్ల సంఖ్య పెరిగింది. అయితే ఈ సంఖ్య పెరగడానికి ప్రధాన కారణం దేశవాళీ క్రికెట్ అత్యుత్తమంగా ఉండటమేనని ఎంఎస్‌కె ప్రసాద్ వెల్లడించారు. దేశవాళీ క్రికెట్ మ్యాచ్‌లు చూడటమంటే నాకు చాలా ఇష్టం. ఎందుకంటే...భారత క్రికెట్ భవిష్యత్ అంతా అక్కడే ఉంది. ప్రతి ఏడాది దేశవాళీ క్రికెట్ నుంచి ప్రతిభ ఉన్న ఆటగాళ్లు భారత్ జట్టులోకి వస్తున్నారు. అందుకే నాతో పాటు...సెలక్షన్ కమిటీలోని నా సహచరులు కూడా దేశవాళీ మ్యాచ్‌లను మిస్ అవ్వమని అన్నాడు. ప్రస్తుతం టీమిండియాలో స్థానం కోసం పోటీపెరగడం చాలా ఆనందంగా ఉంది. రిజర్వ్ బెంచ్ బలం చూస్తుంటే....మరో దశాబ్ధంపాటు భారత్ జట్టుకి ఆటగాళ్ల విషయంలో బెంగ లేదని ఎంఎస్‌కె ప్రసాద్ చెప్పుకొచ్చారు. చైనామన్ స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, చాహల్ ఇప్పటికే పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అద్భుత ప్రదర్శన చేస్తున్నారు. మరోవైపు యువ క్రికెటర్లు రిషబ్ పంత్, పృథ్వీషాలు తమ అరంగేట్ర మ్యాచ్‌ల్లోనే అద్భుత ప్రదర్శన చేయడంతో జట్టులో తమ స్థానాలను సుస్థిరం చేసుకున్నారు. వీరి బాటలోనే ఫాస్ట్ బౌలర్ ఖలీల్ అహ్మద్, విజయ్ శంకర్ కూడా ఉన్నారు.

క్రీడలకు అదనంగా రూ.214 కోట్లు

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఈసారి క్రీడలకు ప్రాధాన్యం పెంచింది. శుక్రవారం పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో క్రీడలకు రూ.2216.92కోట్లు కేటాయించారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి రూ.214.20కోట్లు అదనంగా నిధులు కేటాయించారు. 2018-19 బడ్జెట్‌లో క్రీడలకు రూ.2002.72కోట్లు ఇచ్చారు. ఇందులో భారతీయ



క్రీడాప్రాధికార సంస్థ (సాయ్)కు అదనంగా రూ.55కోట్లు కేటాయించారు. సాయ్ పద్దు రూ.395ఓట్ల నుంచి రూ.450కోట్లకు పెరిగింది. ఇక, జాతీయ క్రీడా అభివృద్ధి నిధి కేటాయింపులను ఏకంగా రూ.2కోట్ల నుంచి రూ.70కోట్లకు పెంచారు. క్రీడాకారులకిచ్చే ప్రోత్సాహకాలు, పురస్కారాల నిధులు రూ.63కోట్ల నుంచి రూ.89కోట్లకు పెరిగాయి. అయితే, జాతీయ క్రీడా సమాఖ్యల కేటాయింపులను మాత్రం రూ.245.13కోట్ల నుంచి రూ.245కోట్లకు తగ్గించారు. ఖేలో ఇండియా కోసం రూ.5.31కోట్లు అదనంగా కేటాయించడం విశేషం.

కుప్పకూలిన క్రికెటర్



కాన్‌బెర్రా: శ్రీలంక బ్యాట్స్‌మెన్ దిముత్ కరుణరత్నేకు బంతి బలంగా తగలడంతో ఫీల్డ్‌లోనే కుప్పకూలిపోయాడు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో టెస్టులో భాగంగా శ్రీలంక తొలి ఇన్నింగ్స్ చేసే క్రమంలో ఓపెనర్ కరుణరత్నే ఓ బౌన్సర్‌కు తీవ్రంగా గాయపడ్డాడు. ఆసీస్ పేసర్ ప్యాట్ కమిన్స్ వేసిన 31ఓవర్‌లో నాల్గో బంతి వేగంగా కరుణరత్నేపైకి వచ్చింది. సుమారు 143కి.మీ వేగంతో వచ్చిన బంతిని తప్పించుకునే ప్రయత్నంలో కరుణరత్నే విఫలమయ్యాడు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.